ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

16

కడప

గురువారం 31 ఆగస్టు 2017



16

పల్లెనిద్రలో భాగంగా పాలెం నడింపల్లె వంక గుండా చెక్‌డ్యాంను పరిశీలిస్తున్న కలెక్టర్ బాబూరావునాయుడు తదితరులు

దళిత గ్రామాల అభివృద్ధికి

కృషి చేస్తా

పల్లెనిద్రలో కలెక్టర్

పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం పాలెం గొల్లపల్లె, చిన్నపోతులపల్లె, మావిరెడ్డిగారిపల్లె, పాలెం దళితవాడల్లో పర్యటించిన కలెక్టర్ బాబూరావునాయుడు దళిత గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటి అభివృద్ధికి తోడ్పడతామని అన్నారు



ఆంధ్రజ్యోతితో తాను అనుభవించిన కష్టాలను వివరిస్తున్న పుటిక కృష్ణవేణి

కంటినిండా నిద్రలేదు... కడుపు నిండా కూడూ లేదు...!


- కోడలు చేసిన తప్పును నాపై నెట్టి మూడేళ్ళు జైల్లో పెట్టారు..
- టూర్ వీసా తీసి మూడు దేశాలు తిప్పి ఏజెంట్ నా కొంప ముంచాడు..
- ఆంధ్రజ్యోతితో గల్ఫ్ బాధితురాలు పుటిక కృష్ణవేణి

సార్.. మూడేళ్ళుగా నాకు కంటికి నిద్రలేదు... కడుపు నిండా కూడు లేదు.... మనసంతా నలుగురు పిల్లల మీదే.. ఏం చేస్తాం.. ఎవరో చేసిన నేరాన్ని నా మీద పెట్టి నన్ను మూడేళ్లపాటు జైల్లో పెట్టారు.. ఓ ట్రావెల్ ఏజెంట్ నన్ను కొంప ముంచాడు. నా వద్ద కావాల్సినంత డబ్బు తీసుకొని టూర్ వీసా తీసి, మూడు దేశాలు తిప్పి నన్ను, నా బిడ్డలను మూడేళ్ళ పాటు ఇబ్బందుల పాలు చేశాడు. ఏం చేస్తాం సార్.. కట్టుబట్టలతో ఇంటికి రావాల్సి వచ్చిందంటూ..." సౌదీ దేశంలో మూడేళ్లు జైలు శిక్ష అనుభవించిన పుటిక కృష్ణవేణి వెల్లడించారు. బుధవారం ఇంటికి వచ్చిన ఆమె రాజంపేటలోని ఆంధ్రజ్యోతి కార్యాలయానికి తమ బిడ్డలతో చేరుకొని జరిగిన అష్టకష్టాలను కన్నీటి పర్యంతమవుతూ వెల్లడించారు.



రాజంపేట ఆర్డీవో వీరబ్రహ్మం వద్ద పిల్లలతో కృష్ణవేణి

6



వివరాలు మధ్య పేజీలలో

పాడి.. రైతుకు పసిడి

మేలుజాతి పశువుల పెంపకంతో మేలు



వివరాలు మధ్య పేజీలలో

వైసీపీ అధికారంలోకి వస్తే

ప్రత్యేక హోదా సాధిస్తాం

- నవరత్నాలు వేదికపై
- ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి



వేదికపై ఎమ్మెల్యే అంజద్‌బాషా, నగర మేయర్ సురేష్‌బాబు, మాజీ మంత్రి వైఎస్ వివేకా తదితరులు

వచ్చినా 'గంగ'..

తీరేనా బెంగ

వివరాలు 6లో

- పొలాలకు చేరడమే అనుమానం
- కాలువల పరిరక్షణను పట్టించుకోని పాలకులు
- అసంపూర్తిగానే పిల్లకాలువల పనులు

జిల్లాలోని బద్వేలు, మైదుకూరు ప్రాంత రైతులకు ఆయువుపట్టు అయిన బ్రహ్మంసాగర్ సాగునీటి భరోసా కరువవుతోంది. నేటికీ తెలుగుగంగ ద్వారా పూర్తిస్థాయిలో పొలాలకు నీరు అందించడంలో పాలకులు, అధికారులు విఫలం చెందుతున్నారు. జిల్లాలోని 1.77 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించాలన్న లక్ష్యం నేటికీ నెరవేరడం లేదు. తెలుగుగంగ పనుల్లో ఇంకా జాప్యం జరుగుతోంది. దీంతో రైతుల ఆశలు ఆవిరవుతున్నాయి. కొన్నిచోట్ల ప్రధాన కాల్వ, చాలాచోట్ల పిల్లకాల్వల పనులు ఇంకా పూర్తికాకపోవడంతో పొలాలకు సాగునీరు అందడం లేదు.



రెడ్డికొట్టాలకు వెళ్లే దారిలో పిచ్చిమొక్కలు మొలచిన తెలుగుగంగ కాలువ

సెక్షన్ 498-ఏ రక్షా..! శిక్షా...!

- సమర్థవంతంగా అమలు చేయలేదని మహిళా సంఘాల ఆవేదన
- దుర్వినియోగమవుతోందని పురుష సంఘాల గగ్గోలు
- కేంద్ర ప్రభుత్వం కీలక సూచనలు
- పటిష్టతకు సుప్రీంకోర్టు చర్యలు
- జిల్లా జడ్జి పర్యవేక్షణలో ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీ ఏర్పాటు



కడప లీగల్ : భారతీయ శిక్షా స్మృతిలోని సెక్షన్ 498-ఏ పటిష్టతకు భారత సుప్రీంకోర్టు చర్యలు చేపట్టింది. ఈ సెక్షన్ అమలులోని లోటుపాట్లను కట్టడి చేసేలా పలు మార్పులను చేపడుతోంది. సెక్షన్ 498-ఏ కింద నమోదయ్యే కేసులను పారదర్శకంగా పరిష్కరించేందుకు చర్యలకు ఉపక్రమించింది. ఇందుకు లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీలను ఏర్పాటు చేయబోతోంది. ఈ కమిటీలో పారా లీగల్ వాలంటీర్, సోషల్ వర్కర్ ఇలా ఆరు కేటగిరీలకు సంబంధించి సమర్థత ఉన్న ముగ్గురు సభ్యులను జిల్లా ప్రధాన జడ్జి నియమించనున్నారు. ఇలా జిల్లాలో 498-ఏ కేసుల సంఖ్యను బట్టి 2 నుంచి 4 కమిటీల వరకు ఏర్పాటయ్యే అవకాశాలున్నాయి. అలాగే ఏరియాకు ఒక ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ నియామకం కూడా చేపట్టనున్నారు. ఈ కమిటీలు జిల్లా ప్రధాన జడ్జి పర్యవేక్షణలో ఉంటాయి. సంబంధిత కేసులను క్లోజ్ చేసే అధికారం జిల్లా జడ్జికి ఉంటుంది. ఈ మేరకు జిల్లాలోని ఆయా పోలీస్‌స్టేషన్లలో 498-ఏ కింద నమోదైన ఫిర్యాదులను ఎఫ్ఐఆర్ అయిన వెంటనే ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీకి రెఫర్ చేస్తారు. ఈ మేరకు కమిటీ సభ్యులు విచారిస్తారు. విచారణలో వాస్తవాలను బయటికి తీస్తారు. ఈ మేరకు ఒక రిపోర్టును తయారు చేస్తారు. రిపోర్టు ఆధారంగా 30 రోజుల వ్యవధిలో కేసుకు సంబంధించిన భార్యాభర్తలను పిలిపించి వారిలో మార్పు వచ్చేలా కౌన్సెలింగ్ చేసి కేసు పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు. ఒకవేళ పరిష్కారం కాకపోతే ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీ సూచించిన రిపోర్టు మేరకు సంబంధిత పోలీసులు ఇన్వెస్టిగేషన్ చేసి తదుపరి చర్యలకు కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపెడతారు. ఇందులో పోలీసులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరించడానికి వీలులేదు. ఒకవేళ వ్యవహరిస్తే చిక్కులు రాక తప్పవు. కాబట్టి నిక్కచ్చిగా వ్యవహరించాల్సి ఉంటుంది. దీని వలన సెక్షన్ 498-ఏ కింద తప్పుడు కేసులు నమోదుకు కాలం చెల్లినట్లు అవుతుంది. ఇలా భారత సుప్రీం కోర్టు తాజా చర్యల వలన 498-ఏ సెక్షన్ తప్పు చేసిన వారికి శిక్షగా, తప్పు చేయని వారికి రక్షగా ఉండబోతోంది. పై చర్యల కారణంగా భర్త తరపు ఫ్యామిలీ మెంబర్స్‌ను అనవసరంగా ఇబ్బంది పెట్టడానికి వీలు లేదు. పాస్‌పోర్టు సీజ్ చేయడానికి, రెడ్ కార్నర్ నోటీస్ చేయడం వంటివి జరగవు. ఇందుకు సంబంధించిన పూర్తి గైడ్‌లైన్స్ సుప్రీంకోర్టు సూచనల మేరకు రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ నుంచి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీకి వచ్చినట్లు సమాచారం...?

498-ఏ చట్టంలో ఏముంది...! ఎలా దుర్వినియోగం అవుతోంది...? :

భారతదేశంలో వరకట్న కేసులు పెరిగిపోవడం, మెట్టినింటి వేధింపులను తాళలేక చాలా మంది ఆడపిల్లలు మరణించడం తదితర పరిణామాల నేపథ్యంలో 1961లో కేంద్రం వరకట్న నిరోధక చట్టాన్ని తీసుకొచ్చింది. నాటి నుంచి వరకట్నాన్ని తీసుకోవడం నిషేధిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి భారత శిక్షాస్మృతి (ఐపీసీ)లో మరింత బలమైన సెక్షన్ 304-బీ, సెక్షన్ 498-ఏలను తీసుకొచ్చారు. ఈ రెండింటిలో సెక్షన్ 498-ఏను 1983లో సెక్షన్ 304-బీని 1986లో చట్ట సవరణల ద్వారా ఐపీసీలో చేర్చారు. దీంతో సెక్షన్ 498-ఏ మహిళలకు ఆయుధంగా మారింది. భర్త లేదా భర్త కుటుంబ సభ్యుల వేధింపుల నుంచి రక్షణ కల్పించేందుకు చాలా సందర్భాల్లో ఉపయోగపడుతూ వస్తోంది. భర్త లేక భర్త తరపు బంధువులు వేధింపులకు పాల్పడితే మూడేళ్ల వరకు జైలుశిక్ష, లేక జరిమానా తప్పదని ఈ సెక్షన్ హెచ్చరిస్తోంది. పైగా ఈ నేరాన్ని క్రూరమైనదిగా పేర్కొనడంతో పాటు విచారణకు అనర్హమైనదిగా, పైగా నాన్ బెయిలబుల్ కేసుగా భావించింది. ఇంతటి కఠిన నిబంధన ఉన్న సెక్షన్ 498-ఏ చుట్టూ వివాదాలు అలుముకున్నాయి. ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయలేదని మహిళా సంఘాలు ఒకపక్క ఆవేదన చెందుతుండగా...చట్టాన్ని ఆసరాగా చేసుకుని వేధిస్తున్నారంటూ పురుష సంఘాల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో సెక్షన్ 498-ఏ చట్టబద్ధతను ప్రశ్నిస్తూ సుప్రీం కోర్టులో పలు ప్రజా వ్యాజ్యాలు దాఖలయ్యాయి. వీటిపై సుప్రీంకోర్టు 2005లో కీలక తీర్పును వెలువరించింది. సెక్షన్ 498-ఏ చట్టబద్ధమేనని వెల్లడిస్తూ...ఇదే సమయంలో వ్యక్తిగత కక్షను తీర్చుకోవడానికి ఈ సెక్షన్ ఉపయోగించుకోరాదని సూచన చేసింది. అయితే రాను రాను ఈ సెక్షన్‌ను దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణలు మరింతగా వెల్లువెత్తాయి. సెక్షన్ 498-ఏను అడ్డుపెట్టుకొని మెట్టినింటి వారిని బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని విమర్శలు తీవ్రస్థాయిలో వచ్చాయి. ఈ నేపథ్యంలో సెక్షన్ 498-ఏ దుర్వినియోగంపై దర్యాప్తు చేయడానికి 2010లో భగత్‌సింగ్ కోషియారీ నేతృత్వంలో కమిటీని వేశారు. మరోవైపు మారిమత్ కమిటీ 2003లో సెక్షన్ 498-ఏకు పలు సవరణలు ప్రతిపాదించింది. ఈ సెక్షన్ కింద నమోదైన కేసుల్లో బెయిల్ ఇవ్వడంతో పాటు, క్షమించదగిన నేరంగా పరిగణించాలని సూచించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు వరకట్న నిరోధక చట్టాన్ని దుర్వినియోగం కాకుండా సవరించాలంటూ 2010 ఆగస్టులో కేంద్రానికి సూచించింది. అలాగే లా కమీషన్ కూడా ఈ సెక్షన్‌లో కొన్ని సడలింపులు చేయాలంటూ 2012 జనవరిలో సిఫారసు చేసింది. ఇలా సెక్షన్ 498-ఏపై విమర్శలు పెరిగిపోవడంతో సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.

వరకట్న నిరోధక చట్టాన్ని మహిళలు వ్యక్తిగతంగా వాడుకుంటూ వేధింపులకు గురి చేస్తున్నారంటూ ఆక్షేపించింది. సెక్షన్ 498-ఏ కింద ఫిర్యాదు అందిన వెంటనే భర్త లేక అతని కుటుంబ సభ్యులను అరెస్టు చేయవద్దని మేజిస్ట్రేట్ అనుమతి వచ్చిన తరువాతనే ఆ పనిచేయాలని పేర్కొంది. ఇన్ని పరిణామాల నేపథ్యంలో సెక్షన్ 498-ఏపై కేంద్రం కీలక సూచనలు చేసింది. వరకట్నం కోసం వేధిస్తున్నారంటూ మహిళలు చేసే ఫిర్యాదులతో సెక్షన్ 498-ఏ సెక్షన్ కింద కేసు నమోదు చేసినా వెంటనే ఎవరినీ అరెస్టు చేయవద్దని సూచించింది. కేసు నమోదైన తరువాత పూర్వాపరాలు పరిశీలించి అవసరమనుకుంటేనే అరెస్టు చేయాలని స్పష్టం చేసింది. భార్యాభర్తల మధ్య విభేదాలు నెలకొన్న సమయంలో సెక్షన్ 498-ఏను కొంతమంది ఆ విధంగా వాడుకుంటున్నారని కేంద్ర హోంశాఖ అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో కేసు పెట్టిన వెంటనే అరెస్టు చేయవద్దని సూచించింది. ఈ మేరకు పోలీస్ అధికారులకు తగు సూచనలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. అయినప్పటికీ సెక్షన్ 498-ఏను వివాదాలు వెంటాడుతూనే ఉన్నాయి. చట్టాన్ని ఇలా సడలింపు చేస్తూ రావడం వలన ఆడపిల్లల కన్నీళ్లు, కష్టాలు ఎలా తొలగుతాయని మహిళా సంఘాలు ఆవేదన చెందుతూ తమ వాదనలు వినిపిస్తున్నాయి. మరోపక్క పురుష సంఘాలు మాత్రం సెక్షన్ 498-ఏ చట్టం అమాయకుల పాలిట శాపంగా మారిందని గగ్గోలు పెడుతున్నారు. తప్పుడు కేసులతో భార్యాభర్తల బంధం తెగిపోయేలా చేస్తోందంటున్నారు. 498-ఏ సెక్షన్ తన భర్త అతని తరపు బంధువులను వేధించేందుకు ఆయుధంగా మారిందని చెప్పుకొస్తున్నారు. ఇలాంటి నేపథ్యంలో తాజాగా సుప్రీంకోర్టు సెక్షన్ 498-ఏ దుర్వినియోగం కాకుండా ఇందుకు సంబంధించిన కేసులను పారదర్శకంగా చేపట్టి పటిష్ట పరచాలని ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీల ఏర్పాటుకు ఉపక్రమించింది. దీనివలన సెక్షన్ 498-ఏ కేసుల పరిష్కార పారదర్శకతకు అద్దం పడుతుందని న్యాయ నిపుణులు భావిస్తున్నారు.



జిల్లాకు మరో 208 రైతు రథాలు

- 357 పంపిణీ
- 171 పంపిణీకి సిద్ధం

ప్రొద్దుటూరు: వ్యవసాయ రంగంలో చిన్న, సన్నకారు రైతులకు యాంత్రీకరణలో భాగంగా రైతాంగానికి పంపిణీ చేసేందుకు మరో 208 రైతు రథాలు అదనంగా మంజూరయ్యాయి. మొదటి విడతలో 320 రైతు రథాలు జిల్లాకు అవసరం అని వ్యవసాయ అధికార యంత్రాంగం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ఈ మేరకు ప్రభుత్వం 357 రైతు రథాలను మంజూరు చేసింది. వీటికి సంబంధించి వ్యవసాయ శాఖ రైతుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను కోరింది. ఈ మేరకు జిల్లాలో 933 మంది ట్రాక్టర్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మరో 208 ట్రాక్టర్లను జిల్లాకు మంజూరు చేసింది. ఇప్పటికే 357 మందికి రైతు రథాలను మంజూరు చేశారు. రామాపురం, సంబేపల్లె మండలాల నుంచి ఇప్పటి వరకు ఒక దరఖాస్తు కూడా అందలేదని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. నిబంధనల ప్రకారం జిల్లాకు మంజూరైన ట్రాక్టర్లలో ఎస్సీలకు 90, ఎస్టీలకు 20 మంజూరు చేశారు. మొదట్లో మండలానికి ఆరు చొప్పున కేటాయించిన ట్రాక్టర్ల సంఖ్య పదికి పెరిగింది. రైతు రథాల్లో పెద్ద ట్రాక్టర్లకు రూ.1.50 లక్షలు, చిన్న ట్రాక్టర్ల ఒక లక్ష మేర రాయితీ అందించనుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాలకు రైతులు డీడీలు కట్టి ట్రాక్టర్లను తీసుకోవాల్సి ఉంది. ఇదిలా ఉండగా రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని ట్రాక్టర్ కంపెనీలు, బ్యాంకులు రుణసదుపాయం కల్పించే అవకాశాలున్నాయి. 171 ట్రాక్టర్లను మలి విడత పంపిణీ చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. 2015-16 ఆర్థిక సంవత్సరంలో యాంత్రీకరణ కింద ట్రాక్టర్ల పరికరాల పంపిణీకి రూ.12 కోట్లు, 2016-17 ఆర్థిక సంవత్సరంలో రూ.15 కోట్లు ఖర్చు చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.30 కోట్ల మేర వ్యవసాయ యాంత్రీకరణకు ఖర్చు చేసేందుకు అధికార యంత్రాంగం ప్రణాళికను రూపొందించింది. ఇందులో ఎక్కువ భాగం ట్రాక్టర్లకు ఖర్చు చేస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఇప్పటి వరకు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి 357 ట్రాక్టర్లను మంజూరు చేసిన విషయం అధికార యంత్రాంగం తెలియచేసింది. ట్రాక్టర్లతో పాటు ఇతర యాంత్రీకరణ పరికరాలను కూడా రైతులకు అందజేస్తున్నారు. ప్రధానంగా సేద్యం పనుల్లో చిన్న, సన్నకారులు రైతులు ట్రాక్టర్ల బాడుగలు కొంతవరకు భారంగా భావించేవారు. ఈ పరిస్థితి నుంచి వారికి ఉపశమనం కలిగించేందుకు ప్రభుత్వం రైతు రథాల పేరిట ట్రాక్టర్లను అందిస్తుంది. అదేవిధంగా యాంత్రీకరణను విస్తరించేలా ఇతర పరికరాలను కూడా రైతులకు అందిస్తున్నారు.

పరమ పవిత్రం హజ్‌యాత్ర

కడప,అర్బన్ : ముస్లింలకు హజ్‌యాత్ర కంటే పవిత్రయాత్ర మరొకటి లేదు. ఇస్లాం ధర్మాలలో ఐదవధర్మం హజ్‌యాత్ర అని మత గురువులు ప్రభుత్వ ఖాజీ సిరాజుద్దీన్ బుఖారి, హబీబ్‌బుఖారి అన్నారు. స్థానిక రెండోగాంధీ బొమ్మ వద్ద వున్న ప్రభుత్వ ఖాజీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ హజ్‌యాత్ర ధనవంతులైన ముస్లింలపై విధిగా చేయబడింది. ఈ యాత్రను నియమ నిబంధనలతో నిష్టాగరిష్టులై విజయవంతంగా నిర్వహించిన వారి సర్వపాపములు హరించబడి తల్లిగర్భం నుంచి అప్పుడే పుట్టిన శిశువులా పవిత్రత సంతరించుకుంటారని ముస్లింల విశ్వాసమన్నారు. హజ్‌యాత్రలో అడుగడుగునా అల్లాహ్ నామస్మరణ చేస్తూ ప్రవక్త స్మృతులు గుర్తుకు తెచ్చే ప్రదేశాలను కళ్లారా చూసి తరించడం కంటే అదృష్టం మరొకటి లేదన్నారు.


హజ్ గురించి వివరిస్తున్న మత గురువులు

నేటి నుంచి కాబా దర్శనం : ఇస్లాం క్యాలెండర్‌లోని చివరి మాసం జిల్‌హిజ్జ మాసంలోని 8, 9, 10 తేదీలలో హజ్‌యాత్ర అంటే కాబా దర్శనం చేసుకుంటారు. ఇంగ్లీష్ క్యాలెండర్ ప్రకారం ఆగస్టు 31వ తేదీ, సెప్టెంబరు 1, 2 తేదీలలో హజ్‌యాత్రతో కాబా దర్శనం చేసుకుంటారు. ప్రపంచం నలుమూలల నుంచి లక్షలాది సంఖ్యలో ముస్లింలు మక్కా నగరానికి చేరుకుని అక్కడ నుంచి 5 కి.మీ. దూరంలో వున్న మీనా గుడారాల వైపు బయలుదేరుతారు. ఈ సందర్భంగా హజ్ యాత్రికుల జపం ఒక్కటే లబ్బయిక్ అల్లాహుమ్మా లబ్బయిక్ అంటే అల్లాహ్ మేము నీ వద్దకు వస్తున్నామని అర్థం. ఈ పయనంలో కొందరు సౌదీ సర్కార్ ఏర్పాటు చేసే బస్సుల్లో, కొందరు కాలినడకన, మరికొందరు చక్రాల కుర్చీల్లో ముందుకు సాగుతారన్నారు. మీనాకు చేరుకున్నాక కన్నీళ్లతో, ఆనందభాష్పాలతో అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుకుంటారన్నారు. కాబా దర్శనం, అరాఫత్‌కు చేరుకోవడం, నియమ నిబంధనల ప్రకారం తెలుపబడిన కార్యాలు నిర్వహించడంతో హజ్ యాత్ర పూర్తవుతుంది. హజ్ చేయడం వల్ల పాపాలు హరించబడి నవజాత శిశువులా పవిత్రంగా తయారవుతారని ముస్లింల విశ్వాసం అన్నారు.

వైద్యుల నిర్లక్ష్యంతో గర్భంలో బిడ్డ మృతి

రెండు రోజుల తర్వాత గుర్తించిన తిరుపతి వైద్యులు

కోడూరులో ఓ ప్రైవేటు ఆస్పత్రి వైద్యులపై బాధితుల పిర్యాదు

రైల్వేకోడూరు: వైద్యోనారాయణహరి అంటుంటారు. ఇందుకు వ్యతిరేకంగా మారింది. ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో పసిప్రాణాలు గాలిలోకలుస్తున్నాయి. వైద్యులు నిర్లక్ష్యంతో కడుపులోని బిడ్డ రెండురోజుల కిందటే చనిపోయింది. దీన్ని ఇతర ప్రాంతాల వైద్యులు గుర్తించారు. దీంతో పెద్దప్రాణానికి ముప్పువచ్చింది. వైద్యులు పెద్దప్రాణాన్ని కాపాడారు. బాధితుల కథనం మేర కు వివరాల్లోకెళితే... రైల్వేకోడూరు మండలం అనంతరాజుపేట వాసి కొత్తపేట గౌతమికి మొదటి కాన్పులో పాపపుట్టింది. మళ్లీ గర్భం దాల్చింది. రైల్వేకోడూరులోని ఒకప్రైవేటు ఆస్పత్రిలో చూపించుకుంటున్నారు. 9వనెల వచ్చింది. ప్రసవం సమయం చెప్పాలని వైద్యురాలిని 24వతేదీన సంప్రదించారు. వైద్యులు పరీక్షచేసి బీపీఉందని మాత్రలు వేసుకుంటే సరిపోతుందనడంతో ఇంటికి వచ్చేశారు. కడపునొప్పి ఉండగా 25వతేదీన వినాయకచవితి పండుగ సందర్భంగా వైద్యురాలు లేదనడంతో వెనుతిరిగారు. 26వతేది



ఆడబిడ్డ మృతదేహం

ఉదయాన్నే మళ్లీ ప్రసవ తేదీ కోసం వచ్చారు. ఆస్పత్రిలో స్కానింగ్ రాయించారు. రక్తహీనత ఉందని మాత్రలు రాయించారు. సెలైన్ కూడా ఎక్కించాలని సూచించారు. దీంతో చికిత్స చేయించుకుని వెళ్లారు. అదేరోజున కడుపు నొప్పి ఎక్కువగా ఉందని మళ్లీ ఆస్పత్రికి రావడంతో వైద్యురాలు తిరుపతికి వెళ్లమని చెప్పడంతో హుటాహుటిన తిరుపతిలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రికి వెళ్లారు. అక్కడ 26వతేది రాత్రి గర్భంలోనే బిడ్డ చనిపోయిందని చెబుతూ బయటకు తీసివేశారు. తిరుపతి వైద్యులు పెద్దప్రాణాన్ని కాపాడారు. కోడూరులో వైద్యుల నిర్లక్ష్యంతోనే ఇలా జరిగిందని, బుధవారం పోలీసులకు పిర్యాదు చేశామని బాధితులు వివరించారు.

వైద్యులు ఏమంటున్నారంటే...

వైద్యులు ఏరోగినైనా చంపాలని అనుకోరని, కాపాడాలనే చూస్తారని కోడూరు వైద్యులు రత్నం తెలిపారు. గౌతమి తమ ఆస్పత్రిలోనే చికిత్స చేయించుకున్నారన్నారు. 26న వచ్చారని స్కానింగ్‌చేసి గర్భంలో బీపీతో బిడ్డ తగ్గిపోతోందని బిడ్డతల్లికి, బంధువులకు తెలిపామన్నారు. వచ్చిన రోజు కూడా తల్లికి రక్తస్రావం అవుతుందని రాత్రిఅయినా తన సతీమణి వైద్యురాలు వచ్చి పరీక్షచేస్తే ఉమ్మనీరు తగ్గిపోయిందని, వెంటనే ఉమ్మనీరు ఎక్కించాలని సూచించామన్నారు. అంతేకాకుండా వెంటనే తిరుపతి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలని, అంబులెన్స్ కూడా మాట్లాడి పంపామన్నారు. బీపీవల్ల ఇలాంటి సమస్యలు వస్తాయని బిడ్డచని పోవడానికి తాము కారణం కాదన్నారు.

జ్వరాలు అదుపు చేయండి : డీఎంహెచ్‌ఓ



చింతరాజుపల్లె అరుంధతివాడలో పారిశుధ్యాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ రామిరెడ్డి

ఒంటిమిట్ట: జ్వర బాధితులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి రామిరెడ్డి ఆదేశించారు. 'విజృంభిస్తున్న విషజ్వరాలు 150మందికి అస్వస్థత' అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంపై స్పందించిన ఆయన చింతరాజు పల్లె అరుంధతీవాడను సందర్శించారు. జ్వరపీడితులతో మాట్లాడారు. పరిసరాలను నీటి ట్యాంకును, బోరును పరిశీలించారు. తాము జ్వరాలతో బాదపడుతుంటే వైద్యసిబ్బంది మాత్రలతోనే సరిపెడుతున్నారని డీఎంహెచ్‌ఓకు ఫిర్యాదు చేశారు. విధిలేక ప్రైవేటు ఆస్పత్రులకు వెళుతున్నామన్నారు. డీఎంహెచ్‌ఓ స్పందిస్తూ గ్రామంలో జ్వరాలు అదుపు చేసేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని వైద్యాధికారి రాజశేఖర్‌ను ఆదేశించారు. జ్వరాలకు ముందస్తు చర్యలతో మంచి వైద్యం అందించి ఉంటే ఇంత తీవ్రత పెరిగేది కాదన్నారు. గ్రామంలో పరిశుభ్రత లోపించడంతోనే జ్వరాలు ప్రబలుతున్నాయన్నారు. మురికి నీటిని రోడ్లపైకి వదలకుండా ఇళ్ళముంగిట గుంతలు తీసి నింపాలని ప్రజలకు సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రజల బాధ్యత అని ఆయన చెప్పారు. తాను మరోమారు గ్రామాన్ని సందర్శిస్తానని, అప్పటికల్లా పరిశుభ్రత నెలకొని జ్వరాలు పూర్తిగా తగ్గిపోవాలని వైద్యసిబ్బందిని ఆదేశించారు.

డీఎంహెచ్‌ఓ రామిరెడ్డి ఆదేశం మేరకు చింతరాజుపల్లె అరుంధతివాడలో బుధవారం నుంచి వైద్యాధికారి రాజశేఖర్ అధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. పారిశుధ్యం మెరుగు కోసం అరుంధతివాడలో చర్యలు చేపట్టాలని రాజంపేట డీఎల్‌పీఓ రమణ పంచాయితీ అధికారులను ఆదేశించారు. ఆయన అరుంధతివాడను సందర్శించి ఇళ్ళ పరిసరాలను పరిశీలించి జ్వరపీడితులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డి సుబ్బరాయుడు, పంచాయితీ కార్యదర్శి రమణారెడ్డి, టీడీపీ నేతలు బొడ్డే లక్ష్మీనారాయణ, ఎంపీహెచ్‌ఈఓ వెంకటరెడ్డి, డార్మెటాలజీ రాజమౌళి, మలేరియా సబ్‌యూనిట్ అదికారి సుబ్బరాయుడు, పీహెచ్‌ఎన్ ఉమామహేశ్వరి, సూపర్‌వైజర్ మహబూబ్ బాషా ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి తీవ్రగాయాలు

రాయచోటిటౌన్: పట్టణంలోని ఎస్ఎన్‌కాలనీ, రాయచోటి- రాజంపేట మార్గంలోని నాయునివారిపల్లె సమీపంలో బుధవారం జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం మేరకు వివరాల్లోకెళితే... మదనపల్లె రోడ్డులో క్రిష్ణాపురం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద ఊరేగింపుగా వెళుతున్న వెంకటేష్ ద్విచక్రవాహనంపై వెళుతూ ఆటోకు ఢీకొని కిందపడిపోయాడు. అపస్మారక స్థితిలో పడి ఉన్న వెంకటేష్‌ను వెంటనే స్థానికులు ఆటోలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కలకడ మండలానికి చెందిన బడేఖాన్ ద్విచక్రవాహనంపై రాజంపేట వైపు వెళుతుండగా రాయచోటి- రాజంపేట మార్గంలోని నాయునివారిపల్లె వద్ద కుక్కను ఢీకొన్న బడేఖాన్ రోడ్డు పక్కన పడిపోయాడు. స్థానికులు బడేఖాన్‌ను చికిత్స నిమిత్తం రాయచోటి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు ఎస్ఐ మహమ్మద్‌రఫీ ఆధ్వర్యంలో ఆస్పత్రి చేరుకుని ప్రమాదాలపై విచారించి కేసు నమోదు చేశారు.

రెండు బైకులు ఢీ ఐదుగురికి గాయాలు

పోరుమామిళ్ల: కొండుగారిపల్లె సమీప నరవ వద్ద రెండు బైకులు ఢీ కొనడంతో ఐదుగురికి గాయాలయ్యాయి. చిన్నాయపల్లె వాసి ఓబులేసు కుమారుడు చరణ్‌కు జ్వరం రావడంతో తండ్రి చిన్నఓబయ్యతో కలసి పోరుమామిళ్లకు మోటారుబైకులో వస్తుండగా చల్లగిరిగెల వాసి కొండయ్య, జి. గుర్రయ్య, మంగనపల్లెకు చెందిన దగ్గుపాటి గుర్రయ్య పోరుమామిళ్ల నుంచి చల్లగిరిగెలకు వెళుతుండగా ఈ రెండు బైకులు ఢీకొన్నాయి. సంఘటనలో చల్లగిరిగెలు చెందిన పిం. కొండయ్య, డి. గుర్రయ్యకు కాళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. చిన్నఓబయ్యకు తీవ్రంగా గాయాలయ్యాయి. ఓబులేసుకు, చరణ్‌కు కూడా గాయలవడంతో వీరిని చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాస్పత్రికి తీసుకుని వచ్చారు. గాయాలు తీవ్రం కావడంతో ప్రథమచికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కడపకు తరలించారు. ఈ మేరకు పోరుమామిళ్ల ఎస్ఐ పెద్దఓబన్న కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బండలాగుడు పోటీల్లో ప్రొద్దుటూరు ఫస్ట్



బండను లాగుతున్న ఎద్దులు

బద్వేలు టౌన్: వినాయక చవితి సందర్భంగా నిర్వంచిన బండలాగుడు పోటీల్లో ప్రొద్దుటూరు మండలం చౌటపల్లె వాసి మార్తల చంద్రమోహన్‌రెడ్డి ఎద్దులు ప్రథమ బహుమతి సాధించాయి. సిద్దవటంరోడ్డులో ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయక వార్షికోత్సవ కమిటీ బండలాగుడు పోటీలను నిర్వహించారు. ఇందులో చౌటపల్లె ఎద్దులు ప్రథమ బహుమతి, రాజుపాలెం వాసి కె. హుస్సేన్‌పీరా ద్వితీయ, కర్నూలు జిల్లా డోన్ మండలానికి చెందిన గురునాథ్ ఎద్దులు తృతీయ, నాలుగో బహుమతులు అందుకున్నాయి. బద్వేలులో ఎన్నడూలేని విధంగా వినాయక చవితికి బండలాగుడు నిర్వహించడంతో వేలాది మంది ప్రజలు తరలివచ్చారు. మొదటి బహుమతిని శివరామ క్రిష్ణానగర్ వాసి సంగ్రా శ్రీనివాసయాదవ్ అందజేయగా, రెండవ బహుమతిని ఎల్లారెడ్డి, 3వ బహుమతిని వెంకటరమణారెడ్డి, 4వ బహుమతిని గోపాల్‌రెడ్డి అందించారు.

మోటారు బైక్‌ల రాకెట్ ముఠా అరెస్టు

21 వాహనాలు స్వాధీనం ● నిందితులు విద్యావంతులే

కడప, క్రైం: వాళ్లంతా ఉన్నత విద్యావంతులే.. జల్సాలకు అలవాటుపడి ఈజీ మనీపై గురిపెట్టారు. సులువుగా డబ్బు సంపాదించాలంటే దొంగతనాలు చేయాలనుకున్నారు. అంతే ఐదుగురు ముఠాగా ఏర్పడ్డారు. కనిపించిన మోటారు సైకిళ్లను మాయం చేశారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 21 బైకులకు స్పాట్ పెట్టారు. నిందితులంతా చదువుకుని ఉన్నత స్థానాలకు వెళ్లాల్సిన వారు కావడం గమనార్హం. మోటారు బైక్‌ల రాకెట్ ముఠా సభ్యులు ఐదుగురిని కడప సీసీఎస్ పోలీసులు మంగళవారం సాయంత్రం కడప-రాజంపేట రోడ్డులోని పాతబైపాస్ సర్కిల్ వద్ద అరెస్టు చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఎస్పీ అట్టాడ బాబూజీ, అదనపు ఎస్పీ శ్రీనివాసరెడ్డి, సీసీఎస్ డీఎస్పీ నాగేశ్వరరెడ్డితో కలిసి విలేకరులకు నిందితుల వివరాలు వెల్లడించారు. ప్రొద్దుటూరు పట్టణం వెంకటేశ్వర పేటకు చెందిన గంధం విష్ణు కడప నగరంలో బీపీటీ సెకండియర్ చదువుతున్నాడు. స్నేహితులైన కడప నబీకోట వాసి పోసా మధుసూదన్ అలియాస్ మధు, రవీంద్రనగర్‌కు చెందిన చల్లా సుదర్శన్ (మెడికల్‌రెప్), చెంగాల శ్రీనివాస్ అలియాస్ శ్రీ కడప భవానీ



నిందితుల వివరాలు తెలియజేస్తున్న ఎస్పీ బాబూజీ

నగర్‌కు చెందిన జల్లా శివకుమార్ అలియాస్ శివ (ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి). జల్సాలకు అలవాటుపడి ద్విచక్రవాహనాలను దొంగతనం చేసి వాటిని విక్రయించి వచ్చిన డబ్బుతో జల్సా చేసేవారు. కడప, ప్రొద్దుటూరు, రాయచోటి, మైదుకూరు, పులివెందుల ప్రాంతాల్లో పార్కింగ్ చేసిన బైకులను ఈ ముఠాసభ్యులు చోరీలు చేశారు. సీసీ కెమెరాల ద్వారా నిందితులను గుర్తించి వారిపై నిఘా వుంచామన్నారు. దొంగిలించిన బైకులను ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లి విక్రయించేందుకు వెళుతున్నట్లు సీసీఎస్ పోలీసులకు సమాచారం వచ్చింది. సిబ్బంది ముఠా సభ్యులపై నిఘా వుంచి రాజంపేట పాతబైపాస్ రోడ్డు వద్ద నిందితులను అరెస్టు చేసి వారి నుంచి రూ.10లక్షల20 వేలు విలువైన 21 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

తల్లిదండ్రులు బాధ్యత వహించాలి : ఎస్పీ

ఇటీవల దొంగతనాల కేసుల్లో ఎక్కువ విద్యార్థులు, యువతే వున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల పట్ల వారి తల్లిదండ్రులు ప్రత్యేక నిఘా వుంచాలని ఎస్పీ బాబూజీ అట్టాడ పేర్కొన్నారు. పిల్లలు తిరిగే వాహనాలు వారి ప్రవర్తనపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తుండాలని సూచించారు. లగ్జరీకి అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్నారని పిల్లల పట్ల చాలా మంది బాధ్యత వహించకపోవడంతో వారు తప్పుడు మార్గంలో పయనిస్తున్నారన్నారు. బాగా చదువుకుని ఉన్నతస్థాయికి పోవాల్సిన విద్యార్థులు జల్సాల కారణంగా తప్పుడు మార్గాలవైపు వెళుతూ వారి జీవితంతో పాటు వారి కుటుంబ సభ్యులను రోడ్డుకు ఈడ్చుతున్నారన్నారు. ద్విచక్రవాహనదారులు ప్రతి రెండేళ్లకోసారి కొత్త బీగాలు మార్చుకోవాలని సూచించారు. వీల్‌లాక్‌ను కూడా ఏర్పాటు చేసుకుంటే బండి సురక్షితమన్నారు. వాహనాలను నిర్లక్ష్యంగా పార్కింగ్ చేయకూడదన్నారు. వ్యాపారులు దుకాణాల ఎదుట సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే చోరీలను అరికట్టవచ్చన్నారు.

సిబ్బందిని అభినందించిన ఎస్పీ

మోటారు బైకుల ముఠా సభ్యులు ఐదుగురిని అరెస్టు చేయడంలో కీలకపాత్ర పోషించిన సీసీఎస్ డీఎస్పీ నాగేశ్వరరెడ్డి, ఎస్ఐలు నాగరాజు, జీవన్‌రెడ్డి, ఆర్.మోహన్, కుళాయప్ప, సిబ్బంది నాగమల్లయ్య, విశ్వనాథరెడ్డి, సతీష్ కుమార్, రమణ, పీఆర్‌వీ రాజు, బాష, బి.బాలరాజు, శ్యాంప్రసాద్, ప్రభు, సుధాకర్‌రెడ్డిని ఎస్పీ అభినందించారు. వారికి నగదు రివార్డులను అందజేశారు.

70 మందికి కంటి వైద్య చికిత్సలు



సుండుపల్లె: మండల కేంద్రంలోని వినాయక నగర్‌లో బుధవారం సురేంద్ర సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ వారు 70 మందికి కంటి వైద్య చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఈ చికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. అలాగే మధ్యాహ్నం వినాయక నిర్వహణ కమిటీ వారు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కాగా చెన్నంశెట్టిపల్లెలో వినాయకుని విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

చెరువులు, కుంటలకు జలకళ

● తాగు, సాగునీటికి తీరిన కష్టాలు ● పంటల సాగుకు సంసిద్ధమవుతున్న రైతన్నలు

రాజంపేట రూరల్

మండల వ్యాప్తంగా 15రోజులుగా ఒక మోస్తారు వర్షాలు కురుస్తుండడంతో చెరువులు, కుంటల్లో నీరు చేరుతోంది. దీంతో తాగు, సాగునీటి కష్టాలు తీరాయంటూ మండలవాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని చుట్టుపక్కల ఉన్న కాలువలు, కుంటలు, చెరువుల్లోని గుంతల్లోకి వర్షపు నీరు చేరింది. చాలా వరకు వర్షం సకాలంలో కురవకపోవడం, వరిపంటలను సాగు చేయడానికి సాహసించని రైతన్నల్లో ఆశ చిగురించి మేలు జాతి రెండు మూడు నెలల్లోనే చేతికొచ్చే బుడ్డల వరిపైరును సాగు చేయడానికి ముమ్మర యత్నాలు చేస్తున్నారు. కేవలం వరిపంటే కాకుండా రాజంపేట మండల గ్రామాల్లో విస్తారంగా సాగు చేసే అరటిపంట కూడా ఈ సారి పిలకలు నాటి తోటలను



పోలిచెరువులో చేరిన వర్షపు నీరు



కుంటల్లోకి చేరిన నీరు

పెంచుకోవడానికి అనువైన సమయంగా భావించడంతో రైతు పొలాన్ని పూర్తి స్థాయిలో సాగు చేస్తున్నారు. ఇప్పటికే వేల ఎకరాల్లో సాగవుతున్న అరటిపంట ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా అదనంగా పంటను సాగు చేసేందుకు ఆస్కారం ఉంది. దీంతో తొలిఏట వానలు రైతన్నలకు ఆశాజనకంగానే ఉన్నాయి. ఎందుకంటే కుంటల్లో, చెరువుల్లో నీరు చేరడం వల్ల భూగర్భజలాలు పెరగనున్నాయి. వ్యవసాయ బోర్లను ఆడించకపోవడం కూడా రైతులకు కలిసొచ్చే అంశంగా చెప్పుకోవచ్చు.

కంప్యూటర్ సైన్స్ అధ్యాపకుడి పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

రాజంపేట రూరల్ : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రమణరాజు తెలిపారు. పదవీ విరమణ పొందిన లెక్చరర్‌లకు ప్రథమ ప్రాధాన్యత ఉంటుందని, మిగిలిన వారు ఎంసీఏ గానీ ,బీటెక్ గానీ చదివిన అభ్యర్థులు ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. దరఖాస్తులకు 1వ తేదీ చివరి రోజుగా గడువు ఇవ్వడం జరిగింది.

నేడు మిట్టమీదపల్లెలో రెవెన్యూ సదస్సు

రాజంపేట రూరల్ : రాజంపేట మండలం మిట్టమీదపల్లె గ్రామ పంచాయతీలో గురువారం రైతు సేవలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆర్ఐ సునీల్‌కుమార్ తెలిపారు. గ్రామంలోని రెవెన్యూకు సంబంధించిన సమస్యలను గుర్తించడంతో పాటు ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి తహాశీల్దార్ శిరీష, ఆర్ఐ, వీఆర్వో, మండల సర్వేయర్లు హాజరవుతారన్నారు.

అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ సక్రమంగా ఉండాలి

వీరబల్లి: అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ సక్రమంగా ఉండాలని రాయచోటి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తులశమ్మ పేర్కొన్నారు. ఇందులో భాగంగా బుధవారం మండల పరిధిలోని యర్రంరాజుగారిపల్లె, ఓదివీడు కస్పాల్లో గల అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె రికార్డులను పరిశీలించడంతో పాటు ప్రభుత్వం నుంచి కేంద్రాలకు సరఫరా అవుతున్న పౌష్టికాహారాన్ని పిల్లలు, బాలింతలు, గర్భవతులకు సక్రమంగా అందిస్తున్నారా లేదా అనే విషయంపై ఆరాతీశారు. అలాగే ప్రభుత్వం సరఫరా చేసే బియ్యం, బేడలు, నూనెతో పాటు పాలు, గుడ్లు, 0 నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలతో పాటు గర్భవతులకు, బాలింతలకు తప్పనిసరిగా అందించాలన్నారు. రికార్డులు సక్రమంగా నిర్వర్తించకపోతే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

సుండుపల్లె: మండల కేంద్రం సమీపంలోని క్రిష్ణానగర్‌కు వెనుకభాగాన బుధవారం పేకాట ఆడుతున్న 5 మందిని అదుపు లోకి తీసుకుని 64,500 నగదును, సెల్ ఫోన్లను స్వాధీన పర్చుకున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ ఆంజినేయులు తెలిపారు.

సినిమా గైడ్

రాజంపేట

సమద్ :వివేకం
సుదర్శన్ :నేనే రాజు నేనే మంత్రి
పీవై : ఫిదా
బీఎస్: ఆనందోబ్రహ్మ
ఎన్ఎస్ఆర్: జయజానకి నాయక

8లోగా ఎంఆర్ వ్యాక్సిన్ వందశాతం

హెల్త్ సబ్‌సెంటర్లపై ప్రత్యేక దృష్టి - డీఎంహెచ్‌వో రామిరెడ్డి



రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో రామిరెడ్డి

నందలూరు : రూబెల్లా, మీజిల్స్ అనే ప్రాణాంతకర వ్యాధుల నిర్మూలనకు ప్రవేశపెట్టిన ఎంఆర్ వ్యాక్సిన్‌ను సెప్టెంబరు 8వ తేదీలోగా వంద శాతం పూర్తి చేస్తామని డీఎంహెచ్‌వో రామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.
అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆగస్టు 1వ తేదీ నుంచి ప్రారం భించిన ఎంఆర్ వ్యాక్సిన్‌ను 9నెలల నుంచి 15సంవత్సరాలలోపు పిల్లలకు వేసి ఇప్పటికి 96.5శాతంపూర్తి చేయడం జరిగిందన్నారు. సెప్టెంబర్ 8వ తేదీలోగా మిగిలిన వారకి వేసి 100శాతం పూర్తి చేస్తామన్నారు. ఒంటిమిట్ట మండలంలోని చింతరాజుపల్లెలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ గ్రామంలో ఇంటిలో ప్రతి ఒక్కరూ వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్నారని డీఎల్‌పీవో మలేరియా సబ్‌యూనిట్ అధికారి ఆధ్వర్యంలో ఫ్లోరినేషన్ చేయడం జరిగిందన్నారు. అక్కడ జ్వరాలు తగ్గే వరకు వైద్యశిబిరాన్ని కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవో వెంకటరెడ్డి, ఇపిడియాలజిస్ట్ ఖాజామొహద్దీన్, డాక్టర్లు వెంకటచంద్రారెడ్డి, షమీరాభాను, సీహెచ్‌వో పిల్లి పిచ్చయ్య, హెల్త్ సూపర్‌వైజర్ జయరామయ్య, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

అటవీ అధికారుల నాకా బందీ

ఒంటిమిట్ట : ఒంటిమిట్ట అటవీ రేంజ్ పరిధిలోని కొత్తమాధవరం, నందలూరు చెక్‌పోస్టుల వద్ద బుధవారం అటవీ అధికారులు నాకాబందీ చేపట్టారు. అటవీ రేంజ్ అధికారి సుప్రియ, సెక్షన్ ఆఫీసర్ రవికుమార్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం 6గంటల నుంచి గురువారం ఉదయం 6గంటల వరకు ప్రధాన రహదారిపై తిరిగిన అనుమానిత వాహనాలను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌ను అరికట్టడంలో భాగంగా వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

2019లో మళ్లీ టీడీపీదే అధికారం



మాట్లాడుతున్న ఆర్టీసీ మాజీ రీజనల్ చైర్మన్ ఎద్దల సుబ్బరాయుడు, టీడీపీ నేతలు

రాజంపేట : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 2019 ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొంది 4వ సారి ముఖ్యమంత్రి కావడం తథ్యమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఆర్టీసీ మాజీ రీజనల్ చైర్మన్ ఎద్దల సుబ్బరాయుడు, నందలూరు మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు పల్లె సుబ్రమణ్యం, రాజంపేట మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యోగీశ్వర్‌రెడ్డి, జిల్లా తెలుగుదేశం అధికార ప్రతినిధి రామ్మోహన్‌నాయుడు లు వెల్లడించారు. బుధవారం రాజంపేటలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీ వైసీపీ ఇక భవిష్యత్ లేదని, వచ్చేది తెలుగుదేశమేనన్నారు. ఇందుకు నిదర్శనం నంద్యాల ఉప ఎన్నికేనన్నారు. 13రోజుల పాటు ప్రతి పక్ష నాయకుడు జగన్ నంద్యాలలో ఇంటింటా ప్రచారం చేసినా ప్రజలు చంద్రబాబునాయుడుపై నమ్మకంతో సుమారు 28వేల ఓట్ల మెజారిటీని కట్టబెట్టారంటే తెలుగుదేశంపై ప్రజలకు ఉన్న నమ్మకమన్నారు. నవ్యాంధ్ర రాజధాని ప్రపంచంలోనే అగ్రగ్రామిగా నిర్మించాలన్నా, ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా అభివృద్ధి చెందాలన్నా, బలిజలు, కాపులు బీసీల్లో చేరాలన్నా చంద్రబాబునాయుడు నాయకత్వమే శరణ్యమన్నారు. రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి నంద్యాలలో టీడీపీ అభ్యర్థి గెలుపు విషయంలో ఎంతో శ్రమపడ్డారని అభినందనలతో ముంచెత్తారు. వచ్చే ఎన్నికల్లో మేడా మల్లికార్జునరెడ్డి రాజంపేట ఎమ్మెల్యేగా రెండవ సారి గెలుపొందడం, మంత్రి కావడం తథ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నేడే రాజంపేటలో ఎరుకుల సమావేశం

రాజంపేట టౌన్ : రాజంపేట పట్టణంలో గురువారం ఉదయం 10.30గంటలకు ఎరుకుల కులస్తుల సమావేశం జరుగుతుందని ఆ సంఘ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎరుకుల జెండాను ఎగురవేసి ఎరుకులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నామని వారు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎరుకుల జాతి స్వీయ గౌరవ పోరాటం నిర్వహించి సామాజిక న్యాయం, రాజకీయ ప్రాధాన్యత తదితర అంశాలపై చర్చిస్తామన్నారు.

వివాదాస్పదంగా నందలూరు

ఆసుపత్రి సూపరింటెండెంట్ వ్యవహారం

● సబ్‌సెంటర్‌లకు వెళ్లకుండా రిజిష్టర్‌లో హాజరవుతున్నట్లు కలెక్టర్‌కు ఫిర్యాదు ● ఆందోళనకు రంగం సిద్ధం



రాజంపేట : జిల్లాలో ప్రధానంగా అధికార పార్టీ ఏకైక ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి సొంత మండలమైన నందలూరు కేంద్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ నిర్లక్ష్య వ్యవహారం వివాదాస్పదంగా మారుతోంది. నందలూరు ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న డాక్టర్ వెంకటచంద్రారెడ్డి వ్యవహార తరుపై మండల ప్రజలు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. డాక్టర్‌గా వ్యవహరించాల్సిన వ్యక్తి యాక్టర్‌గా మారి మండలంలో ఉండే సుమారు 9సబ్‌సెంటర్‌లకు వెళ్లకుండా వెళుతున్నట్లు తన అసిస్టెంట్ అయిన ఎంపీహెచ్‌పీ జయరామయ్య ద్వారా రిజిష్టర్లు తెప్పించుకొని సంతకాలు చేసి మండల ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుత వర్షాకాలంలో ప్రధానంగా సీజనల్ వ్యాధులతో పాటు విషజ్వరాలు, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికున్‌గున్యా వ్యాధులు మండలంలో ప్రబలుతున్నాయని, అయితే మండల డాక్టర్ ఎక్కడా పర్యటించకుండా మండల కేంద్రానికి వచ్చి రిజిష్టర్‌లో సం తకాలు చేసి తాను బాగా పనిచేస్తున్నట్లు నటించివెళ్ళడం దారుణమన్నారు. సోమశిల బ్యాక్ వాటర్ పరిధిలోని పొత్తపి, కోనాపురం, చింతకాయలపల్లె, టంగుటూరు, లేబాక తదితర చుట్టుపక్కల గ్రామాల్లో దోమలు విపరీతంగా పెరిగిపోయి వందలాది మంది విషజ్వరాల పాలై ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆయా గ్రామాల సబ్‌సెంటర్‌లు సరిగ్గా పని చేయకపోవడంతో వారందరూ తిరుపతి, నెల్లూరు ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకుంటున్నారన్నారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు వస్తే ప్రతి వ్యక్తి కనీసం రూ.20వేలు తక్కువ లేకుండా వారం రోజులు ప్రధాన ఆసుపత్రిలో ఉండాల్సి వస్తోందని కలెక్టర్‌కు పంపిన ఫిర్యాదులో మండలవాసులు పేర్కొన్నారు. ఈ సమయంలో ఆసుపత్రి సూపరింటెం డెంట్ సక్రమంగా పనిచేయడం లేదన్నారు. మండల కేంద్రంలో అతిపెద్దదైన నందలూరు లో అందున అధికార పార్టీ ఏకైక ఎమ్మెల్యే సొంత మండలంలో ఇలా విధులు నిర్వహిం చకపోతే అటు అధికార పార్టీకి, ప్రధానంగా ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందన్నారు. రాజంపేట మండలంలోని నవోదయ విద్యాలయంలో సంబందిత డాక్టర్ అక్కడ విద్యార్థులకు వైద్యపరీక్షల కోసం అక్కడికి వెళ్ళి కాలయాపన చేయడంతగదన్నారు. వెనువెంటనే సంబందిత డాక్టర్‌పై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని లేదంటే ప్రత్యక్ష ఆందోళనకు సిద్దమవుతా మని కలెక్టర్ పంపిన నివేదికలో మండల వాసులు, పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు.

ప్రజాసేవే మానవతా సంస్థ లక్ష్యం



కర్ణా కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

సుండుపల్లె: ప్రజలకు సేవలందించడమే మానవత సంస్థ లక్ష్యమని సంస్థ జిల్లా శాంతి ర్యాలీ అధ్యక్షుడు సహదేవరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణంలో మానవత సంస్థ నూతన కమిటీ సంస్థ కన్వీనర్ ఆనందరెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేదలకు పలు ఆర్థిక స హకారాలు అందిస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా బాడీ ఫ్రిజర్లు, అంబులెన్స్ వాహనాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మానవత సంస్థ మండల కన్వీనర్ యర్రపురెడ్డి ఆనందరెడ్డి మాట్లాడుతూ త్వరలో సంస్థకు తమ యర్రపురెడ్డి కుటుంబం ద్వారా మండలానికి అంబులెన్స్ వాహనాన్ని తమ సొంత నిధులతో అందజేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు అలాగే సంస్థలో పనిచేసే వారు కూడా సంస్థకు మంచిపేరు తెచ్చి నిరుపేదలకు సహాక సహకారాలు అందజేయడంలో ముందుండాలని తెలిపారు. ఇటీవల రహదారి ప్రమాదంలో తిమ్మసముద్రంకు చెందిన కర్ణాకు కాలు గాయం అయిన నేపథ్యంలో ఇబ్బందులో ఉన్న వారి కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

నూతన కమిటీ ఏర్పాటు

మానవత సంస్థ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి, సెక్రటరీ ఆరీఫుల్లా, ట్రెజరర్‌గా రుద్రరాజు క్రిష్ణంరాజు, ఎగ్జిక్యూటీవ్ మెంబర్లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ ఇస్మాయిల్, సంస్థకో చైర్మెన్ శివకుమార్‌నాయుడు, నాగార్జున, స్టేట్‌బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, సింగిల్ విండో అధ్యక్షులు రామక్రిష్ణారెడ్డి, ఉప సర్పంచ్ సిరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని వీడకండి



ప్రజలతో మాట్లాడుతున్న మోదుగుల పెంచలయ్య

నందలూరు : తెలుగుదేశం పార్టీ నుంచి మారే నిర్ణయాన్ని విరమించుకోవాలని పాటూరు పంచాయతీ ఎగువకుమ్మరపల్లె గ్రామస్తులకు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మోదుగుల పెంచలయ్య సూచించారు. బుధవారం గ్రామానికి వచ్చిన ఆయన మాట్లాడుతూ బీసీలు, బలిజలు మొదటి నుంచి తెలుగుదేశం పార్టీలోనే ఉన్నారన్నారు. గ్రామంలోని 35సర్వేనెంబర్‌లో 3.98ఎకరాల కాలువ పోరంబోకు స్థలం ఉందని ఆ మొత్తం భూమిని రెవెన్యూ అధికారులు సర్వే చేయకుండా కేవలం ఆలయ భూమిని మాత్రమ సర్వే చేశామని తెలిపి ఆలయ గోడను తొలగిస్తే ఎట్లా అన్నారు. కార్యక్రమంలో బి.బాబు, రాజేంద్రబాబు, మోహన్ కృష్ణయ్య, శ్రీనివాసులు, వెంకటయ్య, సంటయ్య, బాలయ్య, సుబ్బరాయుడు, శివశంకర్, మహిళలు పాల్గొన్నారు.

పెన్నాలో చెక్‌డ్యాం నిర్మిస్తే ఆందోళన చేస్తాం

-మండల టీడీపీ నేతలు



నిరసన తెలుపుతున్న టీడీపీ నాయకులు

సిద్దవటం : మండల పరిధిలోని లింగంపల్లె వద్ద పెన్నానది పై చెక్‌డ్యాం నిర్మిస్తే ఆందోళనలు చేస్తామని సొసైటీ అధ్యక్షుడు జగదీష్‌కుమార్‌రెడ్డి, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు మల్లు సంజీవరెడ్డి, ఎంపీపీ ఆర్.నరసింహారెడ్డి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు జవహర్‌బాషాలు హెచ్చరించారు. కడప మున్సిపాలిటీకి తాగునీటి సరఫరా నిమిత్తం మండలంలోని లింగంపల్లె వద్ద పెన్నా నదిలో చెక్ డ్యాం నిర్మాణానికి ఈనెల 21వ తేదీన రూ.10.71కోట్లతో టెండర్లను పిలువడం తగదన్నారు. దీంతో దిగువ భాగంలో ఉన్న సిద్దవటం, ఒంటిమిట్ట మండలాలకు తాగు, సాగునీటి సమస్య మరింతగా తలెత్తుతుందన్నారు. మాధవరం, సిద్దవటం, ప్రాంతాలలో ప్రపం చ బ్యాంకు నిధులతో రూ.4.30కోట్లతో నిర్మించిన తాగునీటి పథకాల నిరుపయోగంగా మారే అవకాశం ఉందన్నారు. అలాగే ఏపీఎస్పీ 11వ బెటాలియన్ రక్షక భటులకు కూడా నీటి కొరత ఏర్పడుతుందన్నారు. చెక్‌డ్యాం నిర్మించే మార్గం ఖాదర్‌బంగ్లా-మాచుపల్లె మధ్యలో నిర్మిస్తే వంతెన సమస్య కూడా తీరుతందన్నారు. దీనిపై ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి ఫోన్ ద్వారా విలేక రులతో మాట్లాడుతూ లింగంపల్లె పెన్నాలో చెక్‌డ్యాంను నిర్మించడం వల్ల దిగువనున్న రైతులు చాలా నష్టపోతారని, ఈ విషయంపై జిల్లా కలెక్టర్ బాబూరావునాయుడుతో చర్చించానన్నారు. దిగువ ప్రజలకు అన్యాయం జరిగితే సహించేది లేదని ప్రజల పక్షాన ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు ఎస్.మోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు సోదినపల్లె సుబ్బారెడ్డి, పార్ల రమణ, రాజశేఖర్‌యాదవ్, వెంకటసుబ్బయ్య, నాయుడు, హేమంతురెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ దశరథ రామయ్యనాయుడు, మండల బీసీ ప్రధాన కార్యదర్శి సి.కృష్ణయ్యయాదవ్, తెలుగుయువత అధ్యక్షులు పుత్తా సుధీర్‌కుమార్, నగేష్‌నాయుడు, రాజేంద్రప్రసాద్, పాల్గొన్నారు.

రామయ్య సన్నిధిలో గుంతకల్ రైల్వే జోన్ డీఐజీ



బలిపీఠానికి మొక్కుతున్న డీఐజీ

ఒంటిమిట్ట : ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామి దేవాలయాన్ని బుధవారం గుంతకల్ రైల్వేజోన్ డీఐజీ శాంతారామ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఏకశిలా రామున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం అర్చకులు రాఘవాచార్యులు, పవన్‌కుమార్‌ల ద్వారా ఆలయ చరిత్రను తెలుసుకొని శిల్పసంపదను వీక్షించారు.

ఒంటిమిట్టలో దివ్యదర్శనం భక్తులు

ఒంటిమిట్ట : ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామి దేవాలయాన్ని బుధవారం రాత్రి ప్రకాశం జిల్లాకు చెందిను సుమారు 150మంది దివ్యదర్శనం భక్తులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఏకశిలా రామున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అర్చకులు నరసింహాచారి ద్వారా ఆలయ చరిత్రను తెలుసుకున్నారు.

10మద్యం బాటిళ్ళు - వ్యక్తి అరెస్ట్

సిద్ధవటం : పది మద్యం బాటిళ్ళు స్వాధీనం చేసుకొని అట్లూరు మండలానికి చెందిన బాలయ్య అనే వ్యక్తిని అరెస్ట్ చేశామని ఎక్సైజ్ సీఐ విశ్వేశ్వరరావు తెలిపారు. అట్లూరు మండలం మద్దూరు కాలనీకి చెందిన కడప బాలయ్య అక్రమంగా మద్యంతీసుకొని సిద్దవటం నుంచి ఆటోలో వస్తుండగా జంగాలపల్లె క్రాస్‌రోడ్డు వద్ద అతనిని అదుపులోకి తీసుకొని బుధవారం కోర్టుకు హాజరు పరచి అనంతరం రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలి పారు. ఎస్ఐలు లావణ్య, జి.భారతి, సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజశ్రీ రాజంపేట జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No.37/2017
బ్రాంచి మేనేజర్, S.B.I, A.D.B., రాజంపేట. - వాది
V/s
మటకల ప్రసాద్ తండ్రి నరసింహులు, రేగుంటపల్లె గ్రామం, ఈటుమాపురం పోస్ట్, పెనగలూరు మండలం, కడప జిల్లా - ప్రతివాది
దావాసమను
వాది బ్యాంకర్ లోను రాకోరు నిమిత్తమై పై దావా దాఖలు చేసి యున్నారు. మీకేమైనా ఆక్షేపణలు ఉన్నయెడల 04-09-2017వ తేదీ ఉదయం 10.30 గంటలకు ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ పై కోర్టుకు హాజరై మనవి చేసుకోవలెను. లేనంతట మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.
బై ఆర్డర్ ఆఫ్ ద కోర్ట్
వంకన గురుప్రతాప్‌కుమార్‌రెడ్డి, అడ్వకేట్, రాజంపేట. సెల్ : 9440074104.


ఇంటికి చేరిన తల్లి కృష్ణవేణిని హత్తుకొని ముద్దులాడుతున్న బిడ్డలు

కంటి నిండా నిద్రలేదు.. కడుపు నిండా కూడులేదు!

రాజంపేట

" మేము పేదోళ్ళం... ముగ్గురు ఆడబిడ్డలు. ఒక మగ బిడ్డ. మొగుడు సరిలా.. వారిని బాగుపరచాలని ఏదో దేశం పోయి డబ్బు సంపాదించాలని అనుకున్నా.. ప్రొద్దుటూరు మండలం బొజ్జావారిపల్లెకు చెందిన షరీఫుద్దీన్ అనే ఏజెంట్ నీకు వీసా తీస్తానంటూ నా వద్ద డబ్బు తీసుకొని మోసం చేశాడు. తీరా ఎయిర్‌పోర్టుకు పోతే అది టూర్ వీసా అని తెలిసింది. 2014 మే 31వ తేదీన విమానం ఎక్కితే.. దుబాయి, ఆ తరువాత ఖత్తర్, ఆఖరికి సౌదీకి మూడు దేశాలకు వెళ్ళాల్సి వచ్చింది. సౌదీ వెళ్ళిన తరువాత ఓ సేటు వచ్చి ఇంటికి తీసుకెళ్ళాడు. అక్కడ చూస్తే ఓ పాప మంచం ఉంది. ఆ పాప మతి లేనిది. అంతా మంచం లోనే.. ఆ పాపను అక్కడ ఆసుపత్రిలో ఉంచారు. ఆమెను చూసుకోవాలని చెప్పారు. కొద్ది రోజులు చూసుకుంటు ఉన్నా... ఆమెను వారి కోడలే చంపేసింది. అయితే ఈ నెపం నామీద నెట్టారు. నాకు చెప్పకుండా జైల్లో పెట్టేశారు. నేను తెలుగులో ఎంత చెప్పినా నా మాటలు వినలేదు. సౌదీ వాళ్ళు అక్కడ పోలీసులు వారి మాటలే విని నన్ను జైల్లో పెట్టారు. నా తరఫున మాట్లాడేవారే లేరు. ఏం చేస్తాం.. తీరా జైల్లో పెడితే నేనున్న రూములో 30 మంది ఆడవాళ్ళు ఉన్నారు. అక్కడ ఖానూన్ ఏమంటే.. అక్కడ ఎవరినైనా చంపినట్టు నిర్ధారణ అయితే బహిరంగంగా ముద్దాయిని అందరి ముందర చంపేస్తారు. ఆ విధంగా నాతో పాటు ఉన్న ఒక అమ్మాయి వేరే అమ్మాయిని చంపిందని నేరం రుజువు కావడంతో జూలై నెల ఆఖరులో మేమందరం చూస్తుండగానే బహిరంగంగా ఉరివేసి చంపినారు. ఆ అమ్మాయి మాతో పాటే ఉండింది. మూడేళ్ళు కలిసి ఉన్న అమ్మాయి.. నేనే చంపానని ఒప్పుకోవడంతో మా ముందర్నే.. ఆ అమ్మాయిని చంపేశారు. అది చూసి నన్ను కూడా చంపుతారని అనుకున్నాను... అయితే ఆసుపత్రిలో ఆ అమ్మాయిని చంపిన వీడియో ఫుటేజీని అక్కడి పోలీసులు విచారణలో చూసి చివరకు నేను తప్పు చేయలేదని వారే నిర్ధారించుకొని నన్ను నిరపరాధిగా వదిలి వేశారు. జూన్ 15వ తేదీన నేను నిర్దోషి అన్నట్లు పేర్కొని నన్ను జైలులో నుంచి ఈ నెల విడుదల చేశారు. మన ఆంధ్రజ్యోతి వాళ్ళు.. అక్కడ మనోళ్ళతో మాట్లాడి నాకు విమానం టిక్కెట్టు ఇప్పించి ఇంటికి పంపారు. గంగాధరం అనే మహానుభావుడు నాకు విమానం టికెట్టు ఇచ్చాడు. నా మీద నేరం రుజువు కాకపోవడంతో సేటు కోడలే ఆ పాపను చంపినట్లు తెలియడంతో నాకు మూడేళ్ళకు జీతం కట్టించాల్సి వస్తుందని మా సేటు వాళ్ళు జైలుకు వచ్చి నన్ను కన్నెత్తి కూడా చూడలేదు. నేరం రుజువైన వారి కోడలు ఆఖరి రోజున జైల్లో పడి అయ్యో.. నీకు అన్యాయం చేశాను.. నేను తప్పు చేసి నిన్ను జైల్లో పెట్టాను... అని ఆఖరి రోజు నాతో చెప్పిందే తప్ప వారి కుటుంబ సభ్యులు వచ్చి నాకు ఏ సహాయం చేయలేదు. కట్టుబట్టలతో ఇంటికి రావాల్సి వచ్చింది. ఆంధ్రజ్యోతి వారు లేకపోతే నేను ఇంటికి రాలేను. పేపర్లో వచ్చిన తరువాత యంబసీ అధికారులు జైలు అధికారులతో మాట్లాడి నన్ను ఇంటికి పంపడానికి సహాయపడ్డారు. అక్కడ గంగాధరం లాంటి మహానుభావులు ఆర్థిక సహాయం చేసి నన్ను ఇంటికి పంపారు...." అంటూ కన్నీటి పర్యంతమైయ్యారు.

కృష్ణవేణి కుటుంబ సభ్యులకు ఆర్డీవో భరోసా

కృష్ణవేణి ఇంటికి వచ్చిన సమాచారాన్ని తెలుసుకున్న రాజంపేట ఆర్డీవో వీర బ్రహ్మం వారిని సాదరంగా తమ కార్యాలయానికి ఆహ్వానించారు. వారి బిడ్డలను అక్కున చేర్చుకొని చలించిపోయారు. కృష్ణవేణి నుంచి ఆమెపడ్డ బాధలను అడిగి తెలుసు కున్నారు. కలెక్టర్ గారు.. చాలా దయార్ర్ద హృదయులు. ఇందుకోసం ఒక ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేశారు. మీ విషయాన్ని కలెక్టర్ గారు.. ఆంధ్రజ్యోతి కథనం ద్వారా తెలుసుకొని వారికి సహాయపడాలని ఆదేశాలు ఇచ్చారు. నేను కలెక్టర్ గారికి తెలిపి ప్రభుత్వం తరఫున మీ నలుగురు బిడ్డలను పోషించుకోవడానికి ఏదైనా కాంట్రాక్ట్ ఉద్యోగాన్ని, కాసింత భూమిని, ఇంటి స్థలాన్ని, ఇంటిని ఇప్పించడానికి కృషి చేస్తా.. ఇద్దరు పిల్లలను కస్తూరి బా పాఠశాలలో చేర్పించడానికి ఆదేశాలు ఇచ్చాం.... అని తెలిపారు. వెనువెంటనే పెనగలూరు తహశీల్దార్‌కు ఫోన్ చేసి వీరికి ఇంటి స్థలం, భూమి, ఇల్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

అక్కడ జైల్లో ఉన్న వారంతా మనోళ్ళే ఎక్కువ సార్..

సార్... నేను ఉన్న జైల్లో ఎక్కువగా ఉండేది మనోళ్ళే సార్. నేను ఉన్న రూములో 30 మంది ఉన్నారు సార్.. హైదరాబాదుకు చెందిన రుక్యా, పూజ, లిల్లి, హసీనా అనే నలుగురు అమ్మాయిలు ఉన్నారు. కదిరికి చెందిన మహబూబ్‌చాన్ అనే అమ్మాయి ఉంది. షహీనా అనే ఒక అమ్మాయి సేటు ఇంటిలో వారు కొట్టే దెబ్బలు పడలేక మూడంతస్తుల భవనంపై నుంచి పడి రెండు కాళ్ళు పోగొట్టుకొని జైల్లో పడింది. ఆ అమ్మాయిని మా ఎదుటే బూటు కాళ్లతో తన్ని తప్పు చేసిందని కాళ్ళు విరిగిన దానిని జైల్లో పెట్టారు సార్.. మరో అమ్మాయిని చాకిరీ చేసిందని, సారాయి అమ్మిందని, వ్యభిచారం చేసిందని ఇలా అనేక తప్పులు పెట్టి జైల్లో పెట్టారు సార్.. మాతో పాటు శ్రీలంక, సోమాలియా, ఇథియోపియా, నైజీరియా, ఉగాండా, కెన్యా తదితర దేశాల అమ్మాయిలు అక్కడ ఎంతో మంది జీవనం కోసం వచ్చి చేయని తప్పులకు కూడా జైలు జీవితం అనుభవిస్తున్నారు. అయితే జైల్లో మాత్రం మాకు అన్ని విధాలా బాగా చూసుకున్నారు సార్.. ఏదైతేనేం సార్.. కంటినిండా నిద్రలా.. కడుపు నిండా అన్నంలా.. కట్టుబట్టలతో ఇంటికి వచ్చాం సార్... అంటూ తన బాధను వెల్లబుచ్చింది.

కోరుకొండ బుచ్చిరాజుకు జానమద్ది సాహితీ పీఠం పురస్కారం

కడప, (కోటిరెడ్డిసర్కిల్)

విశాఖపట్నం జిల్లా అనకాపల్లి పట్టణానికి చెందిన శ్రీశారదా గ్రంథాలయం నిర్వాహకులు, గ్రంథాలయ బంధువు కోరుకుండ బుచ్చిరాజు 2017 జానమద్ది సాహితీ పీఠం ఆరో పురస్కారానికి ఎంపికయ్యారు. కడపకు చెందిన స్వర్గీయ డాక్టర్ జానమద్ది హనుమచ్ఛాస్త్రి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన జానమద్ది సాహితీపీఠం గ్రంథాలయాల నిర్వహణలో విశిష్టమైన కృషిచేసిన వారికి ఈ అవార్డును బహూకరిస్తుంది. 2017 సంవత్సరానికి కోరుకొండ బుచ్చిరాజుని ఎంపిక చేసినట్లు జానమద్ది సాహితీ పీఠం సలహాదారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి (ఐఏఎస్), సాహితీ పీఠం మేనేజింగ్ ట్రస్టీ జానమద్ది విజయభాస్కర్ ఈ మేరకు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పురస్కారం కింద రూ.10 వేల నగదు, జ్ఞాపికతో సత్కరించనున్నారు. కోరుకొండ సుభద్రమ్మ, డాక్టర్ సుబ్బరాజులకు 1944 నవంబర్ 15న జన్మించిన బుచ్చిరాజు విద్యాభ్యాసం అనకాపల్లిలో పీయూసీ వరకు, మద్రాసులో లయోలా కాలేజీలో బీకాం వరకు, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి న్యాయ శాస్త్ర పట్టా పొందారు. 1936లో వీరి తాత మరణాంతరం నెలకొల్పిన శ్రీ శారదా గ్రంథాలయాన్ని 80 సంవత్సరాలుగా నిరాటంకంగా కొనసాగిస్తున్నారు. దాదాపు 30వేల పైచిలుకు గ్రంథాలను సేకరించి విద్య, సాహిత్య, సంగీత ఉపన్యాసాలను నిర్వహిస్తున్నారు. విశాఖ జిల్లా రోటరీ క్లబ్ కార్యదర్శిగా కూడా బుచ్చిరాజు పనిచేసి వివిధ సంస్థలచే సత్కారాలు, ప్రశంసలు పొందారు. బుచ్చిరాజుకు అక్టోబరు 22న కడపలోని సీపీ బ్రౌన్ స్మారక గ్రంథాలయంలో పురస్కారం అందజేయనున్నారు. ఈ సాహితీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ కెవి.రమణాచారి, డాక్టర్ మండలి బుద్ధప్రసాద్, మహారాష్ట్రకు చెందిన అదనపు డీజీపీ లక్ష్మీనారాయణ హాజరుకానున్నారు. సాహితీప్రియులు అందరూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.



డ్వామాలో కంప్యూటర్లు, బీరువాల

మాయంపై విచారణ

● ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

● యథాస్థానానికి చేరుకుంటున్న కంప్యూటర్లు !

ఆంధ్రజ్యోతి, కడప సిటీ

డ్వామా కార్యాలయంలో మాయమైన కంప్యూటర్లు, ఫర్నీచర్‌పై అధికారులు విచారణ చేపట్టారు. మాయమైన వాటిలో కొన్ని కంప్యూటర్లు, ఫర్నీచరు తిరిగి యథాస్థానానికి చేరుస్తున్నట్లు తెలుస్తోంది. ఆంధ్రజ్యోతి పత్రికలో 'డ్వామా కార్యాలయంలో కంప్యూటర్లు, ఫర్నీచర్ మాయం' అనే కథనం వచ్చింది. పీడీ విజయ్‌కుమార్ ఈ వార్తపై స్పందించి విచారణకు ఆదేశించారు. గతంలో డ్వామా కార్యాలయం మారుతీనగర్‌లో వుండేది. అయితే అక్కడ నుంచి కొత్త కలెక్టరేట్‌కు మార్చారు. ఇక్కడ కార్యాలయానికి అవసరమైన ఫర్నీచర్, కంప్యూటర్లను ఏర్పాటు చేశారు. ఇదే అదునుగా భావించిన ఓ అధికారి పాత కార్యాలయంలో వున్న ఫర్నీచర్, కంప్యూటర్లను బయట మార్కెట్‌లో విక్రయించినట్లు ఆరోపణలు వున్నాయి. ఈ విషయాలను ఆంధ్రజ్యోతి వెలుగులోకి తెచ్చింది. అయితే కంప్యూటర్లు, ఫర్నీచర్ మాయమైనట్లు విచారణలో నిగ్గుతేలినట్లు సమాచారం. మాయమైన వస్తువులను తిరిగి అప్పగించాలని, లేకుంటే వాటి విలువ ప్రకారం డబ్బు చెల్లించాలని ఆదేశించినట్లు సమాచారం.

అగ్రిగోల్డ్ ఏజెంట్ మృతి

సికె .దిన్నె: అగ్రిగోల్డ్ ఏజెంట్ గజ్జల సిద్ధారెడ్డి(47) మృతిచెందినట్లు వారి కుటుంబీకులు తెలిపారు. కుటుంబసభ్యుల వివరాల మేరకు మండల కేంద్రమైన చింతకొమ్మదిన్నెకు చెందిన సిద్దారెడ్డి అగ్రిగోల్డ్ ఏజెంటుగా పని చేస్తుండేవాడని, దాదాపు రూ. 5 లక్షల వరకు కట్టించుకున్నారని అగ్రిగోల్డ్ కంపెనీ మూసివేయడంతో జీవనోపాధికై సిమెంట్ ఫ్యాక్టరీలో పని చేస్తుండేవాడన్నారు. అక్కడ కూడా అగ్రిగోల్డ్ బాధితులు వేదించడంతో మానసికంగా కృంగిపోయి ఫ్యాక్టరీ షటర్ దించుతూ కరెంట్‌షాక్ తగలడంతో మరణించాడని, మృతదేహాన్ని పోలీసులు రిమ్స్ కు తరలించి పోస్టుమార్టం చేయించారన్నారు.

వచ్చినా 'గంగ'.. తీరేనా బెంగ

బద్వేలు

బ్రహ్మంసాగర్ జలాశయాన్ని 2006 సెప్టెంబర్‌లో కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ, అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించి జాతికి అంకితం చేశారు. నేటికీ పనులు అసంతృప్తిగా మిగిలి పోవడంతో ఆయకట్టుకు నీరు అందని దుస్థితి నెలకొన్నది. బ్రహ్మంసాగర్ కుడి, ఎడమ కాలువల కింద 93,6600 ఎకరాల ఆయకట్టు లక్ష్యంగా నిర్ణయించారు. ఇందులో తెలుగుగంగ ఇంజినీర్లు 70,730 ఎకరాలు గుర్తించారు. బ్రహ్మంసాగర్ జలాశయానికి కాస్తో, కూస్తో నీరు వచ్చినా చెరువులకు వదిలి సాగునీరు ఇవ్వడం తప్పితే, ఇప్పటివరకు అసలైన ఆయకట్టుకు ఇచ్చింది మాత్రం లేదు. గంగ అధికారులు గుర్తించిన 70,730 ఎకరాల భవిష్యత్తు ప్రశ్నార్థంగా మారింది. కాలువ పనులకు అటవీశాఖ భూములు ప్రధాన అడ్డంకిగా మారాయి. ఈ శాఖ అనుమతులు రాని కారణంగా కొన్ని చోట్ల ప్రధాన కాలువ పనులు ఆగిపోయాయి. గోపవరం మండలంలో 16 హెక్టార్లకు అనుమతులు రాక కాలువ పనులు అసంతృప్తిగా ఉన్నాయి. భూసేకరణ కారణంగా గంగకాలువ పనులు ఆగిపోయాయి. పోరుమామిళ్ల మండలం 9వ బ్లాక్ వద్ద 15 కిలోమీటర్లు అప్రోచ్ కాలువ ఊసే ఎత్తడం లేదు. ఇదిపూర్తి అయితే కానీ ఎడమకాలువకు నీరు అందదు. అట్లూరు మండల పరిధిలో కలివికోడి ఆవాసాలకు నష్టం జరుగుతుందన్న కారణంగా 15 కిలోమీటర్ల పనులు ఏళ్ల తరబడి జరగడం లేదు. తెలుగుగంగ కాలువలు, కంపచెట్లతో నిండిపోవడంతో గంగ కాలువల స్వరూపాలే మారిపోయాయి. ఈ కాలువల పరిరక్షణను పాలకులు, అధికారులు పట్టించుకోక పోవడంతో గంగ కాలువలు అధ్వానంగా మారాయి. బ్రహ్మంసాగర్ నుంచి నీటిని వదిలినా కాలువలు అధ్వానంగా ఉండటంతో నీరు వృథాగా పోతోంది.


టీచర్స్‌కాలనీలో అర్ధంతరంగా ఆగిన తెలుగుగంగ కాలువ

అస్తవ్యస్తంగా ఉప పంటకాలువలు

ప్రధాన కాలువలు, వాటి ఉపకాలువల నుంచి పొలాలకు నీరందించాల్సిన పిల్లకాలువల పనులు అస్థవ్యస్తంగా చేశారు. కాంట్రాక్టర్లు బిల్లుల కోసమే పిల్లకాలువలు తవ్వారని అనిపిస్తోంది. ఇష్టానుసారంగా కాంట్రాక్టర్లు తూతూ మంత్రంగా పిల్లకాలువలు తవ్వి బిల్లులు చేసుకొని వెళ్లారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. నేటికీ వ్యవసాయ పొలాలకు నేరుగా పిల్లకాలువలు తవ్విన పాపాన పోలేదు. దీంతో బ్రహ్మంసాగర్ నుంచి నేరుగా ఒక ఎకరాకు కూడా సాగునీరు అందించిన పాపాన పోలేదు. బ్రహ్మంసాగర్ జలాశయం పరిధిలో కుడి, ఎడమ ప్రధాన ఉప పంట కాలువల తవ్వకం, సిమెంట్‌పూత పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. సమయం కలసి వచ్చి బ్రహ్మంసాగర్‌కు నీరు వచ్చినా పొలాలకు చేరే అవకాశం ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికైనా పాలకులు, గంగ అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న కాల్వల పనులను పూర్తి చేసి బ్రహ్మంసాగర్ నుంచి రైతు పొలాలకు నేరుగా సాగునీటిని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బద్వేలు, బ్రహ్మంగారిమఠం మండల రైతులు కోరుతున్నారు.

ఈ-ఆఫీస్ విధానంలో జిల్లాకు 3వ స్థానం

● జిల్లాలో ప్రభుత్వ శాఖలు 98 ● ప్రధాన 10 శాఖలు ముందంజ ● మిగిలిన శాఖల్లో సా..గుతున్న పాలన

కడప, కోటిరెడ్డిసర్కిల్: పాలనలో పారదర్శకత తీసుకువచ్చేందుకు... అవినీతి రహిత పాలన అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కాగిత రహిత పాలన అందించేందుకు చర్యలు చేపట్టింది. కాగా క్షేత్ర స్థాయిలో ఈ విధానం ముందుకు సాగడం లేదనే వాదన వినిపిస్తోంది. అయినా కొన్ని ప్రధాన శాఖల కార్యాలయాలు ముందు వరుసలో ఉండగా మిగిలిన చోట్ల నెమ్మదిగా కొనసాగుతోంది. అయినప్పటికీ ప్రధాన శాఖలు ముందంజలో ఉండటం కారణంగా రాష్ట్రంలోని 13 జిల్లాల్లో కడప జిల్లాకు ఫేజ్-2 అమలులో 3వ స్థానం లభించడం ఊరటనిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం 2015 నుంచే ఈ విధానాన్ని అమలు చేయాలని జిల్లా అధికార యంత్రాగాన్ని ఆదేశించింది. ఏడాదిన్నర కాలంగా సమీక్షలు, శిక్షణలు ఇలా అనేక రకాలుగా తోడ్పాటు ఇచ్చింది. ఆ మేరకు కొంత అధికారుల్లో, శాఖల్లో చలనం వచ్చింది. మొదట పది శాఖల్లో ప్రయోగాత్మకంగా 2015 చివరి నెలల్లో ఈ-ఆఫీస్ విధానానికి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ శాఖలో ప్రతి ఫైల్ ఇక నుంచి కాగిత రహితంగా ఉండాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ-ఆఫీస్ ద్వారానే ఫైల్స్‌ను ఉన్నతాధికారుకు పంపాలని ప్రభుత్వం గత ఏడాది డిసెంబరులో ఉత్తర్వులు జారీ చేసింది. మాన్యువల్‌గా ఆయా శాఖల అధికారులు నివేదికలను పంపితే సంతకాలు చేయవద్దని ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చింది. ఆ మేరకు జిల్లా పాలనాధికారుల చర్యల ఫలితంగా ప్రస్తుతం రాష్ట్రంలో జిల్లా మూడవ స్థానంలో నిలిచింది. ముఖ్యంగా జిల్లాలో 98 ప్రభుత్వ శాఖలు ఉన్నట్లు అధికారిక లెక్కల ద్వారా తెలుస్తోంది. ఇందులో మొదట 10 ప్రధాన శాఖల్లో ఈ-ఆఫీస్ విధానం అమలులో ముందున్నట్లు సమాచారం. ఈ లెక్కన ఫస్ట్‌ఫేజ్ సంబంధించి రెవెన్యూ, కడప మున్సిపల్ కార్పొరేషన్, రూరల్ డెవలప్‌మెంట్ (డ్వామా), పంచాయతీరాజ్ (జడ్పీ సీఈవో), ట్రెజరీస్ అండ్ అకౌంట్స్, రూరల్ డెవలప్‌మెంట్ (డీఆర్‌డీఏ), సివిల్ సప్లయిస్ (డీఎస్‌వో) పంచాయతీరాజ్ (డీపీవో), సివిల్ సప్లయిస్ (డీఎం, ఏపీఎస్‌సీఎస్‌సీఎల్), రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖలు మొదటి వరుసలో ఉన్నాయి. కాగా 88 శాఖల్లో ఈ-ఆఫీస్ విధానం నెమ్మదిగా నెట్టుకొస్తున్నట్లు తెలుస్తోంది.

ఆగస్టులో టాప్- 20 శాఖలు...: ఫేజ్-2 లో 2016 జనవరి నుంచి ప్రారంభించగా మొత్తం 98 శాఖలకు సంబంధించి ఇప్పటివరకు 77,021 ఫైల్స్ క్రియేటెడ్ అయినట్లు తెలుస్తోంది. కాగా 2017 ఆగస్టు నెల 26వ తేదీ వరకు టాప్-20 శాఖలు ఫైల్స్ క్రియేటెడ్ చేసుకున్నట్లు అధికారిక లెక్కల ద్వారా తెలుస్తోంది. ఇందులో రెవెన్యూ, కడప మున్సిపల్ కార్పొరేషన్, పులివెందుల మున్సిపాలిటీ, జిల్లా రవాణా శాఖ (డీటీసీ), ఎంఅండ్‌హెచ్ రిమ్స్ జనరల్ హాస్పిటల్, సోషల్ వెల్ఫేర్, ఆర్‌అండ్‌బీ, బీసీ వెల్ఫేర్, రాయచోటి మున్సిపాలిటీ, సమాచార పౌర సంబంధాలు, జిల్లా సహకార శాఖ, ఎర్రగుట్ల నగర పంచాయతీ, బీసీ కార్పొరేషన్ కడప, పశు సంవర్ధక శాఖ, డ్వామా, నగర పంచాయతీ రాజంపేట, జడ్పీ, నగర పంచాయతీ జమ్మలమడుగు, మైదుకూరు మున్సిపాలిటీ, ఎస్‌ఈ సీసీ-3 డబ్ల్యుఆర్డీ కడప వంటి శాఖలు ఉన్నాయి.

ఫేజ్-1 లో ముందున్న 10 శాఖలు..

శాఖ పేరు	మొత్తం ఫైల్స్ క్రియేటెడ్	ఆగస్టు 26 వరకు
రెవెన్యూ	18287	2284
కడప కార్పొరేషన్	1692	481
డ్వామా	935	124
జడ్పీ సీఈవో	2613	97
ట్రెజరీస్, అకౌంట్స్	680	52
డీఆర్‌డీఏ	484	40
సివిల్ సప్లైస్ (డీఎస్‌వో)	526	35
డీపీవో	254	22
సివిల్ సప్లైస్ (డీఎం)	218	0
రిజిస్ట్రేషన్, స్టాంప్స్	208	0

పార్శిల్ ద్వారా రూ.150 కోట్ల ఆదాయమే లక్ష్యం

● కడప రీజియన్‌లో ఆర్టీసీకి రూ. 10 కోట్ల నష్టం
● కొత్తగా మరో 25 బస్సులు రానున్నాయి : ఆర్ఎం చెంగల్‌రెడ్డి

వేంపల్లె: రాష్ట్రంలో ఆర్టీసీ పూర్తిగా పార్శిల్ సౌకర్యం బాధ్యతను తీసుకున్నామని, ఏడాదికి రూ. 150కోట్ల ఆదాయమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఇందుకోసం 12 వేల బస్సులు ఉపయోగిస్తున్నామని ఆర్టీసీ కడప రీజనల్ మేనేజర్ చెంగల్‌రెడ్డి తెలిపారు. జిల్లాకు సంబంధించి రూ.4 కోట్ల ఆదాయం తీసుకురావడమే లక్ష్యమన్నారు. వేంపల్లె ఆర్టీసీ బస్టాండ్‌ను బుధవారం సాయంత్రం తనిఖీ చేశారు. మరుగుదొడ్లను సక్రమంగా నిర్వహించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్నవారిని రద్దుచేసి టెండర్లు పిలవాలని డీఎం అజ్మతుల్లాను ఆదేశించారు. వేంపల్లె-రాయచోటి బస్సులు సక్రమంగా నిలపడం లేదని, అలాంటి వారిపై చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. పార్శిల్ గదిని పరిశీలించారు. కంట్రోలర్ రాజశేఖర్‌రెడ్డి, మధును వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు, ప్రతి పార్శిల్‌ను సేకరించేలా పనిచేయాలని సూచించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కడప రీజియన్ పరిధిలో 900 బస్సులు రోజు 3.20 లక్షల కిలోమీటర్ల పాటు ప్రయాణికులను చేరుస్తున్నాయన్నారు. రూ.92 లక్షల ఆదాయం వస్తోందన్నారు. ఇందుకోసం 4500 మంది సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. గతేడాది ఆర్టీసీకి కడప రీజియన్ పరిధిలో రూ.25 కోట్ల నష్టాలు ఉండగా, సిబ్బందితో బాధ్యతగా పనిచేయించి రూ.15 కోట్ల మేర నష్టాలు తగ్గించామన్నారు. ప్రస్తుతం అన్ని డిపోలకు సంబంధించి రూ.10 కోట్ల నష్టాల్లో ఉందన్నారు.



సిబ్బందికి సూచనలిస్తున్న ఆర్ఎం చెంగల్‌రెడ్డి

కొత్తగా 55 బస్సుల కోసం ప్రతిపాదనలు పంపగా ఇప్పటికే 35 బస్సులు వచ్చాయన్నారు. మరో 20 బస్సులు రావాల్సి ఉందన్నారు. ఇతర రాష్ట్రాలకు, విహార యాత్రలకు కూడా బస్సులను అద్దెకు ఇస్తామన్నారు. రీజియన్ పరిధిలోని డిపోల వద్ద వేంపల్లె, గాలివీడు, పోరుమామిళ్ల, ఎర్రగుంట్ల బస్టాండ్‌లలో ఖాళీ స్థలాలను అద్దెకు ఇస్తామన్నారు. ఇందుకోసం త్వరలో టెండర్లు పిలుస్తామన్నారు. అంతర్‌రాష్ట్రాల సర్వీసుల ఏర్పాటుకు 22 బస్సులకు ప్రతిపాదనలు పంపామన్నారు. ముఖ్యంగా బెంగుళూరుకు ఎక్కువ రద్దీ ఉందన్నారు. ప్రొద్దుటూరు, వేంపల్లె మీదుగా రాత్రివేళ బెంగుళూరు సర్వీసు విషయంపై పునరాలోచన చేస్తామన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

కన్నుల పండువగా తోటోత్సవం

బద్వేలు టౌన్ : పట్టణంలోని స్థానిక సిద్దవటం రోడ్డులో వరసిద్ది వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద అలాగే నాలుగురోడ్ల కూడలిలోని ఆర్యవైశ్య వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక స్వామి వద్ద బుధవారం తోటోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. తోటోత్సవంలో స్వామివారి ముందు వివిధ రకాల మొక్కలను, చెట్లను ఏర్పాటు చేసి అందులో వివిధ రకాల దేవతా మూర్తులు, సప్తరుషుల విగ్రహాలను ఏర్పాటు చేశారు. విగ్రహాల ముందు ఏర్పాటు చేసిన శివపార్వతుల విగ్రహాలు, వేంకటేశ్వరస్వామి ప్రతిమలు, ఉయ్యాలలోని వినాయకుడు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ దృశ్యాలను చూసేందుకు వచ్చిన భక్తులు స్వర్గలోకం నుంచి భువికి దిగి వచ్చినట్లు ఉందని సంతోషం వ్యక్తం చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో నోబుల్ స్కూలు శంకర్‌రెడ్డి, గాజులపల్లె శంకర్‌రెడ్డి, సాంబశివారెడ్డి, నిమ్మకాయల గోపాల్‌రెడ్డి, సంగ్రా శ్రీనివాసయాదవ్, యల్లారెడ్డి, రామచంద్రారెడ్డి, యానాదిరెడ్డి, అంకయ్య, రమేష్‌రెడ్డి, రమణ, ఆర్యవైశ్య వర్తకసంఘం సభ్యులు కేవీసుబ్బారావు, సురేష్, జయ, సునీల్, శేఖర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



తోటోత్సవంలో ఉయ్యాల ఊగుతున్న వినాయకుడు


చెత్తనుంచి సంపద తయారు చేయు కేంద్రం

చెత్త నుంచి సంపద


దేశానికి పల్లెలే పట్టుకొమ్మలు. పంచాయతీలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం, దేశం ప్రగతివైపు పరుగుతీస్తాయి. ఆ దిశగా ప్రభుత్వాలు పంచాయతీలకు నిధులు వచ్చేలా అమలు చేస్తున్న ప్రణాళికలను అంది పుచ్చుకుంటే అవి బంగారు బాతుల్లా మారుతాయి. పల్లె ప్రాంతాల్లో పారిశుధ్యం మెరుగుపరచడానికి పంచాయతీలకు ఆదాయాన్ని సమకూర్చడానికి సంపద సృష్టి కేంద్రాల ఏర్పాటుకు ప్రభు త్వం నిర్ణయించి అన్ని పంచాయతీ కేంద్రాలకు నిధులు మంజూరు చేసింది. పంచాయతీల్లో అధికారులు స్థలాలను పరిశీలిస్తున్నారు. స్థల సమస్య ఉన్న పంచాయతీల్లో అన్వేషిస్తున్నారు. సంపద సృష్టి కేంద్రం నిర్వహణలో మైలవరం మండలం వేపరాల పంచాయతీ జిల్లాలో ఆదర్శంగా నిలిచేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేస్తున్నారు.

మైలవరం

మండల పరిధిలోని వేపరాలలో గత నెల 19వ తేదీ ఏర్పాటు చేసిన చెత్త నుంచి సంపద తయారుచేసే కేంద్రాలలో జిల్లాలో ఇది అయిదవ కేంద్రం. చుట్టూ కంచె, చెట్ల పెంపకం, మరుగుదొడ్లు, కార్యాలయ గది, సుందరమైన షెడ్డు, తడి, పొడి చెత్త సేకరణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు, ఆకుకూరల పెంపకం, తదితరవి చూడడానికి ఆహ్లాదకరంగా ఉన్నాయి. దేశప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపు మేరకు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని అమలు చేయడంలో వేపరాల పంచాయతీ ఆదర్శంగా నిలుస్తోంది. ప్రభుత్వం అందిస్తున్న నిధులను సక్రమంగా వినియోగించుకుంటూ ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ముందుకు సాగుతోంది. గత ఏడాది శంకుస్థాపన చేసి గత నెల 19వ తేదీన పూర్తిస్థాయిలో ప్రారంభించారు. రూ.3.79 లక్షలతో కేంద్ర నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వేపరాల సర్పంచ్ కొండయ్య, పంచాయతీ కార్యదర్శి మాధవరెడ్డి, రీసోర్స్ పర్సన్ మోహన్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చెత్త సేకరణ కోసం పాత రిక్షాలతోపాటు మరో రెండు రిక్షాలను కొనుగోలు చేశారు. గ్రామం

ఆదర్శంగా నిలుస్తున్న వేపరాల

లోని ప్రతి వీధిలో ఇంటింటికి తిరిగి స్వచ్ఛభారత్ కార్యక్రమం ఆవశ్యకత గురించి వివరించారు. వీధుల్లో ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తే అపరిశుభ్రత ఏర్పడడంతోపాటు అనారోగ్యానికి దారి తీస్తుందన్న విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించడంలో విజయం సాధించారు. తడి, పొడి చెత్తను వేరు చేసి ఇచ్చేలా గ్రామంలో ప్రతి ఇంటికి రెండు చొప్పున ప్లాస్టిక్ బుట్టలను అందజేశారు. గత నెలలో ఏడుగురు హరిత రాయబారులతో చెత్తనుంచి సంపద తయారు చేయు కేంద్ర నిర్వహణను ప్రారంభించారు. నాలుగు రిక్షాలను అందుబాటులో ఉం చారు. హరిత రాయబారులు తీసుకొచ్చిన చెత్తను తొట్లలో నిలువ చేస్తున్నారు. చుట్టుపక్కల గ్రామాల రైతులతో మాట్లాడి పశువుల పేడను కేంద్రానికి అందించేలా ఒప్పందం చేసుకున్నారు. రైతులు అందించిన పశువుల పేడకు కేంద్రంలో తయారైన ఎరువును కొంత ఉచితంగా ఇచ్చే విధంగా చూస్తున్నామన్నారు. సేకరించిన పశువుల పేడను నింపేందుకు తొట్లను నిర్మించారు. అందులో వానపాములను వదిలి స్వచ్ఛమైన సేంద్రియ ఎరువును తయారు చేస్తున్నారు. ఆ ఎరువును ఉపాధి హామీ అధికారులు విక్రయించి సంపదను సృష్టించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తొట్లలో గతనెల 29న వానపాములను వదిలామని, మరో నెల రోజుల్లో వర్మీ కంపోస్టు తయారు అవుతుందన్నారు. ఇటీవల స్వచ్ఛభారత్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుభాష్‌చంద్రగౌడ్ కేంద్రాన్ని పరిశీలించి నిర్వాహకులను అభినందించారు.



● **గ్రామ ప్రజల సహకారంతో..**

- కొండయ్య, వేపరాల సర్పంచ్

సాధారణంగా వ్యాధులు ఎక్కువ శాతం అపరిశుభ్రత కారణంగానే వస్తాయని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉంటారని వైద్య సిబ్బంది చెప్పిన మాటలు నన్ను ఆలోచనలో పడేశాయి. సంపద సృష్టి కేంద్రం ఏర్పాటుచేస్తే పారిశుధ్యం మెరుగు పడటమేకాక పంచాయతీకి ఆదాయం సమకూరుతుందని తెలిసి చెత్తనుంచి సం పద తయారు కేంద్ర నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించా. ప్రస్తుతం గ్రామాల్లో వీధివీధినా ఇంటిలోని చెత్తను తడి, పొడి చెత్తలుగా వేరుచేసి రిక్షాలో వేస్తున్నారు. ఇదంతా సంపద సృష్టి కేంద్రానికి తరలిస్తున్నాం. గ్రామ ప్రజలు సహకరించడం వల్లే ఇదంతా సాధ్యమైంది.


తడి, పొడి చెత్తలను వేరు చేస్తున్న కార్మికులు

రిక్షాలో చెత్త తీసుకొస్తున్న కార్మికులు


వర్మీ కంపోస్టు పరిశీలిస్తున్న అధికారులు

పాడి.. రైతుకు పసిడి



రెండు గేదెలతోనే కుటుంబ అవసరాలు..

నల్లిపోగు ఓబులమ్మ, అట్లూరు

నాకు రెండు గేదెలున్నాయి. ఇవి రోజుకు ఐదు లీటర్ల పాలు ఇస్తాయి. నాలుగు లీటర్లు డెయిరీకి పోస్తాను. మరో లీటరు పాలు ఇండ్లలో వారికి అమ్ముకుంటాను. నెల చివరన వచ్చే ఆదాయంతో పిల్లల స్కూల్ ఫీజు, ఇంటి అవసరాలకు వాడుకుంటున్నాను.



పశుపోషణతోనే జీవనాధారం

మందల వరలక్ష్మి, అట్లూరు

మా కుటుంబం అంతా పశుపోషణతోనే జరుగుతుంది. మాకు రెండు గేదెలున్నాయి. రోజుకు 10 లీటర్లు పాలు వస్తాయి. పాలను డెయిరీకి పోసి వచ్చిన ఆదాయంతో కుటుంబ అవ సరాలను తీర్చుకుంటాను. వర్షాలు రాకపోవడంతో గేదెలకు పచ్చి గడ్డి లేకపోవడంతో పాల దిగుబడి తగ్గింది. ప్రస్తుతం వానలు కురుస్తున్నాయి. అడవికి వెళ్లి పచ్చిగడ్డి తెచ్చి పశువులకు వేస్తే పాలు ఎక్కువగా వస్తాయి. మరింత ఆదాయం వస్తుంది.



పాడి గేదెలు మంచి ఆదాయం

మందల వెంకటసుబ్బమ్మ, అట్లూరు

పశువులను మేపుకుంటే మంచిది. వ్యవసాయం చేసుకుని నష్టాలు మూటకట్టుకునే బదులు నాలుగు గేదెలను పెంచు కోవడం ఉత్తమం. మాకు మూడు గేదెలున్నాయి. వీటి నుంచి రోజు 9 లీటర్లు పాలు వస్తున్నాయి. లీటరు పాలకు రూ. 50 ఇస్తున్నారు.

కడప, ఐటిఐ సర్కిల్

అట్లూరు మండలంలో దాదాపు 10 వేల గేదెలు, ఆవులు ఉన్నాయి. వీటిలో 5500 పాలిచ్చేవి ఉన్నాయి. అట్లూరు గ్రామంలో సుమారు 120మంది పాల ఉత్పత్తిదారు లున్నారు. ఈ గ్రామ సగటు పాల దిగుబడి 450 లీటర్లు. కుటుంబ పాల అవసరాలు పోను పాల ద్వారా రోజుకు రూ.18 వేలకు పైగా ఆదాయాన్ని పొందుతున్నారు. ఈ గ్రామం పాడి పశువుల పెంపకం ద్వారా ఏడాదికి కోటి రూపాయలకు పైగా రాబడి పొందుతోంది. పాలు, దూడల అమ్మకం, ఎరువుల రూపేణా కుటుంబ సగటు ఆదా యం రూ.80 వేల నుంచి లక్ష వరకు వుం టుంది. పంటల సాగు మీద ఆసక్తిలేని రైతులు పాడిపశుపోషణ పట్ల దృష్టి సారించారు. పొలంలో కొంత గ్రాసం పెంచుకుని వ్యవ సాయంతో పాటు పశుపోషణ చేస్తూ పాడి పంటలతో సమాన ఆదాయాన్ని పొందుతున్నారు. పాడి పంటలు వ్యవసాయ కుటుంబాలకు రెండు కళ్లలాంటివి. ప్రకృతి వైపరీత్యాలు, ధరల పతనం, దళారుల మోసాలతో వ్యవసాయంతో నష్టపోతున్న రైతు కుటుంబాలను పాడి పశువులు ఆదుకుంటున్నాయి. ఏడాదంతా పైర్లకు పెట్టిన పెట్టుబడులు వాతావరణం సరిలేక గాలిలో దీపంగా మారుతున్న తరుణంలో పాడి పశువులు కామధేనువుల్లా మారాయి. అయితే ప్రస్తుతం



మేలుజాతి పశువుల పెంపకంతో మేలు

సాంకేతిక సహకారం జోడిస్తే పాల వెల్లువే


పాల డెయిరీకి పాలు పోస్తున్న మహిళలు

జిల్లాలో రైతులు రోజుకు సుమారు 5 లక్షల లీటర్ల పాలను ఉత్పత్తి చేస్తున్నారు. మొత్తం పాడిపశువులు 5,95, 636 . ఆవులు 4,38,132, గేదెలు 4,57,504, పాలిచ్చేవి 1,34,927. పాల ఉత్పత్తి దాదాపు 5 లక్షల లీటర్లుఏడాది సగటు పాల ఉత్పత్తి 18.33 కోట్ల లీటర్లు. రైతులకు లభిస్తున్న ఆదాయం రూ. 733 కోట్లు.

ఉన్న పాడి పశువులను మేలు జాతులుగా మార్చుకుని, పెంపకంలో మార్పులు చేస్తే రెట్టింపు ఆదాయాన్ని పొందవచ్చునని పాడి పరిశ్రమ నిపుణులు చెబుతున్నారు.



కిలో దాణాకి ఆరు లీటర్ల పాల ఉత్పత్తి సాధించాలి

పాలధరలు నిలకడగా ఉంటున్నాయి. దాణా, పశుగ్రాసం ధర ఏటా పెరుగుతోంది. ప్రస్తుతం కిలో దాణాకు పాల ఉత్పత్తి 2.5 లీటర్ల నుంచి 4 లీటర్ల వరకే ఉంటుంది. దీనిని ఆరు లీటర్ల వరకు పెంచుకోవాలంటే రైతులు సమీకృత దాణా వినియోగించుకోవాలి. ఇందుకోసం మొక్కజొన్నను సైలేజీ గడ్డిగా మార్చి వినియోగించడం, సబాబుల్, అలసంద, ఆవిశ వంటి ఆకులను మేతలో చేర్చటం చేయాలి. ఇలా చేస్తే దాణా ఖర్చు తగ్గుతుంది. ఖాళీ భూముల్లో మొక్కజొన్న పెంచి పాతరగడ్డిగా మార్చుకోవాలి.

ఈతల మధ్య నిడివి తగ్గించుకోవాలి

పాడిపశువులు ఎక్కువ కాలం పాలిచ్చేలా చూసుకోవాలి. ఈనిన మూడు నెలల్లో తిరిగి ఎదకి వచ్చేలా చూసుకోవాలి. మొదటిసారి ఎదకి వచ్చినపుడు చూలు కట్టించేలా జాగ్రత్తలు పాటించాలి. నాణ్యమైన మేలుజాతి వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయించాలి. ఇలా చేయడం ద్వారా మంచి దూడలు పుట్టి మంద వృద్ధి చెందుతుంది. పాల దిగుబడిలో సగానికి పైగా ఆదాయం దూడల ద్వారా లభిస్తోంది. దూడలు రాబడి పశుపోషణకు సరిపోతుంది. పశువుల కొనుగోలు కోసం వెచ్చించిన మొత్తం పోషణ ఖర్చులు దూడలు రూపంలో మూడేళ్లలో తిరిగి వస్తాయి.

స్వయంగా విక్రయాలు చేపడితే ఎంతో మేలు..

జిల్లాలో రోజుకు 5లక్షల లీటర్ల పాల ఉత్పత్తి జరుగుతుంది. ఇందులో నాలుగు లక్షల లీటర్లు డెయిరీల ద్వారా సొంతంగా రైతులు విక్రయిస్తున్నారు. డెయిరీల నుంచి రైతులకు సగటున 7.0 శాతం వెన్న కలిగిన పాలకు లీటరు ధర రూ. 40లోపు లభిస్తోంది. వినియోగదారులు 5.0 శాతం వెన్నకలిగిన పాల ధర రూ.54కు కొనుగోలు చేస్తున్నారు. రైతుకు వినియోగదారుని మధ్య అంతరం ఎక్కువ ఉంటుంది. ఈ అంతరం 50 శాతం తగ్గిస్తే రైతులకు ఏడాదికి రూ. 180 కోట్లు ఆదాయం లభిస్తుంది.


నవరత్నాలు కార్యక్రమానికి హాజరైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు

నవరత్నాలు కార్యక్రమంలో వైసీపీ నేతలు

వైసీపీ అధికారంలోకి వస్తే

ప్రత్యేక హోదా సాధిస్తాం

కడప, ఎర్రముక్కపల్లె

వైఎస్ఆర్‌సీపీ అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా సాధిస్తామని పార్టీ జిల్లా సమన్వయ కర్త మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి పేర్కొన్నారు. అధినేత ప్రవేశపెట్టిన నవ రత్నాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపనిచ్చారు. రాజన్న రాజ్యం మళ్ళీ తీసుకు రావడమే వైఎస్ఆర్‌సీపీ లక్ష్యమని చెప్పారు. కడప ఆదిత్య కల్యాణ మండపంలో బుధవారం మేయర్ సురేష్‌బాబు అధ్యక్షతన నవరత్నాలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో దుర్మార్గ పాలన కొనసాగుతోందని, ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన ఒక్క వాగ్దానం కూడా తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేయలేదని చెప్పారు. టీడీపీ మూడేళ్ల పాలనలో రైతులకు ఒక్క బ్యాంకు కూడా రుణం ఇవ్వలేదని చెప్పారు. 2013-14కు సంబంధించి కేంద్ర ప్రభుత్వ రైతులకు రూ.2300 కోట్లు సబ్సిడీ ఇచ్చిందన్నారు. ఈ నిధులు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వకుండా రుణమాఫీలో ఇచ్చారని తెలిపారు. వైఎస్ ప్రవేశపెట్టిన 108, ఫీజు రీయిం బర్స్‌మెంట్ పథకాలు నీరుగార్చారని ఆరోపించారు. జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుచేస్తే వేలాది నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించవచ్చన్నారు. జిల్లా అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే అంజద్‌భాష మాట్లాడుతూ వైఎస్ ఆర్‌సీపీకి ప్రజాబలమే అండ అని, రాష్ట్రంలో ప్రజా వ్యతి రేక పాలన కొనసాగుతుందని చెప్పారు. టీడీపీ వందల




కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మేయర్ సురేష్‌బాబు, ఎమ్మెల్యే అంజద్‌బాషా

సంఖ్యలో హామీలు ఇచ్చిందని, ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. ఎటువంటి అర్హత లేకున్నా నారా లోకేష్ కు ఉద్యోగ అవకాశం కల్పించారని మిగతా నిరుద్యోగులకు మొండి చేయి చూపించారని, అమరావతి రాజధాని పేరుతో లక్షల కోట్లు దోచుకున్నారని చెప్పారు. వైఎస్ హయాంలో ఒక్క ధర్నా గాని ఒక నిరసన గాని జరిగిన ధాఖలాలు లేవు ప్రస్తుతం రైతుల మొదలుకొని విద్యా ర్థులు, నిరుద్యోగులు, అంగన్‌వాడీలు ఇలా ఒక్కరని కాదు అందరూ రోడ్లపై ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే నవరత్నాలు అమలు చేసి ప్రజలకు సుఖ సంతోషాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు గౌస్‌లాజం టీఎస్ఆర్ , పాకా సురేష్, పులి సునీల్, షఫీ, రామలక్ష్మణ్‌రెడ్డి, లక్ష్మయ్య, హరూన్‌బజాజ్ ఎండి అహ్మద్‌బాష, కార్పొరేటర్లు నిత్యానందరెడ్డి, వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

ఎత్తిపోతల పథకంతోనే కరువు దూరం

శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్, ఎస్.రామాపురం.



వరుస కరువులతో ఈ ప్రాంత ప్రజలు అల్లాడుతున్నారు, ప్రభుత్వం నీటి పథకాలకు ప్రాధాన్యత ఇస్తున్న తరుణంలో ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేయించి, నిర్మించి కరువు నుంచి ఈ ప్రాంతానికి విముక్తి కలిగించాలి. ఇప్పటికే కరువుతో అల్లాడుతున్న రైతాంగం వలసపోకుండా ఉండాలంటే ప్రత్యామ్నాయం ఎత్తిపోతల పథకం ఒక్కటే. ఆ దిశగా నేతలు చొరవ చూపాలి.

నీటి వనరులను వినియోగించుకోవాలి

గోపవరం ప్రభాకర్‌రెడ్డి, టీడీపీనేత



రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టుల వెనుకజలాలను ఎత్తిపోతల పథకాల ద్వారా ఉపయోగించుకుంటున్నారు, అలాగే సోమశిల ప్రాజెక్టు వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతాంగం కోసం సోమశిల వెనుకజలాలను ఎత్తిపోతల పథకం ద్వారా వినియోగించుకునే విషయంలో నేతల సూచనలకు అధికారులు సహకరించి ఎత్తిపోతల పథకం త్వరగా మంజూరయ్యేలా చర్యలు చేపట్టాలి.


వర్షాలు లేక ఒట్టిపోయిన చెరువులు (ఫైల్)

పంట తడారి.. రైతన్న బతుకు ఎడారి...



ఎత్తిపోతల పథకం ఏమైనట్టు ?

మంజూరు కాకపోవడానికి నేతల్లో అనైక్యతేనా ?

ఈ పథకం చేపడితే వరుస కరువులకు ఫుల్‌స్టాప్

కూతవేటు దూరంలో సోమశిల వెనుకజలాలు

నీటి సదుపాయం లేక బీళ్లుగా మారిన పొలాలు

అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా తయారైంది బద్వేలు ప్రాంత రైతాంగం పరిస్థితి. కనుచూపు మేరలో నీరు ఉన్నా పంటల సాగుకు నీరులేక రైతులు పంటలు ఎండబెట్టుకుంటున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఈ దయనీయ స్థితి నుంచి రైతులను గట్టెక్కించే నాథుడే లేడా అంటూ ఈ ప్రాంత రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు వర్షాధారంపై ఆధారపడి పంటలు సాగు చేస్తుంటారు. వర్షాలు బాగాపడి చెరువులకు నీరు సంవృద్ధిగా వస్తేనే రైతులకు పంటలు. లేదంటే ఆ ఏడాది కరువే. ఇలా వరుస కరువులతో అల్లాడుతున్నరైతాంగానికి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసే దిశలో అటు అధికారులు, ఇటు నేతలు అలసత్వం వహిస్తున్నారనే చెప్పాలి.

గోపవరం

నిత్యం కరువుకాటలతో అల్లాడుతున్న రైతులకు సోమశిల బ్యాక్‌వాటర్‌ను ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీటిని తెచ్చుకునే వెసలుబాటు ఉన్నప్పటికీ ఆ దిశగా నేతలు చేసిన ప్రయత్నాలు లేవనే చెప్పాలి. సోమశిల ప్రాజెక్టు కారణంగా ప్రధానంగా గోపవరం మండలంలో చాలా గ్రామాల ప్రజలు తమ పొలాలను పోగొట్టుకొని పక్కగ్రామాల్లో చేరి పొలాలు కొనుగోలు చేసినప్పటికీ కరువులతో పంటలు సాగుచేసే పరిస్థితే లేకుండా పోయింది. గోపవరం, అట్లూరు, రాజంపేట నియోజకవర్గంలోని నందలూరు, ఒంటిమిట్ట మండలాల్లో చాలా గ్రామాలు ముంపుకు గురయ్యాయి. దీని కారణంగా ఎన్నో గ్రామాల రైతులు భూములు కోల్పోయి తీవ్రంగా నష్టపోయారు. ఈ ప్రాజెక్టు కారణంగా నెల్లూరు జిల్లాలోని పొలాలు సస్యశ్యామలంగా ఉంటే కడప జిల్లాలోని 4 మండలాల్లో కొన్ని వేల మంది రైతు కుటుంబాలు చెట్టుకొకరు, పుట్టకొకరుగా పోయారు. జిల్లాలో నలుమూలలా కురిసిన వర్షపునీరు నదులు, వాగుల ద్వారా పెన్నానదిలో చేరి సోమశిల ప్రాజెక్టులో చేరుతుంది. కానీ సోమశిల ప్రాజెక్టు నీరు కడప జిల్లాకు సాగునీటికికానీ, తాగునీటికి కానీ ఒక్క టీఎంసీ కూడా ఉపయోగపడటం లేదు. ఈ విషయంపై గతంలో గోపవరం మండలానికి ప్రాతినిధ్యం వహించిన అప్పటి శాసనసభ్యురాలు ప్రభావతమ్మ, అప్పటి కలెక్టర్ జేఎస్ రంజన్ దృష్టికి తీసుకువెళ్లగా ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని అప్పట్లో ఆయన హామీ ఇచ్చారు. ఆ తరువాత కమలమ్మ శాసనసభ్యురాలిగా ఉన్న సమయంలో సోమశిల ప్రాజెక్టు వెనుకజలాల ఎత్తిపోతల పథకానికి అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి ద్వారా రూ. 50కోట్లు మంజూరు చేయించినట్లు ఒక సందర్భంలో పేర్కొన్నారు. అయితే ఆ 50 కోట్లు ఏమైంది ఇప్పటి వరకు తెలియదు. ప్రస్తుత శాసనసభ్యులు తిరువీధి జయరాములు వైసీపీ నుంచి టీడీపీలో చేరిన సందర్భంగా ఎత్తిపోతల పథకం ఆవశ్యకత గురించి ఈ ప్రాంత నేతలు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. గత సంవత్సరం పలువురు అధికారులను సోమశిల వెనుకజలాల వద్దకు ఎమ్మెల్యే జయరాములు తీసుకువెళ్లి పరిశీలించారు. అన్నీ సక్రమంగా జరిగితే 6నెలల్లో పథకాన్ని మంజూరు చేయించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. అయితే సంవత్సరాలు గడుస్తున్నా ఎత్తిపోతల పథకం మాత్రం ఊసేలేదు. రాష్ట్రంలో నీటి పారుదల పథకాలకు ముఖ్యమంత్రి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్న తరుణంలో అన్నీచోట్ల ఎత్తిపోతల పథకాలకు శంకుస్థాపన జరుగుతుంటే ఈ ప్రాంతంలోని ఎత్తిపోతల పథకం ఎందుకు వెనుకబడిపోతుందనేది ఈ ప్రాంత ప్రజల ప్రశ్న. నేతల్లో సఖ్యత లేకపోవడమేనా కావరణమంటూ పలువురు పేర్కొంటున్నారు. ఈ ఎత్తిపోతల పథకం మంజూరు చేసుకోగలిగితే గోపవరం మండలంతోపాటు, బద్వేలు, అట్లూరు, బి.కోడూరు మండలాల్లో తాగు, సాగు నీటి సమస్య ఉండదు. ఇంతటి ప్రాధాన్యత ఉన్న ఈ పథకం విషయంలో ఈ ప్రాంత నేతలు మీనమేషాలు లెక్కిస్తుండటం ఈ ప్రాంత ప్రజల దౌర్భాగ్యమనే చెప్పాలి. ఈ పథకం ఏర్పాటు చేస్తే సుమారు 50వేల ఎకరాలు సాగులోకి వస్తుందనేది నిపుణుల మాట. ఇప్పటికైనా ఈ ప్రాంత నేతలు, అధికారులు వర్గ వైషమ్యాలను పక్కన పెట్టి ఎత్తిపోతల పథకం మంజూరుకు కృషి చేస్తారని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

'మిస్ ట్రాన్స్‌క్వీన్-2017' విజేత ఎవరు?

1. 'ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017'కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) మాడ్రిడ్(స్పెయిన్)
బి) కౌలాలంపూర్(మలేషియా)
సి) గ్లాస్గో(బ్రిటన్) డి) రోమ్(ఇటలీ)

2. చైనా ఆటగాడు లిన్‌డాన్‌ను ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 పురుషుల సింగిల్స్ విజేతగా నిలిచింది?
ఎ) చెన్‌లాంగ్(చైనా) బి) లీ చోంగ్ వి(మలేషియా)
సి) కిదాంబి శ్రీకాంత్(ఇండియా)
డి) విక్టర్ అక్సెల్‌సన్(డెన్మార్క్)

3. పి.వి.సింధుని ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 మహిళల సింగిల్స్ విజేతగా నిలిచింది?
ఎ) సైనా నెహ్వాల్(ఇండియా)
బి) నోజోమి ఒకుహర(జపాన్)
సి) ఇంతియాన్ రచనోక్(థాయ్‌లాండ్)
డి) కరోలినా మారిన్(స్పెయిన్)

4. ప్రపంచ బాక్సింగ్ చరిత్రలోనే 50 మ్యాచ్‌లను అజేయంగా గెలిచిన ఏకైక ఆటగాడు?
ఎ) ఫ్లాయిడ్ మెవెదర్(అమెరికా)
బి) ఏకియోవ్(ఫిలిప్పీన్స్)
సి) కానర్ మెక్‌గ్రెగర్(ఐర్లాండ్)
డి) రాకీ మార్సియానో(అమెరికా)

5. ఇటీవల అమెరికాలోని టెక్సాస్, హూస్టన్ నగరాల్లో వరదలకి కారణమైన హరికేన్?
ఎ) హార్వే బి) చార్లీ సి) కోర్సస్ డి) కార్లా

6. భారత సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయ మూర్తిగా ఎవరు ప్రమాణస్వీకారం చేశారు?
ఎ) జస్టిస్ అబ్దుల్ నజీర్ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ ఉదయ్ లలిత్ డి) జస్టిస్ నారిమన్

7. ఈశాన్య రాష్ట్రాల చరిత్రలోనే తొలిసారి 100 శాతం కంప్యూటర్ అక్షరాస్యత సాధించిన 'నంగ్‌తాంగ్ తంపక్' గ్రామం ఏ రాష్ట్రంలోనిది?
ఎ) మేఘాలయ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) అసోం డి) మణిపూర్

8. తొలి ఎకో పార్కును జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఏ జిల్లాలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది?
ఎ) కుప్వారా బి) కథువా సి) కార్గిల్ డి) రాజోరి

9. అండర్-17 దక్షిణాసియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (SAFF) చాంపియన్‌షిప్-2017 విజేత?
ఎ) ఇండియా బి) నేపాల్
సి) ఆఫ్ఘనిస్థాన్ డి) బంగ్లాదేశ్

10. రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ ఇటీవల రచించిన పుస్తకం?



ఎ) మై మెమొరీస్
బి) ఐ డూ వాట్ ఐ డూ
సి) హాఫ్ లయన్ డి) ఎమర్జింగ్ ఇండియా

11. జాతీయ క్రీడా దినోత్సవం?
ఎ) ఆగస్టు 28 బి) ఆగస్టు 29
సి) సెప్టెంబరు 1 డి) ఆగస్టు 30

12. ఇటీవల మరణించిన టోని డెబ్రమ్‌కి సంబంధించి సరైనది?
ఎ) మార్షల్ ఐలాండ్స్‌కి చెందిన వ్యక్తి
బి) 2015లో రైట్ లైవ్లీ హుడ్ అవార్డు గ్రహీత
సి) పారిస్ పర్యావరణ ఒప్పందానికి మూలపురుషుడు
డి) పైవన్నీ

13. 101 ఏళ్ల వయసులో ఇటీవల మరణించిన రామనంద సేన్ గుప్తా ఎవరు?
ఎ) సాహితీవేత్త బి) సినిమాటోగ్రాఫర్
సి) మాజీ హాకీ క్రీడాకారుడు డి) టీవీ వ్యాఖ్యాత

14. ఇటీవల భారత్‌లో పర్యటించిన నేపాల్ ప్రధాని?
ఎ) ఖడ్గప్రసాద్ శర్మ ఓలి బి) పుష్పకుమార్ దహల్
సి) షేర్ బహదూర్ దేవ్‌బా డి) రాంభరణ్ యాదవ్

15. ఫోర్బ్స్ పత్రిక-2017కి గాను ప్రకటించిన ఆసియాలో అత్యంత ధనవంతుల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) ముకేశ్ అంబానీ బి) జాక్ మా
సి) తదాషి యనాయ్
డి) అల్ వలీద్ బిన్ తూల్



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

16. దేశ చరిత్రలోనే తొలిసారి నేషనల్ స్పోర్ట్స్ మ్యూజియాన్ని ఇటీవల ఏ నగరంలో స్థాపించారు?
ఎ) ముంబై బి) న్యూఢిల్లీ
సి) బెంగళూరు డి) చెన్నై

17. ఇన్ఫోసిస్ నూతన చైర్మన్?
ఎ) విశాల్ సిక్కా బి) సంజయ్ భంగర్
సి) నందన్ నీలేకని డి) ఇంద్రానూయి

18. 'గోప్యత పరిమితులతో కూడిన ప్రాథమిక హక్కు'గా తొమ్మిది మంది న్యాయమూర్తులున్న సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పునిచ్చింది. ఈ ధర్మాసనంలో లేనివారు?
ఎ) జగదీష్‌సింగ్ ఖేహర్, ఎస్.ఎ.బాబ్డే, ఆర్.కె.అగర్వాల్
బి) నారిమన్, ఎ.ఎం.సప్రే, డి.వై.చంద్రచూడ్
సి) మదన్.బి.లోకూర్, ఎన్.వి.రమణ, రణ్‌బీర్‌సింగ్
డి) ఎస్.కె.కౌల్, అబ్దుల్ నజీర్, చలమేశ్వర్

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

19. ఇటీవల ఏ ఇండియన్ కోస్ట్‌గార్డ్ నౌకను విధుల నుంచి తొలగించారు?
ఎ) ఐసిజిఎస్ వరుణ బి) ఐసిజిఎస్ రాజధాని
సి) ఐసిజిఎస్ సామ్రాట్ డి) ఐసిజిఎస్ జిజాబాయి

20. దేశంలో అంతర్గత రవాణా కోసం భారతీయ ఎయిర్‌లైనర్ 'విస్తారా'తో అవగాహన ఒప్పందం కుదుర్చుకొన్న అంతర్జాతీయ ఎయిర్‌లైన్స్?
ఎ) ఖతార్ ఎయిర్‌లైన్స్(ఖతార్)
బి) కొరెండన్ డచ్ ఎయిర్‌లైన్స్(నెదర్లాండ్)
సి) బ్లూబర్డ్ ఎయిర్‌వేస్(గ్రీస్)
డి) ఎయిర్ కోర్సికా(ఫ్రాన్స్)

21. రైల్వే బోర్డు నూతన చైర్మన్?
ఎ) సుధా మిశ్రా బి) అతులేష్ జిందాల్
సి) స్తుతి నారాయణ్ కాకరే డి) అశ్వని లోహని

22. ఒడిశా ప్రభుత్వం అందించే 'బిజూపట్నాయక్ అవార్డు ఫర్ సైంటిఫిక్ ఎక్సలెన్స్'ని 2016కి గాను పొందింది?
ఎ) ప్రొఫెసర్ సి.ఎన్.ఆర్.రావు
బి) ప్రొఫెసర్ దిగంబర్ బెహెరా
సి) ప్రొఫెసర్ మన్నెల్లి లక్ష్మీకాంతం
డి) డాక్టర్ ఎ.మోహన్‌రావు

23. తమిళనాడు నూతన ఉపముఖ్యమంత్రి?
ఎ) టి.వి.దినకరన్ బి) ఒ.పన్నీర్ సెల్వం
సి) జయరామన్ డి) ముత్తుస్వామి

24. కేంద్రీయ విద్యాలయ సంఘటన్ విద్యార్థుల కోసం ఉద్దేశించిన 'స్వస్థ్ బచ్చే స్వస్థ్ భారత్'ని కేంద్రమంత్రి ప్రకాశ్ జవదేకర్ ఎక్కడ ప్రారంభించాడు?
ఎ) కొచ్చి(కేరళ) బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) పట్నా(బీహార్) డి) మజోలి(అసోం)

25. ధర్మేంద్ర కుమార్ ఏ సంస్థకు డైరెక్టర్ జనరల్‌గా ఎంపికయ్యారు?
ఎ) బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బిఎస్ఎఫ్)
బి) రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్‌పిఎఫ్)
సి) సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్)
డి) ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్(ఐటిబిపి)

26. ఇటీవల సైన్యంలో చేరిన LR-SAM క్షిపణి ప్రత్యేకతలు?
ఎ) భారత్ - ఇజ్రాయెల్ సంయుక్త క్షిపణి
బి) ఉపరితలం నుంచి గగనతలం ప్రయోగిస్తారు
సి) 2017 ఆగస్టులో నేవీలో ప్రవేశపెట్టారు
డి) పైవన్నీ

27. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను(e-waste) పాఠశాలల నుంచి తొలగించడానికి ప్రత్యేక కార్యాచరణను ప్రకటించిన రాష్ట్రం?
ఎ) కర్ణాటక బి) కేరళ సి) మధ్యప్రదేశ్ డి) గుజరాత్

28. జన్యు పరివర్తన పంటలపై ఇటీవల సూచనలు చేసిన పార్లమెంటరీ కమిటీకి నేతృత్వం వహించింది?
ఎ) రేణుకా చౌదరి బి) శంతను కుమార్
సి) ముకుల్ ముద్గల్
డి) టి.వి.ఎస్.ఎన్ ప్రసాద్

29. లింగ సమానత్వం కోసం 'జండర్' ప్రస్తావన లేకుండా పాస్‌పోర్టులు జారీ చేయాలని నిర్ణయించిన దేశం?
ఎ) మెక్సికో బి) నెదర్లాండ్స్
సి) పోర్చుగల్ డి) కెనడా

30. భారత విదేశీ వ్యవహారాల మంత్రి సుష్మాస్వరాజ్ తొలి 'విదేశీభవన్'ను ఏ నగరంలో ప్రారంభించారు?
ఎ) ముంబై బి) అహ్మదాబాద్
సి) చెన్నై డి) బెంగళూరు

31. ఆర్మీ నియామకాల్లో స్వలింగ సంపర్కులకు నిషేధం విధిస్తూ ఆగస్టు 25న ఉత్తర్వులు జారీ చేసిన దేశం?
ఎ) ఐర్లాండ్ బి) నైజీరియా సి) ఫ్రాన్స్ డి) అమెరికా

32. స్వలింగ సంపర్కుల కోసం తొలిసారిగా గురుగ్రాం (హర్యానా)లో నిర్వహించిన 'మిస్ ట్రాన్స్‌క్విన్-2017' విజేత?



ఎ) నటాషా బి) తొలాయ్
సి) రవీణ డి) లటిసియ

33. ఐక్యరాజ్య సమితి ప్రపంచ పర్యాటక సంస్థ 2016 గణాంకాల ప్రకారం అతి తక్కువ పర్యాటకులు సందర్శించిన దేశం?
ఎ) ఫిజి బి) నేరు సి) ఆఫ్ఘనిస్థాన్ డి) తువాలు

34. 2017 ఆగస్టు 31న నిర్వహించనున్న హిందూ మహాసముద్ర దేశాల సమావేశానికి ఆతిథ్యం ఇస్తున్న నగరం?
ఎ) సింగపూర్ సిటీ బి) కొలంబో
సి) బ్యాంకాక్ డి) న్యూఢిల్లీ

35. నేపాల్ - భారత్ మధ్య ఏ నదిపై వంతెన నిర్మాణానికి భారత్ ఆమోదం తెలిపింది?
ఎ) మోచి నది బి) తమూర్ నది
సి) అరుణ్ నది డి) కనకయ్ నది

36. షాంఘై కేంద్రంగా బ్రిక్స్ దేశాలు ఏర్పాటు చేసిన న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ తన తొలి ప్రాంతీయ కార్యాలయాన్ని ఎక్కడ ఏర్పాటు చేసింది?
ఎ) ఫోర్టలెజా(బ్రెజిల్) బి) సోచి(రష్యా)
సి) హాంగ్జౌ(చైనా)
డి) జొహన్నెస్‌బర్గ్(దక్షిణాఫ్రికా)

37. 2017 ఆగస్టు 26న కేంద్రం ఏ దేశం నుంచి బంగారం, వెండి దిగుమతులను పూర్తిగా నిషేధించింది?
ఎ) జపాన్ బి) దక్షిణాఫ్రికా
సి) దక్షిణ కొరియా డి) కజకిస్థాన్

38. బెల్జియం గ్రాండ్‌ప్రి-2017 ఫార్ములావన్ విజేత?
ఎ) సెబాస్టియన్ వెటెల్ బి) లూయిస్ హామిల్టన్
సి) డేనియల్ రికార్డో డి) నికో రోజ్‌బర్గ్

39. 'జార్'లను ఒబిసి జాబితాలో చేర్చి ఇటీవల ప్రత్యేక రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్

40. 2017 అక్టోబరులో భారత్-అమెరికా సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?
ఎ) సూర్యకిరణ్ బి) యుద్ధ అభ్యాస్
సి) ఏకువీరన్ డి) వజ్ర

సమాధానాలు

		13) బి	20) ఎ	27) బి	34) బి
1) సి	7) డి	14) సి	21) డి	28) ఎ	35) ఎ
2) డి	8) డి	15) బి	22) బి	29) డి	36) డి
3) బి	9) ఎ	16) బి	23) బి	30) ఎ	37) సి
4) ఎ	10) బి	17) సి	24) ఎ	31) డి	38) బి
5) ఎ	11) బి	18) సి	25) బి	32) ఎ	39) డి
6) బి	12) డి	19) ఎ	26) డి	33) డి	40) బి

JOBS ఉద్యోగాలు

ఎఎస్ఆర్‌బి

అగ్రికల్చరల్ సైంటిస్ట్స్ రిక్రూట్‌మెంట్ బోర్డ్(ఎఎస్ఆర్‌బి)- ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సహకారంతో **స్టెనోగ్రాఫర్ గ్రేడ్ 3, లోయర్ డివిజన్ క్లర్క్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టుల వారీ ఖాళీలు: స్టెనోగ్రాఫర్ 95, క్లర్క్ 78
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణత + స్టెనోగ్రఫీ పరిజ్ఞానం + టైపింగ్ నాలెడ్జ్ ఉండాలి.
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. స్టెనో అభ్యర్థులకు ప్రొఫెషనల్ ఎఫిషియెన్సీ టెస్ట్ కింద నిమిషానికి 80 పదాల వేగంతో 10 నిమిషాల డిక్టేషన్ టెస్ట్ ఉంటుంది. అభ్యర్థులు ఇంగ్లీష్ మేటర్‌ను 50 నిమిషాల్లో, హిందీ మేటర్‌ను 65 నిమిషాల్లో కంప్యూటర్‌మీద ట్రాన్స్‌స్క్రైబ్ చేయాలి. క్లర్క్ పోస్టుకు కంప్యూటర్ మీద నిముషానికి 35 ఇంగ్లీష్ పదాలు/ 30 హిందీ పదాల టైపింగ్ వేగం ఉండాలి.
అడ్మిషన్ సర్టిఫికెట్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 14
సిబిటి నిర్వహించే తేదీ: అక్టోబరు 29
దరఖాస్తు ఫీజు: రూ.200(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు/ ఎక్స్ సర్వీస్‌మన్/ మహిళలకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
వెబ్‌సైట్: www.asrb.org.in, www.icar.org.in

ఐఐఐటి

చిత్తూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటి)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఆఫీసర్ - ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత + 10 నుంచి 12 ఏళ్ల అనుభవం ఉండాలి. ఎక్స్ సర్వీస్‌మన్‌కు ప్రాధాన్యం ఉంటుంది.
గర్ల్స్ & బోయ్స్ హాస్టల్ - కేర్ టేకర్స్ & సూపర్‌వైజర్స్
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత + తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ప్రావీణ్యం + కనీసం రెండు నుంచి మూడేళ్ల అనుభవం ఉండాలి
ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్ట్రక్టర్ ఫర్ గర్ల్స్
అర్హత: ఫిజికల్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ + బాలికలకు స్పోర్ట్స్ & ఫిజికల్ యాక్టివిటీస్ నిర్వహించడంలో కనీసం 5 నుంచి 7 ఏళ్ల అనుభవం ఉండాలి.
ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఇమెయిల్‌కు పంపుకోవాలి
ఇమెయిల్: recruitment@iiits.in
వెబ్‌సైట్: www.iiits.ac.in

ఎన్‌టిపిసి

ఎన్‌టిపిసి లిమిటెడ్ ఆధ్వర్యంలోని రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్- **మెడికల్ కన్సల్టెంట్స్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
ఖాళీలు: 5
పోస్టులు: జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ 2, స్పెషలిస్ట్స్ (సర్జరీ 1, ఇఎన్‌టి 1, ఆర్థోపెడిక్స్ 1)
కాంట్రాక్ట్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత - వేతనం: సంబంధిత విభాగంలో ఎండి/ ఎంఎస్ పూర్తిచేసినవారికి నెలకు రూ.75,000; ఎంబిబిఎస్ + సంబంధిత విభాగంలో పీజీ డిప్లొమా పూర్తి చేసినవారికి నెలకు రూ.63,000; ఎంబిబిఎస్ (జిడిఎంఒ) ఉత్తీర్ణులైనవారికి నెలకు రూ.53,000 చెల్లిస్తారు.
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 13న
వేదిక: Dhanwantari Hospital, NTPC Ltd, Jyothinagar(PO), Railway Station: Ramagundam, Bus Station: Godavarikhani, Dt. Peddapalli
ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఇమెయిల్‌కు పంపుకోవాలి.
ఇ-మెయిల్: adhocrstps@ntpc.co.in

నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?

ద్రవ పదార్థాలు

1. ద్రవ ప్రియ కొల్లాయిడ్‌కు ఉదాహరణ?
ఎ) పాలు బి) బంక సి) పొగమంచు డి) రక్తం
2. జెల్ తయారీలో ఉపయోగించే సూత్రం?
ఎ) సస్పెన్షన్ బి) సినారసిస్
సి) స్టెనోసిస్ డి) అస్మోసిస్
3. కొల్లాయిడ్ సోల్ అంటే?
ఎ) నిజ ద్రావణం బి) అవలంభన ద్రావణం
సి) విజాతి సోల్ డి) సజాతి సోల్
4. పొగమంచు కొల్లాయిడ్ విధానం?
ఎ) గాలిలో విస్తరించిన ద్రావణం
బి) గాలిలో విస్తరించిన గాలి
సి) గాలిలో విస్తరించిన ఘనం
డి) ద్రావణంలో విస్తరించిన ఘనం
5. ఫొటో కెమికల్ స్మాగ్ దేని ఉత్పత్తి?
ఎ) పెరాక్సైడ్ నైట్రేట్ బి) కార్బన్ మోనాక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్ డి) ఓజోన్
6. నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?
ఎ) ఆహార తయారీ
బి) సుగంధలేపన సి) రంగు తయారీలో
డి) ఫార్మాస్యూటికల్
7. వర్షం నీటి కన్నా నదీ జలాలు కఠినంగా ఎందుకుంటాయి?
ఎ) నది ఎల్లప్పుడూ ప్రవహిస్తుంది
బి) నది సోడియం క్లోరైడ్‌ను కలిగి ఉంటుంది
సి) నది కాల్షియం, మెగ్నీషియం లవణాలను కలిగి ఉంటుంది డి) పైవన్నీ
8. పేపర్ మీద వేలిముద్రలను కనగొనడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) సిల్వర్ నైట్రేట్ బి) నిక్‌హైడ్రిన్
సి) యూనివర్సల్ గ్రేపౌడర్ డి) ఏదీకాదు
9. ఇంజక్షన్‌ను స్టెరిలైజేషన్ చేయడానికి ఉపయోగించే పద్ధతి?
ఎ) ఆల్కహాల్‌లో కొద్దిసేపు నిల్వ ఉంచాలి
బి) నీటిలో వేడి చేయాలి
సి) ప్రెషర్ కుక్కర్‌లో వేడి చేయాలి డి) ఏదీకాదు
10. కింది వాటిలో నీటి శుద్ధ స్థితి ఏది?
ఎ) వర్షం నీరు బి) బావి నీరు
సి) కుళాయి నీరు డి) స్వేదన జలం
11. నీటిలోని ఆక్సిజన్ ఎన్ని Mg/liter కన్నా తక్కువ ఉండరాదు?
ఎ) 4 బి) 2 సి) 5 డి) 2
12. నూనె కలిపిన కాస్టిక్ సోడా ద్రావణాన్ని వేడి చేయగా వచ్చే పదార్థాన్ని దేని తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) ఇంధనం బి) ఎరువులు
సి) సబ్బులు డి) ప్లాస్టిక్
13. ప్రభుత్వం సరఫరా చేసే నీటిని సాధారణంగా శుద్ధి చేసే పద్ధతి?
ఎ) క్లోరినేషన్ బి) అంశిక స్వేదనం
సి) వడపోత డి) డికాంటేషన్
14. చక్కెర కిణ్వన ప్రక్రియలో ఏర్పడే ప్రధాన ద్రవం?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథేన్ డి) బ్యూటేన్
15. రాకెట్ ఇంధనాన్ని మండించడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) లెడ్ ఫెరాక్సైడ్ బి) మెగ్నీషియం ఆక్సైడ్
సి) అమ్మోనియం పర్‌క్లోరేట్
డి) పొటాషియం క్లోరేట్
16. మంచు ముక్కలు గాలిలో కన్నా నీటిలో త్వరగా కరగడానికి కారణం?
ఎ) నీరు గాలి కన్నా ఎక్కువ బరువైనది
బి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో తక్కువ
సి) నీరు, మంచు సంఘటనం సమానం
డి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో ఎక్కువ
17. ఆర్ధ్రతను కొలిచే పరికరం?
ఎ) థర్మామీటర్ బి) హైడ్రోమీటర్
సి) హైగ్రోమీటర్ డి) బారోమీటర్
18. చల్లని నీటిలో పూర్తిగా రూపాంతరం చెందనిది?
ఎ) బెంజోయికామ్లం బి) చక్కెర
సి) వంటసోడా డి) కాస్టిక్‌సోడా
19. పెట్రోల్ వల్ల కలిగే మంటలను ఆర్పేందుకు నీటిని ఉపయోగించరు ఎందుకు?
ఎ) నీటి చల్లదనం కన్నా మంటలు అధికంగా ఉంటాయి
బి) నీరు, పెట్రోల్ రసాయనికంగా చర్య జరుగుతుంది
సి) నీరు, పెట్రోల్ ఒకదానితో ఒకటి కలిసిపోయి పై పొరలోని పెట్రోల్ మండుతుంది
డి) ఏదీకాదు
20. నీరు మరిగే స్థానం?
ఎ) ఎల్లప్పుడూ 100°C
బి) వాతావరణ పీడనంపై ఆధారపడి ఉంటుంది
సి) సాపేక్ష ఆర్ద్రతపై ఆధారపడుతుంది
డి) సాంద్రతపై ఆధారపడుతుంది
21. వాతావరణం కలిగి ఉండే నీటిఆవిరి పరిమాణం కింది వాటిలో దేనిపై ఆధారపడుతుంది?
ఎ) ఉష్ణోగ్రత పెరిగితే నీటి పరిమాణం పెరుగుతూ ఉంటుంది
బి) ఉష్ణోగ్రత తగ్గితే ఆవిరి పరిమాణం తగ్గుతుంది
సి) ఉష్ణోగ్రతపై ఆధారపడదు డి) ఏదీకాదు



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

22. శరీరంపై మరుగుతున్న నీరు పడినప్పుడు కంటే వేడి నీటి ఆవిరి వల్ల ఎక్కువ బొబ్బలు ఎందుకు వస్తాయి?
ఎ) నీటి ఆవిరి శరీరంలోకి తొందరగా చొచ్చుకొని పోతుంది
బి) నీటి ఆవిరి అధిక ఉష్ణోగ్రతలను కలిగి ఉంటుంది
సి) నీటి ఆవిరికి వేడి నీటి కంటే శక్తి అధికం
డి) నీటి ఆవిరి అధిక పీడనాన్ని కలిగి ఉంటుంది
23. అరచేతిలో 'ఈథర్' ద్రావణం పోసినప్పుడు చల్లగా ఉండటానికి కారణం?
ఎ) ఈథర్ చల్లని ద్రావణం కనుక
బి) భాష్పీభవనం చెందుతుంది
సి) స్వేద రంధ్రాలను చేరుతుంది
డి) అరచేతిలో కందెనగా మారడం వల్ల
24. ఒక వ్యక్తి సముద్రపు నీటిలోకి ప్రవేశించగానే చల్లదనం పొందిన భావనకు గురవుతాడు. ఎందుకు?
ఎ) ఉష్ణ సంవహన ప్రవాహాలు
బి) శరీరంలో ఉష్ణ లవణాలు పేరుకుపోవడం
సి) దేహంపై నీరు భాష్పీభవనం వల్ల
డి) భూమికి, సముద్ర నీటికి మధ్య ఉష్ణోగ్రతల భేదం
25. థర్మో ప్లాస్క్‌లో చల్లని లేదా వేడి ద్రవాలు చాలాసేపటి వరకు అలాగే ఉండటానికి కారణం?
ఎ) థర్మో ప్లాస్క్‌లో రెండుగోడల నిర్మాణాలు అధమ ఉష్ణ వాహకంగా పనిచేస్తాయి
బి) ఈ రెండు గోడల నిర్మాణాలకు లోపలి భాగం సిల్వర్ పూత ఉంటుంది
సి) రెండు గోడల నిర్మాణాల మధ్య శూన్య ప్రదేశం ఉంటుంది డి) బి, సి
26. ఒక నదిలో ప్రయాణిస్తున్న నౌక సముద్రానికి చేరిన వెంటనే...
ఎ) కొద్దిగా పైకి లేస్తుంది
బి) కొద్దిగా మునుగుతుంది
సి) అదేవిధంగా కొనసాగుతుంది డి) ఏదీకాదు
27. సముద్రపు సాంద్రత దేనిలో పెరుగుతుంది?
ఎ) సముద్రపు లోతు, లవణీయత తగ్గుతూ ఉంటే
బి) సముద్రపు లోతు, లవణీయత పెరుగుతూ ఉంటే
సి) సముద్రపు లోతు పెరిగి లవణీయత తగ్గుతూ ఉంటే
డి) లవణీయత, సముద్రపు లోతు పెరుగుతూ ఉంటే
28. కింది ద్రవాల్లో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
ఎ) నీరు బి) పాదరసం సి) ఈథర్ డి) ఆల్కహాల్
29. ఘనీభవించిన సరస్సులో చేపలు జీవించి ఉండటానికి కారణం?
ఎ) చేపల రక్తం వేడిగా ఉంటుంది
బి) మంచు కింద భాగంలోని నీరు ఘనీభవనం చెందదు
సి) మంచు ఒక మంచి ఉష్ణవాహకం
డి) ఏదీకాదు
30. రెండు పాదరస బిందువులను కలపగా ఒక పెద్ద బిందువుగా మారడానికి కారణం?
ఎ) కనిష్ఠ ఘనపరిమాణం
బి) గరిష్ఠ తలతన్యత
సి) కనిష్ఠ తలతన్యత వైశాల్యం
డి) గరిష్ఠ ఘనపరిమాణం
31. ఘనీభవించిన సరస్సు పైభాగంలో -15°C ఉష్ణోగ్రత ఉంటే కింది పొరల్లో ఉండే ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 0°C బి) 4°C సి) -15°C డి) -7.5°C
32. శీతల ప్రదేశాల్లో ఉపయోగించే థర్మామీటర్‌లో పాదరసం కన్నా ఆల్కహాల్ ద్రావణాన్ని తీసుకోవడానికి కారణం?
ఎ) ఆల్కహాల్ ఉత్తమ ఉష్ణవాహనం
బి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం తక్కువ
సి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం ఎక్కువ
డి) ఏదీకాదు
33. 97% సముద్రపు నీరు, 3% శుద్ధమైన నీరు ఉండే లవణం?
ఎ) జలావరణం బి) స్ట్రాటో ఆవరణం
సి) శిలావరణం డి) వాతావరణం
34. నీరు అనేది ఒక?
ఎ) ఒక మూలకం బి) ఒక ద్రవం
సి) ఒక మిశ్రమం డి) ఒక సంయోగ పదార్థం
35. నీటిలో ఆక్సిజన్ ఎంత శాతం ఉంటుంది?
ఎ) 86% బి) 96% సి) 21% డి) 100%
36. చెమట ఎక్కువగా పట్టేస్థితి?
ఎ) వేడి అధికంగా ఉండి, గాలిలో తేమ ఉండటం
బి) వేడి అధికంగా ఉండి గాలి పొడిగా ఉండటం
సి) వేడి తక్కువగా ఉండి గాలిలో తేమ ఉండటం
డి) వేడి తక్కువగా ఉండి గాలి పొడిగా ఉండటం
37. వార్షిక గ్లోబల్ ఇన్నోవేషన్ బారోమీటర్‌లో ఇండియా స్థానం?
ఎ) 3 బి) 4 సి) 5 డి) 6
38. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం?
ఎ) ఏప్రిల్ 7 బి) మే 7
సి) ఆగస్టు 7 డి) సెప్టెంబరు 6
39. ఇండియాలో చమురు శుద్ధి కర్మాగారాల సంఖ్య?
ఎ) 19 బి) 18 సి) 17 డి) 16
40. వాటర్ గ్యాస్ అంటే?
ఎ) కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోజన్
బి) కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్
సి) అల్యూమినియం హైడ్రేట్ డి) ఏదీకాదు
41. అనిమోమీటర్ ద్వారా దేన్ని లెక్కించవచ్చు?
ఎ) సముద్ర స్థాయిపైన ఎత్తుని బి) గాలి తేమను
సి) సముద్రపు లోతు డి) గాలి వేగాన్ని
42. వెంచురీ మీటర్ ద్వారా దేన్ని లెక్కిస్తారు?
ఎ) ప్రవాహిరేటు బి) గాలివేగం
సి) సాంద్రత డి) ఆర్ద్రత
43. మేఘాలు ఏర్పడటానికి కింది వాటిలో ఏది అవసరం లేదు?
ఎ) వాతావరణంలోని దుమ్ము కణాలు
బి) నీరు ఆవిరి కావడం సి) నీరు గడ్డకట్టడం
డి) గాలి
44. ద్రవ నైట్రోజన్‌లో దీర్ఘ అపరిశుద్ధమైనది?
ఎ) ద్రవ హీలియం బి) ద్రవ ఆక్సిజన్
సి) ఘన కార్బన్ డై ఆక్సైడ్ డి) ద్రవ హైడ్రోజన్
45. వేసవి ద్రవంగా పిలిచే పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) గాలియం డి) రేడియం

సమాధానాలు

1) బి	8) బి	15) సి	23) బి	31) ఎ	39) ఎ
2) బి	9) ఎ	16) డి	24) సి	32) సి	40) ఎ
3) సి	10) ఎ	17) సి	25) డి	33) ఎ	41) డి
4) ఎ	11) ఎ	18) ఎ	26) ఎ	34) డి	42) ఎ
5) డి	12) సి	19) సి	27) డి	35) ఎ	43) సి
6) సి	13) ఎ	20) బి	28) బి	36) ఎ	44) డి
7) సి	14) బి	21) ఎ	29) బి	37) డి	45) సి
		22) సి	30) సి	38) ఎ	

స్కాలర్‌షిప్

నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఎపిటి), హోమి బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్(హెచ్‌బిసిఎస్‌ఇ) ఉమ్మడిగా నిర్వహిస్తున్న నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్‌కు ప్రతిభావంతులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నారు.

విభాగాలు: ఆస్ట్రానమీ, బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్
అర్హత: నవంబరు 30 నాటికి ఇంటర్ లోపు చదువుతున్న విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకోవచ్చు
వయసు: 1998 జూలై 1 నుంచి 2003 జూన్ 30 మధ్య జన్మించి ఉండాలి
విభాగం: జూనియర్ సైన్స్
అర్హత: నవంబరు 30 నాటికి పదోతరగతి లోపు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: 2003 జనవరి 1 నుంచి 2004 డిసెంబరు 31 లోపు జన్మించి ఉండాలి.
ఈ ప్రోగ్రామ్‌లో అయిదు స్టేజ్‌లు ఉంటాయి. మొదటి స్టేజ్‌ని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఎపిటి) నిర్వహిస్తుంది. మిగిలినవాటిని హోమి బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ (హెచ్‌బిసిఎస్‌ఇ) నిర్వహిస్తుంది.
స్టేజ్ 1 - ఫస్ట్ స్టెప్ టు ఇంటర్నేషనల్ ఒలింపియాడ్స్ 2018 ఎగ్జామ్స్: నేషనల్ స్టాండర్డ్ ఎగ్జామినేషన్ ఇన్ ఆస్ట్రానమీ (ఎన్‌ఎస్‌ఇఎ), బయాలజీ (ఎన్‌ఎస్‌ఇబి), కెమిస్ట్రీ(ఎన్‌ఎస్‌ఇసి), జూనియర్ సైన్స్ (ఎన్‌ఎస్‌ఇజెఎస్), ఫిజిక్స్(ఎన్‌ఎస్‌ఇపి)
పరీక్ష తేదీలు: ఎన్‌ఎస్‌ఇజెఎస్ ఎగ్జామ్ నవంబరు 19న, మిగతావన్నీ నవంబరు 26న
ఎన్‌రోల్‌మెంట్‌నకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
ప్రతి సబ్జెక్టులో అర్హత పొందిన మొదటి 300 మందిని స్టేజ్ 2కు అనుమతిస్తారు.
స్టేజ్ 2 ఎగ్జామ్స్: ఇండియన్ నేషనల్ ఒలింపియాడ్స్ ఇన్ ఆస్ట్రోనమీ, బయాలజీ, కెమిస్ట్రీ, జూనియర్ సైన్స్, ఫిజిక్స్(ఐఎన్‌ఎఒ, ఐఎన్‌బిఒ, ఐఎన్‌సిహెచ్‌ఒ, ఐఎన్‌జెఎస్‌ఒ, ఐఎన్‌పిహెచ్‌ఒ)
స్టేజ్ 3: ప్రతి సబ్జెక్టులో ఓరియంటేషన్ కం సెలెక్షన్ క్యాంప్ నిర్వహిస్తారు. ఇందులో అర్హత పొందినవారిని స్టేజ్ 4 కింద ప్రి డిపార్చ్యూర్ ట్రైనింగ్‌కు పంపుతారు. తదుపరి స్టేజ్ 5 ఉంటుంది.
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.iapt.org.in
olympiads.hbcse.tifr.res.in

అడ్మిషన్స్

ఎన్‌ఐఇఎల్‌ఐటి

కాలికట్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్‌ఐఇఎల్‌ఐటి)- కింద పేర్కొన్న కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

- **పీజీ డిప్లొమా**

విభాగాలు: క్లవుడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ
కాలవ్యవధి: 24 వారాలు
కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగం: ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్
కోర్సు వ్యవధి: 24 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి

జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా కోర్సులు

- **బిగ్ డేటా అనలిటిక్స్**

కోర్సు కాలవ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి

- **ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1, ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్, జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్**

కోర్సుల కాల వ్యవధి: 12 వారాలు
కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

ప్రకృతి చెక్కిన శిల్పాలు

రైల్వేకోడూరు: కోనసీమగా పేరొందిన రైల్వేకోడూరులో వివిధ రకాల వృక్షాలు ఎక్కువగా ఉంటాయి. అవి పలురూపాల్లో కనిపిస్తుంటాయి. చిట్వేలికి వెళ్లేమార్గంలో బయనపల్లె వద్ద పెద్దవేపచెట్టును ఇటీవల ఎండిపోయింది. దీన్ని నరికివేశారు. మొదలు మాత్రమే ఉన్నాయి. మొదలు ఎలుగుబంటిరూపంలో కనిపిస్తుంది. అందరిని ఆకట్టుకుంటుంది. అదేవిధంగా వెనకభాగంలో ఏనుగురూపంలో ఉన్నట్లుగా కనిపిస్తుంది.



ఎలుగుబంటి ఆకారంలో చెట్టు

మర్కటాలతో జనాల పాట్లు

రైల్వేకోడూరు: జనసంచారంలోకి మర్కటాలు (కోతులు) వచ్చేసి ప్రజలను ఇక్కట్లకు గురిచేస్తున్నాయి. రైల్వేకోడూరులో ఎక్కువగా చెట్లు కనిపిస్తాయి. అడవులుకూడా దగ్గరగానే ఉన్నాయి. దీంతో అడవుల్లో తిండిలేక కోతులు జనసంచారంలోకి వచ్చేశాయి. పట్టణంలోని శ్రీభుజంగేశ్వరస్వామి, వెంకటేశ్వరస్వామి, హెచ్ఎంఎంహైస్కూలుసమీపం, ఆర్అండ్‌బీ కార్యాలయం, మండల ప్రజా పరిషత్, అటవీశాఖకార్యాలయాలు, పోలీస్ స్టేషన్, రైల్వేస్టేషన్‌ల వద్ద వానరాలు కిష్కిందకాండ చేస్తున్నాయి. ఆలయాల్లోకి భక్తులు తీసుకువచ్చే పండ్లు, పాలు, పెరుగు, టెంకాయలు తదితరాలను తీసుకెళ్లి తినేస్తుండడంతో భక్తులు భయాందోళనకు గురౌతున్నారు. కోతులు ఎక్కడ దాడులుచేస్తాయని కట్టెలుపెట్టుకుని ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. చిన్నపిల్లలకు తెచ్చిన పాలు తదితరవాటిని దాడులుచేసి తీసుకునితాగేస్తున్నాయి. ఎక్కడపడితే అక్కడ వానరాలు గుంపులు గుంపులుగా కనిపిస్తాయి. కొన్నికోతులను ఇతరప్రాంతాలనుంచి కొందరు లారీ డ్రైవర్లు తీసుకునివచ్చి రైల్వేకోడూరులో వదిలేశారు. దీంతో కోతులు అధికమయ్యాయి. ఆలయాల్లో మరి భక్తులు రావాలంటే కట్టెలుపట్టుకునిరావాల్సివస్తుంది. ఆలయాల్లో ప్రదక్షణలు చేయాలంటే తీవ్రంగా ఇబ్బందులున్నాయి. రైల్వేకోడూరు మండలంలో ఉద్యానపంటలు అధికంగా రైతులు సాగుచేస్తున్నారు. సీజన్‌వారిగా కోతులు వస్తున్నాయని, తోటల్లోపడి ధ్వంసంచేస్తున్నాయని ఆందోళనచెందుతున్నారు. పంచాయతీ వారు గతంలో కోతుల బెడదను తప్పించడానికి ప్రత్యేకంగా కోతులను పట్టించేవారిని తీసుకునివచ్చి చర్యలుతీసుకునేవారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని కోతులను సురక్షితమైన ప్రాంతాలకు తరలించాలని ప్రజలు కోరుతున్నారు.



కోడూరు రైల్వేస్టేషన్‌లో కోతులమంద, భక్తులు తీసుకు వచ్చిన సామగ్రిని లాక్కుని తింటున్న దృశ్యం

ప్రభుత్వ పాఠశాలలకు చేయూతనివ్వండి



విద్యార్థికి చెక్కును అందిస్తున్న కట్టా రామయ్య, హెచ్ఎం , ఎస్ఐ

చిట్వేలి : దాతల చేయూత నిచ్చి ప్రోత్సహిస్తే ప్రభుత్వ బడులు మరింతగా అభివృద్ధి సాధిస్తాయని చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సామినేని చంద్రశేఖర్ అన్నారు. బుధవారం కట్టా ప్రకాష్‌మౌళి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉత్తమ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందించారు. స్థానిక పాఠశాలలో 10వ తరగతి వరకు విద్యనభ్యసించిన కట్టా ప్రకాష్ మౌళి లండన్ నగరంలో సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్నతోద్యోగం నిర్వహించారు. ఆయన అకాల మరణంతో అతని తల్లిదండ్రులు పెనగలూరు మండలం రాజుపాళెంకు చెందిన కట్టా రాగమ్మ, కట్టా రామయ్యలు చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాల ఉత్తమ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందిస్తున్నారు. ఈ క్రమంలో ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ ఎస్ఐ డాక్టర్‌నాయక్‌ల ద్వారా విద్యార్థులు కె.శివాని, ఎస్.ఫిర్దోజ్, ఎం.గిరిబాబు, ఎం.ఈశ్వ రయ్యలు రూ. 6000వంతున చెక్కులను అందించారు. కార్యక్రమంలో కట్టా మునెయ్య, కస్తూరి చంద్రయ్య, ఉపాధ్యాయులు విశ్వనాథం, డేవిడ్ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం



శీతారాంపేటలో రోగులను పరీక్షిస్తున్న వైద్యుడు

పుల్లంపేట : ఇంటి పరిసరాలతో పాటు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమలను తరిమి వేసి వ్యాధుల్లేకుండా ఆరోగ్యంగా ఉండవచ్చని వైద్యాధికారి దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించేందుకు బుధవారం శీతారాంపేటలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ దేవేందర్‌రెడ్డి రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఈ సీజన్‌లో దోమతెరలు తప్పనిసరిగా వాడాలన్నారు. గతంలో ఎక్కడెక్కడ అంటు వ్యాధులు ప్రబలాయో గుర్తించి ఒక ప్రణాళిక ప్రకారం ముందస్తుగా వైద్య శిబిరాఉ నిర్వహించిప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నామని డాక్టర్ తెలిపారు. అలాగే శీతారాంపేటలో ఇంటింటికి సీహెచ్‌వో కృష్ణమోహన్ ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది వెళ్ళి నీటి నిల్వలను లార్వాలను పరిశీలించారు. ప్రతి వారం డ్రైడేని పాటించి నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా శీతారాం పేటలో అబైట్ స్ర్పే చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ జి.వి.రాజమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ నాగవల్లి, పంచాయతీ కార్యదర్శి భ్రమంబ, ఏఎన్ఎం లక్ష్మీలు పాల్గొన్నారు.

జనంలో నుంచి వచ్చిన నేత పరిటాల



మాట్లాడుతున్న కస్తూరి విశ్వనాథనాయుడు

రైల్వేకోడూరు: జనంలో నుంచివచ్చిన నాయకుడు పరిటాల రవీంద్ర అని రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జ్ కస్తూరి విశ్వనాథనాయుడు తెలిపారు. బుధవారం కోడూరు తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పరిటాల జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో తెలుగుదేశం పార్టీ బలోపేతం అయ్యేందుకు పరిటాల రవి ఎంతోకృషిచేశారని కొనియాడారు. కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉన్నారని తెలిపారు. పార్టీకార్యాలయంలో పరిటాలరవి జయంతి సందర్భంగా కేక్‌ను పరిటాల యువసేన అధ్యక్షుడు లక్ష్మీపతినాయుడు ఆధ్వర్యంలో కట్‌చేసి అభిమానులకు, కార్యకర్తలకు, నాయకులకు పంచిపెట్టారు. రేణిగుంటలోని అభయక్షేత్రంలో 200మంది పిల్లలకు అన్నదానం చేయించారు. కార్యక్రమంలో ఓబులవారిపల్లె టీడీపీ నాయకులు రమేష్‌నాయుడు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మట్కాను అరికడదాం..



విద్యార్థికి బహుమతి అందిస్తున్న ఎస్ఐ డాక్టర్ నాయక్, హెచ్ఎం చంద్రశేఖర్

చిట్వేలి : మట్కాను అరికట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఐ డాక్ట ర్ నాయక్ తెలిపారు. బుధవారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో సమాజంలో మట్కా నిర్మూలన అనే అంశంపై 10వ తరగతి విద్యార్థులకు, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహు మతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు సామినేని చంద్రశేఖర్, పీడీ డేవిడ్, చీకటి మల్లికార్జునరావు, కానిస్టేబుల్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వర్షపు నీటిలో పశువైద్యశాల

సుండుపల్లె: మండలంలోని రాయవరం పశువైద్యశాలలో తరచూ వర్షపు నీరు వచ్చి వైద్యం చేసేందుకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నట్లు పశువైద్యాధికారి విష్ణువర్ధన్ తెలిపారు. ప్రస్తుతం వర్షాలు కురవడంతో ఎగువ ప్రాంతం నుంచి వర్షపు నీరు వచ్చి వైద్యశాల చుట్టూ చేరింది. దీంతో పశువులకు వైద్యం అందించడం కష్టంగా మారింది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు పట్టించుకుని కాలువలు ఏర్పాటు చేసి వర్షపు నీరు రాకుండా చూడాలని కోరుతున్నారు.



గణనాథుడికి ప్రత్యేక పూజలు



పూజలందుకుంటున్న గణనాథుడు అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

పెనగలూరు : ఈటుమాపురం గ్రామంలోని రాచపాలెంలో ఏర్పాటుచేసిన బొజ్జగణపయ్యకు 6వ రోజైన బుధవారం గ్రామ పెద్దలు, యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఇదిఇలా ఉండగా తూర్పుపల్లె గ్రామంలో లడ్డు వేలంపాట వసంతోత్సవం నిర్వహించనున్నట్లు వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ఈటుమాపురం ఘనంగా అన్నదాన కార్యక్రమం జరిగింది. మండల కేంద్రంలోని పెనగలూరు ఎగువదళితవాడలో ప్రతిష్టించిన వినాయకుని ప్రతిమను బుధవారం నిమజ్జనోత్సవం చేశారు.

సినిమా గైడ్

రైల్వేకోడూరు

లక్ష్మీప్యారడైజ్:నిన్నుకోరి
సిద్ధేశ్వర : జయజానకీనాయకా

ఏఎస్ఆర్ :లై
శ్రీక్రిష్ణ : ఫిదా
లవ: నేనేరాజు నేనే మంత్రి

విద్యార్థులకు ఆత్మవిశ్వాసమే ఆయుధం

రాజంపేట రూరల్ : విద్యార్థులకు ఆత్మ విశ్వాసమే ఆయుధమని వ్యక్తిత్వ వికాస నిపుణుడు హర్షవర్ధన్‌సాగర్ అన్నారు. స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలను స్నేహితులుగా చూసుకోవాలని గెలుపు కోసం తపించే స్థితిని అవలంభించుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ, డీన్ అడ్మినిస్టేటివ్ అరిగె సుబ్రమణ్యం, ఎంబీఏ హెచ్‌వోడీ సుబ్రమణ్యం, ఎంసీఏ హెచ్‌వోడీ మదన్‌కుమార్‌రెడ్డి, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

పల్లె నిద్రలో సమస్యలపై అధికారుల ఆరా!




నిలిచిపోయిన డ్రైనేజీని పరిశీలిస్తున్న అధికారులు, సమస్యలపై గ్రామస్తులతో మాట్లాడుతున్న అధికారులు

వీరబల్లి: ప్రభుత్వం చేపట్టిన పల్లెనిద్ర కార్యక్రమంలో బుధవారం సంఘంవాండ్లపల్లె గ్రామ పంచాయతీలో అధికారులు పర్యటించి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమకున్న సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. ఎంపీడీవో జనార్ధన్ రావు మాట్లాడుతూ సమస్యలపై నివేదిక తయారు చేసి వెంటనే కలెక్టర్‌కు పంపుతామని తెలిపారు. ఎలకశెట్టిపల్లెలో అర్థాంతరంగా నిలిచిపోయిన డ్రైనేజీ కారణంగా ఇటీవల కురిసిన వర్షాలకు సమీపంలోని కల్వర్టు ద్వారా వర్షపు నీరు మొత్తం ఇళ్లలోకి, అలాగే గ్రామంలోకి వచ్చి చెరువులాగా మారిందని దీంతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని పలువురికి జ్వరాలు భారిన కూడా పడ్డారన్నారు. అదే గ్రామంలో చేతిపంపు వద్ద ఉన్న మురికినీటిని పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాన్ని, సీసీ రోడ్లను, మరుగుదొడ్ల శాతాన్ని పరిశీలించారు. అలాగే సంఘంవాండ్లపల్లెలో మాండవ్యనది వరకు అస్తవ్యస్తంగా ఉన్న రోడ్డు మార్గంలోఎదుర్కొంటున్న సమస్యలను, తాగునీటి ఏటి బావి సమస్యను, సీసీ రోడ్లు, వీధి దీపాలు తదితర సమస్యలను అధికారులు ఆరా తీశారు. వాటితో పాటు అధికారులు గ్రామంలో తిరిగి అక్కడున్న గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలన్నీ అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పంచాయతీలో ఇటీవల నిర్మించిన నీరు-చెట్టు పనులలో చెక్‌డ్యాంలు, సప్లైచానల్‌ను పరిశీలించారు. వీటిన్నింటిని కలెక్టర్‌కు పంపుతున్నట్లు ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారని ఎంపీడీవో సూచించారు. అలాగే సర్పంచ్‌తో పాటు విద్య, వైద్య, విద్యుత్, వెలుగు, ఉపాధి, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్, హాస్టల్, అంగన్వాడీ, సాక్షరభారత్‌తో పాటు మిగతా అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

పులపత్తూరులో పల్లెనిద్ర

రాజంపేట రూరల్ : రాజంపేట మండలం పులపత్తూరు గ్రామ పంచాయతీలో బుధవారం రాత్రి మండల అధికారులు పల్లె నిద్ర చేపట్టారు. ఈ కార్యక్రమానికి రాజంపేట ఎంపీడీవో బాలమునిస్వామి, స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్, వీఆర్వోలు, గ్రామ అధికారులందరూ గ్రామంలో పర్యటించి గ్రామంలోని సమస్యలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నివేదికలో తయారు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గ్రామంలోని సాక్షర భారత్ కార్యాలయాన్ని, అంగన్‌వాడీ కేంద్రాన్ని, ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి అందులో గల సమస్యలను గుర్తించి నివేదికలను ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు.

ఘనంగా పరిటాల రవీంద్ర జయంతి



పరిటాల రవీంద్రచిత్రపటానికి పూలమాలలు వేస్తున్న టీడీపీ నాయకులు

రాజంపేట రూరల్ : రాజంపేట టీడీపీ కార్యాలయంలో దివంగత పరిటాల రవీంద్ర జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట టీడీపీ అధ్యక్షుడు సంజీవరావు, కె.శ్రీనివాసులు, డాక్టర్ సుధా కర్, లక్ష్మీనారాయణ, కుమార్, సంజీవరావు, లక్ష్మీనారాయణ, లక్ష్మీనరసయ్య, ఎంఎల్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

గుంజన నది ఆక్రమణలకు అడ్డుకట్ట



గుంజననదివద్ద ట్రెంచ్‌లు తీయిస్తున్న ఇరిగేషన్ డీఈ మురళీకుమార్‌రాజు

రైల్వేకోడూరు: గుంజననది ఆక్రమణ లకు గురికాకుండా ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు బుధవారం ట్రెంచ్ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ డీఈ మురళీ కుమార్‌రాజు మాట్లాడుతూ రెడ్డివారిపల్లె బ్రిడ్జి నుంచి ఆర్టీసీ బస్టాండు వరకు సర్వేనెంబర్ 51లో ఆక్రమణలు ఉన్నాయని గతంలో ఇరిగేషన్, రెవెన్యూశాఖాధికారులు సర్వేలు నిర్వహించారన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ట్రెంచ్‌ని ఏర్పాటు చేశామని, ఆక్రమణలు తొలగించాడానికి, ఎవరు ఆక్రమించకుండా ఉండాలని ట్రెంచ్‌లు తీస్తున్నామని తెలిపారు. నదిని ఆక్రమించి ఇళ్లునిర్మించుకున్నవి తొల గించడానికి కలెక్టర్ అనుమతులు తీసుకు నేందుకు రెవెన్యూ శాఖాధికారులు నివేదికలు పంపా రన్నారు. ఆదేశాలు వచ్చిన వెంటనే ఇళ్లకూడా తొలగింపు కార్యక్రమం ఉంటుం దన్నారు. కార్యక్రమంలో రైల్వేకోడూరు తహసీల్దార్ చంద్రాయుడు, ఆర్ఐలు ఫణి, సుశీల్‌కుమార్, వీఆర్వోలు ఈశ్వరయ్య పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు యానాదయ్య

రైల్వేకోడూరు: నాయీబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలు ఉ. ధృతం చేస్తామని జిల్లా నాయీ బ్రాహ్మణులసేవా సంఘం అధ్యక్షుడు ఎస్.యానాదయ్య హెచ్చరించారు. బుధవారం కోడూరులో సమావేశం రాష్ట్ర కమిటీ ప్రచార కార్యదర్శి రవిశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయీబ్రాహ్మణులు రుణాలకోసం బ్యాంకుల చుట్టుతిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. 80శాతంమంది నాయీబ్రాహ్మణులు వృత్తి పైనే ఆధారపడి జీవిస్తున్నారన్నారు. జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు, పురుషోత్తం, సభ్యులు గురవయ్య, బాబు, డి.సుబ్రమణ్యం, యువజన నాయకులు శివరాం పాల్గొన్నారు.

కాపులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



మాట్లాడుతున్న హరిహరనాథ్

రైల్వేకోడూరు: కాపులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రాష్ట్రకాపునాడు ప్రచారకార్యదర్శి నాగిశెట్టిహరిహరనాథ్ తెలిపారు. బుధవారం ఆయన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావడానికి కాపులు సైనికుల్లాపనిచేశారని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం కాపులను బీసీల్లో చేర్చే పక్రియను వేగవంతంగా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. సమావేశంలో జిల్లాకాపునాడు ఉపాధ్యక్షులు కొండేటిచలపతి, కోడూరు మండల కాపునాడు అధ్యక్షులు పంద్రానాగేంద్ర, మండల ఉపాధ్యక్షులు కందలరాఘవులు తదితరులు పాల్గొన్నారు.

వినాయక విగ్రహాల వద్ద భారీ అన్నదానం



రాజంపేట టౌన్ : పట్టణంలోని బోయపాలెంలో ఏర్పాటు చేసి ఉన్న వినాయక విగ్రహం వద్ద భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకుడు దాసరి సంఘానికి చెందిన తుపాకుల సురేంద్ర ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన టీడీపీ జిల్లా మహిళాధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి అన్నదానాన్ని వడ్డించారు. సుమారు 1000మందికి పైగా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని దానాల్లోకన్నా అన్నదానం గొప్పదన్నారు. అలాగే పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు ఎదురుగా ఉన్న ఎర్రబల్లి వినాయక స్వామి దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు నిర్వహించారు. ముందుగా స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు.

రాజంపేటలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



రాజంపేట టౌన్ : రాజంపేట పాతబస్టాండు సమీపంలో బుధవారం ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఉదయం 6గంటల సమయంలో బాగా తాగి ఓ వ్యక్తి కిందపడుతూ లేస్తూ.. ఒక్క సారిగా ముందు బాగాన పడ్డాడని, తలకు గాయమైందని, దీంతో అక్కడే మృతి చెందాడని వారు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి వయసు సుమారు 45 నుంచి 50సంవత్సరాలు ఉండవచ్చునని వారు తెలిపారు. తెల్లని షార్టు, తెల్లని పంచె ధరించి ఉన్నాడు. మృతదేహాన్ని పోలీసులు మార్చురీ గదికి తరలించారు.

క్రీడలు ఎంతో అవసరం

సుండుపల్లె: ప్రస్తుత సమాజంలో క్రీడలు ఎంతో అవసరమని తిమ్మసముద్రం ప్రధానోపాధ్యాయురాలు నాగప్రభ తెలిపారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా భారతదేశ హాకీ ఆటగాడు ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 4

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఎయిడెడ్ ఉపాధ్యాయులకు సకాలంలో పదోన్నతులు ఇవ్వాలి

● లేకుంటే ఆందోళన తప్పదు ● డీఈవోతో వాగ్వాదం ● ఏపీ టీచర్స్ గిల్డ్

కడప, ఎర్రముక్కపల్లె : జిల్లాలో ఎయిడెడ్ ఉపాధ్యాయులకు సకాలంలో పదోన్నతి కల్పించాలని ఏపీ టీచర్స్ ఎయిడెడ్ గిల్ట్ రాష్ట్ర నాయకులు వై.నరసారెడ్డి డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. డీఈవో కార్యాలయంలో బుధవారం డీఈవో శైలజకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడెడ్ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసిన ఒకటిన్నర నెల అవుతున్నా ఎలాంటి చర్యలు లేవని చెప్పారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలో ఈ ప్రక్రియ పూర్తయినప్పటికి కడప జిల్లాలో మాత్రం పట్టించుకునే నాథుడే లేడని చెప్పారు. చాలా మంది ఈ నెలలో పదవీ విరమణ చెంతున్నారు. ఈ విషయమంపై జులై 31వ తేదీ వినతిపత్రం సమర్పించామని ఇంత వరకు ఎలాంటి చర్యలు లేవని ఆందోళన వ్యక్తం చేశారు. పదోన్నతులు కల్పించాలంటే డీఈవో కార్యాలయ సిబ్బందికి, ఉప విద్యాధికారికి, మరో అధికారికి లంచం ఆశిస్తున్నారని తెలిపారు. దీంతో ప్రక్రియ ఆలస్యమవుతోందన్నారు. సెప్టెంబర్ 4వ తేదీలోగా సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అలాగే ఈ విషయంపై కలెక్టర్, కమిషనర్‌కు వినతులు సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ టీచర్స్ ఎయిడెడ్ గిల్ట్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్.బాలశేఖర్‌రెడ్డి, బి.సుధాకర్‌లతోపాటు పలువురు ఎయిడెడ్ టీచర్లు పాల్గొన్నారు.



డీఈవోతో వాగ్వివాదం చేస్తున్న గిల్ట్ నాయకులు

డీఈవోతో వాగ్వివాదం

డీఈవో కార్యాలయ సిబ్బం ది రూ.5 వేలు డీవైఈవో రూ.15 వేలు మరో ఉన్నతాధికారి రూ. 30 వేలు లంచం కోసం ఆలస్యం చేస్తున్నారని ఏపీ టీచర్ గిల్ట్ ఆరోపించడంతో డీఈవోకు నాయకులకు మధ్య వాగ్వివాదం జరిగింది. డీఈవో బయట కు వెళ్ళాలని సూచించడంతో వాగ్వివాదం తారాస్థాయికి చేరింది. చివరకు డీఈవో శైలజ వారంలోపు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో నాయకులు శాంతించారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో సెప్టెంబర్ 1 నుంచి

బాలామృతం పథకం

కడప, అర్మన్ : జిల్లాలోని 15 ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని 3621 అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలామృతం పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించనుంది. ఈపథకం ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు పౌష్టికాహారంతో కూడిన న్యూట్రిషన్ పౌడర్ (పాలపొడి) ఇవ్వనున్నారు. సెప్టెంబర్ 1 నుంచి 7వ తేదీ వరకు పౌష్టికాహార వారోత్సవాలు ప్రారంభం అవుతుండటంతో సెప్టెంబర్ 1న ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. చిన్నారులకు మరింత పౌష్టికాహారం అందించి బలాన్ని చేకూర్చడమే ప్రధాన లక్ష్యం. గతంలో బాలబడిలుండేవి అప్పుడు ఈ పథకం ద్వారా పాలపొడి అందించేవారు. తరువాత క్రమ క్రమంగా ఈ పొడికి బదులుగా గుడ్డు, పాలు, అరటి పండ్లు అన్నం వండి అందించడం మొదలుపెట్టి ఈ పాలపొడిని అందించడం మానివేశారు. బలమైన పౌష్టికాహారం అందించి చిన్నారులను మరింత ఆరోగ్యంగా ఉండేలా ఈ పథకాన్ని తిరిగి ప్రవేశపెట్టారు. దీని వలన జిల్లాలోని 15 ప్రాజెక్టుల పరిధిలో 3621 కేంద్రాల్లోని లక్షాపది వేల మంది 6 నెలల నుంచి 3 సంవత్సరాల లోపు పిల్లలు, 87 వేల మంది 3 సంవత్సరాల నుంచి 6 సంవత్సరాల పిల్లలు ఈ పథకం అందనుంది.

సెప్టెంబర్ 7 నాటికి బయోమెట్రిక్ పూర్తి స్థాయి అమలు

కడప, ఎర్రముక్కపల్లె : సెప్టెంబర్ 7వ తేదీ నాటికి జిల్లాలో యూపీ, హైస్కూల్‌లో పూర్తి స్థాయిలో బయోమెట్రిక్ అమలు చేయాలని బయోమెట్రిక్ రాష్ట్ర నోడల్ అధికారి దేవరాజ్ పేర్కొన్నారు. కడప డీసీఈబీ హాల్లో బుధవారం బయోమెట్రిక్ డిలైసిస్ పై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు ఈనెల 28 నుంచి సెప్టెంబర్ 7వ తేదీ వరకు మూడు విడతల్లో డివైసిస్‌లను పూర్తి స్థాయిలో అమర్చు కోవాలన్నారు. ఈ నెల 28 నుంచి సెప్టెంబర్ 2వ తేదీ వరకు డివైస్‌లు చెక్ చేసుకోవాలన్నారు. సెప్టెంబర్ 4వ తేదీ నుంచి 6వ తేదీ వరకు పాడైన డివైస్‌లను రీప్లేస్‌మెంట్ చేసుకోవాలన్నారు. సెప్టెంబర్ 7వ తేదీ నాటికి పూర్తి స్థాయిలో అమలు చేయాలని తెలిపారు. అనంతరం బయోమెట్రిక్ నిపుణులు బయోమెట్రిక్ పై శిక్షణ కల్పించారు.

ఈ కార్యక్రమంలో కడప ఉప విద్యాధికారి జిలానీబాష, ఐసీటీ స్టేట్ రిసోర్స్‌పర్సన్ శ్రీనివాసులు, యూపీ, హైస్కూల్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న రాష్ట్ర పరిశీలకులు దేవరాజ్

ప్రశాంతంగా డీఈవో పూల్ ఉపాధ్యాయుల బదిలీలు

● ఎస్‌జీటీ, ఎల్‌పీ , పీఈటీలు 100, ఎస్‌ఏ 13 మందికి స్థాన చలనం

కడప, ఎర్రముక్కపల్లె : ప్రశాంతంగా డీఈవో పూల్‌లో ఉన్న ఉపాధ్యాయులకు బదిలీ కౌన్సెలింగ్ జరిగింది. జిల్లా వ్యాప్తంగా ఎస్‌జీటీ, ఎల్‌పీ, పీఈటీలు 100 మంది స్కూల్ అసిస్టెంట్లు 13 మందికి స్థానచలనం లభించింది. డీఈవో పూల్‌లో ఉన్నవారిలో మళ్ళీ ఒకరు గైర్హాజరవడం విశేషం. డీఈవో కార్యాలయంలో బుధవారం డీఈవో పూల్‌లో ఉన్న వారికి బదిలీల కౌన్సెలింగ్ జరిగింది. ఎస్‌జీటీలకు సంబంధించి 43 మంది పూల్‌లో ఉండగా 42 మంది హాజరయ్యారు. ఒకరు గైర్హాజరయ్యారు. లాంగ్వేజి పండిట్ హింది జెడ్పీ 12, ప్రభుత్వ 1 లాంగ్వేజి పండిట్ తెలుగు జెడ్పీ 17 ప్రభుత్వ 6, పీఈటీ 22 మొత్తం 100 మందికి స్థానచలనం లభించింది. స్కూల్ అసిస్టెంట్లకు సంబంధించి సోషల్ 7, బైలాజికల్ సైన్స్ 5, గణితం 1 మొత్తం 13 మందికి స్థానచలనం లభించింది.

అందరికి 12 శాతం హెచ్‌ఆర్‌ఏ పరిధిలోనికే : డీఈవో పూల్‌లో ఉంటే 20 శాతం హెచ్‌ఆర్ సాధించవచ్చునుకున్న కొంతమంది వ్యక్తిగతంగా గైర్హాజరయ్యారు. మరికొంత మంది ఏదైనా లాబీయింగ్ చేసుకోవచ్చనుకొని డీఈవో పుల్‌లోకి వెళ్ళారు. దీని పై ఉపాధ్యాయ సంఘాలు కలెక్టర్ నుంచి కమిషనర్ వరకు ఫిర్యాదులు చేసి తక్షణ న్యాయం చేయాలని పట్టుపట్టారు. దీంతో కమిషనర్ బదిలీలపై ప్రత్యేక దృష్టి సారించింది. డీఈవో పూల్‌లోఉన్న వారికి పనిష్‌మెంట్‌గా 12 శాతం హెచ్‌ఆర్‌ఏకు మాత్రమే పంపాలని నిర్ణయించింది. ఇది కావడం మ్యానువల్ కాకుండా ఆన్‌లైన్‌లోనే జరపాలని సూచించారు. ఈ బదిలీల్లో డీఈవో కార్యాలయంలో అధికారులకు ఎటువంటి సంబంధంలేదని తెలుస్తోంది. దీంతో ప్రస్తుతం బదిలీలు ఉన్న 12 శాతం హెచ్‌ఆర్‌ఏ పరిధిలో మాత్రమే జరిగినట్లు అధికారులు తెలిపారు.

డీఈవో పూల్‌లో ఉన్నప్పటికి మళ్ళీ ఒక ఎస్‌జీటీ బదిలీలకు గైర్హాజరయ్యారు. పూల్‌లో ఉన్న లాబీంగ్ జరగకపోవడమే గైర్హాజరుకు కారణమని పలువురు ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు. ఇటువంటి వారి పై ఎలాంటి చర్యలు ఉంటాయో చూడాలి మరి. ఈ కార్యక్రమంలో ఏడీ వరలక్ష్మి, ఎంఈవోలు నారాయణ, సీవీ. ప్రసాద్, జాఫర్‌సాదిక్, డీఈవో, సిబ్బంది పాల్గొన్నారు.

కడపలో పేలిన ఐపీ బాంబ్ ?

రూ.కోటికి పైనే ఐపీ పెట్టిన చీటీల వ్యాపారి !

కడప, క్రైం : కడప నగరానికి చెందిన ఓ ప్రైవేటు చీటీల వ్యాపారి కోటి పది లక్షలకు పైగానే ఐపీ పెట్టినట్లు సమాచారం. ఈ మేరకు 29 మందికి పైగా కోర్టు ద్వారా నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. కడప నగరానికి చెందిన దంపతులు ప్రైవేటు చీటీలు పెద్ద ఎత్తున నిర్వహించారు. దాదాపు 100 మందికి పైగానే సభ్యులను చేర్చుకొని వారి వద్ద నుంచి చీటీ డబ్బులే కా కుండా భారీ ఎత్తున నగదు వసూళ్ళు చేసుకొని ఐపీ పెట్టినట్లు సమాచారం.

1 నుంచి యోగా శిక్షణ తరగతులు

కడప, కోటిరెడ్డిసర్కిల్ : నగరంలోని పటేల్ రోడ్డులో ఉన్న మిత్ర యోగా సెంటర్‌లో సెప్టెంబర్ 1 నుంచి 30 రోజులు పాటు యోగా శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు యోగా నిపుణులు డాక్టర్ రంగనాథ్, కల్పనలు ఒక ప్రకటనలో తెలిపారు. యోగా ద్వారా మానసిక ఒత్తిడిని అధికమించడంతో పాటు డయాబెటీస్, బీపీ, షుగర్, గుండెజబ్బులు, థైరాయిడ్ వంటి సమస్యలు తగ్గించుకోవచ్చన్నారు. ప్రతి రోజు ఉదయం 5 నుంచి 7 గంటల వరకు, సాయంత్రం 5-30 నుంచి 7 గంటల వరకు శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. మరింత సమాచారం కోసం 9848861206, 9440074773 నెంబర్లను సంప్రదించాలన్నారు.

ఆధునిక లోకానికి ఆదర్శ వనిత.. మరియ తల్లి

కడప, మారుతినగర్ : ఆధునిక లోకాకి ఆదర్శ వనిత మరియతల్లి అని ఆనందాశ్రయం (సిద్దవటం) ఫాదర్ ఫ్రాన్సీస్ కొనియాడారు. నగర రైల్వేస్టేషన్ సమీపంలోని ఆరోగ్యమాత పుణ్యక్షేత్రంలో నవదివ్య ప్రార్థనలో భాగంగా రెండవ రోజు (బుధవారం) విశ్వాసులనుదేశించి మాట్లాడుతూ శాంతి నెలకొల్పేందుకు ఏసు ప్రభువు పరలోకం నుంచి భూలోకంలో అవతరిచారన్నారు. అలాంటి ప్రభువుకు జన్మనిచ్చిన తల్లి మరియమ్మ ఎంతో పరిశుద్ధురాలన్నారు. కారణం ఆమె లోకరక్షకుడికి జన్మనివ్వడమే అన్నారు. ఆమె ద్వారా లోకమంతా కాంతివంతమైందన్నారు. ఈ కార్యక్రమంలో గురువులు, కన్యస్త్రీలు, విశ్వాసులు పాల్గొన్నారు. పులివెందుల లయోలా కాలేజీ ఫాదర్ ఇన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మరియతల్లి ప్రదక్షణ



మీకు తెలుసా?
వేడి నీటికన్నా చల్లటి నీరు బరువుగా ఉంటుంది.



ఔనా!
మనుషుల్లో లాగానే..పిల్లులు, శునకాల్లోనూ ఎడమ చేతివాటం, కుడి చేతివాటం ఉంటాయి.

సూక్తి
అస్తమించిన సూర్యుడు తిరిగి ఉదయించినట్లే. పోరాడి ఓడినవాడు తిరిగి గెలుస్తాడు.

ప్రపంచం నిదురోయింది ఇలా..

తుంపరలు తుంపరలుగా వర్షం పడుతున్న వేళ.. మెత్తని పరుపుపై... నులివెచ్చని దుప్పటి కప్పుకుని పడుకుంటే... ఆ సుఖమే వేరు కదూ! చరిత్రలోకి తొంగి చూస్తే.. మంచాలు ఉండవు, పరుపులు కానరావు. 'గచ్చు' కూడా కనిపించదు. కటిక నేలపైనే కంటి నిండా నిద్రపోయేవారు. ఆనాటి ఆదిమ మానవుడి నుంచి.. ఈనాటి ఆధునిక మానవుడి వరకు ఎలా నిద్రించారో ఓ సారి చూద్దామా!

ప్రారంభం

క్రీ.పూ. 10000



ఈ కాలంలో ఎక్కువ శాతం గుహల్లో నివసించేవాళ్లు. నేల పైన జంతువుల చర్మం వేసుకుని నిద్రించేవారు

క్రీ.పూ. 3600




ఈజిప్షియన్లు కర్రతో చేసిన మంచాలపై పడుకునేవారు.

క్రీ.పూ. 3400



పర్షియన్లు 'వాటర్ బెడ్స్'ను ఉపయోగించేవారు. వీటిని గొర్రె చర్మంతో తయారు చేసేవారు.

క్రీ.పూ. 27



ఈ కాలంలో ఉన్ని లేదా పక్షుల ఈకలతో రూపొందించిన విలాసవంతమైన బెడ్స్ వచ్చాయి. రోమన్లు వీటిపైనే నిద్రించేవారు.

క్రీ.శ. 1300

మొదటిసారిగా 'మాట్రస్' అనే పదం ఈ కాలంలోనే వాడారు. 'మాత్రహ్' అనే అరబిక్ పదం నుంచి 'మాట్రస్' వచ్చింది.

యూరోపియన్లు గడ్డితో తయారుచేసిన 'ఫ్యాబ్రిక్ పరుపు'లపై కునుకు తీసేవారు.

1500
(పునరుజ్జీవన కాలం)



18వ శతాబ్దం



ఇదే కాలంలో కాటన్ పరుపులు వచ్చాయి. ప్రజలు వాటిని ఉపయోగించడం అలవాటు చేసుకున్నారు. అమెరికాలో కాటన్ ఉత్పత్తి పెరిగింది ఈ సమయంలోనే.

1865



'కాయిల్ స్ప్రింగ్ మాట్రస్' ప్రజలకు అందుబాటులోకి వచ్చింది ఈ కాలంలోనే. 'సామ్యూల్ పీ కిటిల్' ఈమాట్రస్‌పై పేటెంట్ హక్కులు పొందాడు.

1879

థామస్ అల్వా ఎడిసన్ ప్రపంచానికి 'బల్బు'ను పరిచయం చేసిన సంవత్సరం. ఈ ఆవిష్కరణతో అమెరికా సగటు పౌరుని నిద్ర దాదాపు మూడు గంటలు తగ్గింది.

1950



విలాసవంతమైన పరుపులు వచ్చిన కాలం. కన్స్యూమర్ మార్కెట్‌లోకి ఇవి విరివిగా రావడంతో అందరినీ ఆకట్టుకున్నాయి

1970

స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం తొలిసారిగా 'స్లీప్ రీసెర్చ్ సెంటర్'ను ప్రారంభించింది.

1960



మోడ్రన్ వాటర్ బెడ్స్ వాడటం మొదలైంది.

1990



నాసా 'విస్కో ఎలాస్టిక్ ఫోమ్' పరుపుల స్ఫూర్తితో, 'మెమొరీ ఫోమ్ మాట్రస్'లు రూపొందాయి.

ప్రస్తుతం

2012



ఎక్కువ లేయర్లతో సాఫ్ట్ కుషన్‌తో, ఎంతో సౌకర్యంగా ఉండే విలాసవంతమైన పరుపులు అందుబాటులోకి వచ్చాయి.

టంగ్ ట్విస్టర్స్

1. Excited executioner exercising his excising powers exces-sively.
2. Pail of ale aiding ailing Al's travails.
3. Double bubble gum, bubbles double.
4. Salty broccoli, salty broccoli, salty broccoli

జంతరమంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. మ్మఉడి ▸ ....
2. శ్రీరంకా ▸ ....
3. రూసాప్యం ▸ ....
4. రుపుమె ▸ ....

పదాలు కనుక్కోండి

L	E	A	F	Y	E	Y	P	N
Y	O	A	Y	E	K	L	E	C
C	R	U	E	K	A	D	N	R
E	A	T	L	R	R	L	W	I
I	N	U	L	U	T	O	O	S
P	G	M	O	T	F	C	R	P
C	E	N	W	R	E	D	B	W
E	L	P	P	A	P	M	A	J
B	C	H	A	N	G	E	Q	K


YELLOW PIE BROWN RAKE ORANGE	COLD CRISP AUTUMN RED	LEAF CHANGE APPLE TURKEY

చెప్పగలరా?

ఉడతలో ఉన్నా కానీ మిడతలో లేను
వాద్యంలో ఉన్నా కానీ వాదంలో లేను
మంచిలో ఉన్నా కానీ కంచిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా?: ఉద్యమం
జంతరమంతర్: 1. ఉమ్మడి 2. శ్రీకారం 3. సారూప్యం 4. మెరుపు



దళిత గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా

- సిమెంటు రోడ్ల నిర్మాణం
- ఎస్సీ కార్పొరేషన్ లోన్లు అందిస్తాం
- కలెక్టర్ బాబూరావునాయుడు





చెంచర్లపల్లె దళితవాడలో ప్రజలతో మాట్లాడుతున్న కలెక్టర్, కోనంపేట ఆరోగ్య కేంద్రం పరిశీలన, పాలెం అంగన్వాడీ కేంద్రంలో పల్లెనిద్రలో...

లక్కిరెడ్డిపల్లె: జిల్లాలో వెనుకబడిన, అభివృద్ధికి నోచుకోని దళిత గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటి అభివృద్ధికి తోడ్పడతామని కలెక్టర్ బాబూరావునాయుడు తెలిపారు. పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం పాలెం గొల్లపల్లె, చిన్నపోతులపల్లె, మావిరెడ్డి గారిపల్లె, పాలెం హరిజనవాడ, చెంచర్లపల్లె హరిజనవాడ గ్రామాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. మంగళవారం రాత్రి పాలెం అంగన్వాడీ కేంద్రంలో ఆయన పల్లెనిద్ర చేశారు. ఉదయం 6 గంటలకు పాలెం పంచాయతీలోని చిన్నపోతులపల్లె డ్యాం, రామరాజువంక, పెద్దచెరువు వంక, నడింపల్లె వంకల్లో ఏర్పాటు చేసిన చెక్‌డ్యాంలను ఆయన పరిశీలించారు. ఈ ప్రాంతంలో చెక్‌డ్యాంల ఏర్పాటు వల్ల దాదాపు 1000 ఎకరాలకుపైగా సాగునీరు అందుతోందని, నీరు-చెట్టు కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగపడిందని ఆయన అన్నారు. అనంతరం మావిరెడ్డిగారిపల్లె, పాలెం హరిజనవాడను సందర్శించారు. పాలెం హరిజనవాడకు దారి లేదని, అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నామని దళితులు కలెక్టర్‌కు మొరపెట్టుకున్నారు. దళితవాడలో గ్రామసభ ఏర్పాటు చేసి అన్ని శాఖల అధికారులు మీకు అందుబాటులో ఉన్నారా, ఉపాధి, ఉద్యానవనశాఖ, వెటర్నరీ, వెలుగు, రెవెన్యూ, వీఆర్‌వోలు అందుబాటులో ఉన్నారా అని గ్రామస్తులను అడగగా ఏ ఒక్క అధికారి కూడా మా గ్రామం వైపు కన్నెత్తి చూసిన పాపానపోలేదని వారు కలెక్టర్ ఎదుట వాపోయారు. దళితులకు అంతో ఇంతో భూమి ఉందని, లక్కిరెడ్డిపల్లె మండలంలో 1000 ఎకరాలు ఉద్యాన శాఖ ఏర్పాటుకు అనుమతి ఇచ్చామని, కనీసం సక్రమంగా వంద ఎకరాలు కూడా ఇవ్వడం లేదని వారిపైన ఆగ్రహించారు. మంచి భూములు, వాతావరణ పరిస్థితి పండ్ల తోటలకు అనుకూలంగా ఉందని, అడిగిన ప్రతి రైతుకు పండ్ల తోటల పెంపకంపై అవగాహన కల్పించాలన్నారు. అలాగే దళితవాడ నుంచి పిల్లలు పాఠశాలకు వెళ్లాలంటే కిలోమీటరు దూరంలో ఇతర గ్రామానికి వెళ్లాలని గ్రామస్తులు మొరపెట్టుకున్నారు. ఉపాధి, పింఛన్లు, పక్కాగృహాలు, గ్రామానికి దారి ఏర్పాటు చేస్తామని ఆయన దళితులకు హామీ ఇచ్చారు. అనంతరం చెంచర్లపల్లె హరిజనవాడలో పర్యటించగా పల్లెకు దారి లేకపోవడంతో మామిడితోటలో గుండా కాలిబాటలో అతి కష్టం మీద గ్రామంలోకి వెళ్లారు. వారి దుర్భర పరిస్థితిని చూసి కలెక్టర్ అధికారులపై మండిపడ్డారు. గ్రామానికి రోడ్లు లేవు, తాగునీరు అసలే లేదు. పక్కా గృహాలు లేక అభివృద్ధికి ఎంతో దూరంగా ఉన్నారని అధికారులు ఎందుకు పట్టించుకోలేదని వారిని నిలదీశారు. చెంచర్లపల్లె హరిజనవాడకు దారి ఏర్పాటు చేసి ఉపాధి పనులు, పక్కా గృహాలు మంజూరు చేయించి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లోన్లు ఇప్పిస్తామని, అంతేగాకుండా ఎవరైనా రైతు వద్ద నుంచి భూములు కొనుగోలు చేసి నిరుపేద దళితులకు భూములు ఇస్తామని ఆయన అన్నారు.

డాక్టర్‌ను నియమిస్తాం

కోనంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసిన నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా అందులో మందులు, వైద్యులు, సిబ్బంది లేరని గ్రామస్తులు వివరించగా ఆసుపత్రిని సందర్శించిన ఆయన వెంటనే డీఎంహెచ్‌వోతో ఫోన్‌లో మాట్లాడుతూ 12 వేలు జనాభా గల కోనంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు లేక ఆసుపత్రి నిరుపయోగంగా ఉందని, రెండు రోజుల్లో వైద్యుడిని, సిబ్బందిని నియమించి ఆసుపత్రిని కొనసాగించాలని డీఎంహెచ్‌వోను ఆదేశించారు. వెంటనే డీఎంహెచ్‌వో రెండు రోజుల్లో కోనంపేటకు వైద్యుడిని ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దేవలానాయక్, ఎంపీడీవో రవికుమార్‌రెడ్డి, ఈవోపీఆర్‌డీ ప్రతాప్‌రెడ్డి, హెచ్‌వో చందన, ఏపీఎం శ్రీనివాసులరెడ్డి, ఏపీవో సుధారాణి, హౌసింగ్ ఏఈ రెడ్డెయ్య, ఆ గ్రామ సర్పంచ్ రెడ్డెమ్మ, ఎంపీటీసీ కొండమ్మ, సర్పంచ్ ప్యారిమా, సిబ్బంది పాల్గొన్నారు.

2 నుంచి సెలంబమ్
రాష్ట్ర స్థాయి పోటీలు

కడప, స్పోర్ట్స్ : సెప్టెంబరు 2, 3 తేదీల్లో రాష్ట్ర స్థాయి సెలంబమ్ పోటీలు జిల్లాలో మొదటిసారి నిర్వహిస్తున్నట్లు సెలంబమ్ రాష్ట్ర చైర్మన్ వై.శివకృష్ణమూర్తి తెలిపారు. బుధవారం సాయంత్రం వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలు జిల్లాలో మొదటిసారి జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈనెలలో జిల్లా స్థాయి జూనియర్, సబ్ జూనియర్, సీనియర్ బాలబాలికల పోటీలు రాష్ట్రంలోని అన్ని జిల్లాలో నిర్వహించారని తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలకు 13 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలు కడప నగరంలోని ప్రకాష్‌నగర్‌లోని చంద్రమౌళి ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో జరుగుతాయని తెలిపారు. అనంతరం నిర్వహణ కమిటీ సభ్యులు దామోదర్, వెంకటేష్, మస్తాన్‌హుస్సేన్, రాజశేఖర్‌లు మాట్లాడుతూ జిల్లాలో సెలంబమ్ క్రీడ చక్కగా అభివృద్ధి చెందుతోందన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించడం వల్ల మరికొందరు క్రీడాకారులు ఆసక్తి చూపిస్తారన్నారు. కార్యక్రమంలో జిల్లా సెలంబమ్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సౌమ్యనాథుని సన్నిధిలో అనంతపురం డీఐజీ



డీఐజీ జొన్నలగడ్డ ప్రభాకర్‌కు పూర్ణకుంభ స్వాగతం పలుకుతున్న దృశ్యం

నందలూరు : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన చారిత్రాత్మక నందలూరు శ్రీ సౌమ్యనాథుని ఆలయానికి బుధవారం సాయంత్రం అనంతపురం రేంజ్ డీఐజీ జొన్నలగడ్డ ప్రభాకర్ వచ్చారు. ఆయనను ఆలయ కమిటీ అధ్యక్షుడు పల్లె సుబ్రమణ్యం, ఈవో మామిడి సుబ్బారెడ్డిల అధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్టీసీ మాజీ రీజనల్ చైర్మన్ ఎద్దల సుబ్బరాయుడు డీఐజీని సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో రాజంపేట వ్యవసాయ కమిటీ మాజీ అధ్యక్షుడు ఎద్దల విజయసాగర్, ఆలయ కమిటీ సభ్యులు లంకాయగారి సుబ్బరామయ్య, టీడీపీ నాయకులు జంగంశెట్టి సుబ్బరాయుడు, జంగంశెట్టి సుబ్రమణ్యం, మోడపోతుల రాములు పాల్గొన్నారు.

ముంబైలో భారీ వర్షాలతో
పలు రైళ్లు రద్దు

ఎర్రగుంట్ల: ముంబై సెంట్రల్‌లో భారీ వర్షాలు కురుస్తుండటంతో ముంబై నుంచి చెన్నై వెళ్లే రైళ్లన్నీ రద్దయినట్లు అధికారులు తెలిపారు. ఎర్రగుంట్ల రైల్వేస్టేషన్‌కు ఉదయం బాలాజి ఎక్స్‌ప్రెస్, దాదార్ చెన్నై ఎక్స్‌ప్రెస్, సూపర్‌ఫాస్ట్, ముంబై కన్యాకుమారి ఎక్స్‌ప్రెస్, ముంబై చెన్నై మెయిల్, అలాగే చెన్నై నుంచి ముంబై వెళ్లే దాదార్ ఎక్స్‌ప్రెస్ కూడా రద్దయినట్లు తెలిపారు. అయితే చెన్నై నుంచి ముంబై వెళ్లే సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ యధావిధిగా నడిచింది. ముంబై రైల్వేస్టేషన్‌లో భారీగా నీరు చేరడంతో ఈ రైళ్లు రద్దయినట్లు తెలిసింది. రైళ్లు ఎప్పుడు నడిచేది గురువారం తెలియనున్నట్లు తెలిపారు. రైళ్లన్నీ రద్దవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రైల్వేస్టేషన్‌కు వచ్చిన తర్వాత రైళ్లు రద్దయినట్లు తెలియడంతో చెన్నై, గుంతకల్, ఇతర దూర ప్రాంతాలకు వెళ్లే వారంతా బస్సులను ఆశ్రయించాల్సి వచ్చింది. ముఖ్యంగా రిజర్వేషన్లు చేయించుకున్న వారు రద్దు చేయించుకున్నారు.

జ్వరాలు అదుపు చేయండి : డీఎంహెచ్ఓ



చింతరాజుపల్లె అరుంధతివాడలో పారిశుధ్యాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ రామిరెడ్డి

ఒంటిమిట్ట: జ్వర బాధితులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి రామిరెడ్డి ఆదేశించారు. 'విజృంభిస్తున్న విషజ్వరాలు 150మందికి అస్వస్థత' అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంపై స్పందించిన ఆయన చింతరాజు పల్లె అరుంధతీవాడను సందర్శించారు. జ్వరపీడితులతో మాట్లాడారు. పరిసరాలను నీటి ట్యాంకును, బోరును పరిశీలించారు. తాము జ్వరాలతో బాదపడుతుంటే వైద్యసిబ్బంది మాత్రలతోనే సరిపెడుతున్నారని డీఎంహెచ్ఓకు ఫిర్యాదు చేశారు. విధిలేక ప్రైవేటు ఆస్పత్రులకు వెళుతున్నామన్నారు. డీఎంహెచ్ఓ స్పందిస్తూ గ్రామంలో జ్వరాలు అదుపు చేసేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని వైద్యాధికారి రాజశేఖర్‌ను ఆదేశించారు. జ్వరాలకు ముందస్తు చర్యలతో మంచి వైద్యం అందించి ఉంటే ఇంత తీవ్రత పెరిగేది కాదన్నారు. గ్రామంలో పరిశుభ్రత లోపించడంతోనే జ్వరాలు ప్రబలుతున్నాయన్నారు. మురికి నీటిని రోడ్లపైకి వదలకుండా ఇళ్ళముంగిట గుంతలు తీసి నింపాలని ప్రజలకు సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రజల బాధ్యత అని ఆయన చెప్పారు. తాను మరోమారు గ్రామాన్ని సందర్శిస్తానని, అప్పటికల్లా పరిశుభ్రత నెలకొని జ్వరాలు పూర్తిగా తగ్గిపోవాలని వైద్యసిబ్బందిని ఆదేశించారు.

డీఎంహెచ్ఓ రామిరెడ్డి ఆదేశం మేరకు చింతరాజుపల్లె అరుంధతివాడలో బుధవారం నుంచి వైద్యాధికారి రాజశేఖర్ అధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. పారిశుధ్యం మెరుగు కోసం అరుంధతివాడలో చర్యలు చేపట్టాలని రాజంపేట డీఎల్‌పీఓ రమణ పంచాయితీ అధికారులను ఆదేశించారు. ఆయన అరుంధతివాడను సందర్శించి ఇళ్ళ పరిసరాలను పరిశీలించి జ్వరపీడితులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డి సుబ్బరాయుడు, పంచాయితీ కార్యదర్శి రమణారెడ్డి, టీడీపీ నేతలు బొడ్డే లక్ష్మీనారాయణ, ఎంపీహెచ్ఈఓ వెంకటరెడ్డి, డార్మెటాలజీ రాజమౌళి, మలేరియా సబ్‌యూనిట్ అధికారి సుబ్బరాయుడు, పీహెచ్ఎన్ ఉమామహేశ్వరి, సూపర్‌వైజర్ మహబూబ్ బాషా ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

వైద్యుల నిర్లక్ష్యంతో గర్భంలో బిడ్డ మృతి

రెండు రోజుల తర్వాత గుర్తించిన తిరుపతి వైద్యులు

కోడూరులో ఓ ప్రైవేటు ఆస్పత్రి వైద్యులపై బాధితుల పిర్యాదు

రైల్వేకోడూరు: వైద్యోనారాయణహరి అంటుంటారు. ఇందుకు వ్యతిరేకంగా మారింది. ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో పసిప్రాణాలు గాలిలోకలుస్తున్నాయి. వైద్యులు నిర్లక్ష్యంతో కడుపులోని బిడ్డ రెండురోజుల కిందటే చనిపోయింది. దీన్ని ఇతర ప్రాంతాల వైద్యులు గుర్తించారు. దీంతో పెద్దప్రాణానికి ముప్పువచ్చింది. వైద్యులు పెద్దప్రాణాన్ని కాపాడారు. బాధితుల కథనం మేర కు వివరాల్లోకెళితే... రైల్వేకోడూరు మండలం అనంతరాజుపేట వాసి కొత్తపేట గౌతమికి మొదటి కాన్పులో పాపపుట్టింది. మళ్లీ గర్భం దాల్చింది. రైల్వేకోడూరులోని ఒకప్రైవేటు ఆస్పత్రిలో చూపించుకుంటున్నారు. 9వనెల వచ్చింది. ప్రసవం సమయం చెప్పాలని వైద్యురాలిని 24వతేదీన సంప్రదించారు. వైద్యులు పరీక్షచేసి బీపీఉందని మాత్రలు వేసుకుంటే సరిపోతుందనడంతో ఇంటికి వచ్చేశారు. కడపునొప్పి ఉండగా 25వతేదీన వినాయకచవితి పండుగ సందర్భంగా వైద్యురాలు లేదనడంతో వెనుతిరిగారు. 26వతేది ఉదయాన్నే మళ్లీ ప్రసవ తేదీ కోసం వచ్చారు. ఆస్పత్రిలో స్కానింగ్ రాయించారు. రక్తహీనత ఉందని మాత్రలు రాయించారు. సెలైన్ కూడా ఎక్కించాలని సూచించారు. దీంతో చికిత్స చేయించుకుని వెళ్లారు. అదేరోజున కడుపునొప్పి ఎక్కువగా ఉందని మళ్లీ ఆస్పత్రికి రావడంతో వైద్యురాలు తిరుపతికి వెళ్లమని చెప్పడంతో హుటాహుటిన తిరుపతిలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రికి వెళ్లారు. అక్కడ 26వతేది రాత్రి గర్భంలోనే బిడ్డ చనిపోయిందని చెబుతూ బయటకు తీసివేశారు.



ఆడబిడ్డ మృతదేహం

తిరుపతి వైద్యులు పెద్దప్రాణాన్ని కాపాడారు. కోడూరులో వైద్యుల నిర్లక్ష్యంతోనే ఇలా జరిగిందని, బుధవారం పోలీసులకు పిర్యాదు చేశామని బాధితులు వివరించారు.

వైద్యులు ఏమంటున్నారంటే...

వైద్యులు ఏరోగినైనా చంపాలని అనుకోరని, కాపాడాలనే చూస్తారని కోడూరు వైద్యులు రత్నం తెలిపారు. గౌతమి తమ ఆస్పత్రిలోనే చికిత్స చేయించుకున్నారన్నారు. 26న వచ్చారని స్కానింగ్‌చేసి గర్భంలో బీపీతో బిడ్డ తగ్గిపోతోందని బిడ్డతల్లికి, బంధువులకు తెలిపామన్నారు. వచ్చిన రోజు కూడా తల్లికి రక్తస్రావం అవుతుందని రాత్రిఅయినా తన సతీమణి వైద్యురాలు వచ్చి పరీక్షచేస్తే ఉమ్మనీరు తగ్గిపోయిందని, వెంటనే ఉమ్మనీరు ఎక్కించాలని సూచించామన్నారు. అంతేకాకుండా వెంటనే తిరుపతి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలని, అంబులెన్స్ కూడా మాట్లాడి పంపామన్నారు. బీపీవల్ల ఇలాంటి సమస్యలు వస్తాయని బిడ్డచని పోవడానికి తాము కారణం కాదన్నారు.

రెండు బైకులు ఢీ ఐదుగురికి గాయాలు

పోరుమామిళ్ల: కొండుగారిపల్లె సమీప నరవ వద్ద రెండు బైకులు ఢీ కొనడంతో ఐదుగురికి గాయాలయ్యాయి. చిన్నాయపల్లె వాసి ఓబులేసు కుమారుడు చరణ్‌కు జ్వరం రావడంతో తండ్రి చిన్నఓబయ్యతో కలసి పోరుమామిళ్లకు మోటారుబైకులో వస్తుండగా చల్లగిరిగెల వాసి కొండయ్య, జి. గుర్రయ్య, మంగనపల్లెకు చెందిన దగ్గుపాటి గుర్రయ్య పోరుమామిళ్ల నుంచి చల్లగిరిగెలకు వెళుతుండగా ఈ రెండు బైకులు ఢీకొన్నాయి. సంఘటనలో చల్లగిరిగెలు చెందిన పిం. కొండయ్య, డి. గుర్రయ్యకు కాళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. చిన్నఓబయ్యకు తీవ్రంగా గాయాల య్యాయి. ఓబులేసుకు, చరణ్‌కు కూడా గాయలవడంతో వీరిని చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాస్పత్రికి తీసుకుని వచ్చారు. గాయాలు తీవ్రం కావడంతో ప్రథమచికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కడపకు తరలించారు. ఈ మేరకు పోరుమామిళ్ల ఎస్ఐ పెద్దఓబన్న కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బండలాగుడు పోటీల్లో ప్రొద్దుటూరు ఫస్ట్



బండను లాగుతున్న ఎద్దులు

బద్వేలు టౌన్: వినాయక చవితి సందర్భంగా నిర్వంచిన బండలాగుడు పోటీల్లో ప్రొద్దుటూరు మండలం చౌటపల్లె వాసి మార్తల చంద్రమోహన్‌రెడ్డి ఎద్దులు ప్రథమ బహుమతి సాధించాయి. సిద్దవటంరోడ్డులో ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయక వార్షికోత్సవ కమిటీ బండలాగుడు పోటీలను నిర్వహించారు. ఇందులో చౌటపల్లె ఎద్దులు ప్రథమ బహుమతి, రాజుపాలెం వాసి కె. హుస్సేన్‌పీరా ద్వితీయ, కర్నూలు జిల్లా డోన్ మండలానికి చెందిన గురునాథ్ ఎద్దులు తృతీయ, నాలుగో బహుమతులు అందుకున్నాయి. బద్వేలులో ఎన్నడూలేని విధంగా వినాయక చవితికి బండలాగుడు నిర్వహించడంతో వేలాది మంది ప్రజలు తరలివచ్చారు. మొదటి బహుమతిని శివరామక్రిష్ణానగర్ వాసి సంద్రా శ్రీనివాసయాదవ్ అందజేయగా, రెండవ బహుమతిని ఎల్లారెడ్డి, 3వ బహుమతిని వెంకటరమణారెడ్డి, 4వ బహుమతిని గోపాల్‌రెడ్డి అందించారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి తీవ్రగాయాలు

రాయచోటిటౌన్: పట్టణంలోని ఎస్ఎన్‌కాలనీ, రాయచోటి- రాజంపేట మార్గంలోని నాయునివారిపల్లె సమీపంలో బుధవారం జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం మేరకు వివరాల్లోకెళితే... మదనపల్లె రోడ్డులో క్రిష్ణాపురం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద ఊరేగింపుగా వెళుతున్న వెంకటేష్ ద్విచక్రవాహనంపై వెళుతూ ఆటోకు ఢీకొని కిందపడిపోయాడు. అపస్మారక స్థితిలో పడి ఉన్న వెంకటేష్‌ను వెంటనే స్థానికులు ఆటోలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కలకడ మండలానికి చెందిన బడేఖాన్ ద్విచక్రవాహనంపై రాజంపేట వైపు వెళుతుండగా రాయచోటి- రాజంపేట మార్గంలోని నాయునివారిపల్లె వద్ద కుక్కను ఢీకొన్న బడేఖాన్ రోడ్డు పక్కన పడిపోయాడు. స్థానికులు బడేఖాన్‌ను చికిత్స నిమిత్తం రాయచోటి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు ఎస్ఐ మహమ్మద్‌రఫీ ఆధ్వర్యంలో ఆస్పత్రి చేరుకుని ప్రమాదాలపై విచారించి కేసు నమోదు చేశారు.

మోటారు బైక్‌ల రాకెట్ ముఠా అరెస్టు

21 వాహనాలు స్వాధీనం ● నిందితులు విద్యావంతులే

కడప, క్రైం: వాళ్లంతా ఉన్నత విద్యావంతులే.. జల్సాలకు అలవాటుపడి ఈజీ మనీపై గురిపెట్టారు. సులువుగా డబ్బు సంపాదించాలంటే దొంగతనాలు చేయాలనుకున్నారు. అంతే ఐదుగురు ముఠాగా ఏర్పడ్డారు. కనిపించిన మోటారు సైకిళ్లను మాయం చేశారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 21 బైకులకు స్పాట్ పెట్టారు. నిందితులంతా చదువుకుని ఉన్నత స్థానాలకు వెళ్లాల్సిన వారు కావడం గమనార్హం. మోటారు బైక్‌ల రాకెట్ ముఠా సభ్యులు ఐదుగురిని కడప సీసీఎస్ పోలీసులు మంగళవారం సాయంత్రం కడప-రాజంపేట రోడ్డులోని పాతబైపాస్ సర్కిల్ వద్ద అరెస్టు చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఎస్పీ అట్టాడ బాబూజీ, అదనపు ఎస్పీ శ్రీనివాసరెడ్డి, సీసీఎస్ డీఎస్పీ నాగేశ్వర రెడ్డితో కలిసి విలేకరులకు నిందితుల వివరాలు వెల్లడించారు. ప్రొద్దుటూరు పట్టణం వెంకటేశ్వర పేటకు చెందిన గంధం విష్ణు కడప నగరంలో బీపీటీ సెకండియర్ చదువుతున్నాడు. స్నేహితులైన కడప నబీకోట వాసి పోసా మధుసూదన్ అలియాస్ మధు, రవీంద్రనగర్‌కు చెందిన చల్లా సుదర్శన్ (మెడికల్‌రెప్), చెంగాల శ్రీనివాస్ అలియాస్ శ్రీ కడప భవానీ నగర్‌కు చెందిన జల్లా శివకుమార్ అలియాస్ శివ (ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి). జల్సాలకు అలవాటుపడి ద్విచక్రవాహనాలను దొంగతనం చేసి వాటిని విక్రయించి వచ్చిన డబ్బుతో జల్సా చేసేవారు. కడప, ప్రొద్దుటూరు, రాయచోటి, మైదుకూరు, పులివెందుల ప్రాంతాల్లో పార్కింగ్ చేసిన బైకులను ఈ ముఠాసభ్యులు చోరీలు చేశారు. సీసీ కెమెరాల ద్వారా నిందితులను గుర్తించి వారిపై నిఘా వుంచామన్నారు. దొంగిలించిన బైకులను ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లి విక్రయించేందుకు వెళుతున్నట్లు సీసీఎస్ పోలీసులకు సమాచారం వచ్చింది. సిబ్బంది ముఠా సభ్యులపై నిఘా వుంచి రాజంపేట పాతబైపాస్ రోడ్డు వద్ద నిందితులను అరెస్టు చేసి వారి నుంచి రూ.10లక్షల20 వేలు విలువైన 21 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.



నిందితుల వివరాలు తెలియజేస్తున్న ఎస్పీ బాబూజీ

తల్లిదండ్రులు బాధ్యత వహించాలి : ఎస్పీ

ఇటీవల దొంగతనాల కేసుల్లో ఎక్కువ విద్యార్థులు, యువతే వున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల పట్ల వారి తల్లిదండ్రులు ప్రత్యేక నిఘా వుంచాలని ఎస్పీ బాబూజీ అట్టాడ పేర్కొన్నారు. పిల్లలు తిరిగే వాహనాలు వారి ప్రవర్తనపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తుండాలని సూచించారు. లగ్జరీకి అలవాటుపడి దొంగతనాలకు పాల్పడుతున్నారని పిల్లల పట్ల చాలా మంది బాధ్యత వహించకపోవడంతో వారు తప్పుడు మార్గంలో పయనిస్తున్నారన్నారు. బాగా చదువుకుని ఉన్నతస్థాయికి పోవాల్సిన విద్యార్థులు జల్సాల కారణంగా తప్పుడు మార్గాలవైపు వెళుతూ వారి జీవితంతో పాటు వారి కుటుంబ సభ్యులను రోడ్డుకు ఈడ్చుతున్నారన్నారు. ద్విచక్రవాహనదారులు ప్రతి రెండేళ్లకోసారి కొత్త బీగాలు మార్చుకోవాలని సూచించారు. వీల్‌లాక్‌ను కూడా ఏర్పాటు చేసుకుంటే బండి సురక్షితమన్నారు. వాహనాలను నిర్లక్ష్యంగా పార్కింగ్ చేయకూడదన్నారు. వ్యాపారులు దుకాణాల ఎదుట సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే చోరీలను అరికట్టవచ్చన్నారు.

సిబ్బందిని అభినందించిన ఎస్పీ

మోటారు బైకుల ముఠా సభ్యులు ఐదుగురిని అరెస్టు చేయడంలో కీలకపాత్ర పోషించిన సీసీఎస్ డీఎస్పీ నాగేశ్వరరెడ్డి, ఎస్ఐలు నాగరాజు, జీవన్‌రెడ్డి, ఆర్.మోహన్, కుళాయప్ప, సిబ్బంది నాగమల్లయ్య, విశ్వనాథరెడ్డి, సతీష్ కుమార్, రమణ, పీఆర్‌వీ రాజు, బాష, బి.బాలరాజు, శ్యాంప్రసాద్, ప్రభు, సుధాకర్‌రెడ్డిని ఎస్పీ అభినందించారు. వారికి నగదు రివార్డులను అందజేశారు.

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు



విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి అందరి
మన్ననలను పొంది కుటుంబ అభివృద్ధికి కృషిచేసిన
శ్రీ గంటా సుబ్రమణ్యం గారు
నేడు ఉద్యోగ విరమణ చేయుచున్న
శుభసందర్భంగా వారికి
మా హృదయపూర్వక శుభాభినందనలు
మీ శేషజీవితంలో మీరు మీ ధర్మపత్ని
శ్రీమతి గంటా లక్ష్మి గారు
సుఖఃసంతోషాలతో,
ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని
మనసారా కోరుకుంటూ...

సన్మాన సభ :
1-9-2017వ తేది శుక్రవారం
సాయంత్రం 7 గంటలకు
"రమ్మీగెస్ట్‌లైన్" కరకంబాడీ రోడ్,
తిరుపతి నందు జరుగును.



కుమారుడు : **గంటా భరత్ రాయల్**, B.Tech.,
Software Engineer, Hyderabad.
కోడలు : **గంటా హరిత**, B.Tech.
మనుమరాలు : **గంటా వర్షిణ**



అల్లుడు : **వడ్ల శ్రీనివాస్**
శ్రీహరి ఐరన్‌మార్ట్, కడప
కుమార్తె : **వడ్ల హరిత**
మనుమరాలు : **వడ్ల చిహ్నిత**, మనుమడు : **వడ్ల పునీత్**



అల్లుడు : **Dr. టి. నిషాంత్ బాబు**
కుమార్తె : **టి. ప్రజ్ఞ రాయల్**
మనుమడు : **టి. వివాన్**
మనుమరాలు : **టి. వివాన**

శ్రీ గంటా సుబ్రమణ్యం - శ్రీమతి గంటా లక్ష్మి
Administrative Officer, R.T.O. Office, TIRUPATI.

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు



విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి అందరి
మన్ననలను పొంది కుటుంబ అభివృద్ధికి కృషిచేసిన
శ్రీ గంటా సుబ్రమణ్యం గారు
నేడు ఉద్యోగ విరమణ చేయుచున్న
శుభసందర్భంగా వారికి
మా హృదయపూర్వక శుభాభినందనలు
మీ శేషజీవితంలో మీరు మీ ధర్మపత్ని
శ్రీమతి గంటా లక్ష్మి గారు
సుఖఃసంతోషాలతో,
ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని
మనసారా కోరుకుంటూ...

సన్మాన సభ :
1-9-2017వ తేది శుక్రవారం
సాయంత్రం 7 గంటలకు
"రమ్మీగెస్ట్‌లైన్" కరకంబాడీ రోడ్,
తిరుపతి నందు జరుగును.



కుమారుడు : **గంటా భరత్ రాయల్**, B.Tech.,
Software Engineer, Hyderabad.
కోడలు : **గంటా హరిత**, B.Tech.
మనుమరాలు : **గంటా వర్షణ**



అల్లుడు : **వడ్ల శ్రీనివాస్**
శ్రీహరి ఐరన్‌మార్ట్, కడప
కుమార్తె : **వడ్ల హరిత**
మనుమరాలు : **వడ్ల చిహ్నిత**, మనుమడు : **వడ్ల పునీత్**



అల్లుడు : **Dr. టి. నిషాంత్ బాబు**
కుమార్తె : **టి. ప్రజ్ఞ రాయల్**
మనుమడు : **టి. వివాన్**
మనుమరాలు : **టి. వివాన**

శ్రీ గంటా సుబ్రమణ్యం - శ్రీమతి గంటా లక్ష్మి
Administrative Officer, R.T.O. Office, TIRUPATI.

జ్వరాలు అదుపు చేయండి : డీఎంహెచ్ఓ



చింతరాజుపల్లె అరుంధతివాడలో పారిశుధ్యాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ రామిరెడ్డి

ఒంటిమిట్ట: జ్వర బాధితులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి రామిరెడ్డి ఆదేశించారు. 'విజృంభిస్తున్న విషజ్వరాలు 150మందికి అస్వస్థత' అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంపై స్పందించిన ఆయన చింతరాజు పల్లె అరుంధతీవాడను సందర్శించారు. జ్వరపీడితులతో మాట్లాడారు. పరిసరాలను నీటి ట్యాంకును, బోరును పరిశీలించారు. తాము జ్వరాలతో బాదపడుతుంటే వైద్యసిబ్బంది మాత్రలతోనే సరిపెడుతున్నారని డీఎంహెచ్ఓకు ఫిర్యాదు చేశారు. విధిలేక ప్రైవేటు ఆస్పత్రులకు వెళుతున్నామన్నారు. డీఎంహెచ్ఓ స్పందిస్తూ గ్రామంలో జ్వరాలు అదుపు చేసేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని వైద్యాధికారి రాజశేఖర్‌ను ఆదేశించారు. జ్వరాలకు ముందస్తు చర్యలతో మంచి వైద్యం అందించి ఉంటే ఇంత తీవ్రత పెరిగేది కాదన్నారు. గ్రామంలో పరిశుభ్రత లోపించడంతోనే జ్వరాలు ప్రబలుతున్నాయన్నారు. మురికి నీటిని రోడ్లపైకి వదలకుండా ఇళ్ళముంగిట గుంతలు తీసి నింపాలని ప్రజలకు సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రజల బాధ్యత అని ఆయన చెప్పారు. తాను మరోమారు గ్రామాన్ని సందర్శిస్తానని, అప్పటికల్లా పరిశుభ్రత నెలకొని జ్వరాలు పూర్తిగా తగ్గిపోవాలని వైద్యసిబ్బందిని ఆదేశించారు.

డీఎంహెచ్ఓ రామిరెడ్డి ఆదేశం మేరకు చింతరాజుపల్లె అరుంధతివాడలో బుధవారం నుంచి వైద్యాధికారి రాజశేఖర్ అధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. పారిశుధ్యం మెరుగు కోసం అరుంధతివాడలో చర్యలు చేపట్టాలని రాజంపేట డీఎల్‌పీఓ రమణ పంచాయితీ అధికారులను ఆదేశించారు. ఆయన అరుంధతివాడను సందర్శించి ఇళ్ళ పరిసరాలను పరిశీలించి జ్వరపీడితులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డి సుబ్బరాయుడు, పంచాయితీ కార్యదర్శి రమణారెడ్డి, టీడీపీ నేతలు బొడ్డే లక్ష్మీనారాయణ, ఎంపీహెచ్ఈఓ వెంకటరెడ్డి, డార్మెటాలజీ రాజమౌళి, మలేరియా సబ్‌యూనిట్ అదికారి సుబ్బరాయుడు, పీహెచ్‌ఎన్ ఉమామహేశ్వరి, సూపర్‌వైజర్ మహబూబ్ బాషా ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

వైద్యుల నిర్లక్ష్యంతో గర్భంలో బిడ్డ మృతి

రెండు రోజుల తర్వాత గుర్తించిన తిరుపతి వైద్యులు

కోడూరులో ఓ ప్రైవేటు ఆస్పత్రి వైద్యులపై బాధితుల పిర్యాదు

రైల్వేకోడూరు: వైద్యోనారాయణహరి అంటుంటారు. ఇందుకు వ్యతిరేకంగా మారింది. ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో పసిప్రాణాలు గాలిలోకలుస్తున్నాయి. వైద్యులు నిర్లక్ష్యంతో కడుపులోని బిడ్డ రెండురోజుల కిందటే చనిపోయింది. దీన్ని ఇతర ప్రాంతాల వైద్యులు గుర్తించారు. దీంతో పెద్దప్రాణానికి ముప్పువచ్చింది. వైద్యులు పెద్దప్రాణాన్ని కాపాడారు. బాధితుల కథనం మేర కు వివరాల్లోకెళితే... రైల్వేకోడూరు మండలం అనంతరాజుపేట వాసి కొత్తపేట గౌతమికి మొదటి కాన్పులో పాపపుట్టింది. మళ్లీ గర్భం దాల్చింది. రైల్వేకోడూరులోని ఒకప్రైవేటు ఆస్పత్రిలో చూపించుకుంటున్నారు. 9వనెల వచ్చింది. ప్రసవం సమయం చెప్పాలని వైద్యురాలిని 24వతేదీన సంప్రదించారు. వైద్యులు పరీక్షచేసి బీపీఉందని మాత్రలు వేసుకుంటే సరిపోతుందనడంతో ఇంటికి వచ్చేశారు. కడపునొప్పి ఉండగా 25వతేదీన వినాయకచవితి పండుగ సందర్భంగా వైద్యురాలు లేదనడంతో వెనుతిరిగారు. 26వతేది



ఆడబిడ్డ మృతదేహం

ఉదయాన్నే మళ్లీ ప్రసవ తేదీ కోసం వచ్చారు. ఆస్పత్రిలో స్కానింగ్ రాయించారు. రక్తహీనత ఉందని మాత్రలు రాయించారు. సెలైన్ కూడా ఎక్కించాలని సూచించారు. దీంతో చికిత్స చేయించుకుని వెళ్లారు. అదేరోజున కడుపు నొప్పి ఎక్కువగా ఉందని మళ్లీ ఆస్పత్రికి రావడంతో వైద్యురాలు తిరుపతికి వెళ్లమని చెప్పడంతో హుటాహుటిన తిరుపతిలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రికి వెళ్లారు. అక్కడ 26వతేది రాత్రి గర్భంలోనే బిడ్డ చనిపోయిందని చెబుతూ బయటకు తీసివేశారు. తిరుపతి వైద్యులు పెద్దప్రాణాన్ని కాపాడారు. కోడూరులో వైద్యుల నిర్లక్ష్యంతోనే ఇలా జరిగిందని, బుధవారం పోలీసులకు పిర్యాదు చేశామని బాధితులు వివరించారు.

వైద్యులు ఏమంటున్నారంటే...

వైద్యులు ఏరోగినైనా చంపాలని అనుకోరని, కాపాడాలనే చూస్తారని కోడూరు వైద్యులు రత్నం తెలిపారు. గౌతమి తమ ఆస్పత్రిలోనే చికిత్స చేయించుకున్నారన్నారు. 26న వచ్చారని స్కానింగ్‌చేసి గర్భంలో బీపీతో బిడ్డ తగ్గిపోతోందని బిడ్డతల్లికి, బంధువులకు తెలిపామన్నారు. వచ్చిన రోజు కూడా తల్లికి రక్తస్రావం అవుతుందని రాత్రిఅయినా తన సతీమణి వైద్యురాలు వచ్చి పరీక్షచేస్తే ఉమ్మనీరు తగ్గిపోయిందని, వెంటనే ఉమ్మనీరు ఎక్కించాలని సూచించామన్నారు. అంతేకాకుండా వెంటనే తిరుపతి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలని, అంబులెన్స్ కూడా మాట్లాడి పంపామన్నారు. బీపీవల్ల ఇలాంటి సమస్యలు వస్తాయని బిడ్డచని పోవడానికి తాము కారణం కాదన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి తీవ్రగాయాలు

రాయచోటిటౌన్: పట్టణంలోని ఎస్‌ఎన్‌కాలనీ, రాయచోటి- రాజంపేట మార్గంలోని నాయునివారిపల్లె సమీపంలో బుధవారం జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం మేరకు వివరాల్లోకెళితే... మదనపల్లె రోడ్డులో క్రిష్ణాపురం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద ఊరేగింపుగా వెళుతున్న వెంకటేష్ ద్విచక్రవాహనంపై వెళుతూ ఆటోకు ఢీకొని కిందపడిపోయాడు. అపస్మారక స్థితిలో పడి ఉన్న వెంకటేష్‌ను వెంటనే స్థానికులు ఆటోలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కలకడ మండలానికి చెందిన బడేఖాన్ ద్విచక్రవాహనంపై రాజంపేట వైపు వెళుతుండగా రాయచోటి- రాజంపేట మార్గంలోని నాయునివారిపల్లె వద్ద కుక్కను ఢీకొన్న బడేఖాన్ రోడ్డు పక్కన పడిపోయాడు. స్థానికులు బడేఖాన్‌ను చికిత్స నిమిత్తం రాయచోటి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు ఎస్ఐ మహమ్మద్‌రఫీ ఆధ్వర్యంలో ఆస్పత్రి చేరుకుని ప్రమాదాలపై విచారించి కేసు నమోదు చేశారు.

రెండు బైకులు ఢీ ఐదుగురికి గాయాలు

పోరుమామిళ్ల: కొండుగారిపల్లె సమీప నరవ వద్ద రెండు బైకులు ఢీ కొనడంతో ఐదుగురికి గాయాలయ్యాయి. చిన్నాయపల్లె వాసి ఓబులేసు కుమారుడు చరణ్‌కు జ్వరం రావడంతో తండ్రి చిన్నఓబయ్యతో కలసి పోరుమామిళ్లకు మోటారుబైకులో వస్తుండగా చల్లగిరిగెల వాసి కొండయ్య, జి. గుర్రయ్య, మంగనపల్లెకు చెందిన దగ్గుపాటి గుర్రయ్య పోరుమామిళ్ల నుంచి చల్లగిరిగెలకు వెళుతుండగా ఈ రెండు బైకులు ఢీకొన్నాయి. సంఘటనలో చల్లగిరిగెలు చెందిన పిం. కొండయ్య, డి. గుర్రయ్యకు కాళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. చిన్నఓబయ్యకు తీవ్రంగా గాయాల య్యాయి. ఓబులేసుకు, చరణ్‌కు కూడా గాయలవడంతో వీరిని చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాస్పత్రికి తీసుకుని వచ్చారు. గాయాలు తీవ్రం కావడంతో ప్రథమచికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కడపకు తరలించారు. ఈ మేరకు పోరుమామిళ్ల ఎస్ఐ పెద్దఓబన్న కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బండలాగుడు పోటీల్లో ప్రొద్దుటూరు ఫస్ట్



బండను లాగుతున్న ఎద్దులు

బద్వేలు టౌన్: వినాయక చవితి సందర్భంగా నిర్వంచిన బండలాగుడు పోటీల్లో ప్రొద్దుటూరు మండలం చౌటపల్లె వాసి మార్తల చంద్రమోహన్‌రెడ్డి ఎద్దులు ప్రథమ బహుమతి సాధించాయి. సిద్దవటంరోడ్డులో ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయక వార్షికోత్సవ కమిటీ బండలాగుడు పోటీలను నిర్వహించారు. ఇందులో చౌటపల్లె ఎద్దులు ప్రథమ బహుమతి, రాజుపాలెం వాసి కె. హుస్సేన్‌పీరా ద్వితీయ, కర్నూలు జిల్లా డోన్ మండలానికి చెందిన గురునాథ్ ఎద్దులు తృతీయ, నాలుగో బహుమతులు అందుకున్నాయి. బద్వేలులో ఎన్నడూలేని విధంగా వినాయక చవితికి బండలాగుడు నిర్వహించడంతో వేలాది మంది ప్రజలు తరలివచ్చారు. మొదటి బహుమతిని శివరామ క్రిష్ణానగర్ వాసి సంద్రా శ్రీనివాసయాదవ్ అందజేయగా, రెండవ బహుమతిని ఎల్లారెడ్డి, 3వ బహుమతిని వెంకటరమణారెడ్డి, 4వ బహుమతిని గోపాల్‌రెడ్డి అందించారు.

మోటారు బైక్‌ల రాకెట్ ముఠా అరెస్టు

21 వాహనాలు స్వాధీనం ● నిందితులు విద్యావంతులే

కడప, క్రైం: వాళ్లంతా ఉన్నత విద్యావంతులే.. జల్సాలకు అలవాటుపడి ఈజీ మనీపై గురిపెట్టారు. సులువుగా డబ్బు సంపాదించాలంటే దొంగతనాలు చేయాలనుకున్నారు. అంతే ఐదుగురు ముఠాగా ఏర్పడ్డారు. కనిపించిన మోటారు సైకిళ్లను మాయం చేశారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 21 బైకులకు స్పాట్ పెట్టారు. నిందితులంతా చదువుకుని ఉన్నత స్థానాలకు వెళ్లాల్సిన వారు కావడం గమనార్హం. మోటారు బైక్‌ల రాకెట్ ముఠా సభ్యులు ఐదుగురిని కడప సీసీఎస్ పోలీసులు మంగళవారం సాయంత్రం కడప-రాజంపేట రోడ్డులోని పాతబైపాస్ సర్కిల్ వద్ద అరెస్టు చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఎస్పీ అట్టాడ బాబూజీ, అదనపు ఎస్పీ శ్రీనివాసరెడ్డి, సీసీఎస్ డీఎస్పీ నాగేశ్వరరెడ్డితో కలిసి విలేకరులకు నిందితుల వివరాలు వెల్లడించారు. ప్రొద్దుటూరు పట్టణం వెంకటేశ్వర పేటకు చెందిన గంధం విష్ణు కడప నగరంలో బీపీటీ సెకండియర్ చదువుతున్నాడు. స్నేహితులైన కడప నబీకోట వాసి పోసా మధుసూదన్ అలియాస్ మధు, రవీంద్రనగర్‌కు చెందిన చల్లా సుదర్శన్ (మెడికల్‌రెప్), చెంగాల శ్రీనివాస్ అలియాస్ శ్రీ కడప భవానీ



నిందితుల వివరాలు తెలియజేస్తున్న ఎస్పీ బాబూజీ

నగర్‌కు చెందిన జల్లా శివకుమార్ అలియాస్ శివ (ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి). జల్సాలకు అలవాటుపడి ద్విచక్రవాహనాలను దొంగతనం చేసి వాటిని విక్రయించి వచ్చిన డబ్బుతో జల్సా చేసేవారు. కడప, ప్రొద్దుటూరు, రాయచోటి, మైదుకూరు, పులివెందుల ప్రాంతాల్లో పార్కింగ్ చేసిన బైకులను ఈ ముఠాసభ్యులు చోరీలు చేశారు. సీసీ కెమెరాల ద్వారా నిందితులను గుర్తించి వారిపై నిఘా వుంచామన్నారు. దొంగిలించిన బైకులను ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లి విక్రయించేందుకు వెళుతున్నట్లు సీసీఎస్ పోలీసులకు సమాచారం వచ్చింది. సిబ్బంది ముఠా సభ్యులపై నిఘా వుంచి రాజంపేట పాతబైపాస్ రోడ్డు వద్ద నిందితులను అరెస్టు చేసి వారి నుంచి రూ.10లక్షల20 వేలు విలువైన 21 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

తల్లిదండ్రులు బాధ్యత వహించాలి : ఎస్పీ

ఇటీవల దొంగతనాల కేసుల్లో ఎక్కువ విద్యార్థులు, యువతే వున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల పట్ల వారి తల్లిదండ్రులు ప్రత్యేక నిఘా వుంచాలని ఎస్పీ బాబూజీ అట్టాడ పేర్కొన్నారు. పిల్లలు తిరిగే వాహనాలు వారి ప్రవర్తనపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తుండాలని సూచించారు. లగ్జరీకి అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్నారని పిల్లల పట్ల చాలా మంది బాధ్యత వహించకపోవడంతో వారు తప్పుడు మార్గంలో పయనిస్తున్నారన్నారు. బాగా చదువుకుని ఉన్నతస్థాయికి పోవాల్సిన విద్యార్థులు జల్సాల కారణంగా తప్పుడు మార్గాలవైపు వెళుతూ వారి జీవితంతో పాటు వారి కుటుంబ సభ్యులను రోడ్డుకు ఈడ్చుతున్నారన్నారు. ద్విచక్రవాహనదారులు ప్రతి రెండేళ్లకోసారి కొత్త బీగాలు మార్చుకోవాలని సూచించారు. వీల్‌లాక్‌ను కూడా ఏర్పాటు చేసుకుంటే బండి సురక్షితమన్నారు. వాహనాలను నిర్లక్ష్యంగా పార్కింగ్ చేయకూడదన్నారు. వ్యాపారులు దుకాణాల ఎదుట సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే చోరీలను అరికట్టవచ్చన్నారు.

సిబ్బందిని అభినందించిన ఎస్పీ

మోటారు బైకుల ముఠా సభ్యులు ఐదుగురిని అరెస్టు చేయడంలో కీలకపాత్ర పోషించిన సీసీఎస్ డీఎస్పీ నాగేశ్వరరెడ్డి, ఎస్ఐలు నాగరాజు, జీవన్‌రెడ్డి, ఆర్.మోహన్, కుళాయప్ప, సిబ్బంది నాగమల్లయ్య, విశ్వనాథరెడ్డి, సతీష్ కుమార్, రమణ, పీఆర్‌వీ రాజు, బాష, బి.బాలరాజు, శ్యాంప్రసాద్, ప్రభు, సుధాకర్‌రెడ్డిని ఎస్పీ అభినందించారు. వారికి నగదు రివార్డులను అందజేశారు.

జ్వరాలు అదుపు చేయండి : డీఎంహెచ్ఓ



చింతరాజుపల్లె అరుంధతివాడలో పారిశుధ్యాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ రామిరెడ్డి

ఒంటిమిట్ట: జ్వర బాధితులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి రామిరెడ్డి ఆదేశించారు. 'విజృంభిస్తున్న విషజ్వరాలు 150మందికి అస్వస్థత' అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంపై స్పందించిన ఆయన చింతరాజు పల్లె అరుంధతీవాడను సందర్శించారు. జ్వరపీడితులతో మాట్లాడారు. పరిసరాలను నీటి ట్యాంకును, బోరును పరిశీలించారు. తాము జ్వరాలతో బాధపడుతుంటే వైద్యసిబ్బంది మాత్రలతోనే సరిపెడుతున్నారని డీఎంహెచ్ఓకు ఫిర్యాదు చేశారు. విధిలేక ప్రైవేటు ఆస్పత్రులకు వెళుతున్నామన్నారు. డీఎంహెచ్ఓ స్పందిస్తూ గ్రామంలో జ్వరాలు అదుపు చేసేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని వైద్యాధికారి రాజశేఖర్‌ను ఆదేశించారు. జ్వరాలకు ముందస్తు చర్యలతో మంచి వైద్యం అందించి ఉంటే ఇంత తీవ్రత పెరిగేది కాదన్నారు. గ్రామంలో పరిశుభ్రత లోపించడంతోనే జ్వరాలు ప్రబలుతున్నాయన్నారు. మురికి నీటిని రోడ్లపైకి వదలకుండా ఇళ్ళముంగిట గుంతలు తీసి నింపాలని ప్రజలకు సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రజల బాధ్యత అని ఆయన చెప్పారు. తాను మరోమారు గ్రామాన్ని సందర్శిస్తానని, అప్పటికల్లా పరిశుభ్రత నెలకొని జ్వరాలు పూర్తిగా తగ్గిపోవాలని వైద్యసిబ్బందిని ఆదేశించారు.

డీఎంహెచ్ఓ రామిరెడ్డి ఆదేశం మేరకు చింతరాజుపల్లె అరుంధతివాడలో బుధవారం నుంచి వైద్యాధికారి రాజశేఖర్ అధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. పారిశుధ్యం మెరుగు కోసం అరుంధతివాడలో చర్యలు చేపట్టాలని రాజంపేట డీఎల్‌పీఓ రమణ పంచాయితీ అధికారులను ఆదేశించారు. ఆయన అరుంధతివాడను సందర్శించి ఇళ్ళ పరిసరాలను పరిశీలించి జ్వరపీడితులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డి సుబ్బరాయుడు, పంచాయితీ కార్యదర్శి రమణారెడ్డి, టీడీపీ నేతలు బొడ్డే లక్ష్మీనారాయణ, ఎంపీహెచ్ఈఓ వెంకటరెడ్డి, డార్మెటాలజీ రాజమౌళి, మలేరియా సబ్‌యూనిట్ అదికారి సుబ్బరాయుడు, పీహెచ్ఎన్ ఉమామహేశ్వరి, సూపర్‌వైజర్ మహబూబ్ బాషా ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

వైద్యుల నిర్లక్ష్యంతో గర్భంలో బిడ్డ మృతి

రెండు రోజుల తర్వాత గుర్తించిన తిరుపతి వైద్యులు
కోడూరులో ఓ ప్రైవేటు ఆస్పత్రి వైద్యులపై బాధితుల పిర్యాదు

రైల్వేకోడూరు: వైద్యోనారాయణహరి అంటుంటారు. ఇందుకు వ్యతిరేకంగా మారింది. ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో పసిప్రాణాలు గాలిలోకలుస్తున్నాయి. వైద్యులు నిర్లక్ష్యంతో కడుపులోని బిడ్డ రెండురోజుల కిందటే చనిపోయింది. దీన్ని ఇతర ప్రాంతాల వైద్యులు గుర్తించారు. దీంతో పెద్దప్రాణానికి ముప్పువచ్చింది. వైద్యులు పెద్దప్రాణాన్ని కాపాడారు. బాధితుల కథనం మేర కు వివరాల్లోకెళితే... రైల్వేకోడూరు మండలం అనంతరాజుపేట వాసి కొత్తపేట గౌతమికి మొదటి కాన్పులో పాపపుట్టింది. మళ్లీ గర్భం దాల్చింది. రైల్వేకోడూరులోని ఒకప్రైవేటు ఆస్పత్రిలో చూపించుకుంటున్నారు. 9వనెల వచ్చింది. ప్రసవం సమయం చెప్పాలని వైద్యురాలిని 24వతేదీన సంప్రదించారు. వైద్యులు పరీక్షచేసి బీపీఉందని మాత్రలు వేసుకుంటే సరిపోతుందనడంతో ఇంటికి వచ్చేశారు. కడపునొప్పి ఉండగా 25వతేదీన వినాయకచవితి పండుగ సందర్భంగా వైద్యురాలు లేదనడంతో వెనుతిరిగారు. 26వతేది ఉదయాన్నే మళ్లీ ప్రసవ తేదీ కోసం వచ్చారు. ఆస్పత్రిలో స్కానింగ్ రాయించారు. రక్తహీనత ఉందని మాత్రలు రాయించారు. సెలైన్ కూడా ఎక్కించాలని సూచించారు. దీంతో చికిత్స చేయించుకుని వెళ్లారు. అదేరోజున కడుపునొప్పి ఎక్కువగా ఉందని మళ్లీ ఆస్పత్రికి రావడంతో వైద్యురాలు తిరుపతికి వెళ్లమని చెప్పడంతో హుటాహుటిన తిరుపతిలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రికి వెళ్లారు. అక్కడ 26వతేది రాత్రి గర్భంలోనే బిడ్డ చనిపోయిందని చెబుతూ బయటకు తీసివేశారు.



ఆడబిడ్డ మృతదేహం

తిరుపతి వైద్యులు పెద్దప్రాణాన్ని కాపాడారు. కోడూరులో వైద్యుల నిర్లక్ష్యంతోనే ఇలా జరిగిందని, బుధవారం పోలీసులకు పిర్యాదు చేశామని బాధితులు వివరించారు.

వైద్యులు ఏమంటున్నారంటే...

వైద్యులు ఏరోగినైనా చంపాలని అనుకోరని, కాపాడాలనే చూస్తారని కోడూరు వైద్యులు రత్నం తెలిపారు. గౌతమి తమ ఆస్పత్రిలోనే చికిత్స చేయించుకున్నారన్నారు. 26న వచ్చారని స్కానింగ్‌చేసి గర్భంలో బీపీతో బిడ్డ తగ్గిపోతోందని బిడ్డతల్లికి, బంధువులకు తెలిపామన్నారు. వచ్చిన రోజు కూడా తల్లికి రక్తస్రావం అవుతుందని రాత్రిఅయినా తన సతీమణి వైద్యురాలు వచ్చి పరీక్షచేస్తే ఉమ్మనీరు తగ్గిపోయిందని, వెంటనే ఉమ్మనీరు ఎక్కించాలని సూచించామన్నారు. అంతేకాకుండా వెంటనే తిరుపతి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలని, అంబులెన్స్ కూడా మాట్లాడి పంపామన్నారు. బీపీవల్ల ఇలాంటి సమస్యలు వస్తాయని బిడ్డచని పోవడానికి తాము కారణం కాదన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి తీవ్రగాయాలు

రాయచోటిటౌన్: పట్టణంలోని ఎస్ఎన్‌కాలనీ, రాయచోటి- రాజంపేట మార్గంలోని నాయునివారిపల్లె సమీపంలో బుధవారం జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం మేరకు వివరాల్లోకెళితే... మదనపల్లె రోడ్డులో క్రిష్ణాపురం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద ఊరేగింపుగా వెళుతున్న వెంకటేష్ ద్విచక్రవాహనంపై వెళుతూ ఆటోకు ఢీకొని కిందపడిపోయాడు. అపస్మారక స్థితిలో పడి ఉన్న వెంకటేష్‌ను వెంటనే స్థానికులు ఆటోలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కలకడ మండలానికి చెందిన బడేఖాన్ ద్విచక్రవాహనంపై రాజంపేట వైపు వెళుతుండగా రాయచోటి- రాజంపేట మార్గంలోని నాయునివారిపల్లె వద్ద కుక్కను ఢీకొన్న బడేఖాన్ రోడ్డు పక్కన పడిపోయాడు. స్థానికులు బడేఖాన్‌ను చికిత్స నిమిత్తం రాయచోటి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు ఎస్ఐ మహమ్మద్‌రఫీ ఆధ్వర్యంలో ఆస్పత్రి చేరుకుని ప్రమాదాలపై విచారించి కేసు నమోదు చేశారు.

రెండు బైకులు ఢీ ఐదుగురికి గాయాలు

పోరుమామిళ్ల: కొండుగారిపల్లె సమీప నరవ వద్ద రెండు బైకులు ఢీ కొనడంతో ఐదుగురికి గాయాలయ్యాయి. చిన్నాయపల్లె వాసి ఓబులేసు కుమారుడు చరణ్‌కు జ్వరం రావడంతో తండ్రి చిన్నఓబయ్యతో కలసి పోరుమామిళ్లకు మోటారుబైకులో వస్తుండగా చల్లగిరిగెల వాసి కొండయ్య, జి. గుర్రయ్య, మంగనపల్లెకు చెందిన దగ్గుపాటి గుర్రయ్య పోరుమామిళ్ల నుంచి చల్లగిరిగెలకు వెళుతుండగా ఈ రెండు బైకులు ఢీకొన్నాయి. సంఘటనలో చల్లగిరిగెలు చెందిన పిం. కొండయ్య, డి. గుర్రయ్యకు కాళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. చిన్నఓబయ్యకు తీవ్రంగా గాయాలయ్యాయి. ఓబులేసుకు, చరణ్‌కు కూడా గాయలవడంతో వీరిని చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాస్పత్రికి తీసుకుని వచ్చారు. గాయాలు తీవ్రం కావడంతో ప్రథమచికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కడపకు తరలించారు. ఈ మేరకు పోరుమామిళ్ల ఎస్ఐ పెద్దఓబన్న కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బండలాగుడు పోటీల్లో ప్రొద్దుటూరు ఫస్ట్



బండను లాగుతున్న ఎద్దులు

బద్వేలు టౌన్: వినాయక చవితి సందర్భంగా నిర్వంచిన బండలాగుడు పోటీల్లో ప్రొద్దుటూరు మండలం చౌటపల్లె వాసి మార్తల చంద్రమోహన్‌రెడ్డి ఎద్దులు ప్రథమ బహుమతి సాధించాయి. సిద్దవటంరోడ్డులో ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయక వార్షికోత్సవ కమిటీ బండలాగుడు పోటీలను నిర్వహించారు. ఇందులో చౌటపల్లె ఎద్దులు ప్రథమ బహుమతి, రాజుపాలెం వాసి కె. హుస్సేన్‌పీరా ద్వితీయ, కర్నూలు జిల్లా డోన్ మండలానికి చెందిన గురునాథ్ ఎద్దులు తృతీయ, నాలుగో బహుమతులు అందుకున్నాయి. బద్వేలులో ఎన్నడూలేని విధంగా వినాయక చవితికి బండలాగుడు నిర్వహించడంతో వేలాది మంది ప్రజలు తరలివచ్చారు. మొదటి బహుమతిని శివరామ క్రిష్ణానగర్ వాసి సంద్రా శ్రీనివాసయాదవ్ అందజేయగా, రెండవ బహుమతిని ఎల్లారెడ్డి, 3వ బహుమతిని వెంకటరమణారెడ్డి, 4వ బహుమతిని గోపాల్‌రెడ్డి అందించారు.

మోటారు బైక్‌ల రాకెట్ ముఠా అరెస్టు

21 వాహనాలు స్వాధీనం ● నిందితులు విద్యావంతులే

కడప, క్రైం: వాళ్లంతా ఉన్నత విద్యావంతులే.. జల్సాలకు అలవాటుపడి ఈజీ మనీపై గురిపెట్టారు. సులువుగా డబ్బు సంపాదించాలంటే దొంగతనాలు చేయాలనుకున్నారు. అంతే ఐదుగురు ముఠాగా ఏర్పడ్డారు. కనిపించిన మోటారు సైకిళ్లను మాయం చేశారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 21 బైకులకు స్పాట్ పెట్టారు. నిందితులంతా చదువుకుని ఉన్నత స్థానాలకు వెళ్లాల్సిన వారు కావడం గమనార్హం. మోటారు బైక్‌ల రాకెట్ ముఠా సభ్యులు ఐదుగురిని కడప సీసీఎస్ పోలీసులు మంగళవారం సాయంత్రం కడప-రాజంపేట రోడ్డులోని పాతబైపాస్ సర్కిల్ వద్ద అరెస్టు చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఎస్పీ అట్టాడ బాబూజీ, అదనపు ఎస్పీ శ్రీనివాసరెడ్డి, సీసీఎస్ డీఎస్పీ నాగేశ్వరరెడ్డితో కలిసి విలేకరులకు నిందితుల వివరాలు వెల్లడించారు. ప్రొద్దుటూరు పట్టణం వెంకటేశ్వర పేటకు చెందిన గంధం విష్ణు కడప నగరంలో బీపీటీ సెకండియర్ చదువుతున్నాడు. స్నేహితులైన కడప నబీకోట వాసి పోసా మధుసూదన్ అలియాస్ మధు, రవీంద్రనగర్‌కు చెందిన చల్లా సుదర్శన్ (మెడికల్‌రెప్), చెంగాల శ్రీనివాస్ అలియాస్ శ్రీ కడప భవానీ నగర్‌కు చెందిన జల్లా శివకుమార్ అలియాస్ శివ (ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి). జల్సాలకు అలవాటుపడి ద్విచక్రవాహనాలను దొంగతనం చేసి వాటిని విక్రయించి వచ్చిన డబ్బుతో జల్సా చేసేవారు. కడప, ప్రొద్దుటూరు, రాయచోటి, మైదుకూరు, పులివెందుల ప్రాంతాల్లో పార్కింగ్ చేసిన బైకులను ఈ ముఠాసభ్యులు చోరీలు చేశారు. సీసీ కెమెరాల ద్వారా నిందితులను గుర్తించి వారిపై నిఘా వుంచామన్నారు. దొంగిలించిన బైకులను ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లి విక్రయించేందుకు వెళుతున్నట్లు సీసీఎస్ పోలీసులకు సమాచారం వచ్చింది. సిబ్బంది ముఠా సభ్యులపై నిఘా వుంచి రాజంపేట పాతబైపాస్ రోడ్డు వద్ద నిందితులను అరెస్టు చేసి వారి నుంచి రూ.10లక్షల20 వేలు విలువైన 21 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.



నిందితుల వివరాలు తెలియజేస్తున్న ఎస్పీ బాబూజీ

తల్లిదండ్రులు బాధ్యత వహించాలి : ఎస్పీ

ఇటీవల దొంగతనాల కేసుల్లో ఎక్కువ విద్యార్థులు, యువతే వున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల పట్ల వారి తల్లిదండ్రులు ప్రత్యేక నిఘా వుంచాలని ఎస్పీ బాబూజీ అట్టాడ పేర్కొన్నారు. పిల్లలు తిరిగే వాహనాలు వారి ప్రవర్తనపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తుండాలని సూచించారు. లగ్జరీకి అలవాటుపడి దొంగతనాలకు పాల్పడుతున్నారని పిల్లల పట్ల చాలా మంది బాధ్యత వహించకపోవడంతో వారు తప్పుడు మార్గంలో పయనిస్తున్నారన్నారు. బాగా చదువుకుని ఉన్నతస్థాయికి పోవాల్సిన విద్యార్థులు జల్సాల కారణంగా తప్పుడు మార్గాలవైపు వెళుతూ వారి జీవితంతో పాటు వారి కుటుంబ సభ్యులను రోడ్డుకు ఈడ్చుతున్నారన్నారు. ద్విచక్రవాహనదారులు ప్రతి రెండేళ్లకోసారి కొత్త బీగాలు మార్చుకోవాలని సూచించారు. వీల్‌లాక్‌ను కూడా ఏర్పాటు చేసుకుంటే బండి సురక్షితమన్నారు. వాహనాలను నిర్లక్ష్యంగా పార్కింగ్ చేయకూడదన్నారు. వ్యాపారులు దుకాణాల ఎదుట సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే చోరీలను అరికట్టవచ్చన్నారు.

సిబ్బందిని అభినందించిన ఎస్పీ

మోటారు బైకుల ముఠా సభ్యులు ఐదుగురిని అరెస్టు చేయడంలో కీలకపాత్ర పోషించిన సీసీఎస్ డీఎస్పీ నాగేశ్వరరెడ్డి, ఎస్ఐలు నాగరాజు, జీవన్‌రెడ్డి, ఆర్.మోహన్, కుళాయప్ప, సిబ్బంది నాగమల్లయ్య, విశ్వనాథరెడ్డి, సతీష్ కుమార్, రమణ, పీఆర్‌వీ రాజు, బాష, బి.బాలరాజు, శ్యాంప్రసాద్, ప్రభు, సుధాకర్‌రెడ్డిని ఎస్పీ అభినందించారు. వారికి నగదు రివార్డులను అందజేశారు.

ప్రొద్దుటూరు గృహ నిర్మాణానికి కమిటీ ఏర్పాటు

ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్: ప్రొద్దుటూరు సహకార గృహ నిర్మాణ సంఘం పరిపాలన కోసం అయిదు మందితో పర్సన్ ఇన్‌ఛార్జి కమిటీని నియమించినట్లు డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్ వెంకటసుబ్బయ్య చెప్పారు. పాత పాలకవర్గం పదవీ కాలం ముగియడంతో కొత్త కమిటీని నియమించినట్లు చెప్పారు. ఈ కమిటీలో కామిశెట్టి వెంకటసుబ్రమణ్యం (బాబు) అధ్యక్షునిగా, పవన్‌కుమార్, మాధవరావు, ప్రసాద్‌రెడ్డి, రమణారెడ్డి కమిటీ సభ్యులుగా నియమితులైనట్లు ఆయన వివరించారు.

చెరువులా మారిన సీతంపల్లె


చెరువులా మారిన ప్రధాన రహదారి


బురదమయంగా మారిన ఓ ప్రాంతం

ప్రొద్దుటూరు కల్చరల్: మండలంలోని పంచాయతీ కేంద్రమైన సీతంపల్లెలో పారిశుధ్యం అధ్వానంగా ఉంది. ఇటీవల వర్షం కురవడంతో ఆ నీరు బయటకు వెళ్లే అవకాశం లేకపోవడంతో గ్రామంలోని నివాసాల మధ్య నిల్వ చేరింది. దీంతో గ్రామంలోని ప్రధాన రహదారి చెరువును తలపిస్తుంది. వర్షపునీరు వెళ్లకపోవడంతో ఎక్కువ కాలం నిల్వ ఉండడం వలన దుర్గంధంగా మారి దోమలవ్యాప్తికి కూడా అవకాశం ఏర్పడింది. మురుగునీరు నిల్వ ఉన్న ప్రధాన వీధుల్లో నివశించే కుటుంబాలు దుర్వాసనను భరించలేకపోతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్‌అండ్‌బీకి చెందిన కాలువ ద్వారా వర్షపునీరు పోకుండా అడ్డంగా గోడలు నిర్మించడంతో ఈ దుస్థితి ఏర్పడిందని ఆ గ్రామ సర్పంచ్ రామచంద్రుడు చెబుతున్నారు. ప్రధాన దారి చెరువులా ఉండడంతో ఆటోలు వెళ్లడంలేదు. ఇళ్లలోకి వెళ్లాలన్నా ఆ నీటిగుండానే మహిళలు, వృద్ధులు, పిల్లలు వెళ్తున్నారన్నారు. వాహనాలు ఆ నీటిలో వెళ్లినప్పుడు వచ్చే దుర్వాసన భరించలేకున్నామని స్థానికులు వాపోతున్నారు. ప్రధాన రహదారితోపాటు మరికొన్ని వీధుల్లో అపరిశుభ్రత తాండవిస్తుది.

నివాసాలు లేని చోట రోడ్ల నిర్మాణం

నివాసాలు లేని చోట పొలంలోకి వెళ్లే దారిలో ఎస్‌డీపీ, గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.10 లక్షలతో సిమెంటు రోడ్డును నిర్మిస్తున్నారు. 200 మీటర్లలో ఆవాసాలు లేని చోట సిమెంటు రోడ్ల నిర్మాణం చేపట్టడం, ఆ గ్రామంలో విమర్శలకు దారితీస్తోందన్నారు. 15 రోజుల నుంచి స్థానికంగా ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మురికినీటిని తొలగించేందుకు అధికారులు ఎవరు కూడా స్పందించడంలేదని గ్రామస్థులు వాపోతున్నారు. తమ బాధాకరమైన దుస్థితి పట్టించుకునేవారే లేకపోవడంపై గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో వర్గపోరు ఉండడంతో అధికారులు సైతం చూసీచూడనట్లు ఉన్నట్లు తెలుస్తోంది.

రూ.7.83కోట్లతో అమృతనగర్‌లో భూగర్భ డ్రైనేజీ

ప్రొద్దుటూరు కల్చరల్: ప్రొద్దుటూరు నియోజకవర్గంలో భూగర్భ డ్రైనేజి కాలువ నిర్మాణ పనులకు ఆమోదం లభించినట్లు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ సబ్ డివిజన్ అధికారులు తెలిపారు. ప్రొద్దుటూరు మండలంలో కొత్తపల్లె పంచాయతీ అమృతనగర్‌లో మొదటి, రెండవ విడత సాముదాయిక గృహ నిర్మాణాలలో భూగర్భడ్రైనేజీ పనులు చేయనున్నారు. ఈపనులకు 31.2కి.మీ పొడవున రూ.7కోట్ల83లక్షల రూపాయలతో ఈపనులను చేపట్టనున్నారు. ఈనిధులకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 70 శాతం నిధులు, 10శాతం గ్రామ పంచాయతీ నిధులు, 20శాతం పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ నిధులను మంజూరు చేయనున్నారు. జిల్లాలో 9నియోజకవర్గాల్లో ఒక్కో ప్రాంతంలో భూగర్భడ్రైనేజీ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.

'ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయిస్తామని చెప్పలేదు'


మాట్లాడుతున్న వరద, పుల్లయ్య

ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్: వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చిన ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎప్పుడూ చెప్పలేదని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం తమ పార్టీ ఎంపీలతో రాజీనామాలు చేయిస్తామని వైసీపీ అధ్యక్షుడు జగన్ ప్రకటించి ఆతర్వాత మాట తప్పాడని టీడీపీకి చెందిన ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చలపుల్లయ్య విమర్శించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైసీపీ అధ్యక్షుడు జగన్‌కంటూ ప్రత్యేక అజెండా లేదన్నారు. వైయస్ఆర్ మరణించి ఎనిమిది సంవత్సరాలు అవుతున్నా ఇప్పటికి జగన్ ఆయన పేరు చెప్పుకోవడం తప్ప తన గురించి ప్రజలకు చెప్పలేకపోతున్నాడన్నారు. రూ.లక్ష కోట్ల అక్రమార్జన చేశాడన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో గట్టిగా బుద్ధిచెప్పారన్నారు. ఓటమిని హుందాగా ఒప్పుకోలేక టీడీపీపై విమర్శలు చేయడం తగదన్నారు. పార్టీని నడపడం జగన్‌కు చేతకాదన్నారు. ప్రత్యేక హోదా కోసం రాజీనామాలు చేయిస్తామని చెప్పి ఎందుకు వెనక్కు తగ్గారని ప్రశ్నించారు. ఒకసారి రాజీనామాలు చేస్తే వైసీపీలో మళ్లీ గెలువడం కష్టమన్నారు. ధైర్యముంటే ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మళ్లీ పోటీ చేసి గెలువాలన్నారు. పట్టణ టీడీపీ అధ్యక్షులు గంటశాల వెంకటేశ్వర్లు, శివాలయం ఛైర్మన్ పల్లా శంకర్, కౌన్సిలర్ సునంద, మాజీ మున్సిపల్ వైస్‌ఛైర్మన్ వెంకటకొండయ్య, పార్టీ నాయకులు ఓబుళరెడ్డి, భద్రిపల్లె స్వామి పాల్గొన్నారు.

పర్వదినాల పవిత్రతను కాపాడాలి

ప్రొద్దుటూరు అర్బన్: భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల్లో భాగమైన అన్ని పర్వదినాల పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి మనస్థునికి ఉందని అగస్తేశ్వర ఆలయ కమిటీ మాజీ ఛైర్మన్ , వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కె.శివచంద్రారెడ్డి అన్నారు. బుధవారం అమృత్‌నగర్‌లో వినాయక ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నేత రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వ కృషి

ప్రొద్దుటూరు అర్బన్: మహిళల ఆర్థిక స్వావలంభనకు చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న కృషి ఎనలేనిదని మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక శ్రీరాంనగర్‌లోని ఓ కల్యాణ మండపంలో బుధవారం శాంతి మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఛైర్మన్ మాట్లాడుతూ చంద్రబాబు ప్రారంభించిన పొదుపు ఉద్యమంతో మహిళలు స్వయంశక్తిగా ఎదిగారన్నారు. ప్రతి కుటుంబానికి రూ.10 వేలు ఆదాయం తీసుకొచ్చేలా స్వయం ఉపాధులు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. చంద్రన్న బీమా పథకంలో సాధారణ మరణానికి రూ.2 లక్షలు, ప్రమాదం మరణిస్తే రూ.5 లక్షలు బీమా అందజేస్తుందన్నారు. ప్రతి పొదుపు మహిళ స్వయం ఉపాధి పొందేలా చర్యలు తీసుకుంటాన్నారు. వైస్‌ఛైర్మన్ జబివుల్లా మాట్లాడుతూ ఏ ప్రభుత్వం తీసుకోని సాహసోపేతమైన నిర్ణయం డ్వాక్రా సంఘాలకు రుణమాఫీని చంద్రబాబు ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ సందర్భంగా శాంతి మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సుగుణ సమాఖ్యలో 33 సంఘాల్లో 16 సంఘాలకు రూ.76 లక్షలు బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి నుంచి 24 గ్రూపులకు రూ.40 లక్షలు రుణాలు అందజేసినట్లు తెలిపారు. 24 మంది పిల్లలకు స్కాలర్‌షిప్‌లు అందించామన్నారు. సమాఖ్య రూ.2.36 లక్షలు ఆదాయంలో ఉన్నట్లు ప్రకటించారు. మెప్మా సీవో జ్యోతి, ఆర్పీలు కు మారి, రాజేశ్వరి, శాంతి సమాఖ్య కార్యదర్శి పద్మావతి, కోశాధికారి సుజాతలు పాల్గొన్నారు.

దోమలపై దండయాత్రను పూర్తి చేస్తాం

పట్టణంలో దోమలపై దండయాత్రను చేపట్టామని, వాటిని పూర్తిస్థాయిలో నిర్మూలించి ప్రజల ఆరోగ్యాలను కాపాడుతామని మున్సిపల్ ఛైర్మన్ రఘురామిరెడ్డి, కమిషనర్ శేషన్నలు పేర్కొన్నారు. స్థానిక గాంధీరోడ్డులోని ప్రొద్దుటూరు ఛానల్‌లో వ్యర్థపుతైలం మున్సిపల్ ప్రజారోగ్యశాఖ సిబ్బంది పిచికారి చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ప్రజల సహకారం లేకుండా పట్టణ పారిశుద్ధ్యం మెరుగుపడదన్నారు. ప్రతి ఒక్కరు చెత్తను రోడ్లపై, కాలువల్లో వేయడం వలన మురుగు ప్రవాహానికి అడ్డంకిగా ఏర్పడి దోమలు వృద్ధి చెదుతున్నాన్నారు. ప్రజలు ఇంటింటి కసువు సేకరణకు సహకరించి పరిశుభ్ర పట్టణానికి తోడ్పడాలన్నారు. కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు గంటశాల వెంకటేశ్వర్లు, శానిటరీ సూపర్‌వైజర్ రాంప్రసాద్, ఇన్‌స్పెక్టర్ శంకర్‌లు పాల్గొన్నారు

'విలేకరులపై దాడి పిరికిపంద చర్య'



కొండాపురం : ప్రజాస్వామ్యంలో విలేకరులపై దాడి తగదని కొండాపురం మండల విలేకరులు పేర్కొన్నారు. ఇటీవల చెన్నూరులో విలేకరులపై దాడి చేయడంతో మండలంలోని విలేకరులు తహసీల్దార్ ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందించారు.విలేకరులపై దాడి చేయడం పిరికిపంద చర్య అని వారు పేర్కొన్నారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు తహసీల్దార్‌ను కోరారు. మండలంలోని విలేకరులు గోపాల్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, బాబుల్‌రెడ్డి, శివారెడ్డి, బాలనాగిరెడ్డి, అశోక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రొద్దుటూరుకు కలెక్టర్ రాక

ప్రొద్దుటూరు అర్బన్: జిల్లాకలెక్టర్ బాబూరావునాయుడు గురువారం ప్రొద్దుటూరుకు రానున్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అభివృద్ధి పనులు, పురోగతిపై నిర్వహించే సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరవుతున్నారు. పట్టణంలో ప్రధానంగా తాగునీటి సమస్య పరిష్కారం కోసం అమృత్‌పథకం కింద రూ.137 కోట్లతో చేపట్టనున్న తాగునీటి పథకంపై చర్చించనున్నారు. కుందూ-పెన్నా అనుసంధాన కాలువ భూసేకరణ పనులు ఏ స్థాయిలో ఉన్నాయి అనే అంశాలపై కూడా కలెక్టర్ చర్చించనున్నారు. పట్టణాభివృద్ధి కోసం మాస్టర్‌ప్లాన్ ప్రకారం చేపట్టాల్సిన రోడ్ల విస్తరణపై అధికారులతో చర్చించే అవకాశం ఉంది. అలాగే ప్రధాన కాలువల ఆధునికీకరణ, అప్రోచ్‌రోడ్ల నిర్మాణం, ఆక్రమణల తొలగింపు తదితర అంశాలపై కలెక్టర్ ప్రస్తావించనున్నారు. దీంతోపాటు పురసేవల్లో ప్రజలకు ఉన్న ఇబ్బందులు, ఆన్‌లైన్ సేవలపై కూడా మాట్లాడనున్నారు. అధికారులు సంసిద్ధంగా ఉండాలని కమిషనర్, ఛైర్మన్ ఆదేశించారు.

విద్యార్థులకు ఉచితంగా పుస్తకాల పంపిణీ


పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

రాజుపాళెం: మండలంలోని ఏరువపాళెం గ్రామంలో బుధవారం యూపీ స్కూలులో అటెండర్ నాగభూషణం వితరణగా ఇచ్చిన నోట్‌పుస్తకాలను, పెన్సిళ్లను ఎంఈవో వెంకటసుబ్బయ్య చేతుల మీదుగా అందించారు. చిరుద్యోగి అయినా పాఠశాల విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంచడం మంచి ఆలోచన అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలిమెంటరీ స్కూలు ఉపాధ్యాయులు, అటెండర్ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

ప్రొద్దుటూరు

- సుధ : వివేకం
- వెంకటేశ్వర : జయ జానకి నాయకి
- బీవీఎస్: పటేల్ ఎస్ఐఆర్
- ఆరవేటి: నేనే రాజు నేనే మంత్రి
- అర్చన : లక్ష్మీకటాక్షం
- చాంద్ : అంధగాడు
- సినీ హబ్: స్క్రీన్-1: నేనే రాజు నేనే మంత్రి
- స్క్రీన్ -2 : జయ జానకి నాయకి
- స్క్రీన్ -3 : ఫిదా

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

● మీకు సమస్యలుంటే ఈ కింది నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు.

- ● ప్రొద్దుటూరు - 9985411190
- ● పుట్టపర్తి సర్కిల్, - 9000885325
- ● క్రైం - 9490633105
- ● కల్చరల్ - 9966349431
- ● టౌన్ - 9866885470
- ●ప్రొద్దుటూరు అర్బన్ -8341751401
- ● రాజుపాళెం - 9642093626

ఎనిమిది మంది జూదరుల అరెస్టు

కొండాపురం : చామలూరు వద్ద పోలీసులు ఎనిమిది మంది జూదరులను అరెస్టు చేసినట్లు కొండాపురం సీఐ చిన్నపెద్దయ్య, తాళ్ల ప్రొద్దుటూరు ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు. జూదమాడుతున్న వారి నుంచి రూ.15800 స్వాధీన పరుచుకున్నట్లు వారు తెలిపారు. వీరిని కోర్టుకు హాజరుపర్చనున్నట్లు తెలిపారు.

వ్యక్తి పై దాడి నలుగురి పై కేసు నమోదు

కడప, క్రైం : కడప నగరం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఓ వ్యక్తి పై నలుగురు వ్యక్తులు దాడి చేసి గాయపరిచినట్లు 1 టౌన్ ఎస్ఐ హుస్సేన్ తెలిపారు. ఎస్ఐ వివరాల మేరకు ఆలంఖాన్‌పల్లెకు చెందిన రాయచోటి సుబ్బరాయుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటాడు. కడపకు చెందిన మహేష్‌కు సుబ్బరాయుడుకు మనస్పర్ధలు ఉన్నాయి. ఈ నెల 28న తహసీల్దార్ కార్యాలయం వద్ద ఒంటరిగా ఉన్న సుబ్బరాయుడు పై మహేష్, శ్రీను, రఘునాధరెడ్డి, మరో వ్యక్తి కలిసి దాడి చేసి గాయపరిచినట్లు తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

'రాష్ట్రం విడిపోయిన మూడునెలల్లో ఉక్కు పరిశ్రమ నిర్మిస్తామన్నారు'

కడప, రవీంద్రనగర్ : రాష్ట్ర విభజన చట్టం 13 షెడ్యూల్‌లో రాష్ట్రం విడిపోయిన మూడు నెలల వ్యవధిలో ఉక్కు పరిశ్రమ నిర్మిస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హామీ ఇచ్చాయని అయితే మూడేళ్లు గడుస్తున్నా ఉక్కు పరిశ్రమ ఊసే లేదని తయ్యుబ్ పాలిటెక్నిక్ కళాశాల షాహిదర్బార్, కరస్పాండెంట్ ఆజమ్ అభిప్రాయపడ్డారు. ఆర్‌సీపీ ఆధ్వర్యంలో ఉక్కు పోరాట కమిటీ చేస్తున్న దీక్షలను బుధవారం 55వ రోజు ఉక్కు దీక్షలో కూర్చున్న గీతాంజలి నర్సింగ్ కళాశాల విద్యార్థులకు పూలమాలలే వేసి మాట్లాడారు. ఇప్పటికే పల్లెల్లో రైతులు ఆత్మహత్యలు, పట్టణాల్లో ఉపాధి లేక వలసలు పోతున్నారు. విద్యార్థులలో ఉద్యోగావకాశాల ఆరాటం ఎక్కువవుతున్నదని ప్రశ్నించారు. ఈ దీక్షలో ఆర్‌ఎస్‌వైఎఫ్ నాయకులు మహేష్, గీతాంజలి నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు గ్రేడ్ -2 హెచ్‌ఎంలకు పదోన్నతుల కౌన్సెలింగ్

కడప, ఎర్రముక్కపల్లె : జిల్లా పరిషత్ మేనేజిమెంట్ గ్రేడ్ - 2 ప్రధానోపాధ్యాయులకు గురువారం పదోన్నతుల కౌన్సెలింగ్ జరుగుతుందని డీఈవో శైలజ తెలిపారు. సీనియార్‌టీ జాబితాలో గల ఉపాధ్యాయులు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను మధ్యాహ్నం 3 గంటలకు సర్వీస్ రిజిస్టర్, అర్హత ధృవ పత్రాలతో హాజరు కావాలని కోరారు,.

దర్గా బజార్‌లో చోరీ

కడప, క్రైం : కడప నగరం రెండవ గాంధీ బొమ్మ వద్ద గల దర్గా బజార్ లోని ఓ ఇంటిలో దొంగలు పడి బంగారు నగలు, వెండి వస్తువులను అపహరించినట్లు 1 టౌన్ ఎస్ఐ హుస్సేన్ తెలిపారు. ఎస్ఐ వివరాల మేరకు దర్గా వీధికి చెందిన సుబ్బరాయుడు, ఈ నెల 28న కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలకు వెళ్ళాడు. దొంగలు ఆయన ఇంటి తలుపులు పగులగొట్టి బీరువాలో ఉంచిన ఒక్కటిన్నర తులాల బంగారు వస్తువులు, 100 గ్రాముల వెండి వస్తువులను అపహరించినట్లు తెలిపారు.

మిలీనియం మార్చ్‌కు పీఆర్‌టీయూ సంపూర్ణ మద్దతు

కడప, ఎర్రముక్కపల్లె : మిలీనియం మార్చ్‌కు పీఆర్‌టీయూ మద్దతు ప్రకటిస్తున్నట్లు పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మిట్లా కృష్ణయ్య, ఏబీ రామకృష్ణమరాజు తెలిపారు. పీఆర్‌టీయూ జిల్లా కార్యాలయంలో బుధవారం ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఉద్యోగ ఉపాధ్యాయుల గుదిబండగా నిలిచిన సీపీఎస్ విదానం రద్దు చేసి పాత పింఛన్ విధానం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, నాయకులు రవిశంకర్, ఉమాశంకర్, వారాల శ్రీనివాసులు, రవీంధ్ర, అదిల్‌బాష, అఫ్జల్ బాష పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల తనిఖీ

రామాపురం: మండలంలోని గువ్వలచెరువు, రెడ్డివారిపల్లె, కొత్తపల్లె, కొత్తరోడ్డు నారాయణపురం అంగన్వాడీ కేంద్రాలను గ్రేడింగ్ ఆఫ్ అంగన్వాడీ తనిఖీలో భాగంగా బుధవారం రాయచోటి ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ నాగమణి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె తల్లీబిడ్డలకు, గర్భిణులకు పాలు, గుడ్లు, భోజనం సక్రమంగా అందిస్తున్నారా, వర్కర్ల పనితీరు, ప్రీస్కూల్ విద్యార్థుల హాజరు రికార్డులను పరిశీలించారు. గ్రేడింగ్‌ను జిల్లా అధికారులకు అందజేస్తామన్నారు.

భక్తిభావంతో వినాయక ఉత్సవం

రాయచోటిటౌన్/రూరల్: హిందువులు అత్యంత భక్తిభావంతో జరుపుకునే ఉత్సవం వినాయక చవితి అని టీడీపీ నాయకుడు సుగవాసి ప్రసాద్‌బాబు అన్నారు. ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభమైన వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజు పట్టణంలోని 13వ వార్డులో ఎస్‌ఎన్‌కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ మాజీ వార్డు మెంబర్ క్రిష్ణమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే మాసాపేట రెడ్డివారిపల్లెలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మన్నేరు రామాంజినేయులు, స్టూడియో ప్రసాద్, క్రిష్ణ, రవి, వెంకటస్వామి, ఈశ్వర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గణనాథుల పూజల్లో ఎమ్మెల్యే


మండల పరిధిలోని చెన్నముక్కపల్లె, గున్నికుంట్ల రోడ్డులోని బాలాజీనగర్, ఎన్జీవో కాలనీలో కొలువుదీరిన గణనాథుల పూజల్లో బుధవారం ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా విగ్రహాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి, ఎంపీటీసీలు రామచంద్రారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వైసీపీ నాయకులు వారాధిరెడ్డి, యర్రంరెడ్డి, వెంకటనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాత రాయచోటిలో...: పట్టణంలోని అలాగే పాతరాయచోటిలోని వినాయక విగ్రహం వద్ద టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గాజుల ఖాదర్‌బాషా, టీడీపీ మండల అధ్యక్షుడు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, మండల కార్యదర్శి సైకం రమేష్‌రెడ్డి, టీడీపీ జిల్లా కోశాధికారి సుబ్బయ్యానాయుడు, పట్టణ వాణిజ్య విభాగం అధ్యక్షుడు కొప్పల గంగిరెడ్డి, టీడీపీ నాయకులు ఖాదర్‌వలి, రెహమాన్, ఉత్సవ కమిటీ సభ్యులు సతీష్, సూరి తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణవీధిలో అన్నదానం

పట్టణంలోని బ్రాహ్మణవీధిలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద మంగళవారం రాత్రి రాజేష్, సాగర్, సునీల్, రాజా ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అలాగే పలు వినాయక విగ్రహాల వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

లక్కిరెడ్డిపల్లెలో...: మండల కేంద్రమైన లక్కిరెడ్డిపల్లెలోని ఆర్టీసీ బస్టాండులో శ్రీవరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సుధాకర్‌రెడ్డి, సుగుణమ్మ, శేషారెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మూడు రోడ్ల కూడలిలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద గురుస్వామి వెంకట్రమణ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమాలకు భక్తులు అధిక


ప్రత్యేక అలంకరణలో అడవికమ్మపల్లె గణనాథుడు

సంఖ్యలో పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు.

సంబేపల్లెలో...: వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా అడవికమ్మపల్లె వినాయక మండపం వద్ద బుధవారం గ్రామస్తులందరూ కలిసి ఒకే కుటుంబంగా వంటావార్పు నిర్వహించారు. అందరూ కలిసి సహఫంక్తి భోజనం చేశారు. ప్రతి ఇంట వంట వండడం మానేసి మండపం వద్ద భక్తిశ్రద్ధలతో స్వామివారి సేవలో గడిపారు. రాత్రి భజన సంకీర్తనలు చేశారు.


13వ వార్డులో వినాయకుడి విగ్రహం వద్ద అన్నదానం చేస్తున్న సుగవాసి ప్రసాద్‌బాబు.. చెన్నముక్కపల్లెలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి..
బోయవీధిలో పూజలు చేస్తున్న రమేష్‌రెడ్డి.. బ్రాహ్మణవీధిలో అన్నదానం చేస్తున్న దృశ్యం

బెల్టుషాపులను పూర్తిగా నిర్మూలించాం - ఎక్సైజ్ సీఐ

గాలివీడు: లక్కిరెడ్డిపల్లె ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో బెల్టుషాపులను పూర్తిగా నిర్మూలించామని లక్కిరెడ్డిపల్లె ఎక్సైజ్ సీఐ తేజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ బెల్టుషాపుల నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. సర్కిల్ పరిధిలో లక్కిరెడ్డిపల్లె, రామాపురం, గాలివీడు, చక్రాయపేట మండలాల్లో ప్రజల సహాయ సహకారాలతో బెల్టుషాపులను నియంత్రించామన్నారు. మద్యం షాపులో ఎంఆర్‌పీకే విక్రయిస్తున్నారని, అధిక ధరలకు అమ్మినవారిపై చర్యలు తీసుకొంటామన్నారు. అలాగే మద్యం షాపుల్లో మద్యాన్ని తాగరాదని, మద్యం తాగేందుకు ప్రత్యేక గదులకు అనుమతులు ఉన్నాయన్నారు. అనంతరం ఆయన మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి బెల్ట్‌షాపులపై ఆరా తీశారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

వీరభద్రాలయ హుండీ ఆదాయం రూ.21,93,628

రాయచోటిటౌన్: భద్రకాళీ సమేత వీరభద్రాలయంలో గణపతి, శివాలయం, అన్నదారం హుండీలను బుధవారం దేవాదాయశాఖ ఆఫీసు సూపరింటెండెంట్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో లెక్కించారు. హుండీ ఆదాయం రూ.21,93,628 వచ్చినట్లు వారు తెలిపారు. దీంతో పాటు 19 గ్రాముల బంగారం, ఒక 1.5 కిలోల వెండి వచ్చినట్లు తెలిపారు. ఈ లెక్కింపులో ఆలయ ఈవో మంజుల, ఎస్‌బీఐ బ్రాంచ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

రాయచోటిటౌన్: ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేద రోగులకు వరం లాంటిదని మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి కింద మండలంలోని దిగువ అబ్బవరం గ్రామం కమ్మపల్లెకు చెందిన గిరిజాల జలజి కుటుంబానికి మంజూరైన రూ.50 వేల చెక్కును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వినియోగించిన ఖర్చులతో కూడిన బిల్లులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే ఆర్థిక సహాయం అందుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, సైకం రమేష్‌రెడ్డి, టీడీపీ జిల్లా కోశాధికారి సుబ్బయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.


చెక్కును అందజేస్తున్న రమేష్‌రెడ్డి

పల్లె కష్టాలు, సమస్యలు పరిష్కరిద్దాం

● శెట్టిపల్లె దళితవాడ, కురవపల్లె పల్లెనిద్రలో అధికారులు

సంబేపల్లె: పల్లెనిద్ర కార్యక్రమంలో పల్లె కష్టాలను చూద్దాం.. అక్కడి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరిద్దామని మండల ప్రత్యేకాధికారి రంగయ్య తెలిపారు. బుధవారం రాత్రి సంబేపల్లె మండలం శెట్టిపల్లె ఎగువ, దిగువ దళితవాడల్లో మండల స్థాయి అధికారులతో కలిసి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ చంద్రమ్మ, ఎంపీడీవో రమేష్‌బాబు, మండల స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఊరిలో దళితవాడలో అధ్వాన్నంగా ఉన్న వీధులను పరిశీలించారు. వర్షాలకు ఉరుస్తున్న గృహాలను పరిశీలించారు. అర్హత ఉండి పింఛన్ రాని వారిని గుర్తించారు. ఉపాధి హామీ పనులపై ఆరా తీశారు. ప్రతి వీధికి సిమెంటు రోడ్డు వేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. కార్యక్రమంలో ఏపీవో హేమలత, ఉపాధి ఈసీ వెంకటపతి, ఏపీయం శ్రీనివాసులు, ఇరిగేషన్ జేఈ రాజన్న, దేవపట్ల ప్రాథమిక వైద్యాధికారి రఫీవుల్లాబేగ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నమండెంలో...: పల్లెల్లో మౌలిక వసతులు, సమస్యలను గుర్తించి వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకే ప్రభుత్వం పల్లెనిద్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని పశుసంవర్థక శాఖ జేడీ జయకుమార్, మండల ప్రత్యేకాధికారి గుణశేఖర్ పిళ్ళై, తహశీల్దార్ మల్లికార్జున, ఎంపీడీఓ రమణారెడ్డి పేర్కొన్నారు. చిన్నమండెం మండలంలోని పడమటికోన పంచాయతీలోని నడిగడ్డపల్లె మాలపల్లె, దేవగుడిపల్లె పంచాయతీలోని కురవపల్లెలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. నడిగడ్డపల్లె మాలపల్లెలో తాగునీటి సమస్య, వీధిదీపాలు, మురికి నీటి కాల్వల శుభ్రత పై అధికారులు పరిశీలించారు. మొటుకోన చెరువు కట్ట తెగిపోయిందని, ఈ కట్టను పునరుద్ధరిస్తే తాగు, సాగునీటికి సమస్య ఉండదని ప్రజలు విన్నవించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు మల్లికార్జున, రెడ్డెన్న, అన్ని శాఖ అధికారులు, ప్రజలు, ప్రజాప్రతినిధిలు, తదితరులు పాల్గొన్నారు.


నడిగడ్డపల్లె మాలపల్లె సదస్సులో మాట్లాడుతున్న మండలప్రత్యేకాధికారి గుణశేఖర్ పిళ్ళై

మతసామరస్యానికి ప్రతీక రాయచోటి

రాయచోటిటౌన్: మత సామరస్యానికి ప్రతీకగా రాయచోటి నియోజకవర్గం నిలుస్తోందని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, వైసీపీ మైనార్టీ నేతలు సల్లావుద్దీన్, అఫ్జల్‌అలీఖాన్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గ ప్రజల సంప్రదాయాలు, క్రమశిక్షణను చూసి చాలామంది సంతోషం వ్యక్తం చేస్తున్నారని, అదే క్రమశిక్షణ, ఐకమత్యాన్ని ఎల్లప్పటికీ కొనసాగిద్దామన్నారు. త్వరలో జరగబోయే బక్రీద్ పండుగ, ప్రస్తుతం జరుగుతున్న గణేష్ నిమజ్జనాలను హిందూ, ముస్లిం సోదరులు వారి వారి సంప్రదాయాల ప్రకారం భక్తిశ్రద్ధలతో, సామరస్యంగా చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ


మాట్లాడుతున్న ఎమ్మెల్యే, మైనార్టీ నేతలు

పండుగల రోజుల్లో ఏ చిన్న సంఘటన జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి రాయచోటి వాసిపైనా ఉందన్నారు. ఈ పండుగ రోజుల్లో తాము అన్ని విధాలుగా ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే 'పల్లెనిద్ర'

రాయచోటిరూరల్: గ్రామీణ ప్రాంతాల్లోని పల్లెల్లో పేరుకుపోయిన ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేపడుతోందని ఇన్‌చార్జి ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని శిబ్యాల గ్రామం సిద్దారెడ్డిగారిపల్లె దళితవాడలో అధికారులు పల్లెనిద్ర చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సమస్యలపై ఆరా తీశారు. ప్రధానంగా పింఛన్లు, పక్కా గృహాలు, డ్రైనేజీ తదితర సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఫిర్యాదులను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు తెలిపారు. అలాగే ప్రజలు సీజనల్ వ్యాధుల భారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు స్వచ్ఛమైన నీటిని సేవించాలని సూచించారు. కార్యక్రమంలో మండల మాజీ ఉపాధ్యక్షుడు అనుంపల్లె రాంప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ భర్త హరినాధ, గ్రామ కార్యదర్శి గీతాంజలి, వీఆర్‌వో లక్ష్మినారాయణ, వెలుగు సిబ్బంది, అంగన్వాడీ వర్కర్లు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

గాలివీడులో...: నూలివీడు కస్పాలో జిల్లా వైద్య సేవల సమైఖ్య అధికారి డాక్టర్ జయరాజన్ ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు, అర్హులకు అందుతున్నాయా లేదా అని ప్రత్యక్షంగా పరిశీలించడానికి ఇక్కడికి వచ్చామన్నారు. ఈ సందర్భంగా కస్పాలో డ్రైనేజీ, మంచినీరు తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటసుబ్బయ్య, ఇరిగేషన్ జేఈ వీరరాఘవులు, ఈవోపీఆర్‌డీ, సెక్రటరీ సురేష్‌బాబు, జూనియర్ అసిస్టెంట్ దివ్యార్జునర్‌రెడ్డి, ఫార్మసిస్టు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటిపరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడండి

కాశినాయన : గ్రామాల్లో వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని బద్వేలు మలేరియా సబ్‌యూనిట్ అఫీసర్ బ్రహ్మాజీ పేర్కొన్నారు. మండలంలోని రెడ్డికొట్టాల గ్రామంలో దోమల నివారణ కోసం నివాస గృహాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో డీడీటీ పిచికారి చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో దోమలు వృద్ధి చెందినట్లు అయితే మలేరియా జ్వరాలు వచ్చే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ దోమల నివారణ కోసం తమ వంతు ప్రయత్నం చేయాలన్నారు. కార్యక్రమంలో పలువురు వైద్య ఆరోగ్య సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాదాపీర్ పేర్కొన్నారు.

పండుటాకులకు ప్రభుత్వం అండ

● రాయితీలతో ఆసరా ● అవగాహన లేక పథకాలకు దూరం

గోపవరం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పండుటాకుల కోసం పలు పథకాలను అమలు చేస్తున్నాయి. మలిసంధ్య వేళలో అన్ని విధాలా ఈ పథకాలు అండగా నిలుస్తున్నాయి. అయితే ఈ పథకాల గురించి సరైన అవగాహన లేకపోవడంతో వృద్ధులు వాటికి దూరంగా ఉండాల్సి వస్తోంది. ఈపథకాలపై అధికారులు, ప్రజా ప్రతినిధులు పల్లెల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.



పథకాల కోసం ఎదురుచూస్తున్న పండుటాకులు

వయోశ్రీ : ఈ పథకం ద్వారా వృద్ధులందరికీ చేతికర్రల నుంచి అవసరమైన సహాయ జీవన పరికరాలను ఉచితంగా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుకోసం అర్హుల ఎంపికకు శిబిరాలు నిర్వహించి ఈ పథకాన్ని సక్రమంగా నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

ప్రయాణంలో రాయితీలు : ప్రయాణాల చార్జీల విషయంలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వృద్ధులకు 20శాతం రాయితీ అందిస్తుంది. ఏసీ బస్సుల్లో కూడా ఇది వర్తిస్తుంది. వయసు ధ్రువీకరణకు కేవలం ఆధార్‌కార్డు చూపిస్తే సరిపోతుంది.

బస్సుల్లో వృద్ధులకు ప్రత్యేకంగా సీట్లు కేటాయించారు. రైల్వేలో కూడా పురుషులకు 60, మహిళలకు 58 సంవత్సరాలు దాటితే ప్రయాణంలో రాయితీ కల్పిస్తున్నారు. 40నుంచి 50శాతం వరకు టికెట్ ధరలో రాయితీ వస్తుంది. ఇది అన్ని తరగతుల వారికి వర్తిస్తుంది. విమాన ప్రయాణానికి కూడా 60 ఏళ్ల పైబడిన వృద్ధులకు టికెట్ ధరలో 50శాతం రాయితీ ఎయిర్ ఇండియా కల్పిస్తుంది.

చట్టపరమైన భరోసా : వృద్ధులకు చట్టపరమైన భరోసాను న్యాయస్థానాలు కల్పిస్తున్నాయి. ఇప్పటికే కేసులు, వాదనల పరిష్కారాల విషయంలో వృద్ధులకు కేసులను త్వరితగతిన పూర్తిచేసేలా మార్పులు చేశారు. వృద్ధుల బాధ్యత వారి పిల్లలపై ఉంది. దీన్ని అతిక్రమిస్తే క్రిమినల్ చర్యలు ఉంటాయి. ఇలాంటి చట్టాలు, పథకాలు ఎన్ని ప్రవేశపెడుతున్నా, పట్టణాల్లో ఏమో కానీ, పల్లెల్లో మాత్రం వీటిని సద్వినియోగం చేసుకుంటున్నవారు చాలా తక్కువనే చెప్పాలి. ఇప్పటికైనా ప్రభుత్వాలు కల్పిస్తున్న పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం చాలా ఉంది.

బద్వేలులో మెప్మాబజార్



డ్వాక్రా మహిళలు స్వయం ఉపాధితో తయారుచేసిన వస్తువులు

బద్వేలు టౌన్ : బద్వేలు పట్టణ బాలుర ఉన్నత పాఠశాలలో మెప్మా ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలు తయారుచేసిన వస్తువులను ప్రదర్శనగా పెట్టారు. బుధవారం మున్సిపల్ చైర్మన్ పార్థసారధి, కమిషనర్ శివరామిరెడ్డిలు మెప్మా బజారును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు బ్యాంకు ద్వారా రుణాలు పొంది, ఇంటిదగ్గర స్వయం ఉపాధి పద్దతిలో తయారుచేసిన వస్తువులను విక్రయించేందుకు మొదటిసారిగా మెప్మాబజారును ఏర్పాటు చేశామన్నారు. డ్వాక్రా మహిళలు తయారుచేసిన వస్తువులను ప్రజలు కొనుగోలుచేస్తే వారికి కొంత ఆదాయం చేకూరుతుందన్నారు. రాబోవు రోజుల్లో ఇటువంటి కార్యక్రమాలను తరచూ నిర్వహిస్తామని, డ్వాక్రా మహిళలు రుణాలు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక ప్రగతిని సాధించాలని వారు కోరారు. కార్యక్రమంలో మెప్మా అధికారులు జిలాని, శోభారాణి, నాగన్న, కల్యాణ్‌బాబు, శ్రీదేవిలు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ చేస్తున్న విజయమ్మ

పోరుమామిళ్ల : ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పంపిణీ చేశారు. బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో పోరుమామిళ్లకు చెందిన చాందు బాయిగారి షెఫియాన్ అనే బాలుడికి సంబంధించి అతని తండ్రి మహబూబ్‌బాషకు రూ.64,240 చెక్కును, నర్సింగ్‌పల్లెకు చెందిన ఓపూరి పెద్దఓబయ్యకు రూ.30 వేలు చెక్కును ఆమె అందజేశారు. కార్యక్రమంలో యువ పారిశ్రామికవేత్త లాజరస్, టీడీపీ నాయకులు కొండా రామక్రిష్ణారెడ్డి, ఇమామ్‌హుస్సేన్, శెట్యం ప్రతాప్, సిద్దవరం సర్పంచ్ సునీల్, టీడీపీ నాయకులు జయరాంగౌడ్, వెంకటరెడ్డి, వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు. కాగా ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో విజయభాస్కర్‌రెడ్డిని, రామిరెడ్డి కుంటలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పరామర్శించారు.

ఉపాధి కూలీలకు డబ్బులను వెంటనే చెల్లించాలి

కలసపాడు : మండలంలో ఉపాధి పనులు చేసిన కూలీలకు నాలుగునెలల నుంచి డబ్బులు చెల్లించలేదని, వెంటనే చెల్లించాలని కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యుడు ప్రవీణ్‌కుమార్ తెలిపారు. బుధవారం కలసపాడులో ఉపాధి కూలీలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలు పనులుచేసినా డబ్బులు చెల్లించకపోవడంతో వలసపోతున్నారన్నారు. ఉపాధి అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. వ్యవసాయ కార్మికసంఘం మండల అధ్యక్షుడు రామలక్షుమయ్య పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి చేయూత హర్షణీయం



వృద్ధాశ్రమానికి చెక్కును అందజేస్తున్న డిప్యూటీ తహసీల్దార్

గోపవరం : దివ్యజ్యోతి వృద్ధాశ్రమానికి సంఘమిత్ర సంస్థ వ్యవస్థాపకులు సి.పెంచలయ్య ఆర్థిక సహాయాన్ని అందివ్వడం హర్షణీయమని డిప్యూటీ తహసీల్దార్ దస్తగిరి పేర్కొన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో దస్తగిరి చేతులమీదుగా దివ్యజ్యోతి వృద్ధాశ్రమం నిర్వాహకులు ప్రసాద్‌కు పెంచలయ్య రూ.10వేల చెక్కును అందజేశారు. ఈసందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ దస్తగిరి మాట్లాడుతూ అనాథవృద్ధులను చేరదీసి వారికి సేవలు చేస్తున్న ప్రసాద్ లాంటి వారికి చేయూతనందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంఘమిత్ర వ్యవస్థాపకుడు పెంచలయ్య మాట్లాడుతూ సమాజసేవలో తమ సంస్థ ఎప్పుడూ ముందుంటుందన్నారు. కార్యక్రమంలో రమణమణి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థ పదార్థాల ద్వారా సంపద సేకరణ



వ్యవర్థపదార్థాలపై అవగాహన కల్పిస్తున్న సుబ్బారెడ్డి

పోరుమామిళ్ల : వ్యర్థపదార్థాలతో సంపదను తయారు చేయవచ్చని పోరుమామిళ్ల సర్పంచ్ హబీబున్నీసా, ఈఓపీఆర్డీ ముజఫర్ రహీం, పంచాయతీ కార్యదర్శి దూదేకుల లక్ష్మీనరసింహులు, సుబ్బారెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం పశువైద్యశాల సమీపంలో ఉన్న డ్వాక్రా సంఘం కార్యాలయంలో మహిళలకు తడిచెత్త, పొడిచెత్తల నుంచి సంపదను తయారు చేయవచ్చనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేడ నుంచి వర్మీ కంపోస్టును తయారు చేయవచ్చని, తడి చెత్త నుంచి ఆకుపచ్చని బుట్టలు, పొడి చెత్త నుంచి ఎర్రబుట్టలు తయారు చేయవచ్చని అవగాహన కల్పించారు. డ్వాక్రా మహిళలు, యానిమేటర్లు పాల్గొన్నారు.

ఉత్తమ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు



బదిలీపై వెళుతున్న వారిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

గోపవరం : ఉత్తమ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులని, అలాంటి ఉపాధ్యాయులు ఎక్కడా ఉపాధ్యాయులుగా పనిచేసినా ఆ పాఠశాల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి కృషిచేయాలని రాచాయిపేట జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యానారాయణశర్మ పేర్కొన్నారు.

బుధవారం రాచాయిపేట జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన 12మంది ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులంతా పాఠశాలను ఎంతో అభివృద్ధి చేసి తమకు సంపూర్ణ సహాయసహకారాలు అందించారన్నారు. ఒకేసారి ఇంత మంది ఉపాధ్యాయులు బదిలీపై వెళుతుంటే పాఠశాల పరిస్థితి ఏమిటా అని ఆలోచించానని, అయితే ఇక్కడకు వచ్చిన ఉపాధ్యాయులు కూడా మంచి ఉపాధ్యాయు లు రావడం సంతోషకరవిషయమన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న హైస్కూలులో 300లకు పైగా విద్యార్థు లు ఉన్నారంటే అది ఉపాధ్యాయుల నైపుణ్యమేనని ఆయన కొనియాడారు. అనంతరం బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. బదిలీపై వెళుతున్న వారు మాట్లాడుతూ ఇలాంటి పాఠశాలను వదిలి వెళ్లాలంటే ఎంతో మానసికక్షోభకు గురయ్యామని, అయితే బదిలీలు తప్పదు కాబట్టి ఇతర పాఠశాలలకు వెళ్లడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జిలానిబాష, గజేంద్రనాథ్‌రెడ్డి, డిపి నరసింహులు, గొంటుముక్కల గోవింద్, ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

నైతిక విలువలు పెంపొందించాలి

పోరుమామిళ్ల : ఉపాధ్యాయులు విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలని ఎంపీపీ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి, జడ్పీటీసీ దేశాయి శారదమ్మ అన్నారు. బుధవారం మండల వనరుల కేంద్రంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎంఈఓ రఘురామిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్నభోజన పథకం, సెలవుల నిర్వాహణ, సమగ్ర మూల్యాంకనం స్వచ్ఛ పాఠశాలపై అవగాహన కల్పించారు. ఎంపీడీఓ రామక్రిష్ణయ్య పాల్గొన్నారు.

సినిమాగైడ్

బద్వేలు	
శేఖర్	ఆనందోబ్రహ్మ
నౌషాద్	వీఐపీ-2
లక్ష్మీనరసింహ	వివేకం
పోరుమామిళ్ళ	
వెంకటేశ్వర	జయ జానకి నాయక
దేశాయి	నేనే రాజు, నేనేమంత్రి

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు




ముగ్గులను పరిశీలిస్తున్న ఎస్ఐ, విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎస్ఐ రాజరాజేశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో జుబేదా

కడప, మారుతినగర్ : వినాయకచవితి వేడుకల్లో భాగంగా బాలాజీనగర్‌లోని రెండవ వీధిలో విక్టరి అసోసియేట్స్ మేనేజింగ్ డైరెక్టర్ వాసుదేవకుమార్ ఆధ్వర్యంలో మహిళలకు బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. 6 సంవత్సరాలుగా వినాయకచవితి వేడుకలు వైభవోపేతంగా నిర్వాహకులు జరుపుతున్నారు. ఇందులో భాగంగా ప్రస్తుత చవితి వేడుకల్లో ముగ్గుల పోటీ విజేతలకు తాలూకా ఎస్ఐ రాజరాజేశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో జుబేదా ముఖ్య అతిథులుగా హాజరై బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చవితి వేడుకల్లో ముగ్గుల పోటీల్లో ఉత్సహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు.

ఇందులో ప్రథమ బహుమతిని విజయలక్ష్మికి (కుక్కర్), ద్వితీయ బహుమతి లక్ష్మిదేవికి (హాట్‌బాక్స్), తృతీయ బహుమతి తేజ (క్యాష్ బహుమతి) అందుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గన్నెపాటి మల్లేసు, శివారెడ్డి, బాబయ్య, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వేలంలో ఏడోసారి వినాయక లడ్డూను సాధించుకున్న వెంకటరమణ



ప్రసాదం లడ్డూతో వెంకటరమణ దంపతులు

కడప, సెవెన్‌రోడ్స్ : వినాయకచవితి ఉత్సవంలో స్వామి ప్రసాదంగా లడ్డూను ఉంచుతారు. నిమజ్జనం రోజు ఆ లడ్డూను వేలం వేస్తారు. భక్తులు పోటీలో పాల్గొని ప్రసాదం లడ్డూను సాధించుకుంటారు. ఇది ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా కడప నగరం నాగరాజుపేట సమీపంలోని అయ్యస్వామి పిళ్ళై వీధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో 14 సంవత్సరాలుగా వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేస్తూ వస్తున్నారు. అప్పటి నుంచి ప్రసాదం లడ్డూను వేలం వేస్తూ వస్తున్నారు. వరుసగా ఏడవసారి పంచాయతీరాజ్‌శాఖలో పని చేస్తున్న వల్లెపు వెంకటరమణ, వల్లెపు విజయలక్ష్మి అనే దంపతులు ప్రసాదం లడ్డూను వేలం ద్వారా దక్కించుకున్నారు. ఏడుసార్లు దక్కించుకోవడంతో స్థానికులు ఆ దంపతులను అభినందిస్తున్నారు. వేలంలో ఈ లడ్డూ ధర రూ. 67 వేలు పలకడం గమనార్హం.

సోలార్ పంపు సెట్ల ఏర్పాటుకు నాబార్డు రుణం

కడప, కోటిరెడ్డిసర్కిల్ : జిల్లాలో 344 బోరు బావుల తవ్వకం, సోలార్ పంపు సెట్లను అమర్చేందుకు గాను నాబార్డు నుంచి రూ.221.25 లక్షలు రుణ సాయంగా అందించన్నుట్లు నాబార్డు ఏజీఎం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో బోరు బావుల నుంచి నీటి పంప్ చేయడానికి సోలార్ పంపు సెట్లను అమర్చుతున్న విషయం తెలిసిందే అన్నారు. కాగా ప్రాజెక్టు విలువ రూ.30169 లక్షలు కాగా నాబార్డు ద్వారా పై మొత్తాన్ని అందించన్నుట్లు చెప్పారు.

కాసులకు కక్కుర్తి పడే నైజం టీడీపీకి లేదు

● రమేష్‌రెడ్డి చొరవతోనే రైతులందరికీ పరిహారం

గాలివీడు: మండలంలో తూముకుంట గ్రామంలో ఏర్పాటు చేస్తున్న సోలార్ పవర్‌ప్లాంట్ ద్వారా అందనున్న పరిహారంలో తమ పార్టీ నాయకులెవ్వరూ కక్కుర్తి పడలేదని టీడీపీ నేతలు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ కమీషన్లు, కాసులకు పాల్పడేది, అవినీతి, అక్రమాలకు పాల్పడేది ఎవరన్నది జగమెరిగిన సత్యమేనన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతోనే సోలార్ భూనిర్వాసితులందరికీ పరిహారం అందనుందన్నారు. వారానికి రెండు, మూడు పర్యాయాలు తూముకుంట భూనిర్వాసితులతో మాట్లాడడం, వారానికి ఓమారు కలెక్టర్‌ను సంప్రదిస్తూ రైతులకు సత్వరం పరిహారం అందించేందుకు చర్యలు తీసుకొంటున్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే పుణ్యమా అని 7వ విడత భూ పంపిణీలో జరిగిన అసైన్‌మెంట్ కమిటీ సమావేశంలో తూముకుంట జాబితాను పక్కనపెట్టి తూముకుంటలో వందలాది మంది రైతుల పొట్టకొట్టడం జరిగిందన్నారు. నియోజకవర్గ నాయకుల నుంచి గ్రామస్థాయి టీడీపీ నాయకుల వరకు నీతి నిజాయితీగా వ్యవహరిస్తారన్నారు. రైతుల పక్షాన రైతుల కోసం సోలార్ పనులు ఆపితే టీడీపీ వారిపై నిందారోపణలు చేయడం భావ్యం కాదన్నారు. తూముకుంటలో కానీ మరే ప్రాంతంలో కానీ టీడీపీ వారు అక్రమాలకు పాల్పడినట్లు నిరూపించాలన్నారు. సోలార్ భూ నిర్వాసితుల పరిహారంపై తప్పుడు ప్రచారాలు, ప్రకటనలు మాని రైతులందరికీ పరిహారం అందించేందుకు సహాయ సహకారాలు అందించాలన్నారు.



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

విత్తన పోరాటం...

● ఉలవ, అలసంద విత్తనాలకు పోటెత్తిన రైతులు



విత్తన గింజలకు ఎగబడుతున్న రైతులు

చిన్నమండెం: ఖరీఫ్ వేరుశనగ సాగు ఎలాగూ సాగలేదు. కానీ ఇటీవల కురిసిన వర్షం ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటలైనా సాగు చేద్దామని రైతులు అనుకుంటున్నారు. ఈ తరుణంలో ప్రభుత్వం ఉచితంగా ఉలవ, అలసంద సాగుకు విత్తనాలు అందిస్తామని ప్రకటించింది. దీంతో అవసరమున్న రైతులతో పాటు అవసరం లేని రైతులు విత్తనాలకోసం ఎగబడ్డారు. వ్యవసాయ కార్యాలయాన్ని చుట్టుముట్టారు. ఉదయం 8 గంటల నుంచే వ్యవసాయశాఖ కార్యాలయానికి చేరుకున్నారు. వ్యవసాయాధికారులను చుట్టుముట్టి ఊపరి ఆడకుండా చేశారు. చేసేది లేక పోలీసుల సాయం తీసుకొని రైతులను అదుపులోకి తెచ్చి విత్తనాలను పంపిణీ చేసిన సంఘటన చిన్నమండెంలో బుధవారం చోటుచేసుకుంది. వచ్చిన విత్తనాలు అయిపోవడంతో క్యూలో ఉన్న రైతులకు జిరాక్స్ పత్రాలపైనే తేదీలు వేసి పంపారు. కార్యక్రమంలో ఏఓ నాగమణి, ఏఈఓ ఆచారి, ఎంపీఈఓలు తదితరులు పాల్గొన్నారు.

సంబేపల్లెలో...: ప్రభుత్వం రబీ కింద ప్రత్యామ్నాయ పంట సాగుకు వందశాతం సబ్సిడీతో విత్తన గింజలను అందిస్తున్నట్లు మండల వ్యవసాయశాఖ అధికారి రమేష్ బాబురావ్ తెలిపారు. బుధవారం ప్రత్యామ్నాయ విత్తన గింజల కింద ఉలవలు, అలసందలను పంపిణీ చేశారు. మండలానికి 10 మెట్రిక్ టన్నుల విత్తన గింజలు మంజూరైనట్లు తెలిపారు. ఉదయం నుంచే రైతులు విత్తనగింజల కోసం ఎగబడ్డారు. ఖరీఫ్‌లో వేరుశనగ, కంది విత్తనకాయలు తీసుకోని రైతులకు మాత్రమే వీటిని అందిస్తామన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆధార్‌కార్డు, సెల్‌ఫోన్ తీసుకొని వస్తే విత్తనాలు అందిస్తామని తెలిపారు.

లక్కిరెడ్డిపల్లెలో...: ప్రత్యామ్నాయ పంటల సాగుకు అలసందలు, ఉలవలు, పెసలు, మినుములు వందశాతం సబ్సిడీతో బుధవారం పంపిణీ చేశారు. రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని బయోమెట్రిక్ విధానం ద్వారా విత్తనాలు పొందారు. ఏవో రమణారెడ్డి, ఏఈవో అనూష, కెరోలిన్, హేమలత, ఎంపీఈవోలు పాల్గొని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విత్తనాలు పంపిణీ చేశారు.

రామాపురంలో...: ప్రస్తుతం కురిసిన వర్షాలకు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేస్తే మంచి దిగుబడులు పొందవచ్చునని మండల వ్యవసాయాధికారి శ్రీకర్ అన్నారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో బుధవారం వందశాతం సబ్సిడీతో ఉలవలు, అలసందలు రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నాలుగు రోజులుగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయని, ఈ సీజన్‌లో ప్రత్యామ్నాయ పంటల కింద ప్రభుత్వం వందశాతం సబ్సిడీతో రైతులకు అలసందలు, ఉలవలు అందజేస్తున్నామని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 40 క్వింటాళ్ల అలసందలు, 50 క్వింటాళ్ల ఉలవలు 200 మందికి మొదటిరోజు పంపిణీ చేశామన్నారు. గతంలో కందులు, వేరుశనగ తీసుకొన్న రైతులు మినహా మిగిలిన రైతులకు ఉలవలు, అలసందలు ఇస్తామన్నారు. ఆసక్తిగల రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్సులతో రావాలన్నారు.

ఎగబడిన రైతులు

ప్రభుత్వం వందశాతం సబ్సిడీతో ప్రత్యామ్నాయ పంటల సాగు కోసం ఉలవలు, అలసందలు అందజేస్తుండడంతో రైతులు అధిక సంఖ్యలో తమ పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్‌కార్డులతో ఎగబడ్డారు. రైతుల రద్దీ ఎక్కువ కావడంతో వ్యవసాయ కార్యాలయంలో కాకుండా పాత వెలుగు కార్యాలయంలో పంపిణీ కార్యక్రమం చేపట్టారు.




రామాపురంలో రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న ఏవో శ్రీకర్

పరిటాల రవి ఆశయాలను కొనసాగించాలి - ప్రసాద్‌బాబు

రాయచోటిటౌన్: దివంగత నేత పరిటాల రవీంద్ర జయంతి వేడుకలను పట్టణంలోని గాలివీడు మార్గంలో ఉన్న టీడీపీ కార్యాలయంలో బుధవారం టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేద ప్రజల పెన్నిధి, అనంతపురం జిల్లా టీడీపీ నాయకుడు పరిటాల రవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకుడు సుగవాసి ప్రసాద్‌బాబు మాట్లాడుతూ ఎంతో మంది పేద ప్రజలకు అండగా నిలిచి అగ్రవర్ణాల దౌర్జన్యాల నుంచి కాపాడిన మహోన్నత వ్యక్తి పరిటాల రవీంద్ర అన్నారు. నందమూరి తారకరామారావు హయాం నుండి తెలుగుదేశం పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న పరిటాల రవి మృతి పార్టీకి తీరని లోటుగానే మిగిలిపోయిందన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నాగేంద్రరావు, సహదేవ, ఆనందరెడ్డి, జిల్లా టీడీపీ మైనార్టీ కార్యదర్శి వతన్‌నిస్సార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఇర్షాద్‌అలీఖాన్, మాజీ సర్పంచ్ దర్బార్‌బాషా, టీడీపీ నాయకుడు మన్నేరు రామాంజినేయులు, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు కటారు శివప్రసాద్, నవీన్‌చౌదరి, కార్తీక్, సాయి, సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

పరిటాల రవి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



పల్లె నిద్రపై అధికారుల సమీక్ష



అధికారులతో చర్చిస్తున్న జేడీ

చిన్నమండెం: మండలంలో అధికారులు పల్లెనిద్ర చేపట్టారు. పల్లెనిద్రలో పాటించాల్సిన అంశాలు చర్చించాల్సిన కార్యక్రమాలపై స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ జయకుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. మండల స్థాయి అధికారులు, సిబ్బందితో చర్చించారు. పల్లెనిద్రలో ఏం చేయాలి, శాఖలవారిగా ఏం చెప్పాలి అనే అంశాలపై మాట్లాడారు, ప్రభుత్వ పథకాలపై శాఖల వారిగా ఎలా వివరించాలో తెలిపారు. కార్యక్రమంలో మండలప్రత్యేకాధికారి గుణశేఖర్ పిళ్ళై, ఎంపీడీఓ రమణారెడ్డి, తహశీల్దార్ మల్లికార్జున, ఎంఈఓ శివనాయక్, ఏఓ నాగమణి, హెచ్‌ఓ వనితబాయ్, పశువైద్యాధికారులు శివారెడ్డి, చైతన్యకుమార్‌రెడ్డి, ఈఓపీఆర్‌డీ పద్మావతి, వైద్యాధికారి మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

రాయచోటి	
ప్రసాద్	: అర్జున్‌రెడ్డి
గౌతమ్	: నేనేరాజు నేనేమంత్రి
సాయి	: వివేకం
సోనీరాజ్	: జయజానకినాయక
గాలివీడు	
పావని	: బాహుబలి-2

ప్రతి ఇంటికి జియోట్యాగ్

మున్నెళ్లి పంచాయతీ సెక్రటరీ అమర్‌నాథ్



బి.కోడూరు : మండల పరిధిలోని గ్రామాల్లో ప్రతి ఇంటికి జియోట్యాగ్ చేసి, ఆ ఇంటికి సంబంధించిన వివరాలను సేకరిస్తున్నామని, దీంతో భవిష్యత్తులో పంచాతీలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని మున్నెళ్లి పంచాయతీ సెక్రటరీ అమర్‌నాథ్ పేర్కొన్నారు. ఆయన ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు.

ప్రశ్న: మీ పరిధిలో ఎన్ని గ్రామ పంచాయతీలు ఉన్నాయి?

జ : మున్నెళ్లి, ఐత్రంపేట, మేకవారిపల్లె, పాయలకుంట్ల పంచాయతీలు ఉన్నాయి.

ప్రశ్న: తాగునీటి సమస్య ఏమైనా ఉందా ?

జ : గ్రామాల్లో ఎప్పటికప్పుడు చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు లేకుండా తాగునీరు అందిస్తున్నాం.

ప్రశ్న: ప్రతి నెలా ఎంత మందికి పెన్షన్లు ఇస్తున్నారు ?

జ : మున్నెళ్లి పంచాయతీలో 451, మేకవారిపల్లె పంచాయతీలో 244, ఐత్రంపేటలో 357, పాయలకుంట్ల 222 పెన్షన్లు ఇస్తున్నాం.

ప్రశ్న: నెలలో ఎప్పుడు పెన్షన్లు పంపిణీ చేస్తారు ?

జ : ప్రతి నెలా 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేస్తాం.

ప్రశ్న : వేలిముద్రలు పడని వారికి పెన్షన్లు ఎలా అందిస్తారు?

జ : వేలిముద్రలు పడని వారికి ఐరీష్ ద్వారా పంపిణీ చేస్తాం. అవి కూడా పనిచేయనప్పుడు పంచాయతీ కార్యదర్శి వేలిముద్రలతో నిజమైన లబ్ధిదారులకు పెన్షన్లు అందిస్తాం.

ప్రశ్న: ఇంటి పన్నుల బకాయిలు ఎంత మేరకు వసూలు అయింది ?

జ : మున్నెళ్లి పంచాయతీలో 90శాతం, ఐత్రంపేట పంచాయతీలో 80శాతం, పాయలకుంట్ల పంచాయతీలో 100శాతం, మేకవారిపల్లె పంచాయితీలో 80శాతం పన్నులు వసూలు చేశాం.

ప్రశ్న: డ్రైనేజీ వ్యవస్థ ఎలా ఉంది?

జ : పంచాయితీల్లోని గ్రామాల్లో ఎప్పటికప్పుడు మురికిని కూలీలతో తొలగిస్తూ గ్రామాలు పరిశుభ్రంగా ఉండేందుకు కృషి చేస్తున్నాం.

ప్రశ్న: సీసీరోడ్లు ఏయే గ్రామాల్లో వేశారు ?

జ : మున్నెళ్లి, ఐత్రంపేట, మేకవారిపల్లె, పాయలకుంట్ల గ్రామాల్లో దాదాపు 80శాతం పూర్తి అయ్యాయి. అరకొర ఉన్న సీసీరోడ్లను కూడా పూర్తి చేస్తాం.

ప్రశ్న : అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సహకరిస్తున్నారా?

జ : ప్రజలు సహకరిస్తున్నారు.

ప్రశ్న: ఫ్రిష్‌సర్వే ఉద్దేశ్యం ఏమిటి ?

జ : పంచాయతీల వారీగా మౌలిక వసతులు ఎలా ఉన్నాయి అనే దానిపై సర్వేచేస్తున్నాం. దీని వలన పంచాయితీ నిధులు పరిపుష్టిగా తయారై, భవిష్యత్తులో ఆర్థికంగా ముందుకు వెళుతాం.

సీమ వెనుకబాటు తనం పోవాలంటే... ఉక్కుపరిశ్రమ నెలకొల్పాలి



మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

బద్వేలు : రాయలసీమ వెనుకబాటుతనం పోవాలంటే విభజన చట్టంలో పేర్కొన్న విధంగా కడప జిల్లాకు ఉక్కుపరిశ్రమ నెలకొల్పాల్సిందేనని రాయలసీమ అభివృద్ధి వేదిక బద్వేలు డివిజన్ కన్వినర్ ఎం.విజయ కుమార్ డిమాండ్ చేశారు. జిల్లాలో ఉక్కుపరిశ్రమను ఏర్పాటు చేయాలంటూ ఆర్డీఎఫ్, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా చేపట్టిన 24 గంటల నిరాహార దీక్షకు మద్దతుగా బుధవారం పట్టణంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాలుగురోడ్ల కూడలిలో మానవహారం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయలసీమ పట్ల చూపుతున్న వివక్షవల్లే జిల్లాలో ఉక్కుపరిశ్రమ ఏర్పాటుకు నోచుకోవడం లేదన్నారు. పాలకులు విభజన చట్టాన్ని అమలు చేసి ఉక్కుపరిశ్రమను నెలకొల్పక పోవడం వెనకున్న ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. విభజన చట్టం అమలుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే తమ వైఖరిని వెల్లడి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పాలకుల విధానాలవల్లే రాయలసీమ ఎడారిగా మారిందన్నారు. పరిశ్రమ లేకపోవడం వల్లే ఇక్కడి పట్టభద్రులు, నిరుద్యోగులు వలసలు వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కుపరిశ్రమను ఏర్పాటు చేస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం మాట మరిచిందన్నారు. జిల్లాలో తగినంత ముడి ఖనిజం లేదని, కుంటిసాకులు చెబుతూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని, విశాఖలో ముడిఖనిజం ధర్మల్‌ప్లాంట్‌లో తగినంత బొగ్గు నిల్వలు లేకున్నా వాటిని ఏర్పాటు చేయలేదా అని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో ఆర్డీఎఫ్ డివిజన్ కోకన్వీనర్ ఎస్. ఓబుళరెడ్డి, కె.రమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, సీఐటీయూ నాయకులు రమణ, భైరవప్రసాద్, అనిల్, గోపి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

అట్లూరు తహసీల్దార్‌పై సస్పెన్షన్ వేటు

అట్లూరు : మండలంలో భూములు ఆన్‌లైన్‌లో అవినీతి, ఆరోపణలు ఎదుర్కొంటున్న తహసీల్దార్ ఈశ్వరయ్యపై కలెక్టర్ బాబూరావునాయుడు మంగళవారం సస్పెన్షన్‌వేటు వేశారు. మండలంలోని పీవోటి భూములు, ప్రభుత్వ భూములను అసైన్‌మెంట్ కమిటీ ఆమోదం లేకుండా ఆన్‌లైన్ చేశారని, వందల ఎకరాలు ఎస్సీ భూములను అవినీతికి పాల్పడి స్థానికేతరులకు ఆన్‌లైన్ చేసినట్లు కలెక్టర్ విచారణలో తేలింది. దీంతో సస్పెన్షన్‌కు గురయ్యారు.

బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయుడికి సన్మానం

కలసపాడు : మండలంలోని చెన్నుపల్లెలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నారాయణరెడ్డి బదిలీపై వెళ్లారు. గత 8సంవత్సరాలుగా చెన్నుపల్లెలో విద్యార్థులకు విద్యాబుద్ధులు చెబుతూ ప్రజల మన్ననలు పొందారు. ఈ సందర్భంగా ఆయనకు ఉపాధ్యాయులతోపాటు గ్రామస్థులు, విద్యార్థులు వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణారెడ్డి, బాలజోజి, రామక్రిష్ణారెడ్డి, శేఖర్, మురళి, నాగిరెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

సకాలంలో రుణాలు చెల్లించి... వడ్డీలేని రుణాలు పొందండి

బి.కోడూరు : మండల పరిధిలోని రైతులు పంటరుణాలను సంవత్సరంలోపు బ్యాంకుకు చెల్లించి వడ్డీలేని రుణాలు పొందాలని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రగతి స్పెషల్ ఒన్‌టైం స్పెషల్‌మెంట్ పథకం 31-03-2018 వరకు అమలు అవుతుందని, మొండి బకాయిలు పడ్డ రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. అలాగే ప్రగతి కిసాన్ స్వర్ణపథకం కింద వ్యవసాయ రైతు లు బంగారు నగలపై రూ.5లక్షల వరకు 9శాతం వడ్డీ (75పైసలు)తో రుణాలు పొం దవచ్చని, దళారులకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా రైతులు నేరుగా బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ వీరారెడ్డి, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే విజయమ్మ వెంటే... మేమంతా

బి.కోడూరు : ఎప్పటి నుంచో టీడీపీ కార్యవర్గాన్ని కాపాడుకుంటూ, ప్రతి నాయకుని సమస్యలను తీరుస్తున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆధ్వర్యంలో మేమంతా కొనసాగుతామని మండల టీడీపీ నాయకులు రామచంద్రారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, రమణారెడ్డి పేర్కొన్నారు. ఇటీవల పార్టీలో చేరిన ఎమ్మెల్యే జయరాములు వైసీపీ నాయకులకు మండల అధ్యక్ష పదవులు, నీరు-చెట్టు పనులు, జలసిరి భూములు ఇస్తున్నారని, వీటిని నిరూపించేందుకు మేము సిద్ధమని.. ఎమ్మెల్యే సిద్ధమా అని వారు సవాల్ విసిరారు. ప్రతి పనిని ఎప్పటి నుంచో పార్టీలో ఉన్న నాయకులకు, కార్యకర్తలకు కాదని వైసీపీ నాయకులకు ఇవ్వడం ఎంత వరకు సమంజసమన్నారు.

తల్లీ బిడ్డల సంరక్షణే ప్రభుత్వధ్యేయం

కాశినాయన : తల్లి, బిడ్డల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వధ్యేయమని మండల వైద్యాధికారి డాక్టర్ వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన నర్సాపురంలో మీజిల్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు బాలింతలకు, చిన్నపిల్లలకు టీకాలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉందని, సంపూర్ణ ఆరోగ్యం కోసం తగుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జెబిరాణి, ఆశాకార్యకర్తలు రహిమున్నీసా, తులశమ్మ, ఆరోగ్యశ్రీకార్యకర్త బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ జీతాలు తక్షణం చెల్లించాలి



ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

బద్వేలు : మున్సిపాలిటీలో పనిచేస్తున్న అన్ని విభాగాల కార్మికులకు బకాయిలు పడ్డ జీతాలను తక్షణమే చెల్లించాలంటూ ఏఐటీయూసి ఆధ్వర్యంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్మికులు బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసి నాయకులు ఎస్.మహబూబ్‌బాష మాట్లాడుతూ నాలుగు నెలలుగా కార్మికుల వేతనాలు ఇవ్వకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారన్నారు. కార్మికసంఘం జిల్లా నాయకులు మల్లికార్జున మాట్లాడుతూ కార్మికులతో పనులు చేయించుకునే శ్రద్ధ జీతాలు ఇవ్వడంలో చూపడం లేదన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్‌లు నెల నెలా జమచేయలేదని, జీతాలు అడిగినప్పుడు ఏదో ఒక సాకులు చెబుతున్నారని అన్నారు. తక్షణమే జీతాలు మంజూరు చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు నరసింహులు, నాగేష్, నాగసుబ్బారెడ్డి, వెంకటరెడ్డి, రమణ, సతీష్‌కుమార్, సురేష్‌బాబుసింగ్, రాజేష్, నాగరాజు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధిపై పోరాటాలకు సిద్దంగా ఉండాలి

బద్వేలు టౌన్ : పట్టణఅభివృద్ధిపై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని సీపీఐ ఏరియా, పట్టణ కార్యదర్శులు వీరశేఖర్, చంద్రశేఖర్‌లు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని స్థానిక జేవీభవన్‌లో సీపీఐ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అధికార పార్టీ నాయకులు, నేతలు అంతర్గత కుమ్ములాటలు మాని అభివృద్ధిపై దృష్టిపెట్టాలన్నారు. మూడు సంవత్సరాలు గడుస్తున్నా అధికారపార్టీ అభివృద్ధి మాత్రం శూన్యమన్నారు. మున్సిపల్ అధికారులు వార్డుల్లోని సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు జకరయ్య, చంద్రమోహన్‌రాజు, శ్రీనివాసులు, బాబు, రాజేంద్రప్రసాద్, సంజీవ్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగు మండల పరిషత్ సభాభవనంలో గురువారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఉంటుందని ఈవోపీఆర్డీ రషీద్ తెలిపారు. ఈ సమావేశానికి మండలస్థాయి అధికారులు తప్పక హాజరుకావాలని కోరారు. మంచినీటి సరఫరా, వైద్యం, ఆరోగ్యం, గృహ నిర్మాణానికి సంబంధించి రెవెన్యూ, విద్యుత్తు వ్యవసాయం, పశుపోషణ, స్త్రీ, శిశుసంక్షేమం, చేనేత, ఉపాధి హామీ పథకం తదితర పనులకు చెందిన నివేదికలతో రావాలన్నారు.

ముగిసిన వినాయకచవితి సంబరం


చెక్క భజన, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో నిమజ్జనానికి తరలుతున్న గణపయ్య

ముద్దనూరు: మండలంలో వినాయక చవితి పండుగను సందర్భంగా చివరి రోజు వినాయకుని నిమజ్జన సంబరాలు అంగరంగవైభవంగా జరిగాయి. బుధవారం గురుఆంజనేయ రైస్‌మిల్ యజమాని గుర్రప్ప, ఎంపీటీసీ ఉమాదేవి ఆధ్వర్యంలో కొత్తకొట్టాలులో ఏర్పాటు చేసిన భారీ వినాయకుణ్ని అంగరంగ వైభవంగా పురవీధుల్లో ఊరేగింపు చేశారు. చెక్క భజన, భక్తులకు డ్రస్ కోడ్‌తో భారీ జన సంద్రం మధ్య ఊరేగింపు నిర్వహించారు. మహిళలు కూడా ఊరేగింపులో పాల్గొని రంగులు జల్లుకుంటూ వినాయకుణ్ని బ్యాండ్ వాయిద్యాల నడుమ నిమజ్జనానికి తరలించారు. వినాయకునికి 7రోజులు ప్రత్యేక పూజలు, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. మండలంలో 73 వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశారని, బుధవారంతో వినాయకుల నిమజ్జనాకి చివరి రోజని ఎస్ఐ నరసింహారెడ్డి తెలిపారు. నిమజ్జన కార్యక్రమాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగలేదని, ప్రశాంతంగా ముగిసాయని ఎస్ఐ ప్రజలకు అభినందనలు తెలిపారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు


పరీక్ష హాలులో పర్యవేక్షిస్తున్న సీఐ ప్రవీణ్‌కుమార్

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగు పట్టణంలో ఎస్వీ డిగ్రీ కళాశాలలో బుధవారం ఉదయం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు విద్యార్థులకు సంఘ వ్యతిరేక శక్తుల అణచివేతలో పౌరపాత్ర అనే అంశంపై విద్యార్థులకు పోటీ పరీక్ష నిర్వహించినట్లు సీఐ తెలిపారు. ఈ పరీక్షకు డిగ్రీ విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ జమ్మలమడుగు పట్టణంలో ఎలాంటి సంఘ వ్యతిరేక కార్యక్రమాలు జరుగకుండా నివారించేందుకే ఇలాంటి పరీక్ష నిర్వహించినట్లు దీంతో విద్యార్థుల్లో కూడా అవగాహన కలిగి ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నాగేశ్వరరెడ్డి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

చౌటిపల్లె దేవాలయాల కోసం రేపు సమావేశం

కొండాపురం : పాత చౌటిపల్లెలో ఉన్న దేవాలయాలన్నీ పునరావాసంలో ఏర్పాటుచేసేందుకు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచు రామసుబ్బారెడ్డి తెలిపారు. పాత చౌటిపల్లె రామాలయం వద్ద ఎస్ఐ శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటుచేస్తున్నామన్నారు. మండలంలో ప్రసిద్ధిగాంచిన లింగమయ్యస్వామి ఆలయం, నారాయణస్వామి ఆలయం, శివాలయం తదితర ఆలయాలన్నీ చౌటిపల్లెలోనే ఉన్నాయన్నారు. వీటిని ప్రత్యేకంగా ఒక చోట ఏర్పాటుచేసేందుకు గ్రామస్థులంతా రావాలని కోరారు.

పాఠశాల అభివృద్ధికి కృషి

మైలవరం: పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సంఖ్య పెంచేందుకు గోవిందరాజులు ఎంతో కృషి చేశారని, ఇన్‌ఛార్జి ఎంఈవో చిన్నయ్య పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని దొమ్మరనంద్యాలలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తూ బదిలీ అయిన ఉపాధ్యాయులు గోవిందరాజులుకు వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గోవిందరాజులుకు ఎంఈవోతోపాటు ప్రధానోపాధ్యాయులు నాగమునెయ్య, ఉపాధ్యాయులు భాగ్యరేఖ, మహాదేవి, లలితాదేవి, సుధాకర్ సన్మానించి వీడ్కోలు పలికారు.


గోవిందరాజులును సన్మానిస్తున్న ఎంఈవో

విస్తరణకు నోచుకోని రోడ్లు


నిలిచిపోయిన సిమెంటు ట్యాంకర్, తదితర వాహనాలు

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగులోని ప్రధాన రోడ్లు విస్తరణకు నోచుకోవడం లేదు. ఎన్ని సంవత్సరాలు అయినా రోజు రోజుకు రోడ్డు వ్యాపారుల చేతిలో ఆక్రమణకే గురవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు రోడ్ల విస్తరణకు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని స్థానికులు పేర్కొంటున్నారు. పోలీసు స్టేషన్ ఎదురుగా ఉన్న రోడ్డు నుంచి సంజామల మోటు, ప్రొద్దుటూరు రోడ్డు, ముద్దనూరు రోడ్డు, మార్కెట్ రోడ్డులతో ట్రాఫిక్ ఇబ్బందులతో ప్రజలు కష్టాలు పడుతున్నారు. పట్టణంలో దుకాణాదారులదే రాజ్యమన్నట్లుగా మారింది. రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు చేసుకుంటున్నా స్థల యజమానులు ప్రధానరోడ్డును ఆక్రమించి కాలువలు దాటి నిర్మాణాలు చేసినా, ట్రాఫిక్‌పై చర్యలు లేవని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ రోడ్లు బ్రాందీషాపుల కోసం గ్రామీణ రోడ్లుగా మార్చారంటే ఇంతకంటే దారుణం మరొకటి లేదని ప్రజలు వాపోతున్నారు. ఒకప్పుడు ప్రధాన రోడ్డు ఎంతవరకు ఉండేది, దాని ప్రకారమైన పరిశీలించి చర్యలు తీసుకోవాలనే ఆలోచన మున్సిపల్ శాఖకు లేదని, కేవలం పన్నుల వసూళ్ల కోసమే ఆ శాఖ ఉన్నట్లుగా ప్రజలు చెప్పుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు రోడ్డుబాట పట్టి దుకాణాలు, ప్రధాన రోడ్ల ఆక్రమణలపై చర్యలు తీసుకుని ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చూడాలని ప్రజలు విన్నవిస్తున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



ఎర్రగుంట్ల: ఎర్రగుంట్ల బాలుర ఉన్నతపాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి ఆదినారాయణరెడ్డి, ఎంపీ సీఎం రమేష్ దృష్టికి, ప్రభుత్వం దృష్టికితీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తామని బీజేపీ రాష్ట్ర నాయకుడు ఒంటేరు శ్రీనివాసరెడ్డి తెలిపారు. బాలుర ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యలపై ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనాలకు ఆయన స్పందించారు. గురువారం సా యంత్రం స్కూల్‌ను సందర్శించి హెచ్‌ఎం, ఇతర ఉపాధ్యాయులతో సమావేశం అయ్యారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అలాగే ఇంటర్ స్థల కేటాయింపు విషయంలో అధికారులతో సీఈవోతో మాట్లాడారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఎం వసుంధర, స్టాఫ్‌సెక్రటరి తుపాకుల చంద్ర ఓబుళరెడ్డి, టి.పవన్‌కుమార్‌రెడ్డి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అధికారుల వివక్ష తగదు


నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

కొండాపురం : పట్టణంలోని ఎస్టీ కాలనీలో పునరావాసం పరిహారంపై అధికారులు వివక్ష చూపుతున్నారని ఎరుకుల పోరాట సమితి మహిళా అధ్యక్షురాలు జ్యోతి ఆరోపించారు. స్థానిక ఎరుకుల కాలనీలో చాలా మందికి పునరావాస పరిహారం అర్హులైనప్పటికి ఇవ్వలేదన్నారు. ఈ విషయమై పలుమార్లు కలెక్టర్‌ను కలిశామన్నారు. కలెక్టర్ కింది అధికారులకు విచారణ చేయమని ఆదేశించారన్నారు. అయితే స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో విచారణ చేయకుండా కాలయాపన చేస్తూ తమను తిప్పుకుంటున్నారని, న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

మట్కా నిర్మూలనపై విద్యార్థులు చొరవ చూపాలి


బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

ఎర్రగుంట్ల: మట్కా నిర్మూలనపై విద్యార్థులు చొరవచూపాలని కలమల్ల ఎస్ఐ రవికుమార్ పిలుపునిచ్చారు. గురువారం ఆర్టీపీపీలోని డీఏవీ విద్యార్థులకు 'మట్కా నివారణ చర్యలు' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రథమ బహుమతిని సుప్రియ, ద్వితీయ బహుమతిని దివ్య, మాబుసునియా దక్కించుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. వారికి బహుమతులు అందజేశామన్నారు. హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పునరావాస డిమాండ్లు సాధించే వరకు పోరాటం


తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలేదీక్షల్లో ముంపువాసులు

కొండాపురం : పునరావాసం డిమాండ్లు పరిష్కరించే వరకు ఎంత కష్టమైనా పోరాడతామని కొండాపురం ముంపువాసులు స్పష్టం చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద పునరావాసం డిమాండ్ల కోసం కొండాపురానికి చెందిన ముంపువాసులు బుధవారం నుంచి రిలేనిరాహార దీక్షలను చేపట్టారు. కొండాపురం గ్రామానికి చెందిన భూమిని మరొకరికి కాకుండా కొండాపురం ముంపువాసులకే పునరావాసం కోసం కేటాయించాలని పునరావాస పరిహారాన్ని రూ. 13లక్షల వరకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాలన్నీ పునరావాసం ఏర్పాటుచేసే చోటే నిర్మించాలన్నారు. ఇంటికో ఉద్యోగం కల్పించాలని మండల కేంద్రం కాబట్టి కొండాపురాన్ని ప్రత్యేకంగా పరిగణించాలని వారు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో వివిధ వర్గాలకు చెందిన సుమారు 2వేల కుటుంబాలు నివాసముంటున్నారని, తమ స్థలాన్ని మరొక పంచాయతీకి కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. తమ గ్రామానికి చెందిన స్థలాన్ని ప్రస్తుతం మరొకరికి కేటాయిస్తున్నందున తాము ఎక్కడికి వెళ్లాలన్నారు. వెంటనే తమ స్థలాన్ని తమకు కేటాయించే వరకు దీక్షలు కొనసాగిస్తామని వారు తేల్చిచెప్పారు. అదేవిధంగా కొండాపురం మండల కేంద్రం కాబట్టి పరిహారాన్ని మిగిలిన గ్రామాల కంటే ఎక్కువగా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. తమ సమస్యలన్నీ పరిష్కరించే వరకు ఈ దీక్షలు కొనసాగిస్తామని తేల్చిచెప్పారు.

ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సమస్యలన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తహసీల్దార్ ప్రభాకర్ రెడ్డి దీక్షా శిబిరం వద్దకు వచ్చి నిర్వాసితులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకుడు కొండు వాసుదేవరెడ్డి, రామిరెడ్డి, చౌటిపల్లె భాస్కర్‌రెడ్డి, మాలమహానాడు ప్రధాన కార్యదర్శి మనోహర్‌బాబు, ఏఐటీయూసీ కార్యదర్శి సుబ్బయ్య, మున్ని, బాబు తదితరులు పాల్గొన్నారు.

రైలుకింద పడి యువకుడి ఆత్మహత్య

కడప, క్రైం : కడప నగరం రిమ్స్ సమీపంలోని రైల్వే ట్రాక్ వద్ద ఓ యువకుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు కడప రైల్వే హెడ్‌కానిస్టేబుల్ నాగరాజు తెలిపారు. ఆయన వివరాల మేరకు ప్రకాష్‌నగర్‌కు చెందిన వీరాంజనేయులు(23) డిగ్రీ వరకు చదివాడు. ప్రభుత్వ ఉద్యోగం కోసం నగరంలోని ఓ కోచింగ్ సెంటర్‌లో చదువుకుంటున్నాడు. కుటుంబ సమస్యలు, ఆర్థిక సమస్యలతో తీవ్రమనాస్థాపానికి చెంది బుధవారం రిమ్స్ సమీపంలో రైల్వే ట్రాక్ వద్ద రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి రామకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రిమ్స్‌కు తరలించినట్లు తెలిపారు.

ఆటోలో నగదు బ్యాగ్ మిస్సింగ్

కడప, క్రైం : కడప నగర ఆర్టీసీ బస్టాండ్ వద్ద నగదు ఉన్న బ్యాగ్ ఆటోలో మిస్సింగ్ అయినట్లు చిన్నచౌకు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల మేరకు మాసా పేటకు చెందిన గీతాంజలి 29వ తేదీ ఉదయం తిరుపతికి వెళ్ళేందుకు ఇంటి నుంచి ఆటోలో ఆర్టీసీ బస్టాండ్‌కు వచ్చింది. ఆటో డ్రైవర్‌కు డబ్బులు ఇచ్చి బస్టాండ్‌లోకి వెళ్ళింది. రూ. 9 వేలు ఉన్న క్యాష్ బ్యాగ్ చూసుకోవడంతో ఆ బ్యాగు ఆటోలోనే మిస్సింగ్ అయినట్లు తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పీపుల్స్ పార్లమెంట్ జాతీయ సదస్సు వాయిదా



పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతున్న శ్రీకాంత్‌రెడ్డి

కడప, మారుతినగర్ : సెప్టెంబర్ 1, 2 తేదీలలో కడప జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పీపల్స్ ఆగైనెస్ట్ కరప్షన్ ఉద్యమ సంస్థ ఆధ్వర్యంలో జరుపతలపెట్టిన పీపుల్స్ పార్లమెంట్ జాతీయ సదస్సుకు అవాంతరాలు ఎదురవుతున్న దృష్ట్యా వాయిదా వేస్తున్నట్లు పీపుల్స్ పార్లమెంట్ కన్వీనర్ ఎం.శ్రీకాంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆ మేరకు బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పీపుల్ ఆ గైనెస్ట్ కరప్షన్ నాయకులు ఇలియాస్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. సీనియర్ పార్లమెంటేరియన్‌లను, పాత్రికేయులను, సామాజిక వేత్తలను, యువతతోపాటుగా రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని రాజకీయ పార్టీ నాయకులను ఆహ్వానాలు పంపామన్నారు. కాగా ప్రజా సమస్యలపై ప్రజాప్రతినిధులతో కలిసి చర్చించుకోవడానికి ప్రజా ధనంతో నిర్మించిన భవనాలు కేటాయించకపోవడం సరైందికాదన్నారు. పేద సంఘాలు గొంతు నొక్కినంత మాత్రాన వారు చేయగలిగిందేమీ లేదని ఈ సదస్సు జరుగకుండా అడ్డుపడుతున్న వారి గురించి ప్రస్తావించారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పౌర సమాజ పాత్ర చాలా కీలకంగా ఉంటుందని అన్ని సమస్యలను ప్రభుత్వం ఒక్కటే పరిష్కరించలేదన్నారు. దీనిని ఖచ్చితం గా సామాజికవేత్తలు దూరదృష్ట్య గల వారే అవసరమ నే విషయాన్ని ప్రభుత్వ పెద్దలు గుర్తించాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న కార్యక్రమానికి అడుగడుగునా ఆటంకాలు సృష్టించడం బాధాకరమన్నారు. ఇదిలా ఉండగా ముఖ్య నేతలతో చర్చించిన అనంతరం తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఈ సమావేశంలో పీపుల్స్ పార్లమెంట్ సభ్యులు గిరీష్, ధరణి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టీఆర్ గృహ నిర్మాణ అర్హత పత్రాలు పంపిణీ

కమలాపురం రూరల్ : మండల పరిధిలోని యర్రగుడిపాడు గ్రామం నందు సర్పంచ్ లక్ష్మిదేవి ఆధ్వర్యంలో హౌసింగ్ ఏఈ అశ్వార్థారెడ్డి లబ్ధిదారులకు అర్హత పత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మిదేవి టీడీపీ మండల ఉపాధ్యక్షుడు పుల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు పక్కా గృహాలు మంజూరు చేసిందని అందులో యర్రగుడిపాడు గ్రామానికి 27 మంది లబ్ధిదారులకు మంజూరు అయ్యాయని వారందరు వాటిని త్వరగా ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ మెంబర్లు రామకృష్ణారెడ్డి, కృష్ణకుమార్‌రెడ్డిలు పాల్గొన్నారు.

నవరత్నాల సభను విజయవంతం చేయండి

పులివెందుల టౌన్: వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఏర్పాటు చేయనున్న సభను విజయవంతం చేయాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి బుధవారం తెలియజేశారు. ఈ సందర్భంగా నవరత్నాలపై అవగాహన సదస్సును గురువారం ఉదయం 9 గంటలకు వైఎస్సార్ ఆడిటోరియంలో జరుగుతుందన్నారు. వైసీపీ అధికారంలోకి రాగానే తొమ్మిది హామీలను ప్రజలకు విరవిచేందుకు పార్టీ శ్రేణులకు అవగాహన కల్పిస్తామన్నారు. సమావేశానికి జిల్లా సమన్వయకర్త వైఎస్ వివేకానందరెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ వైఎస్ ప్రమీల హాజరవుతారన్నారు. నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు, బూత్ కమిటీ కన్వీనర్లు, ప్రజలు హాజరుకావాలని కోరారు.

షాపింగ్ గదులను పంచాయితీకి కేటాయించాలి



వేంపల్లె పంచాయతీ సమావేశం నిర్వహిస్తున్న సర్పంచు విష్ణువర్ధన్‌రెడ్డి

వేంపల్లె: వేంపల్లె నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న జిల్లా పరిషత్, ఎస్సీ కాంప్లెక్స్‌ల షాపింగ్ గదులు పంచాయతీకి కేటాయించాలని ఆయా అధికారులకు ప్రతిపాదనలు పంపాలని తీర్మానించారు. ఈ మేరకు ఆయా అధికారులను కోరాలని సమావేశంలో నిర్ణయించారు. సర్పంచు విష్ణువర్ధన్‌రెడ్డి అధ్యక్షతన ఈఓ నాగభూషణంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పంచాయతీ సమావేశంలో పంచాయతీ ఆదాయ వనరులు పెంచుకునే క్రమంలో షాపింగ్ గదులు తీసుకుంటే బాగుంటుందని చర్చించారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న సత్రం పంచాయితీ స్థలానిదని వెంటనే స్వాధీనం చేసుకోవాలని సమావేశంలో తీర్మానించినట్లు ఈఓ పేర్కొన్నారు. కుళాయి డిపాజిట్‌ను తగ్గించాలని, ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని ఎంపీటీసీ సభ్యులు కొత్తూరు రెడ్డయ్య, జయలక్ష్మిదేవి కోరారు. పాపాఘ్ని నదిలో హిందువులు శ్మశానవాటికగా ఉపయోగించే ప్రాంతంలో బోరు ఏర్పాటు చేయించాలని ఎంపీటీసీ కటిక చంద్రశేఖర్ కోరారు. గురుగువీధిలో సొంత స్థలాలు ప్రభుత్వ స్థలాలుగా మారాయని మార్పించేందుకు చర్యలు చేపట్టాలని సభ్యులు కోరారు. దీనిపై పరిశీలించి చర్యలు తీసుకుంటామని సర్పంచు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉపసర్పంచు మునీర్, వార్డుసభ్యులు గాతాల శ్రీను, షౌకత్, గౌస్‌బాష, రామకృష్ణారెడ్డి, రత్నం, శేషయ్య, మోహన్‌పవార్, కొరివి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులకు గది కేటాయించాలి

వేంపల్లెలో విశ్రాంత ఉద్యోగులు సమావేశం ఏర్పాటు చేసుకునేందుకు పంచాయతీ ఆధ్వర్యంలో గదిని కేటాయించాలని సర్పంచు విష్ణువర్ధన్‌రెడ్డికి విశ్రాంత ఉద్యోగులు వినతి చేశారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచును విశ్రాంత ఉద్యోగులు వెంకటరామిరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, ప్రసాదరావు, ఆంజనేయులు కలిసి మాట్లాడారు.

కార్మికుడి కుటుంబానికి పరామర్శ

స్థానిక పంచాయతీ కార్యాలయంలో పని చేస్తూ ఇటీవల మృతిచెందిన నల్లాగు నాగరాజు కుటుంబ సభ్యులను సర్పంచు విష్ణువర్ధన్‌రెడ్డి పరామర్శించారు. మృతుడి భార్య శ్రీదేవి, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. పిల్లలకు పంచాయితీ కార్యాలయంలో ఉద్యోగం కల్పిస్తామని, వితంతు పింఛన్ మంజూరు చేయిస్తానన్నారు.

ఆర్టీసీ పార్శిల్ సేవలు మరింత విస్తృతం



ఆర్టీసీ పార్శిల్ సౌకర్యం గురించి ప్రయాణికులకు వివరిస్తున్న ఆర్ఎం

పులివెందుల టౌన్: అత్యాధునిక పరిజ్ఞానంతో వ్యాపారులకు మెరుగైన సేవలందించడం కోసం ఆర్టీసీ పార్శిల్ సర్వీసు జిల్లాలో మరింత విస్తృతం చేస్తామని రీజనల్ మేనేజర్ చెంగల్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన పులివెందుల ఆర్టీసీ డిపోను సందర్శించి, ఆర్టీసీ పార్శిల్ సర్వీసు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... 27వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ పార్శిల్ సేవలు ప్రారంభమయ్యాయన్నారు. వ్యాపారులకు మరింత సులభతరంగా సరుకు రవాణా చేస్తామన్నారు. ఏ ప్రాంతానికైనా సామగ్రి పంపుకోవచ్చన్నారు. ప్రతి మండల పరిధిలో పార్శిల్ కేంద్రం ప్రారంభిస్తామన్నారు. ఆర్టీసీకి రూ. 5వేలు చెల్లించి పార్శిల్ కేంద్రం ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. అన్ని ప్రాంతాలకు పార్శిల్ సర్వీసులు ఉంటాయన్నారు. 25కిలోల వరకు 50కిలోమీటర్లలోపు రూ. 30, 150కిలోమీటర్ల లోపు రూ. 55, 201 నుంచి 300కిలోమీటర్ల లోపు రూ. 65, 301కిలోమీటర్లపై ఆపైన రూ. 80తో అతి తక్కువ రేటుకు ఆర్టీసీ పార్శిల్ రవాణా జరుగుతుందన్నారు. వ్యాపారులు ఆర్టీసీ ద్వారా పార్శిల్ పంపితే వ్యాపారులకు పూర్తి భరోసా ఇస్తామన్నారు. విజయవాడ, హైదరాబాద్, బెంగుళూరు, తిరుపతి తదితర ప్రాంతాలకు పార్శిల్ సౌకర్యం చేసుకోవచ్చన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు పార్శిల్ సౌకర్యంపై వ్యాపారులకు, ప్రజలకు తెలియజేయాలన్నారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీకి ఆదాయం చేకూరేలా కృషిచేయాలని సూచించారు. అనంతరం పలు బస్సుల్లోని ప్రయాణికులతో పార్శిల్ సౌకర్యంపై కరపత్రాలను పంపిణీ చేశారు. డిపో మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులు సమస్యలపై దృష్టిసారించాలి



కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ వైఎస్ ప్రమీల

పులివెందుల టౌన్: అధికారులు మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ వైఎస్ ప్రమీల సూచించారు. ఇందుకు ఆయా వార్డుల కౌన్సిలర్లు కూడా అధికారులకు సహకరించాలన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ సభాభవనంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీలోని సమస్యల్లో ప్రధానంగా తాగు నీరు, దోమల సమస్యలపై ప్రజలు తమ దృష్టికి తెస్తున్నారన్నారు. ఆయా వార్డులోని కౌన్సిలర్లు ఈ సమస్యలపై దృష్టిసారించాలన్నారు. ప్రస్తుత సీజన్‌లో దోమలు అధికంగా వృద్ధిచెందుతున్నాయని, వాటిపై సత్వర చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. తాగునీటి సమస్య నెలకొన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని అందించాలన్నారు. ఏ ఒక్కరికో కాకుండా ప్రజలందరికీ ఆ ట్యాంకర్ నీరు అందేలా పర్యవేక్షించాలన్నారు. మున్సిపాలిటీల్లో పలుచోట్ల సీసీ రోడ్లు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని కూడా సత్వరం పూర్తిచేయాలని సూచించారు. వీధిలైట్లు లేని చోట్ల ఏర్పాటుచేయించాలని అధికారులకు తెలియజేశారు. పలువురు కౌన్సిలర్లు ఆయా వార్డులకు సంబంధించి సమస్యలపై సభ దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తామని ఆమె తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మధుసూదన్‌రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పక్కాగృహాలు మంజూరు

ఇడుపులపాయ గ్రామసభలో సతీష్‌రెడ్డి



ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరిస్తున్న సతీష్‌రెడ్డి

వేంపల్లె: అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్కాగృహాలు మంజూరు చేయిస్తానని శాసన మండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ సతీష్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఇడుపులపాయ, వీరన్నగట్టుపల్లెల్లో బుధవారం సాయంత్రం నిర్వహించిన గ్రామ సభలో ప్రజలు తమ సమస్యలను సతీష్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా పక్కాగృహాలు కావాలని విన్నవించారు. దరఖాస్తులను సతీష్‌రెడ్డి స్వయంగా తీసుకున్నారు. అర్హులందరికీ పక్కాగృహాలను ప్రాధాన్యతా క్రమంలో మంజూరు చేయిస్తామన్నారు. స్థానిక ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని గండి దేవస్థాన సభ్యుడు వెంకటస్వామి, కమాల్‌సాహెబ్‌కు సూచించారు. స్థానిక నేతలు బాలముని, చెంబ్రాయుడు, గోపి, చిన్ననరసింహులు, నాగార్జున, కుమ్మరాంపల్లె భాస్కర్‌రెడ్డి, దేవస్థాన సభ్యులు తిప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు రెండు గ్రామాల్లో పల్లెనిద్ర

లింగాల: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు లింగాల మండలంలో పల్లెనిద్ర నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఆదినారాయణ తెలిపారు. అక్కులగారిపల్లెలో ఎంపీడీఓ, ఇప్పట్లలో తహసీల్దార్ పల్లె నిద్రలో పాల్గొంటారన్నారు.

జూదరుల అరెస్టు

సింహాద్రిపురం: బిదినంచెర్లలో బుధవారం ఎనిమిది మంది జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ సంజీవరెడ్డి తెలిపారు. వారి నుంచి రూ. 42300 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ



చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ బీటెక్ రవి

సింహాద్రిపురం: సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం ఎమ్మెల్సీ బీటెక్ రవి పంపిణీ చేశారు. టీడీపీ కార్యాలయంలో సింహాద్రిపురం వాసి నాగార్జునరెడ్డికి రూ. 2లక్షలు, నక్కలపల్లెకు చెందిన బాబురెడ్డికి రూ. 2.60లక్షల చెక్కులను ఎమ్మెల్సీ అందించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ ఎందరినో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆర్థిక సాయం అందించి ఆదుకుంటున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదలకు తన నిధుల నుంచి డబ్బు మంజూరు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు జోగిరెడ్డి, టీడీపీ నేతలు శ్రీధర్‌రెడ్డి, ప్రసాదరెడ్డి, సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు.

వేడుకగా వినాయక నిమజ్జనం

ప్రత్యేక పూజలు చేసిన సతీష్ రెడ్డి సతీమణి

వేంపల్లె: వేంపల్లెలో వినాయక నిమజ్జనం బుధవారం వేడుకగా జరిగింది. స్థానిక ముత్తరాసు వీధి, నాయీబ్రాహ్మణ వీధి తదితర ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన విగ్రహాలకు గ్రామోత్సవం నిర్వహించారు. పురవీధుల్లో బ్యాండు మేళాలతో ఈ గ్రామోత్సవం సాగింది. ముత్తరాసు వీధి గ్రామోత్సవంలో సర్పంచు విష్ణువర్ధన్‌రెడ్డి, శాసన మండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ సతీష్‌రెడ్డి సతీమణి సుమతి పూజలు చేశారు. అనంతరం ఘనంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు.



టీడీపీ మండల యువజన కన్వీనర్‌గా ఓబులేసు



మైదుకూరు : తెలుగుదేశం పార్టీ మండల యువజన కన్వీనరుగా మండలంలోని లక్ష్మినారాయణపురానికి చెందిన బొజ్జా ఓబులేసు యాదవ్‌ను నియమించారు. ఈమేరకు పార్టీ మండల అధ్యక్షుడు నేట్లపల్లి మల్లిఖార్జున ఉత్తర్వులు జారీ చేశారు. కార్యకర్త నుంచి కన్వీనర్‌గా బాధ్యతలు పెరిగాయని, తనను నియమించినందుకు పార్టీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్యవైశ్యసభ అధ్యక్ష పదవికి తల్లం రాజీనామా

కొత్త అధ్యక్షుడిగా నేతి రెడ్డయ్య

మైదుకూరు : మైదుకూరు ఆర్యవైశ్యసభ అధ్యక్ష పదవికి తల్లం వెంకటసుబ్బయ్య రాజీనామా చేశారు. నూతన అధ్యక్షుడిగా జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు, స్థానిక మాజీ కిరాణా మర్చంట్ అధ్యక్షుడు నేతి రెడ్డయ్యను ఎన్నుకున్నారు. 2013లో బాధ్యతలు చేపట్టిన తల్లం వెంకటసుబ్బయ్యకు 2016కు పదవి కాలం ముగిసినా.. వెండి రథం తయారీ కోసం మరో ఏడాది పొడిగించగా, ఇప్పుడు రాజీనామా చేశారు. తన పదవీ కాలంలో అమ్మవారి అనుగ్రహం, ఆర్యవైశ్యుల సహాయ సహకారాలతో ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేశామని, 2013-16 వరకు జరిగిన దశరా ఉత్సవాలను వైభవంగా నిర్వహించి, అమ్మవారి అద్భుత సేవకు వెండిరథంను సమకూర్చామని సర్వసభ్యులకు తెలిపారు. తన హయాంలో జరిగిన అభివృద్ధి పనులపై సభ్యులకు వివరించి పదవి కాలం ముగిసినందున రాజీనామా ప్రకటించారు. కాగా నూతన అధ్యక్షుడిగా నేతి రెడ్డయ్యను ఎన్నుకున్నారు.



నూతన అధ్యక్షుడు నేతి రెడ్డయ్య

రేపు ప్రమాణ స్వీకారం : ఆర్యవైశ్యసభ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన నేతి రెడ్డయ్య శుక్రవారం స్థానిక అమ్మవారుశాలలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కార్యక్రమానికి మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు జయంతి వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు చిప్పగిరి ప్రసాద్, పీవీయన్ ప్రసాద్, ప్రొద్దుటూరు సభ అధ్యక్షుడు బుశెట్టి రామమోహన్‌రావు తదితరులు పాల్గొంటారని సభ అధ్యక్షుడు నేతి రెడ్డయ్య, జిల్లా సంఘం అధ్యక్షుడు దొంతు సుబ్రహ్మణ్యంలు తెలిపారు.

ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలంటూ ఆందోళన



మైదుకూరులో మానవహారం చేపట్టిన విద్యార్థులు, కార్మిక సంఘాల నాయకులు, దీక్ష విరమింప చేసి ర్యాలీ చేపట్టిన నాయకులు

మైదుకూరు : విభజన చట్టం మేరకు కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన బుధవారం నాటికి రెండో రోజుకు చేరుకుంది. స్థానిక మండల కార్యాలయాల సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన శిబిరం నుంచి దీక్ష విరమించి, సీఐటీయూ, ఆర్‌డీఎఫ్, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ సంయుక్తంగా విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించారు. రాయల్ సర్కిల్‌లో మానవహారం చేపట్టి ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని మూడేళ్లుగా అడుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు వల్ల దాదాపు 25వేల మందికి ఉద్యోగాలు, లక్ష మందికి ఉపాధి లభిస్తుందని, ఉక్కుపరిశ్రమ హక్కు అని పేర్కొన్నారు. ఈఆందోళనలలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ఆర్‌డీఎఫ్ నాయకులు ఎం.చిన్న, సునీల్, జగన్‌మోహన్‌లు, సీపీఎం నాయకులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గండికోటపై యూనిస్కో గుర్తింపు ప్రయత్నాలు

మైదుకూరు : జిల్లాలోని గండికోటను యునిస్కో గుర్తింపునకు ప్రయత్నాలు చేస్తున్నట్లు కేంద్ర పర్యటక, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి మహేష్‌శర్మ నుంచి ఉత్తరం వచ్చినట్లు బీజేపీ నాయకులు బీపీ ప్రతాప్ పేర్కొన్నారు. గండికోటను యునిస్కో గుర్తింపు వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని తాము గత నెలలో కేంద్రాన్ని కోరామని, ఆమేరకు వారు ఇప్పుడు తమకు ఉత్తరం ద్వారా తెలిపారన్నారు. ఇందుకు కేంద్రం ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

ఆనందోత్సాహాల మధ్య గణేష్ నిమజ్జనం

బ్రహ్మంగారిమఠం : వినాయక చవితి పండుగ సందర్భంగా కాలజ్ఞానకర్త శ్రీవీర బ్రహ్మేంద్రస్వామి దేవాలయం ఎదుట ఏర్పాటు చేసిన గణనాథునికి బుధవారం ఆనందోత్సాహాల మధ్య వైభవంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. యూత్‌కమిటీ, గ్రామస్థులు పురవీధులగుండా గణేష్‌ను ఊరేగించారు. డప్పువాయిద్యాల మధ్య యువత చిందులు తొక్కుతూ, రంగులు చల్లుకూంటు ఆనందోత్సాహాలతో గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం బ్రహ్మంసాగర్‌లో వినాయకుడి నిమజ్జనం చేశారు.

వీబీఐటీ విద్యార్థులకు ప్రతిభ అవార్డులు



హర్షల



రాజశేఖర్

చాపాడు : 2017-18కి సంబంధించి అనంతపురం జేఎన్‌టీయూఏ వీబీఐటీ కాలేజీకి చెందిన హర్షల, రాజశేఖర్ అనే విద్యార్థులకు ప్రతిభ అవార్డులు ప్రకటించినట్లు ఆ కాలేజీ కరస్పాండెంట్ జయచంద్రారెడ్డి తెలిపారు. ఇంజినీరింగ్ పీజీ విభాగంలో ఎంసీఏ విద్యార్థిని ఆర్.వి.ఎం.హర్షల 85.46 శాతం, మెకానికల్ విభాగానికి చెందిన రాజశేఖర్ 73.36 శాతం మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ విద్యార్థులు ప్రతిభా అవార్డులు పొందడంతో ప్రిన్సిపాళ్లు పాండురంగన్‌రవి, శ్రీనివాసులరెడ్డి, అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు.

వీబీఐటీ, సీబీఐటీలో నేడు ప్రెషర్స్‌డే

సీబీఐటీ, వీబీఐటీ కాలేజీల్లో ఈనెల 31న గురువారం ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న ఎంబీఏ, ఎంసీఏ విద్యార్థులకు ప్రెషర్స్‌డే పరిచయ 2కె17 అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కరస్పాండెంట్ జయచంద్రారెడ్డి తెలిపారు.
ముఖ్య అతిథులుగా ఎస్పీ అట్టాడా బాబూజీ, అనంతపురం జేఎన్‌టీయూఏ యనివర్శిటీ డైరెక్టర్ ఆనందరావు పాల్గొంటున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పరిచయం, సాంస్కృతిక, నృత్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

గెర్కిన్స్ సాగు లాభదాయకం



గెర్కిన్స్ పంటను పరిశీలిస్తున్న ఉద్యానవన శాఖ అధికారులు

దువ్వూరు: తీగె జాతికి ఎందిన గెర్కిన్స్ పంటను సాగు చేయడం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు పొందవచ్చని ఉద్యానశాఖ సహాయ సంచాలకులు రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని నీలాపురం గ్రామంలో గెర్కిన్ సాగుపై అవగాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రారెడ్డి మాట్లాడుతూ కేపీ ఉల్లి తర్వాత గెర్కిన్స్ (కీరదోశ) విదేశాలకు ఎగుమతి చేస్తున్న రెండవ పంట అని, ఎరువుల యాజమాన్యంలో తగిన జాగ్రత్తలు చేపడితే తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చన్నారు. నాటిన 12వ రోజు నుంచి ఎరువులను వినియోగించాలని, పంట కాలం 90 రోజులకు పూర్తవుతుందన్నారు. 29రోజులు దాటిన తర్వాత రోజు మార్చి రోజు కోతలు కోయాల్సి ఉంటుందని, మొదటి రకం కిలో రూ.25 నుంచి 30, రెండవ రకం రూ.18 నుంచి రూ.20, మూడో రకం రూ.6 ధర ఉంటుందన్నారు. సస్యసంరక్షణ చర్యలు సకాలంలో నిర్వహించాలని సూచించారు. అనంతరం అరటి సాగుపై విశ్రాంత ఉద్యాన సంయుక్తసంచాలకులు లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ అరటి సాగులో నూతన యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. మైదుకూరు ఉద్యానవన శాఖ అధికారి ఈశ్వరప్రసాద్ రెడ్డి, ఎఈవో కల్యాణ్, రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వ్యాఖ్యలపై తెలుగుతమ్ముళ్ల ఆగ్రహం



ఎమ్మెల్యే వ్యాఖ్యలపై నోటికి నల్లగుడ్డలు కట్టుకొని నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

కలసపాడు : బద్వేలు నియోజకవర్గ ఎమ్మెల్యే జయరాములు, మాజీ ఎమ్మెల్యే విజయమ్మపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో కలసపాడు తెలుగుతమ్ముళ్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం కలసపాడులోని టీడీపీ కార్యాలయంలో రంతూ ఆదేశాల మేరకు నోటికి నల్లబ్యాడ్జీలు కట్టుకొని తమ అసహనాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లారెడ్డి, నీటిసంఘం అధ్యక్షుడు కొండారెడ్డి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

కష్టపడి పనిచేసిన టీడీపీ కార్యకర్తలకు అన్యాయం



పోరుమామిళ్లలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

పోరుమామిళ్ల : తెలుగుదేశం పార్టీని నమ్ముకొని కష్టపడిన కార్యకర్తలకు ఎమ్మెల్యే జయరాములు అన్యాయం చేస్తున్నారని మండల టీడీపీ నాయకులు కొండా రామక్రిష్ణారెడ్డి, ఇమామ్‌హుస్సేన్, షరీఫ్, శెట్యం ప్రతాప్, వెంకటసుబ్బయ్య, జయరాంగౌడ్‌లు ఆరోపించారు. బుధవారం సాయంత్రం స్థానిక టీడీపీ కార్యాలయంలో జరిగి న విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలో ఎమ్మెల్యే ద్వారా అభివృద్ధి పనులు, పక్కాగృహాలు మంజూరు చేయించుకున్న వారు తెలుగుదేశం పార్టీకి చెందిన వారా... వైసీపీకి చెందిన వారా తెలియజేయాలని వారు ప్రశ్నించారు. ఎమ్మెల్యే జయరాములు టీడీపీలోకి వచ్చిన తరువాత టీడీపీ కార్యకర్తలకు మేలు చేయకుండా వైసీపీవారికే అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు నారాయణరెడ్డి, పాల్గొన్నారు.

ఉక్కు పరిశ్రమ ఏర్పాటులో నిర్లక్ష్యం తగదు

జమ్మలమడుగు రూరల్: ఉక్కు పరిశ్రమ ఏర్పాటులో నిర్లక్ష్యం తగదని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు వినయ్‌కుమార్ అన్నారు. జమ్మలమడుగులో గురువారం ఉక్కు పరిశ్రమ సాధనకోసం ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, సీఐటీయూ ఆధ్వర్యంలో మానవహారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఎన్జీవో హోంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇచ్చిన స్టీల్ ప్లాంట్‌ను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. నిరుద్యోగ భృతి ప్రకటనలకే పరిమితమైందన్నారు. మానవహారానికి విద్యార్థులందరూ హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

వాడివేడిగా నగరపంచాయతీ సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ ముసలయ్య

ఎర్రగుంట్ల: ఎర్రగుంట్ల నగరపంచాయతీ సమావేశం బుధవారం వాడివేడిగా సాగింది. నగర పంచాయతీ అభివృద్ధి విషయంలో, ట్యాంకర్లతో నీటి తోలకం తదితర విషయాలపై చైర్మన్ ముసలయ్యకు, వార్డు కౌన్సిలర్లకు వాగ్వాదం చోటుచేసుకుంది. మూడేళ్లవుతున్నా అభివృద్ధి చేయలేకపోయామని ప్రజలు ప్రశ్నిస్తున్నారని, సమస్యలు పరిష్కరించలేకపోతున్నామని నగరపంచాయతీ సమావేశంలో కొందరు కౌన్సిలర్స్ ఆగ్రహించారు. స్పందించిన చైర్మన్ అభివృద్ధిని అడ్డుకుంటున్నది మీరు కాదా? అజెండాలో పెట్టిన అంశాలను పక్కన పెట్టింది మీరుకాదా? అని ప్రశ్నించారు. దీంతో కౌన్సిలర్స్‌కు, చైర్మన్‌కు వాగ్వాదం చోటు చేసుకుంది. రెండు ప్రధాన అంశాలకు ఆమోదం వేసేందుకు బుధవారం నగరపంచాయతీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇందులో నీటి ట్యాంకర్లతో నీటిని తోలేందుకు ముందుంచారు. నగరపంచాయతీలో నీరు సమృద్ధిగా వస్తోందని ట్యాంకర్లతో నీటి తోలకం ఎందుకని ప్రశ్నించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించుకునేందుకు మాత్రమేనని చైర్మన్ సమాధానం చెప్పారు. దోమలు ఎక్కువగా ఉన్నాయిని ఫాగింగ్ చేయాలని కోరారు. నగరపంచాతీలో జరుగుతున్న పనులకు లెక్కలు చెప్పాలని ఎనిమిదో వార్డు సూర్యనారాయణరెడ్డి కోరారు. ఏఈ లేకుండా పనులు ఎలా జరుగుతాయని ప్రశ్నించారు.న సమాచార హక్కు ద్వారా లెటర్ పెట్టావు, తరువాత ఎందుకు అడగలేదని చైర్మన్ ప్రశ్నించారు. ఏఈ కోసం మంత్రిని కోరామని, నరసింహారెడ్డి అనే కొత్త ఏఈని ఇక్కడకు నియమించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. నీటి వృథాను అరికట్టాలని, లేదంటే ఇకపై ఊరుకోమని సిబ్బందికి తెలిపాలని చైర్మన్ ముసలయ్య సూచించారు. ఎస్సీఎస్టీ నిధులను వినియోగించుకోకపోవడంపై కూడా సభలో రచ్చ జరిగింది. నిధులు లాప్స్ కాలేదని, కౌన్సిలర్లు సంతకాలు పెట్టకపోవడం వల్లే పనులు ఆగాయని చైర్మన్ అన్నారు. పందులు, ఆవులు, కుక్కలను వెంటనే అరికట్టాలను కౌన్సిలర్స్ కోరారు. మార్కెట్ డబ్బులు నగరపంచాయతీకి చెల్లించకుండా కాంట్రాక్టర్ వసూలు చేసుకుంటున్నారని వీటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. రెండుసార్లు నోటీసులు ఇచ్చినట్లు, మరోసారి నోటీసు ఇచ్చి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.

ఖర్చులు భరించలేం

నగరపంచాయతీలో అత్యవసర పనుల కోసం ఇకపై తాము ఖర్చు పెట్టలేమని, కౌన్సిల్ ఆమోదం మేరకు ఎరికో ఒకరికి బాధ్యత అప్పగించాలని కమిషనర్ విజయసింహారెడ్డి పేర్కొన్నారు. అయితే రూ.20000వరకు కమిషనర్ డ్రాయింగ్ పవర్ ఉన్న దృష్ట్యా ఖర్చుచేసుకోవాలని కౌన్సిలర్ రఫి అన్నారు. తాము ఖర్చుచేసిన వాటిపై అనుమానం వ్యక్తం చేస్తున్న దృష్ట్యా ఇకపై ఖర్చుచేయలేమన్నారు.

మహిళా సంఘాలకు ల్యాప్‌ట్యాప్‌ల పంపిణీ

మైలవరం: డిజిటల్ ఇండియా కోసం దాల్మియా తమ వంతు కృషి చేస్తోందని దాల్మియా సీఎస్ఆర్ ప్రతినిధులు గురుదేవి, శ్రీనివాసులు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో మహిళా సంఘాలకు నాలుగు ల్యాప్‌ట్యాప్‌లను పంపిణీ చేశారు. తలమంచిపట్నం, పెద్దకొమెర్ల, చిన్నకొమెర్ల, నవాబుపేటలోని ఎస్ఎస్‌జీ సమాఖ్య సభ్యులకు నాలుగు ల్యాప్‌ట్యాప్‌లను పంపిణీ చేశారు. ఏపీఎం వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పల్లెనిద్రలో అధికారులకు సమస్యల వెల్లువ


ప్రజాసమస్యలు తెలుసుకుంటున్న అధికారులు


కొండాపురం: గ్రామసమస్యలను తెలుసుకుంటున్న ఎంపీడీఓ

ఎర్రగుంట్ల: పల్లెనిద్ర కార్యక్రమంలో గ్రామస్తులు తమ సమస్యలను అధికారులకు వెల్లడించారు. బుధవారం రాత్రి మండల స్పెషలాఫీసర్ మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలోని మండలాధికారుల బృందం రంగసాయిపురం, కర్చుకుంటపల్లె, దండుపల్లెల్లో పల్లెనిద్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా రంగసాయిపురం, కర్చుకుంటపల్లె గ్రామాల్లో స్పెషలాఫిసర్ మధుసూదన్ రెడ్డి ఆయాగ్రామ సమస్యలను తెలుసుకున్నారు. రంగసాయిపురంలో పేడ దెబ్బలు రోడ్డుకు ఇరువైపులా వేయడంతో వాటిని తీయించాలని కోరారు. ఉపాధిహామీ ద్వారా చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్లు, డ్రైనేజిలు, వీధి దీపాలు కావాలని అడిగారు. కర్చుకుంటపల్లెలో పొలాలకు గ్రావెల్‌రోడ్లు, స్కూల్ వద్దనుంచి వామి కొండవరకు వేయాలని కోరారు. స్కూల్ అసంపూర్తిగా ఉందని పూర్తిచేయాలన్నారు. సీసీ రోడ్లు వేయాలన్నారు. వ్యక్తి సమస్యలనుకూడా అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. దండుపల్లెలో కూడా ప్రజలు పలు సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. అక్కడే అధికారులు పల్లెనిద్రను చేశారు. మండల ప్రత్యేకాధికారి మధుసూధన్‌రెడ్డి, తహసీల్దార్ మహేశ్వరరెడ్డి, ఎంపీడీవో కే.శివకుమారి,ఎంఈవో బాలశౌరమ్మ, ఏపీవో, ఏపీఎం అపర్ణ, హరిక్రిష్ణ ఏవో, పశువైద్యాధికారి శ్రీధర్‌రెడ్డి, ఐసీడీయస్ సూపర్‌వైజర్ కళావతి ఇతర అధికారులు పాల్గొన్నారు.

బెడుదూరులో ఎంపీడీఓ పల్లెనిద్ర

కొండాపురం : బెడుదూరులో ఎంపీడీఓ అమర్‌నాథరెడ్డి పల్లె నిద్ర చేపట్టారు. ఇందులో భాగంగా స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

నదులను కాపాడుకుందాం

పులివెందుల టౌన్: దేశంలోని జీవ నదులను కాపాడుకుందామ ని లయోలా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. బుధవారం స్నేహిత అమృత హస్తం సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ ఫర్ రివర్స్ ర్యాలీని ప్రిన్సిపాల్ ఫాదర్ రెక్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలానుగుణంగా మన మానవ తప్పిదాల కారణంగా విపరీతమై న కాలుష్య కోరల్లో చిక్కుకోవడం వలన వర్షాభావ పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. కార్యక్రమంలో స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు, సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతూ ఆర్థికాభివృద్ధి సాధించాలి

మైలవరం: ప్రభుత్వం అందచేస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ప్రతి రైతూ కృషి చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజు, మండల జడ్పీటీసీ సభ్యుడు సుబ్బరామిరెడ్డి (భూపేష్) అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సమాఖ్య ప్రారంభం, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడీ నాగరాజు, జడ్పీటీసీ సబ్బరామిరెడ్డి మాట్లాడుతూ రైతులు దిగుబడి పెంచుకునేందుకు వర్మీ కంపోస్టు యూనిట్లు, పర్యావరణహితమైన క్రిమిసంహారక పద్ధతులు, ఉత్తమ భూయాజమాన్య పద్ధతులు ఆచరణ తదితరవి చేపట్టడం ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘం ఎలా పనిచేయాలని, ఉత్పత్తిదారుల సంస్థల ఆవశ్యకత, రైతు ఉత్పత్తిసంఘం సాధింపు ఫలితాలు, పనిచేయు విధానం తదితర అంశాలపై రైతు సంఘాల సభ్యులకు వివరించారు. అనంతరం రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు రూ.10 లక్షల రివాల్వింగ్ ఫండ్స్ చెక్కులను, మరో రూ.6 లక్షలు చక్రనిధి ద్వారా వచ్చిన రుణాలను వారికి అందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ లావణ్య, ఎంపీడీవో నారాయణరెడ్డి, వెలుగు ఏపీఎం వెంకటరమణ, ఉపాధి హామీ ఏపీవో వెంకటసుబ్బయ్య, ఏవో రామచంద్రారెడ్డి, నవీన్, ఏఈవో గురుభాస్కర్, వెలుగు సిబ్బంది, రైతు ఉత్పత్తిదారుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉత్తర ద్వార దర్శనం

కమలాపురం రూరల్: మండల పరిధిలోని రామాపురం క్షేత్రంలో వెలసిన శ్రీ మోక్షనారాయణస్వామి ఆలయంలో శుక్రవారం భాద్రపద శుక్ల ఏకాదసిని పురస్కరించుకొని ఉత్తరద్వార దర్శనం నిర్వహిస్తున్నట్లు పుణ్యభూమి చారిటబుల్ ట్రస్టు సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు కోట్లూరులో రెవెన్యూ సభ

వల్లూరు: ప్రభుత్వం రైతు సమస్యల కోసం నిర్వహిస్తున్న రైతు సేవలో రెవెన్యూ శాఖ సదస్సు ఈనెల 31వ తేదీన కోట్లూరు గ్రామంలో నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్ తెలిపారు. కావున కోట్లూరు రెవెన్యూ పరధిలోని గ్రామాల రైతులు తమ సమస్యలకు తగిన ధృవీకరణ పత్రాలతో వచ్చి పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

నేడు పుష్పగిరి హుండీ లెక్కింపు

వల్లూరు: ప్రసిద్ధి గాంచిన పుష్పగిరి క్షేత్రంలో ఉన్న కామాక్షి వైధ్యనాధేశ్వర, లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో ఉన్న హుండీలను ఈనెల 31వ తేదీన లెక్కిస్తున్నట్లు ఆలయ ఈవో సురేష్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

సారొస్తారొస్తారా...


ఎంపీడీవో కార్యాలయంలో ఖాళీగా ఉన్న అధికారుల కుర్చీలు

● మండల పరిషత్ కార్యాలయ అధికారులు ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్తారో తెలియదు ● ఇబ్బందులు పడుతున్న ప్రజలు

పెండ్లిమర్రి: అది మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం. అభివృద్ధి పనుల్లో, సంక్షేమ పథకాల అమలులో ఈ శాఖదే కీలకం. ఫించన్లు, రహదారులు, ఉపాధి, పారిశుధ్యం.. ఇలా పల్లెల్లో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రధాన పాత్రపోషిస్తుంది. అలాంటి ముఖ్యమైన శాఖకు కొందరు అధికారులు విధులకు ఇష్టారాజ్యంగా హాజరవుతున్నారు. కార్యాలయానికి ఎప్పుడు వస్తారో, ఎక్కడ ఉంటారో, ఎప్పుడు తిరిగి వెళ్తారో తెలియదు. ఎంపీడీవో కార్యాలయ అధికారుల రూటే సపరేటు అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం ఆంధ్రజ్యోతి ఎంపీడీవో కార్యాలయాన్ని విజిట్ చేయగా అక్కడ కీలక అధికారులు మధ్యాహ్నం అవుతున్నా విధులకు గైర్హాజరుకావడం గమనార్హం. 10 రోజుల కిందట సాక్షాత్తు జడ్పీ చైర్మన్ గూడూరు రవి ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేయగా అధికారుల గైర్హాజరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. పీఆర్ ఏఈ ఒకడుగు ముందుకేసి ముందురోజు విధులకు వచ్చినట్లు హాజరు పట్టికలో సంతకం చేయడం జెడ్పీ చైర్మన్‌కు ఆగ్రహం తెప్పించింది. ఆ ఏఈకి మెమో జారీ చేయడం జరిగింది. ఇన్ని జరిగినా ఇప్పటికీ ఎంపీడీవో కార్యాలయ అధికారుల తీరులో ఎలాంటి మార్పు రాకపోవడం గమనార్హం. కార్యాలయంలోకి వెళ్లి అడుగగా ఒకరేమో ట్రెజరీకి వెళ్లారని, మరొకరు జెడ్పీలో ఉన్నారని, ఇంకొక్కరు పల్లె క్యాంపునకు వెళ్లారని, ఇంకొందరు దారిలో ఉన్నారని సిబ్బంది చెప్పుకొస్తున్నారు. మండలపరిధిలో ప్రస్తుతం పంచాయతీలో అభివృద్ధి పనులు జరగడం లేదు. కావున ఆ శాఖలకు సంబంధించిన ఏఈలు పల్లెలకు పోవాల్సిన పనిలేదు, ఎంపీడీవో కార్యాలయానికి ఖచ్చితంగా రావాల్సి ఉంది. అధికారుల కోసం సర్పంచులు, కాంట్రాక్టర్లు కడప నగరానికి వెళ్లాల్సిందే... కనీసం సాక్షరభారత్ గ్రామ కోఆర్డినేటర్లలో కూడా ఒకరిద్దరు స్థానికంగా గ్రామాల్లో ఉండటం లేదు. జిల్లా సర్వోన్నతాధికారి మాత్రం పల్లెనిద్ర చేస్తూ మండల స్థా యి అధికారుల్లో గుబులు రేపుతుంటే పెండ్లిమర్రి మండల స్థాయి అధికారుల తీరు మా త్రం మారడం లేదు. దీంతో వివిధ పను లపై ఎంపీడీవో కార్యాలయానికి వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

నేడు జమాల్‌పల్లెలో గ్రామసభ

సికె.దిన్నె: మండలంలోని జమాల్‌పల్లెలో గురువారం రెవెన్యూ గ్రామసభ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. రైతు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు ఈ గ్రామసభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పత్తి, వేరుశనగ పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

వీరపునాయునిపల్లె: మండల పరిధిలోని తలపనూరు, యు.వెంకటాపురం, ఎస్.పాలగిరి, సంగాలపల్లె గ్రామాల్లో ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసిన పత్తి, వేరుశనగ పంటలను కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త వీరయ్య, కమలాపురం సహాయ సంచాలకులు సోమసుందర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా తలపనూరు గ్రామంలో రైతు జ్యోతిరెడ్డి సాగుచేసిన పత్తి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమ నివారణకు సిప్రానిత్ మందును పిచికారీ చేయాలని సూచించారు. అలాగే వాతావరణ అనుకూలత లేని కారణంగా పంటలు వాడు తగిలినట్లు ఉంటే మల్టికో లేదా 19:19:19 పిచికారీ చేసుకోవడం వలన పంటలకు ఉపశమనం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏఓ అరవింద్‌నాయక్, గంగాప్రసాద్, ఎంపీఈఓలు వెంకటేష్‌రాజు, వేణుగోపాల్‌రెడ్డి, రవీంద్ర పాల్గొన్నారు.



ప్రజాసమస్యలను పరిష్కరించేందుకే 'పల్లెనిద్ర'

వల్లూరు: గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకే ప్రభుత్వం పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని పెద్దపుత్త గ్రామం అరుంధతివాడలో అధికారుల బృందం పర్యటించారు. ఈ సందర్భంగా వారు ప్రజలతో సమావేశాన్ని నిర్వహించి స్థానిక సమస్యలపై ఆరా తీశారు. తమ గ్రామానికి రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నదని, అలాగే ఉపాధి హామీ కింద వచ్చిన వేతనాలు ఏ బ్యాంకులో జమ అవుతున్నాయో తమకు అర్థం కావడం లేదని, వాటిని పోస్టు ఆఫీసు ద్వారా అందించాలని ప్రజలు కోరారు. ఈఈ స్పందిస్తూ ఈ విషయాలన్నీ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పూర్తిగా పరిష్కరిస్తామన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే అర్జీల రూపంలో ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఈఈ శివసాగర్‌రెడ్డి, పీఆర్ ఏఈ సుబ్బారెడ్డి, పశువైద్యాధికారిణి శిరీష, కార్యదర్శి శివకుమార్, వీఆర్వో చంద్రాయుడు, అధికారులు పాల్గొన్నారు.

కమలాపురం (రూరల్)లో...: గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తహసీల్దార్ రామమోహన్, ఎంపీడీవో నాగరాజు తెలిపారు. బుధవారం రాత్రి మండలంలోని కొండాయపల్లె, పాచికలపాడు గ్రామ పంచాయతీలలో పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు. పాచికలపాడు గ్రామ పంచాయతీల్లో విద్యుత్ స్తంభాలు పాడయ్యాయని, వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని, చౌక దుకాణం నుంచి రేషన్ పొందేందుకు వేరే ఊరు వెళ్ళాల్సి వస్తోందని, పాచికలపాడులోనే చౌకదుకాణం ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. కార్యక్రమం సీడీపీవో శ్రీమతమ్మ, ఉపాధి ఏపీవో శైలజ తదితరులు పాల్గొన్నారు.



సికె.దిన్నెలో...: మండలంలోని ఇప్పెంట పంచాయతీ రాజులతాతయ్యవారిపల్లిలో బుధవారం పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో సమావేశం నిర్వహించారు. ప్రధానంగా గ్రామానికి రోడ్డు సౌకర్యం సరిగా లేదని, తారు రోడ్డు నిర్మించాలని, అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్ర భవనం, సీసీ రోడ్లు, మంచినీటి బోరు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు. అనంతరం ఎంపీడీవో రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఈ నరసింహారెడ్డి, ఏవో సుమంత్‌రెడ్డి, హౌసింగ్ ఏఈ సత్యనారాయణరాజు పాల్గొన్నారు.

చెన్నూరులో...: మండల ప్రత్యేకాధికారిణి, స్టెప్ సీఈవో మమత ఆధ్వర్యంలో మండలంలోని నజార్‌బేగ్‌పల్లె ఎస్టీకాలనీ, ఎస్టీ రామాపురం కాలనీ, దౌలతాపురం ఎస్టీ కాలనీల్లో బుధవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్‌బీ, తహసీల్దార్ సత్యానందం, ఈఓఆర్డీ పరమేశ్వర్‌రెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల వితరణ

కమలాపురం రూరల్/చెన్నూరు: కమలాపురం పట్టణంలోని ఎంపీపీ (మెయిన్) పాఠశాలలో ఎంఈవో ఇబ్రహీం, అలాగే చెన్నూరు మండలం రామనపల్లె లాల్ల పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నాగభూషణాచారి వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుధవారం నోటు పుస్తకాలు పంపిణీ చేసినట్లు వసుధ ఫౌండేషన్ కోఆర్డినేటర్ ప్రభాకర్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈవో ఇబ్రహీం మాట్లాడుతూ పేద విద్యార్థులకు సహాయం చేయటం చాలా మంచిపని అని వసుధ ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. అనాథ పిల్లలు బాగా చదువుకుంటే వారి చదువుకు, అభివృద్ధికి ఆర్థిక సహాయం అందిస్తామని ప్రభాకర్‌రాజు అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాఘునాధరెడ్డి, లోకేశ్వర్‌రాజు, డేవిడ్‌రాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

న్యాణమైన గుడ్లను అందించాలి

వల్లూరు: మధ్యాహ్న భోజనంలో పిల్లలకు నాణ్యమైన గుడ్లను అందించాలని ఎంఈవో లిల్లెమ్మ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లె పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని, విద్యార్థులకు అందించే గుడ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నాణ్యమైన గుడ్లు లేకుంటే రాజీపడేది లేదని ఏజెన్సీ వారికి తెలిపారు. ఈ తనిఖీలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్‌బాబు, వెంకటసుబ్బయ్య, సీఆర్‌పీ వసంత పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో తెలుగుభాషా దినోత్సవం

కమలాపురం రూరల్: స్థానిక సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ, పీజీ కళాశాలలో తెలుగుశాఖ ఆధ్వర్యంలో తెలుగుభాష దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కళాశాల కరెస్పాండెంట్ రాజగోపాల్‌రెడ్డి ప్రధాన వక్తలుగా రామిరెడ్డి, రామమునిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిడుగు రామమూర్తి పంతులుగా జీవిత విశేషాల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం తెలుగు భాష విభాగాదిపతి భాగ్యలక్ష్మి వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో ఎస్ఆర్ రామకృష్ణారెడ్డి, వరలక్ష్మి, ప్రభుదాసు పాల్గొన్నారు.

దంపతులపై దాడి

● ఆరుగురిపై కేసు నమోదు

చెన్నూరు: మండలంలోని కొండపేటలో గంగరాజు, శ్రీలక్ష్మి దంపతులపై దాడి చేసిన సంఘటనలో అదే గ్రామానికి చెందిన సుబ్బరాయుడు, సుధాకర్, ఓబులేసు, ధనలక్ష్మి, కుళాయమ్మ, లక్ష్మిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు. గంగరాజు కుమార్తె ధరణి ఇంటి వద్ద ఆడకుంటుండగా అదే గ్రామానికి చెందిన సుబ్బరాయుడు కుటుంబానికి చెందిన వ్యక్తి ఎగతాళి చేయడంతో తిరిగి ధరణి ఎగతాలి చేసింది. దీంతో సుబ్బరాయుడు కుటుంబ వ్యక్తి తన ఇంట్లో వారికి విషయం చెప్పి గొడవలు జరిగేటట్లు చేశాడు. గంగరాజు బేల్దారిపనికి పోయిన సమయంలో ఈ సంఘటన జరుగగా శ్రీలక్ష్మిపై కుటుంబీకులు దాడిచేశారు. రాత్రికి ఇంటికి తిరిగి వచ్చిన గంగరాజుపై మరలా దాడి చేశారు. ఈ దాడిలో గంగరాజును, శ్రీలక్ష్మిని కొట్టడం జరిగింది. చికిత్స నిమిత్తం ఇరువురిని రిమ్స్‌కు తరలించి ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కాగా గంగరాజు కేసును వెనక్కు తీసుకోకుంటే ఇంటికి తిరిగొచ్చాక తిరిగి దాడి చేస్తామని చెప్పడంతో తనకు రక్షణ కావాలని పోలీసులను కోరాడు.

సినిమా గైడ్

కమలాపురం	
ప్రదీప్	: శమంతకమణి
చెన్నూరు	
కృష్ణ	: నేనే రాజు నేనే మంత్రి

మొక్కలు పెంచి కాలుష్యాన్ని తగ్గించండి

వేంపల్లె: మొక్కలను పెంచి కాలుష్యాన్ని తగ్గించాలని ఎంపీడీఓ వెంకటరమణయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వేంపల్లె పంచాయితీ పక్కీరుపల్లెలో రోడ్డుకిరువైపులా కిలోమీటర్ పాటు మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం ఎంపీడీఓ ప్రారంభించారు. ఇద్దరు స్వయం సహాయక సంఘ మహిళలకు చెట్ల పరిరక్షణ బాధ్యతలను అప్పగించామన్నారు. మూడేళ్ల నిర్వహించేందుకు రూ. 3.73లక్షల ఉపాధి హామీ నిధులు ఇస్తామని తెలిపారు. నాటిన మొక్కలు ఎండిపోకుండా ప్రజలు సహాయ సహకారాలు అందించాలని ఎంపీడీఓ విజ్ఞప్తి చేశారు. ఏపీఎం ఖాదర్‌వల్లి, సీసీ రాజ పాల్గొన్నారు.

నంద్యాల గెలుపుతో వైసీపీ పతనం ఆరంభం

2019లో జగన్ ప్రతిపక్షంలోనూ ఉండరు

ఎమ్మెల్సీ బీటెక్ రవి, శాసన మండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ సతీష్‌రెడ్డి

పులివెందుల టౌన్: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ విజయఢంకా మోగించడంతోనే వైసీపీ పతనం ఆరంభమైందని ఎమ్మెల్సీ బీటెక్ రవి, శాసన మండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ సతీష్‌రెడ్డి అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో పులివెందులలో టీడీపీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. అంతేకాకుండా వైఎస్ జగన్‌కు ప్రతిపక్ష నేత అర్హత కూడా ఉండదన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో 15 రోజులు ప్రచారం చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కనీసం మూడు రోజులైనా సొంత నియోజకవర్గ ప్రజా సమస్యలు తెలుసుకున్నారా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అన్నీ నెరవేరుస్తున్నారని, దీనిని ప్రజలు గమనించి టీడీపీని గెలిపించారన్నారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. జగన్ ఇష్టానుసారం అసత్యప్రచారాలు చేస్తున్నారని, దీనిని ప్రజలు నమ్మరన్నారు. ఎంతో కష్టపడి అన్ని పనులు పూర్తి చేయించి పులివెందులకు నీరుతెచ్చిన ఘనత టీడీపీదే అన్నారు. ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుందన్నారు. రాబోయే రోజుల్లో పులివెందుల ప్రాంత ప్రజలు కూడా జగన్‌కు ఓటుతోనే సమాధానం చెప్పడం తథ్యమన్నారు. ముఖ్యంగా పులివెందుల ప్రాంత ప్రజలకు టీడీపీకి అండగా ఉంటే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఎన్నో ఏళ్లుగా ఒకరి కుటుంబ సభ్యులే పరిపాలిస్తున్నారని, కానీ ఈ ప్రాంత ప్రజల సమస్యల గురించి వారు ఏనాడూ పట్టించుకోలేదన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ తూగుట్ల రాఘవరెడ్డి, ఆలయ ఛైర్మన్ ఉన్నతి కృష్ణారెడ్డి, నల్లగారి భాస్కర్‌రెడ్డి, పులివెందుల పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాష, కొమ్మెర హరినాథ్, సంజీవరెడ్డి, తదితర టీడీపీ నేతలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బీటెక్ రవి, శాసన మండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ సతీష్‌రెడ్డి

హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షుడిగా రాజకుళాయప్ప



రాజకుళాయప్పకు ధృవీకరణ పత్రం అందిస్తున్న ఎన్నికల అధికారి కొండారెడ్డి

పులివెందుల టౌన్: పులివెందుల రాష్ట్ర ప్రభుత్వ ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ నూతన అధ్యక్షుడిగా రాజకుళాయప్ప ఎన్నికయ్యారని ఎన్నికల అధికారులు కొండారెడ్డి, మహ్మద్ రఫి పేర్కొన్నారు. ఉపాధ్యక్షుడిగా హేమశిఖరాల రెడ్డి, సెక్రటరీగా సునందనరావును డైరెక్టర్లు ఎన్నుకున్నారన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు రాజకుళాయప్ప మాట్లాడుతూ హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యులకు న్యాయం చేయడమే తమ లక్ష్యమన్నారు. తమపై ఉన్న నమ్మకంతో తమ ప్యానెల్ అభ్యర్థులను గెలిపించిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామన్నారు. గతంలో జరిగిన సొసైటీ అక్రమాలను వెలికితీసి అర్హులకు న్యాయం చేస్తామన్నారు. త్వరలోనే సొసైటీ ఆధ్వర్యంలో కొత్తగా భూమి కొనుగోలు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్లాట్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సభ్యులు సతీష్, కృష్ణవేణి, డైరెక్టర్లు వెంకటరెడ్డి, కనికరమ్మ, నాగ్లానాయక్, పిచ్చయ్య, ప్రభాకర్, వెంకటలక్షుమ్మ తదితరులు పాల్గొన్నారు.

పల్లె నిద్రకు ఇద్దరు అధికారుల గైర్హాజరు

తొండూరు: ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లెనిద్రకరు ఇద్దరు అధికారులు గైరాహజరయ్యారు. సంక్షేమ పథకాలు పల్లె ప్రజలకు అందుతున్నాయా లేదా అని, సమస్యలను తెలుసుకునేందుకు పల్లెనిద్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమం మల్లేలలో ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, వెలుగు ఏపీఎంలు గైర్హాజరయ్యారు. మరుగుదొడ్ల బిల్లులు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వెలుగు ఏపీఎం చంద్రన్న బీమా, డ్వాక్రా మహిళలను ప్రజలకు వివరించాల్సి ఉంది. అలాంటి వారే గైర్హాజరయ్యారని ప్రజలు ఆంధ్రజ్యోతి దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంపై స్పెషలాఫీసర్ జయరామయ్యను వివరణ కోరగా గైర్హాజరైన అధికారుల విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.

నదులను కాపాడుకుందాం



ర్యాలీ నిర్వహిస్తున్న రాజు, విద్యార్థులు

పులివెందుల టౌన్: దేశంలోని జీవ నదులను కాపాడుకుందామని లయోలా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. బుధవారం స్నేహిత అమృత హస్తం సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ ఫర్ రివర్స్ ర్యాలీని ప్రిన్సిపాల్ ఫాదర్ రెక్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలానుగుణంగా మన మానవ తప్పిదాల కారణంగా విపరీతమైన కాలుష్య కోరల్లో చిక్కుకోవడం వలన వర్షాభావ పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. కార్యక్రమంలో స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు, సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం



మహిళలు ఆర్థికాభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి తద్వారా రుణాలు ఇప్పించి స్వయం ఉపాధి పొందేందుకు కృషిచేస్తున్నామని ఏపీఓ వీరాంజనేయులు తెలిపారు. ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో ఆయన వెల్లడించిన అంశాల్లోకెళితే...

చక్రాయపేట

?: మండలంలో స్వయం సహాయక సంఘాలు ఎన్ని ఉన్నాయి

!: మండలంలో 597 స్వయం సహాయక సంఘాలున్నాయి.

?: మొత్తం సంఘాల్లో ఎంతమంది సభ్యులున్నారు

!: 5987 మంది సభ్యులున్నారు.

?: బ్యాంకు లింకేజి ఎన్ని గ్రూపులకు ఇచ్చారు

!: 264 సంఘాలకు బ్యాంకు లింకేజీ ఇచ్చాం.

?: బ్యాంకు లింకేజీ ద్వారా ఎన్ని రుణాలు, ఎన్ని నిధులు ఇచ్చారు

!: దాదాపు 264 సంఘాలకు రూ. 866320 ఇచ్చాం.

?: ఏఏ రుణాల ద్వారా స్త్రీనిధి కింద ఎన్ని గ్రూపులకు ఇచ్చారు

!: స్త్రీనిధి 92 గ్రూపులకు రూ. 1.18కోట్లు ఇచ్చాం.

?: సబ్ ప్లాన్ ఎన్ని సంఘాలకు వర్తించింది

!: సబ్‌ప్లాన్ కింద 112 గ్రూపులకు రూ. 2778890 పంపిణీ చేశాం.

?: డ్వాక్రా రుణమాఫీ ఎన్ని సంఘాలకు వర్తించింది

!: డ్వాక్రా రుణమాఫీ కింద 545 స్వయం సహాయ సంఘాలకు రూ. 36828000 రుణమాఫీ అయింది.

?: మండలంలో చంద్రన్న బీమా కింద ఎందరు సభ్యులున్నారు

!: చంద్రన్న బీమా కింద 15218 మంది సభ్యులున్నారు.

?: వారికి ఎన్ని నిధులు పంపిణీ చేశారు

!: ఇప్పటి వరకు 28 మందికి రూ. 36లక్షలు పంపిణీ చేశాం. ఆరుగురికి ప్రమాదం కింద రూ. 5లక్షలు పంపిణీ చేశాం.

?: మండలంలో ఉపకార వేతనాలున్నాయా

!: మండలంలో 579 మందికి ఉపకార వేతనాలు ఇస్తున్నాం. రూ. 6.94కోట్ల నిధులు ఇస్తున్నాం.

?: అభయహస్తం పింఛన్లకు ఎంతమంది ఉన్నారు

!: మండలంలో అభయహస్తం కింద 461 మంది ఉన్నారు. ఒక్కొక్కరికి రూ. 500 వస్తుంది.

?: వర్మీకంపోస్టు ఎంతమంది రైతులకు మంజూరు చేశారు

!: మండలంలో 440 మందికి వర్మీకంపోస్టులు మంజూరు చేశాం. 109 పూర్తయ్యాయి. 21 ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. మరిన్న నిర్మాణంలో ఉన్నాయి.

?: మండలంలో మరుగుదొడ్లు ఎంతమందికి ఇచ్చారు

!: 2873 మరుగుదొడ్లు మంజూరవగా 1100 పూర్తిచేశాం.

?: మండలంలో రైతు ఉత్పత్తిదారు సంఘాలు ఏర్పాటు చేశారా

!: మండలంలో 102 రైతు ఉత్పత్తి సంఘాలు ఏర్పాటు చేశాం. వాటిలో 1155 మంది సభ్యులున్నారు.

?: మండలంలో ఇంకా ఏఏ పనులు చేపడుతున్నారు

!: ఈ ఏడాది హార్టికల్చర్ కూడా డ్వాక్రా సంఘాలకే ఇచ్చారు. వర్మీకంపోస్టులు, రోడ్డుకిరువైపులా చెట్లు నాటే కార్యక్రమాలు జరుగుతున్నాయి.

?: డ్వాక్రా సంఘాలకు మీరిచ్చే సూచనలు, సలహాలు ఏమిటి

!: ప్రతి ఒక్కరూ రుణం తీసుకుని సొంతకాళ్లపై నిలబడి బ్యాంకులకు సకాలంలో డబ్బు చెల్లించాలి. ప్రతి మహిళ నెలకు రూ. 10వేలు సంపాదించాలనే లక్ష్యంగా పెట్టుకున్నాం.

వీరాంజనేయులు, ఏపీఓ, చక్రాయపేట

ప్రతి పశువుకు టీకాలు వేయించాలి

వేంపల్లె: ప్రతి పశువుకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేయించాలని పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీనివాసులరెడ్డి సిబ్బందిని ఆదేశించారు. బక్కన్నగారిపల్లెలో గాలికుంటు వ్యాధి నివారణకు పశువైద్యసిబ్బంది వేస్తున్న వ్యాక్సిన్‌ను బుధవారం తనిఖీ చేశారు. స్థానిక ప్రజలతో మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో గాలికుంటు వ్యాధి సోకకుండా పశువులు ఉన్న రైతులందరు తప్పకుండా వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు సిబ్బంది శ్రద్ధ చూపాలని కోరారు. వేంపల్లె, వేముల, చక్రాయపేట మండలాల్లో వ్యాక్సిన్‌ను వేయిస్తున్నామని, పశువుల యజమానులకు విజ్ఞప్తి చేశారు. డాక్టర్ రాధిక, సిబ్బంది చాంద్‌బాష, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిపురం మండల అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్	7674950740	హౌసింగ్ ఏఈ	7093931133
ఎంపీడీఓ	9959558658	ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	9100122393
ఎస్ఐ	9440796978	ఎంఈఓ	9966452012
పీఆర్ ఏఈ	9440979754	ఏఓ	9966438569
విద్యుత్ ఏఈ	9440811936	వైద్యాధికారి	9491358849

వినాయకునికి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పూజలు

బద్వేలు : బద్వేలు నాలుగురోడ్ల కూడలిలో ఆర్యవైశ్య వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహానికి బుధవారం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలిత్సవంలో ఆమె పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆమె వెంట టీడీపీ నాయకులు కేవీ సుబ్బారెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, ఆర్యవైశ్యసంఘం నాయకులు కేవీసుబ్బారావు, సురేష్, జయ, తదితరులు ఉన్నారు.

జాతి...విజాతే...

చెట్టులో చెట్టు.. ఆకట్టుకుంటున్న వైనం

ఖాజీపేట : ఒకే జాతి మనుషులు బంధుత్వాలు బాంధవ్యాలు మరిచి.. ప్రేమానురాగాలకు దూరంగా కుంచిత బుద్దితో స్వార్థపరులై జీవిస్తున్న ఈరోజుల్లో విజాతి వృక్షాలు జాతిని మరిచి కలిసి కాపురం చేస్తూ ఆత్మాభిమానం వున్న మనిషిని ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. వృక్షాలను చూసైనా మనిషి సాటి మనిషి ఆత్మ గౌరవాన్ని కాపాడ గలిగితే ఇవి కూడా సంతోషిస్తాయి. అది చెప్పడానికేమో చెట్లలో చెట్టు కలిసి పెరిగి పలువురిని ఆకట్టుకుంటున్నాయి. స్థానిక పోలీస్ స్టేషన్ ప్రక్కనే వున్న జీవి చెట్టుపై తాటిచెట్టు పుట్టి రెండు వృక్షాలే అయ్యాయి. పోలీస్ స్టేషన్ ఆవరణలో రాగి చెట్టు, వేపచెట్టు, అలాగే మైదుకూరు రోడ్డులోని పాలకేంద్రం వద్ద వేపచెట్టులో రావి చెట్టు మొలచి మనసున్న మనిషికి పై సందేశాన్ని ఇస్తున్నట్లు వున్నాయి కదూ..



వేపచెట్టుపై రావిచెట్టు పెరిగిన దృశ్యం



రావిచెట్టుపై తాటిచెట్టు వున్న దృశ్యం

ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్యసేవలు



సమావేశంలో మాట్లాడుతున్న ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీనివాసులు

దువ్వూరు: ప్రాథమిక ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్యసేవలు అందించి మండలంలో ప్రభుత్వ వైద్యశాలకు గుర్తింపు తేవాలని దువ్వూరు ప్రాథమిక వైద్యశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ అందె శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం అభివృద్ధి సొసైటీ సమావేశాన్ని చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి అభివృద్ధికి చేపట్టవలసిన పనులు, ప్రణాళికల గురించి, నిధుల వినియోగం గురించి చర్చించారు. వర్షాకాలం సమీపిస్తున్నందు తరుణంలో ప్రతి ఆరోగ్య ఉపకేంద్రంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలని సూచించారు. అనంతరం ఆస్పత్రిలో ప్రసవించిన మహిళకు ఎన్టీఆర్ బేబీకిట్‌ను అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎంపీడీవో ఏవీ రమణారెడ్డి, మహిళా మండలి సమాఖ్య అధ్యక్షురాలు జయలక్ష్మమ్మ, పీహెచ్ఎన్ మోహనమ్మ, సీహెచ్‌వో సుబ్బరత్నమ్మ, ఆరోగ్య విస్తరణాధికారులు శివరామయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ అభివృద్ధికి కష్టపడిన కార్యకర్తలకే పదవులు

మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆరోపణలు అవాస్తవం

బద్వేలు : బద్వేలు నియోజకవర్గ పరిధిలోని మొదటి నుంచి టీడీపీని నమ్ముకొని పార్టీ అభివృద్ధికి కష్టపడిన కార్యకర్తల సేవలను గుర్తించి ఎమ్మెల్యే జయరాములు మండల పార్టీ అధ్యక్షులను నియమించారని, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఎమ్మెల్యేపై చేసిన ఆరోపణలు అవాస్తవమని నూతనంగా ఎన్నికైన మండల టీడీపీ అధ్యక్షులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆర్అండ్‌బీ బంగ్లాలో మున్సిపాలిటీ టీడీపీ అధ్యక్షుడు కొంకల రాంబాబు, పోరుమామిళ్ల మండల టీడీపీ అధ్యక్షుడు రాజీవ్‌బాషా, బి.కోడూరు టీడీపీ మండల అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, అట్లూరు టీడీపీ మండల అధ్యక్షుడు మహేశ్వర రెడ్డి, గోపవరం టీడీపీ మండల అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి, కలసపాడు టీడీపీ మండల అధ్యక్షుడు బాలిరెడ్డి, బద్వేలు మండల టీడీపీ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, పోరుమామిళ్ల ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డిలు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్గపోరు మాని, అందరం ఐకమత్యంగా టీడీపీ బలోపేతానికి కృషిచేస్తామన్నారు. టీడీపీలో పనిచేసిన సీనియర్‌లకే మండల కమిటీ పదవులు ఇచ్చారే తప్ప, వైసీపీ నాయకులకు ఇవ్వలేదన్నారు. ఎమ్మెల్యే ఎప్పటి నుంచో టీడీపీలో ఉన్నవారికే ప్రాధాన్యత ఇవ్వడం, సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందే విధంగా చేస్తున్నారన్నారు. వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిన జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డికి మంత్రి పదవి ఇవ్వడం జరిగిందని, వైసీపీ నుంచి ఎమ్మెల్యేతోపాటు టీడీపీలోకి చేరిన వైసీపీ కార్యకర్తల కంటే మొదటి నుంచి టీడీపీలో ఉన్న నాయకులకు అధిక ప్రాధాన్యత ఎమ్మెల్యే ఇవ్వడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యే జయరాములు, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ వైసీపీయూ పాలక మండలి సభ్యులు ఎన్‌డి విజయజ్యోతిల ఆధ్వర్యంలో ఐకమత్యంగా బద్వేలు నియోజకవర్గంలో టీడీపీ జెండాను ఎగురవేసేందుకు కృషి చేస్తామన్నారు.



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ మండల అధ్యక్షులు

'కార్యకర్తల బాగోగులు పట్టించుకోని ఎమ్మెల్యే'

కాశినాయన : ఎమ్మెల్యే జయరాములు తన వ్యక్తిగత అభివృద్ధికే పాటుపడుతున్నారు తప్ప, తెలుగుదేశంపార్టీ అభివృద్ధికి కానీ, ఆ పార్టీ నిజమైన కార్యకర్తల అభివృద్ధికి కృషిచేయడం లేదని మండల తెలుగుదేశంపార్టీ మాజీ అధ్యక్షుడు ఐ. రమణారెడ్డి, వడ్డమాను మాజీ ఎంపీటీసీ గుర్రమ్మ, మండల తెలుగుదేశంపార్టీ ఎస్సీసెల్ అధ్యక్షుడు రవికుమార్ పేర్కొన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే జయరాములు టీడీపీలోకి మారే సమయంలో తన వెంట వచ్చిన వైసీపీ కార్యకర్తలకు నీరు - చెట్టు పనులు, ఎన్టీఆర్ గృహాలు, వృద్ధాప్య పెన్షన్లు కేటాయిస్తున్నారు తప్ప తెలుగుదేశంపార్టీకి సంబంధించిన ఏ ఒక్కరికీ సహాయం చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు గంగనపల్లె రమణారెడ్డి, బి.గురివిరెడ్డి, రెడ్డికొట్టాలు డిపి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మిలియన్‌మార్చ్‌ను జయప్రదం చేయండి

బి.కోడూరు : నూతన పెన్షన్ విధానం రద్దుకు శుక్రవారం మండల ఎస్టీయూ ఆధ్వర్యంలో విజయవాడలో అన్ని సంఘాలతో ఏర్పాటు చేస్తున్న సమావేశానికి మండలంలోని సీపీఎస్ ఉపాధ్యాయులందరూ తరలిరావాలని మండల ఎస్టీయూ అధ్యక్షుడు రాజగోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఉపాధ్యాయుడు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.

బద్వేలు టీడీపీ పట్టణ అధ్యక్షుడు రాంబాబుకు సన్మానం



బద్వేలు : టీడీపీ పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన కొంకల రాంబాబును బుధవారం నాయీ బ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షుడు బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. రాం బాబు నియామకంతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని నాయీ బ్రాహ్మణ సేవాసంఘం నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, వెంకటసుబ్బయ్య, బ్రహ్మయ్య, సాయి, నరసింహ, రంగనాయకులు, కొంకల రవి, రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

రాంబాబును సన్మానిస్తున్న నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు

జ్వరాలు అదుపు చేయండి : డీఎంహెచ్ఓ



చింతరాజుపల్లె అరుంధతివాడలో పారిశుధ్యాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ రామిరెడ్డి

ఒంటిమిట్ట: జ్వర బాధితులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి రామిరెడ్డి ఆదేశించారు. 'విజృంభిస్తున్న విషజ్వరాలు 150మందికి అస్వస్థత' అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంపై స్పందించిన ఆయన చింతరాజు పల్లె అరుంధతీవాడను సందర్శించారు. జ్వరపీడితులతో మాట్లాడారు. పరిసరాలను నీటి ట్యాంకును, బోరును పరిశీలించారు. తాము జ్వరాలతో బాదపడుతుంటే వైద్యసిబ్బంది మాత్రలతోనే సరిపెడుతున్నారని డీఎంహెచ్ఓకు ఫిర్యాదు చేశారు. విధిలేక ప్రైవేటు ఆస్పత్రులకు వెళుతున్నామన్నారు. డీఎంహెచ్ఓ స్పందిస్తూ గ్రామంలో జ్వరాలు అదుపు చేసేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని వైద్యాధికారి రాజశేఖర్‌ను ఆదేశించారు. జ్వరాలకు ముందస్తు చర్యలతో మంచి వైద్యం అందించి ఉంటే ఇంత తీవ్రత పెరిగేది కాదన్నారు. గ్రామంలో పరిశుభ్రత లోపించడంతోనే జ్వరాలు ప్రబలుతున్నాయన్నారు. మురికి నీటిని రోడ్లపైకి వదలకుండా ఇళ్ళముంగిట గుంతలు తీసి నింపాలని ప్రజలకు సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రజల బాధ్యత అని ఆయన చెప్పారు. తాను మరోమారు గ్రామాన్ని సందర్శిస్తానని, అప్పటికల్లా పరిశుభ్రత నెలకొని జ్వరాలు పూర్తిగా తగ్గిపోవాలని వైద్యసిబ్బందిని ఆదేశించారు.

డీఎంహెచ్ఓ రామిరెడ్డి ఆదేశం మేరకు చింతరాజుపల్లె అరుంధతివాడలో బుధవారం నుంచి వైద్యాధికారి రాజశేఖర్ అధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. పారిశుధ్యం మెరుగు కోసం అరుంధతివాడలో చర్యలు చేపట్టాలని రాజంపేట డీఎల్‌పీఓ రమణ పంచాయితీ అధికారులను ఆదేశించారు. ఆయన అరుంధతివాడను సందర్శించి ఇళ్ళ పరిసరాలను పరిశీలించి జ్వరపీడితులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డి సుబ్బరాయుడు, పంచాయితీ కార్యదర్శి రమణారెడ్డి, టీడీపీ నేతలు బొడ్డే లక్ష్మీనారాయణ, ఎంపీహెచ్ఈఓ వెంకటరెడ్డి, డార్మెటాలజీ రాజమౌళి, మలేరియా సబ్‌యూనిట్ అదికారి సుబ్బరాయుడు, పీహెచ్ఎన్ ఉమామహేశ్వరి, సూపర్‌వైజర్ మహబూబ్ బాషా ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

వైద్యుల నిర్లక్ష్యంతో గర్భంలో బిడ్డ మృతి

రెండు రోజుల తర్వాత గుర్తించిన తిరుపతి వైద్యులు

కోడూరులో ఓ ప్రైవేటు ఆస్పత్రి వైద్యులపై బాధితుల పిర్యాదు

రైల్వేకోడూరు: వైద్యోనారాయణహరి అంటుంటారు. ఇందుకు వ్యతిరేకంగా మారింది. ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో పసిప్రాణాలు గాలిలోకలుస్తున్నాయి. వైద్యులు నిర్లక్ష్యంతో కడుపులోని బిడ్డ రెండురోజుల కిందటే చనిపోయింది. దీన్ని ఇతర ప్రాంతాల వైద్యులు గుర్తించారు. దీంతో పెద్దప్రాణానికి ముప్పువచ్చింది. వైద్యులు పెద్దప్రాణాన్ని కాపాడారు. బాధితుల కథనం మేర కు వివరాల్లోకెళితే... రైల్వేకోడూరు మండలం అనంతరాజుపేట వాసి కొత్తపేట గౌతమికి మొదటి కాన్పులో పాపపుట్టింది. మళ్లీ గర్భం దాల్చింది. రైల్వేకోడూరులోని ఒకప్రైవేటు ఆస్పత్రిలో చూపించుకుంటున్నారు. 9వనెల వచ్చింది. ప్రసవం సమయం చెప్పాలని వైద్యురాలిని 24వతేదీన సంప్రదించారు. వైద్యులు పరీక్షచేసి బీపీఉందని మాత్రలు వేసుకుంటే సరిపోతుందనడంతో ఇంటికి వచ్చేశారు. కడపునొప్పి ఉండగా 25వతేదీన వినాయకచవితి పండుగ సందర్భంగా వైద్యురాలు లేదనడంతో వెనుతిరిగారు. 26వతేది



ఆడబిడ్డ మృతదేహం

ఉదయాన్నే మళ్లీ ప్రసవ తేదీ కోసం వచ్చారు. ఆస్పత్రిలో స్కానింగ్ రాయించారు. రక్తహీనత ఉందని మాత్రలు రాయించారు. సెలైన్ కూడా ఎక్కించాలని సూచించారు. దీంతో చికిత్స చేయించుకుని వెళ్లారు. అదేరోజున కడుపు నొప్పి ఎక్కువగా ఉందని మళ్లీ ఆస్పత్రికి రావడంతో వైద్యురాలు తిరుపతికి వెళ్లమని చెప్పడంతో హుటాహుటిన తిరుపతిలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రికి వెళ్లారు. అక్కడ 26వతేది రాత్రి గర్భంలోనే బిడ్డ చనిపోయిందని చెబుతూ బయటకు తీసివేశారు. తిరుపతి వైద్యులు పెద్దప్రాణాన్ని కాపాడారు. కోడూరులో వైద్యుల నిర్లక్ష్యంతోనే ఇలా జరిగిందని, బుధవారం పోలీసులకు పిర్యాదు చేశామని బాధితులు వివరించారు.

వైద్యులు ఏమంటున్నారంటే...

వైద్యులు ఏరోగినైనా చంపాలని అనుకోరని, కాపాడాలనే చూస్తారని కోడూరు వైద్యులు రత్నం తెలిపారు. గౌతమి తమ ఆస్పత్రిలోనే చికిత్స చేయించుకున్నారన్నారు. 26న వచ్చారని స్కానింగ్‌చేసి గర్భంలో బీపీతో బిడ్డ తగ్గిపోతోందని బిడ్డతల్లికి, బంధువులకు తెలిపామన్నారు. వచ్చిన రోజు కూడా తల్లికి రక్తస్రావం అవుతుందని రాత్రిఅయినా తన సతీమణి వైద్యురాలు వచ్చి పరీక్షచేస్తే ఉమ్మనీరు తగ్గిపోయిందని, వెంటనే ఉమ్మనీరు ఎక్కించాలని సూచించామన్నారు. అంతేకాకుండా వెంటనే తిరుపతి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలని, అంబులెన్స్ కూడా మాట్లాడి పంపామన్నారు. బీపీవల్ల ఇలాంటి సమస్యలు వస్తాయని బిడ్డచని పోవడానికి తాము కారణం కాదన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి తీవ్రగాయాలు

రాయచోటిటౌన్: పట్టణంలోని ఎస్ఎన్‌కాలనీ, రాయచోటి- రాజంపేట మార్గంలోని నాయునివారిపల్లె సమీపంలో బుధవారం జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం మేరకు వివరాల్లోకెళితే... మదనపల్లె రోడ్డులో క్రిష్ణాపురం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద ఊరేగింపుగా వెళుతున్న వెంకటేష్ ద్విచక్రవాహనంపై వెళుతూ ఆటోకు ఢీకొని కిందపడిపోయాడు. అపస్మారక స్థితిలో పడి ఉన్న వెంకటేష్‌ను వెంటనే స్థానికులు ఆటోలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కలకడ మండలానికి చెందిన బడేఖాన్ ద్విచక్రవాహనంపై రాజంపేట వైపు వెళుతుండగా రాయచోటి- రాజంపేట మార్గంలోని నాయునివారిపల్లె వద్ద కుక్కను ఢీకొన్న బడేఖాన్ రోడ్డు పక్కన పడిపోయాడు. స్థానికులు బడేఖాన్‌ను చికిత్స నిమిత్తం రాయచోటి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు ఎస్ఐ మహమ్మద్‌రఫీ ఆధ్వర్యంలో ఆస్పత్రి చేరుకుని ప్రమాదాలపై విచారించి కేసు నమోదు చేశారు.

రెండు బైకులు ఢీ ఐదుగురికి గాయాలు

పోరుమామిళ్ల: కొండుగారిపల్లె సమీప నరవ వద్ద రెండు బైకులు ఢీ కొనడంతో ఐదుగురికి గాయాలయ్యాయి. చిన్నాయపల్లె వాసి ఓబులేసు కుమారుడు చరణ్‌కు జ్వరం రావడంతో తండ్రి చిన్నఓబయ్యతో కలసి పోరుమామిళ్లకు మోటారుబైకులో వస్తుండగా చల్లగిరిగెల వాసి కొండయ్య, జి. గుర్రయ్య, మంగనపల్లెకు చెందిన దగ్గుపాటి గుర్రయ్య పోరుమామిళ్ల నుంచి చల్లగిరిగెలకు వెళుతుండగా ఈ రెండు బైకులు ఢీ కొన్నాయి. సంఘటనలో చల్లగిరిగెలు చెందిన పిం. కొండయ్య, డి. గుర్రయ్యకు కాళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. చిన్నఓబయ్యకు తీవ్రంగా గాయాల య్యాయి. ఓబులేసుకు, చరణ్‌కు కూడా గాయలవడంతో వీరిని చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాస్పత్రికి తీసుకుని వచ్చారు. గాయాలు తీవ్రం కావడంతో ప్రథమచికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కడపకు తరలించారు. ఈ మేరకు పోరుమామిళ్ల ఎస్ఐ పెద్దఓబన్న కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బండలాగుడు పోటీల్లో ప్రొద్దుటూరు ఫస్ట్



బండను లాగుతున్న ఎద్దులు

బద్వేలు టౌన్: వినాయక చవితి సందర్భంగా నిర్వంచిన బండలాగుడు పోటీల్లో ప్రొద్దుటూరు మండలం చౌటపల్లె వాసి మార్తల చంద్రమోహన్‌రెడ్డి ఎద్దులు ప్రథమ బహుమతి సాధించాయి. సిద్దవటంరోడ్డులో ఏర్పాటు చేసిన వరసిద్ది వినాయక వార్షికోత్సవ కమిటీ బండలాగుడు పోటీలను నిర్వహించారు. ఇందులో చౌటపల్లె ఎద్దులు ప్రథమ బహుమతి, రాజుపాలెం వాసి కె. హుస్సేన్‌పీరా ద్వితీయ, కర్నూలు జిల్లా డోన్ మండలానికి చెందిన గురునాథ్ ఎద్దులు తృతీయ, నాలుగో బహుమతులు అందుకున్నాయి. బద్వేలులో ఎన్నడూలేని విధంగా వినాయక చవితికి బండలాగుడు నిర్వహించడంతో వేలాది మంది ప్రజలు తరలివచ్చారు. మొదటి బహుమతిని శివరామ క్రిష్ణానగర్ వాసి సంద్రా శ్రీనివాసయాదవ్ అందజేయగా, రెండవ బహుమతిని ఎల్లారెడ్డి, 3వ బహుమతిని వెంకటరమణారెడ్డి, 4వ బహుమతిని గోపాల్‌రెడ్డి అందించారు.

మోటారు బైక్‌ల రాకెట్ ముఠా అరెస్టు

21 వాహనాలు స్వాధీనం ● నిందితులు విద్యావంతులే

కడప, క్రైం: వాళ్లంతా ఉన్నత విద్యావంతులే.. జల్సాలకు అలవాటుపడి ఈజీ మనీపై గురిపెట్టారు. సులువుగా డబ్బు సంపాదించాలంటే దొంగతనాలు చేయాలనుకున్నారు. అంతే ఐదుగురు ముఠాగా ఏర్పడ్డారు. కనిపించిన మోటారు సైకిళ్లను మాయం చేశారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 21 బైకులకు స్పాట్ పెట్టారు. నిందితులంతా చదువుకుని ఉన్నత స్థానాలకు వెళ్లాల్సిన వారు కావడం గమనార్హం. మోటారు బైక్‌ల రాకెట్ ముఠా సభ్యులు ఐదుగురిని కడప సీసీఎస్ పోలీసులు మంగళవారం సాయంత్రం కడప-రాజంపేట రోడ్డులోని పాతబైపాస్ సర్కిల్ వద్ద అరెస్టు చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఎస్పీ అట్టాడ బాబూజీ, అదనపు ఎస్పీ శ్రీనివాసరెడ్డి, సీసీఎస్ డీఎస్పీ నాగేశ్వరరెడ్డితో కలిసి విలేకరులకు నిందితుల వివరాలు వెల్లడించారు. ప్రొద్దుటూరు పట్టణం వెంకటేశ్వర పేటకు చెందిన గంధం విష్ణు కడప నగరంలో బీపీటీ సెకండియర్ చదువుతున్నాడు. స్నేహితులైన కడప నబీకోట వాసి పోసా మధుసూదన్ అలియాస్ మధు, రవీంద్రనగర్‌కు చెందిన చల్లా సుదర్శన్ (మెడికల్‌రెప్), చెంగాల శ్రీనివాస్ అలియాస్ శ్రీ కడప భవానీ



నిందితుల వివరాలు తెలియజేస్తున్న ఎస్పీ బాబూజీ

నగర్‌కు చెందిన జల్లా శివకుమార్ అలియాస్ శివ (ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి). జల్సాలకు అలవాటుపడి ద్విచక్రవాహనాలను దొంగతనం చేసి వాటిని విక్రయించి వచ్చిన డబ్బుతో జల్సా చేసేవారు. కడప, ప్రొద్దుటూరు, రాయచోటి, మైదుకూరు, పులివెందుల ప్రాంతాల్లో పార్కింగ్ చేసిన బైకులను ఈ ముఠాసభ్యులు చోరీలు చేశారు. సీసీ కెమెరాల ద్వారా నిందితులను గుర్తించి వారిపై నిఘా వుంచామన్నారు. దొంగిలించిన బైకులను ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లి విక్రయించేందుకు వెళుతున్నట్లు సీసీఎస్ పోలీసులకు సమాచారం వచ్చింది. సిబ్బంది ముఠా సభ్యులపై నిఘా వుంచి రాజంపేట పాతబైపాస్ రోడ్డు వద్ద నిందితులను అరెస్టు చేసి వారి నుంచి రూ.10లక్షల20 వేలు విలువైన 21 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

తల్లిదండ్రులు బాధ్యత వహించాలి : ఎస్పీ

ఇటీవల దొంగతనాల కేసుల్లో ఎక్కువ విద్యార్థులు, యువతే వున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల పట్ల వారి తల్లిదండ్రులు ప్రత్యేక నిఘా వుంచాలని ఎస్పీ బాబూజీ అట్టాడ పేర్కొన్నారు. పిల్లలు తిరిగే వాహనాలు వారి ప్రవర్తనపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తుండాలని సూచించారు. లగ్జరీకి అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్నారని పిల్లల పట్ల చాలా మంది బాధ్యత వహించకపోవడంతో వారు తప్పుడు మార్గంలో పయనిస్తున్నారన్నారు. బాగా చదువుకుని ఉన్నతస్థాయికి పోవాల్సిన విద్యార్థులు జల్సాల కారణంగా తప్పుడు మార్గాలవైపు వెళుతూ వారి జీవితంతో పాటు వారి కుటుంబ సభ్యులను రోడ్డుకు ఈడ్చుతున్నారన్నారు. ద్విచక్రవాహనదారులు ప్రతి రెండేళ్లకోసారి కొత్త బీగాలు మార్చుకోవాలని సూచించారు. వీల్‌లాక్‌ను కూడా ఏర్పాటు చేసుకుంటే బండి సురక్షితమన్నారు. వాహనాలను నిర్లక్ష్యంగా పార్కింగ్ చేయకూడదన్నారు. వ్యాపారులు దుకాణాల ఎదుట సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే చోరీలను అరికట్టవచ్చన్నారు.

సిబ్బందిని అభినందించిన ఎస్పీ

మోటారు బైకుల ముఠా సభ్యులు ఐదుగురిని అరెస్టు చేయడంలో కీలకపాత్ర పోషించిన సీసీఎస్ డీఎస్పీ నాగేశ్వరరెడ్డి, ఎస్ఐలు నాగరాజు, జీవన్‌రెడ్డి, ఆర్.మోహన్, కుళాయప్ప, సిబ్బంది నాగమల్లయ్య, విశ్వనాధరెడ్డి, సతీష్ కుమార్, రమణ, పీఆర్‌వీ రాజు, బాష, బి.బాలరాజు, శ్యాంప్రసాద్, ప్రభు, సుధాకర్‌రెడ్డిని ఎస్పీ అభినందించారు. వారికి నగదు రివార్డులను అందజేశారు.